
భారతి ఇరువదియేడవ సంపుటము, భా-౧

అకారాది విషయ సూచిక





భారత రిపబ్లిక్ అధ్యక్షుని ప్రత్యేక కేతనం



మాతృమూర్తి
చిత్రకారుడు : శ్రీ వెంకటపాటి కృష్ణమూర్తి.

విరోధి సం. భారతి. సంపుటము-27

వ్యాసములు. సంచిక-1



విరోధి సం. పుష్యము

భారతి

సంపుటము 27 సంచిక 1

స్వవిషయము

నిరుడీవేళకు సరిగా 'భారతి' రజతోత్సవానందమున నోలలాడుచుండినది. ఈయేడు అంతకన్న గొప్ప ఆనందమున కది నోచుకొనుట సాక్షాత్తు ఆ దేవీకృపాకటాక్ష ఫలమే యనవలెను. భారతిద్వష్ట్యా నూతన సంవత్సరాదిరైన ఈ తరుణములోనే సరిగా ఈ సంతోషసంఘటన సంప్రాప్తమగుటకు నిర్వాహకులమైన మే మెంతయు సంతోషించుచున్నాము.

దాదాపు ముప్పది నలువది సంవత్సరములుగా ఆంధ్రులు కలగాంచుచువచ్చిన ఆంధ్రరాష్ట్రము ఇదిగో రేపు సంక్రాంతి నాటికి అవతరింపగలదను ఆశ ఏర్పడినది. ఇటువంటి మహా సంఘటనసందర్భములలో సర్వసాధారణమైన అడ్డంకులు, ప్రతిపక్షశక్తులు కొన్ని ఈ సందర్భములో కూడ సద్యఃపొడ సూపుచుండుట వాస్తవమేమైనను, దేవుని దయవల్ల అవియన్నియు తొలగిపోయి, ఆంధ్రుల కానందకందమైన ఆంధ్రరాష్ట్రము సంక్రాంతినాటికి తప్పక అవతరింపగలదనియే మేము గట్టిగా నమ్ముచున్నాము.

ఆంధ్రులకు చాల ప్రీతిపాత్రమైన సంక్రాంతిపండుగనాటికి సరిగా మహాపండుగ వంటి యీ ఆంధ్రరాష్ట్రావతరణము సమకూడివచ్చుటచేత ఈ సంక్రాంతి రెట్టింపు పండుగదినమై, యిక ముందు ఆంధ్రులకు మరింత మోదప్రమోదావహమై వెలయగలదనుటకు సంశయము లేదు.

ఈ ఆంధ్రరాష్ట్రోద్యమకృషిలో భారతి కూడ ఉడుతాభక్తిగ, యథాశక్తిని పాటు పడియుండుటచేత ఆంధ్రమహాజనులందరితోపాటు భారతికూడ ఈ ఆంధ్రరాష్ట్రావతరణసమయమును గొప్ప పండుగదినముగా నెంచి మురిసిపోవుచున్నది.

ఆంధ్రుల సారస్వతము, ఆంధ్రుల కవిత, ఆంధ్రుల కళలు, ఆంధ్రుల సంస్కృతి, ఆంధ్రుల సంఘము, ఆంధ్రుల రాజకీయములు మొదలైన యావదాంధ్రవిషయములందును

ఆంధ్రులకు పరినిష్ఠితమైన పరిచితిని కలిగించి, ఈ వివిధరంగముల లోనుఆంధ్రరచయితల ప్రజ్ఞాప్రాభవములను బాహాటముగా ప్రదర్శించి, ఆంధ్రజాతిని అభ్యుదయమార్గమును పట్టించి, ఒక క్రొత్త విన్నాణముతో సాటి వారు సైయనునట్లు దిద్దితీర్చుటలో భారతి జన్మాదారభ్య ఎంతగా పాటుపడినదో ఆంధ్ర మహాజనులందరికిని తెలిసిన విషయమే.

చిరకాలతపఃఫలితముగా సిద్ధించిన ఈ రాష్ట్రమును సకలవైభవములతో, ధన ధాన్యసమృద్ధముగా, సుఖసంతోషముల కాలవాలముగా, ఏ విధమైన ఈతిబాధలు లేకుండ, 'సర్వేజనా స్సుఖినోభవంతు' అన్న సూక్తికి నిదర్శనముగా నిర్వహించుట ఇక మనపాలనున్న మహాబాధ్యతఅయియున్నది. ఆంధ్రమహాజనులందరును అన్నివిధముల ఐకమత్యమును కనబరచి, చిలిపి కలతల పొంత పోకుండ విశాలదృష్టి ప్రదర్శించి,తమ సహజబుద్ధిప్రాభవముతో ఈ ఆంధ్రరాష్ట్రమును సాటిరాష్ట్రములలో కెల్ల గొప్పగా దిద్దితీర్చి నిబ్బరముతో నడుపగలరనియే మే మాశించుచున్నాము. ఈ కృషిలో కూడ భారతి శక్తివంచన లేక పాటుపడగలదు. అందుకు తగిన చేయూత పాఠకమహాశయుల నుండియు, రచయితలనుండియు, కళాకారుల నుండియు, తదితర అభిమానులనుండియు భారతికి తప్పక లభించుననియే మేము విశ్వసించుచున్నాము.

ఈ ఆంధ్రరాష్ట్రసిద్ధితో ముఖ్యముగా ఆంధ్రసంస్కృతి, ఆంధ్రసాహిత్యము, ఆంధ్ర కళలు సర్వతోముఖవికాసమును చెందుటకు గొప్ప అవకాశము లేర్పడగల వనుట రూఢి. ఇటువంటి సంస్కృతి విజ్ఞానాభ్యుదయములలో ఆంధ్రుల శేముషీవిశేషములు బయల్పడుటకు ఈ ఆంధ్రరాష్ట్రసిద్ధితో తగిన యదను తప్పక ఏర్పడగలదు. కాగా, భారతి పరమ లక్ష్యమైన విజ్ఞానవికాసములకు ఈ రాష్ట్రసిద్ధి మహత్తమమైన దోహదము కానున్నందుకు మేము చాల సంతోషించుచున్నాము.

* * * *

ఇంకొక ముఖ్యమైన సంగతి. ఇది మొదలుకొని యేటేట ఏయేటి కాయేడు భారతిలో ప్రచురితములైన రచనలలో కెల్ల ఉత్తమమైనదానికి భారతిస్థాపకులైన శ్రీపూజ్యపాదులు కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి దివ్యస్మృతిపేరట ౧౧౧౬ రూపాయల బహూకరణ గావింతుమని నిరుడుజరిగిన రజతోత్సవసందర్భములో మేము చేసిన ప్రకటన పాఠకులకు తెలిసినదే. తత్సంకల్పముప్రకారము తొలిబహుమానమును శ్రీపంతులుగారికి పరమప్రీతిపాత్రమైన ఈ రాష్ట్రావతరణశుభముహూర్తమున గావింపగలుగుచున్నందుకు మేము చాల సంతోషించుచున్నాము. కడచిన యేడు ప్రకటితమైన రచనలలో కెల్ల మా దృష్టికి శ్రీకృష్ణదేవరాయలనుగురించి శ్రీ డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారు వ్రాసిన వ్యాసావళి ఉత్తమరచనగా కనిపించినది. తెలుగుజాతికి, తెలుగుసాహితికి వన్నెవాసులు కల్పించిన తెలుగురాయలు శ్రీకృష్ణదేవరాయలు. ఆయననుగురించి, ఆయనచరిత్రనుగురించి, తెలుగుజాతికి ఆయనచేసిన సేవనుగురించిన విశేషములను ఆంధ్రులందరు అవశ్యము తెలిసికోవలసి యున్నది. శ్రీ కృష్ణదేవరాయలనుగురించి

శ్రీ వెంకటరమణయ్యగారు చేసిన అమోఘమైన కృషి, అందులో వారు తెల్పిన విమర్శనవిశేషములు ఈ వ్యాసావళిలో విస్పష్టముగా పొడగట్టుచున్నవి. ఇటువంటి ఉత్తమరచనతో ఈయేడు భారతిని కైసేసినందుకు ఈ తొలిబహుమానమును శ్రీవెంకటరమణయ్యగారికి ఇవ్వ నిశ్చయించినాము. ఈ నిర్ణయములో పాఠకమహాశయులుకూడ మాతో ఏకీభవింతురనియే నమ్ముచున్నాము.

ఈ ప్రప్రథమగౌరవమును పొందుచున్నందుకు శ్రీ వెంకట రమణయ్యగారికి మా అభివందనముల నర్పించుచున్నాము.

సంపాదకుడు,
భారతి

స్వాగతము

శ్రీ బులుసు వేంకటేశ్వర్లు

స్వాగతము స్వాగతంబు సుస్వాగతంబు
ఆంధ్రరాష్ట్రిలక్ష్మి ! నీకు స్వాగతంబు
తావకాగమనంబు తథ్యంబు మాకు
స్వర్ణసంక్రాంతియుతమైన సంక్రమణము.

సర్వసంభావ్య సంక్రాంతిపర్వసమయ
నిరుపమానంద మది ద్విగుణీకృతంబు-
మఱి సహస్రధాకృతము - శుంభత్త్వదీయ
పావనోదయంబున దెన్గువారికెల్ల.

అడగిమడగిన యడియాస లబ్బులెత్తె;
విఱిగి మోడైన హృత్తరుల్ నెఱి జిగిర్చె
అన్యజడములు నవ్యచైతన్యమందె;
భవ్యభవదాగమనవార్తవలన నాంధ్రి.

తావకోదయోషస్సులతో వెలుంగు
నాంధ్రవీరుల బహుకీర్తి చంద్రికలును,
ఆంధ్రభవితవ్యరవిమయూఖాళి నిండె;
తెలుగుబడుచులు హారతుల్ నలుప నీకు.

బలి నడగించి దేవతల బాధలు వాపి సురాధివాసమున్
సలలితసత్కృపన్ దివిజసంతతి కాదిమవిష్ణు వీయ బెం
పలరెడునట్టి సంక్రమణమా నిది యిట్టి పవిత్రవేళ నాం
ధ్రుల ఘనరాష్ట్రిలక్ష్మి ! దయతో జనుదెమ్మిక స్వాగతంబిదే!

రాష్ట్రసిద్ధి

శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు

ఆంధ్రకవిత్వపటావిష్కరణహేతువయిన మొగలుకన్నెవలపుమధువు
దైత్యారికాకుళాంధ్రనృపతిగ్రీష్మారుణప్రతాపవిశిఖానంతగుణము
మొన్నమొన్న తెనుగుమొనగాడు జయపూరుగద్దెపై నెక్కినఘనవిషయము
మగధసామ్రాజ్యమ్ము సగము పైపైదాక తెలుగుమీరిన చంద్రికల శరత్తు
ఏకధారాతుషారాంబువాకమయిన - నాదమూర్తి త్యాగయ్యగానప్రశస్తి
పరమహంసవిద్యారణ్యభాష్యదృష్ట - సిద్ధమయిన 'మాయా' పర్ణఛిద్రసరణి.

ఒక్కసారి పుడమి పునరుద్భవించి - యెత్తికొని యెత్తికొని తెన్గుపత్తనముల
మధురభావేందిరాసుషమమ్ములయ్యె - సత్వరాంధ్రరాష్ట్రోద్భవసమయమందు.

గాధేయయజ్ఞరక్షాకారణాత్మకమై తాటకాప్రాణహరణమట్లు
లూనకర్మాంతవేళానూనపరిణతి శ్రీయహల్యాతపస్సిద్ధియట్లు
జనకభూపతియజ్ఞసంకల్పసిద్ధిగా శివధనుర్భంగంబు చెందినట్లు
కౌసలేశ్వరుపుత్రకామేష్టిసిద్ధిగా అల్పమై జామదగ్న్య మణగినటు
తెనుగుదైవమ్ము రఘుకులదీపకుండు - పూర్వలీలలే లీలగా నిర్వహించె
అంతరములు తొలగి, విశాలాంధ్రభూమి - పైన 'రామరాజ్య' ప్రతిష్ఠానవేళ.

ప్రథమాంధ్రరాజ్యేందిరామనోహరు డాంధ్రవిష్ణు వెంతెంత ప్రస్ఫీతు డగునో!
ఆంధ్రసామ్రాజ్యసింహాసనస్థుడు గౌతమీపుత్రు డెంతెంత మెచ్చుకొనునో!
ఆంధ్రభారతకథావ్యగ్రుడౌ రాజమహేంద్రు డెంతెంత కల్పించుకొనునో!
ఆంధ్రభూజాని విద్యాభోజు డలకృష్ణరాయ లెంతెంత ధూర్వహతగొనునో!
తిమ్మరుసు, యుగంధరుడు, కీర్తిపరులైన - 'దేశభక్తుడు' 'విశ్వదాతృత్వ' యశసి
యెంతగాపొంగిపోదురో! యిట్టివేళ! సత్వరాంధ్రరాష్ట్రోద్భవసమయమందు.

గాధిసుతుడాదిగా నేటికాలమునకు - తెనుగునేలపై నెందరు తిరుగలేదు
వారిలో నున్న - ఆంధ్రదివ్యాత్మలెల్ల - సర్వ 'మంగళావాప్తి' నాశీర్వదించు.

వేదావధాన, దశావధాన వినోదములు

శ్రీ ఈయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులు

౧౯౪౭ అక్టోబరు, ౩౦ వ తిథిని పూనా నగరమున భండార్కర్ ప్రాచ్య గవేషణనిలయమున (*Bhandarkar Oriental Research Institute, Poona*) జరిగిన మహాసభలో పండిత యదూర్కరశాస్త్రిచరణులు (*Pandit Yadurkar Sastri*) అత్యద్భుతమగు వేదావధానము నొనరించిరట. శ్రీ శాస్త్రిపాదుల ప్రదర్శనమును సావధానముగా విలోకించిన ఆచార్య ఆర్. యన్. దండేకర్ మొదలగు వైదికవాఙ్మయగవేషణనిష్ణాతు లగు మహామహులు ముగ్ధులై శ్రీశాస్త్రివర్యులు ఋగ్వేదమథనమున నొనరించిన కఠోరపరిశ్రమమును ముక్తకంఠమున గీర్తించిరి. వీరి కితరశాస్త్రములయందు గల నిరూఢవైదుష్యమునకు దోడు ఋగ్వేదమున నిరుపమానపాండిత్య ముండుట లోకవిశేషము. సజీవఋగ్వేదమూర్తియు, జంగమఋగ్వేదము ననదగు వీరు రీవేదము నామూలచూడముగా దమదివ్యమనీషామంజూషికలో నిముడ్చుకొనిరి. అడుగుటయే తడవుగ, ఏ శాఖాగము నైనను గ్రంథనిరపేక్షముగ, సంహితాపాఠము, పదపాఠము, క్రమపాఠము, జటాపాఠము, ఘనపాఠము నను నేపద్ధతి నడిగిన, లోటుకు జోటుకు లేక సస్వరముగ బఠించిరట. ఇంకను వారి ప్రజ్ఞావిభవ మెట్టిదన—

౧. అనులోమవిధానముననే (౧, ౨, ౩, ౪, ౫) కాక ఋక్కులను విలోమపద్ధతిని గూడ బఠింపగలరు (అనగా ౫, ౪, ౩, ౨, ౧—ఇత్యాదిగా.)

౨. అనులోమవిలోమక్రమమున (౧, ౩, ౫, ౭, ౯; ౯, ౭, ౫, ౩, ౧) ఋక్కుల నేకాంతరితములుగా—ఒకదానిని వదలి, యొకదానిని పఠింపగలరు.

౩. పంచమమండలమున, తృతీయసూక్తమున, చతుర్థఋక్కును (*V*. ౩. ౪) పఠింపు డన వెంటనే పఠింప దక్షులు.

౪. ఏఋక్కు నైనను జదివి, అది యెక్కడిదో తెల్పు డన నది ఈ మండలమున, నీసూక్తమున, నిన్నవ ఋక్కని సరిగా స్థలనిర్దేశమును జేయుటయే కాక, ఒకవేళ నాఋక్కు మూడు నాల్గుసూక్తములలో బునరుక్తమగుచో నట్టి స్థలనిర్దేశమును గూడ జేయుదురు.

౫. విశిష్టపదములు, మూలంపూలపదములు గల ఋక్కులను గూడ నవలీలగా బఠింపగలరు.

ఋగ్వేదవిస్తృతి, మండలాష్టకసూక్తాదివ్యవస్థ యించుక తెలిసిన గాని శ్రీశాస్త్రివర్యుల యమానుషాతిమానుషపరిశ్రమను సరిగా గుర్తింప జాలము. ఒకపద్ధతినిబట్టి ఋగ్వేదము పదిమండలములుగా విభజింపబడినది. ఒక్కొక మండలమున గొన్ని కొన్ని 'సూక్తము' లుండును. ఒక్కొక్కసూక్తమున గొన్ని కొన్ని 'ఋక్కు'లను ఛందోబద్ధరచన లుండును.

ఇంకొకవిధానము ననుసరించి, యీ వేదము ఎనిమిది యష్టకములుగా విభక్తమైనది; ఒక్కొకయష్టకమున నెనిమిదేసి యధ్యాయము లుండును; అధ్యాయమునకు రమారమి ముప్పది-మూడు వర్గములు; ఒక్కొకవర్గమున నించుమించుగా నైదేసి ఋక్కు లుండును.

ద్వాదశవాలఖిల్యసూక్తములతో గలిసి మొత్తము ఋగ్వేదమున ౮౫ అనువాకములు, ౧౦౨౮ సూక్తములు, ౧౦,౫౫౨ ఋక్కులు, ౧౫౩౮౨౬ పదములు, ౪,౩౨,౦౦౦ అక్షరములును గలవు. ఇంతవిపుల మైన యమూల్యవైదికధనమును ఒక్కపదముగాని, యక్షరముగాని, స్వరము గాని తప్పకుండ, కనీసము మూడువేలయేండ్లనుండి యనూచానపరంపర యనుశ్రుతముగ, ననుస్యూతముగా సంహితాపదక్రమజటాఘనపాఠవ్యవస్థమూలమున సంరక్షించుట భువనాద్భుతజనక మగుచున్న.

యము. ఒక్కచోట మాత్రము పాఠాంతరము కావచ్చినది గాని తక్కినగ్రంథ మంతయు 'తుచ' తప్పకుండ గురుశిష్యపరంపరలచే బరిరక్షింపబడిన దని యాధునిక శాస్త్రీయవిధానమున వైదికసారస్వతగవేషణ మొనరించు మహారథుల యభిప్రాయము. ఒక్క ఋగ్వేదమే కాక తక్కిన వైదికవాఙ్మయ మెంతయో యిట్లు మన పూర్వాచార్యులచే సంరక్షింప బడినది.

ఇట్టి మహామహిమాన్విత మగు ఋగ్వేదమును జిహ్వాగ్రమున నాట్యమొనరింప జేయ గల యపూర్వ శాస్త్రివర్యు లనుక్రమణికలతో గూడ మూర్తీభవించిన సచేతనఋగ్వేద మన నొప్పుదురు.

తెనుగునా డిట్టివిద్యావినోదములకు, ధారణా నిరూపకప్రదర్శనములకు నావాస మన దగును. పీఠికాపురాధీశ్వరకళాశాల (కాకినాడ)లో ౧౯౩౭ వ సంవత్సరమున మేము ప్రత్యక్షముగా జూచిన వేదావధానమును గూర్చి యించుక ప్రసంగింప జనును.

బ్రహ్మశ్రీ వేదమూర్తు లగు పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిచరణులు (కోనసీమకు జెందిన వారు) ఘనా(న) పాఠివిరుదాంకితు లద్భుతవేదావధానమును, తమ యంతేవాసితో గలసి నేత్రావధానము నొనరించి, సభ్యుల నాశ్చర్యచకితులం జేసిరి. వీరు ృష్ణయజుర్వేదము నంతయు క్షుణ్ణముగా మథించి, ిస్మయజనకము లగు ననేకవినోదముల బ్రదర్శించిరి. యజుర్వేదపుముద్రితసంపుటములను బరిశీలించుచు లు మడుగు ప్రశ్నములకు వారు గ్రంథావలోకన మొనంపకయే యొకటి రెండునిమిషములలో సరియగు ుత్తరముల నొసంగుచుండిరి. ఒండురెం డుదాహరములు :

౧. చేతికి వచ్చిన సంపుటమును నైకొని, అం దెదియో యొక భాగమున, అనులోమవిలోమక్రమమున క్షరములను గాని, పదములను గాని చెప్ప మనుట—నగా, మొదటినుండి ౨౮౨ వ యక్షరము గాని దము గాని యేమి? అడుగున నుండి ౪౬౧వ యక్కరంమి?

౨. ఈ భాగమున 'న' ఎన్నిసారులు వచ్చును? యిం దేదేని పదము (ఉ॥ 'అమృత') ఎన్నితడ వచ్చినది?

౩. ఈభాగమున నక్షరముల మొత్తపుసంఖ్య యెంత?

౪. ఏ దైన పద్యమును గాని, ఋక్కును గాని యభిముఖుడై యించుక దూరమున నాసీను డగు శిష్యునకు నేత్రసంచాలననిమీలనోన్మీలనాదికసంజ్ఞలచే దెలుపుట; శిష్యుడు దానిని గ్రహించి కాగితముపై వ్రాసి తప్పులు లేకుండ బఠించుట (నేత్రావధానము).

ప్రతీకానుక్రమణికలు మన పూర్వాచార్యు లెఱుగనివి కావు కాని పాశ్చాత్యసంస్కృతపండితులు వైదికవాఙ్మయమునకు జాలవఱకు సర్వాంకసానుక్రమణికల నిర్మించి ప్రకటించిరి. ఇందు పదసూచిక, పద్యాదిసూచిక, గ్రంథస్థవిషయసూచిక అకారాదిక్రమమున నుండును. కాని, వీరు చేయజాలని యక్షరానుక్రమణికలను గూడ ఘనపాఠివర్యులు కేవలధారణాబలమున మానసికముగా సాధించిరి. వైదికవాఙ్మయమున కిట్టి మేధానిధులు సజీవాక్షరానుక్రమణిక లన జెల్లును.

ఈసందర్భమున నాంధ్రదేశసంస్కృతకవికోవిదకుంజరుడు, సాహిత్యచక్రవర్తి యను సాహిత్యరత్నాకరనిర్మాత వారణాసి ధర్మసూరి తన పెదతండ్రిని గూర్చి వ్రాసిన శ్లోకములు స్మృతికి వచ్చుచున్నవి. ధర్మసూరి పెదతండ్రి నారాయణసూరి. ఈయన పదక్రమజటలు, ఆరోహణావరోహణములు, అక్రమవిషమక్రమములు మొదలగు విధానముల వేదావధానమార్గమున నిరంకుశవిహార మొనర్చి, వేదావధానిచక్రవర్తిబిరుదముచే కా॥ బ్రహ్మరథ మను సత్కృష్టగౌరవము నందెనట.

మఱియు వేదచర్చాగోష్ఠియందు నారాయణావధాని, రామావధానియను పండితశేఖరుని పండితమండలీ సమక్షమున నోడించి, తన యవధానకౌశలమును బండితపరిషత్తు శ్లాఘించుచుండ, ధర్మభూపాలు డను ప్రభువరేణ్యునిః ల్ల 'అవధానీశ్వరశిరధ్ఘటాగండభేరుండ' బిరుదముచే గాక ఛత్రచామరశిబికాదిసమ్మానముల నందెనట. ఆ పద్యము దిక్రింద నుదాహరింపబడును :

౧. పృథ్వీ. 'పదక్రమజటాక్షర
క్రమపదక్రమారోహణా

వరోహావిషమక్రమా
క్రమముఖావధానాధ్వని,

పరిక్రమణ చక్రవ
ర్త్యభిధయాష్టదిగ్రూఢయా
చచార బహుశః క్షితౌ
ద్విజరథేన నారాయణః'*

౨. స్రగ్ధర. 'జిత్వా రామావధాని ప్రవరమురుమరు
ద్వేగవద్వేదచర్చా
గోష్ఠ్యా నారాయణార్య స్సదసి బుధశతైః
శ్లాఘ్యమానావధానః,
సన్తుష్టా ద్ధర్మభూపా దలభత శిబికాం
చామరచ్ఛత్రపూర్వం
గర్వాఖర్వావధానీశ్వరశిరథఘటా
గండభేరుండచిహ్నమ్.'
(సాహిత్యరత్నాకరః, 1. ౨౦-౨౧)

ధర్మసూరి అగస్త్యవిద్యానాథునకు సమకాలికుడో, యించుక యాతనికంటె నర్వాచీనుడో కావచ్చును. ధర్మసూరి క్రీ.శ.౧౪౧౪-౧౪౭౦ నడుమ జీవించి యుండవచ్చును. ఇది సరి యగుచో నేటికి కించుమించుగా ౫౦౦ వత్సరములకు బూర్వమే యాంధ్రదేశమున వేదావధానప్రదర్శనములు జరుగుచుండెడి వని విశద మగుచున్నది.

దశావధానకవి - దశావధానము

ఈకవిశేఖరుని మొదటిపేరు విస్మృతమై, బిరుదనామము మాత్రము మనకు దెలిసినది. దశావధాన మనగా నేకకాలమున విలక్షణము లగు పదివిషయములపై ధీపటిమను బ్రసరింపజేసి, యేవిషయమునను శేముషీపాటవమును సడలింపక, భిగిపోక సహృదయవతంసులచే శిరఃకంపము చేయించు నొక విద్యావినోదము. అష్టావధాన మన నిట్లే యెనిమిది యంశములపై జిత్తము నేకాగ్రమొనర్చు ధిషణావినోదము.

శతావధాన మన శతవిషయములపై బుద్ధిని బ్రసరింపజేయు కవితావైదుష్యనిరూపక మగు వినోదము. ఆశుకవిత (శీఘ్రకవిత) యన లేఖిన్యాదిపరికరసాహాయ్యము లేకయే, తడవుకొనకుండ, ధారావాహికముగ, అడిగినవిషయమును గూర్చి సలక్షణ మగు ఛందోబద్ధరచన నొనరించుట. ఆంధ్రవిద్వల్లోకమున నాశుకవితాప్రద

---

* ఈ శ్లోకమునకు మల్లాది లక్ష్మణసూరికృత మగు 'మందరము' అను వ్యాఖ్యనుండి యుల్లేఖనము:

(అ) "నారాయణః=నారాయణావధానీ; పదక్రమజటాశ్చ, అతురక్రమపదక్రమా చ, ఆరోహణావరోహా చ, విషమక్రమాక్రమా చ, ఇత్యేతే, ముఖే=ఆదౌ, యేషాం, తాని తథోక్తాని, తాదృశాని యాన్యవధానాని, తేషామధ్వని. అత్ర, ఆరోహణాద్యవధానచతుష్టయం పదక్రమజటానాం వర్ణానాం చ ఇతి యోజ్యం; పరిక్రమణే=నిత్యం దేహసంచారే; చక్రవర్త్యభిధయా=అభిఖ్యయా, అష్టసు దిక్షు రూఢయా=ప్రసిద్ధయా సత్యా; బహుశః=అనేకకృత్వః; ద్విజరథేన=బ్రహ్మరథేన, క్షితౌ చచార. నారాయణస్య ద్విజరథసంచార స్సముచిత ఏవ ఇతి భావః" (౮-౧౦ పుటలు.)

(ఆ) పై శ్లోకమునకే పం. మధుసూదనమిశ్రశర్మకృత 'సాశా'వ్యాఖ్యనుండి:- "పదక్రమశ్చ, పదాతురక్రమశ్చ, జటాక్రమశ్చ, ఆరోహణావరోహణయోః విషమక్రమశ్చ, అక్రమశ్చ, తఏవ, ముఖం=ఆదిః, యేషాం, తేషాం, పదక్రమ - పదాతురక్రమ - జటాక్రమారోహణావరోహవిషమక్రమాక్రమముఖానాం, వేదాధ్యయననియమవిశేషాణాం; అవధానాధ్వని=అవధానమార్గే; పరిక్రమణే విషయే, చక్రవర్తీవ, తాదృశః తన్నిపుణ ఇతి యావత్; అష్టసు దిక్షు; రూఢయా=ప్రసిద్ధయా; అభిధయా=నామ్నా; ఉపలక్షితః, నారాయణః=తన్నామా ధర్మసూరితనయః; క్షితౌ= పృథివ్యాం; ద్విజైః=బ్రాహ్మణైః; వాహ్యో=రథః; తేన; బహుశః=బహువారం; చచార=బభ్రామ; విద్యాధిక్యసంభావనాసంభృతా హి ద్విజబ్రాహ్మణా వారుహ్య సంచరన్తీతి దాక్షిణాత్యానామేవ ఆచారః; నారాయణో విష్ణుః; ద్విజో గరుడ ఏవ రథః, తేన చచార ఇతి శబ్దశక్త్యా ధ్వన్యతే."
(౭-౮ పుటలు.)

ర్శనము, అష్టావధానశతావధానములును జిరపరిచితములు. ఆర్యావర్తమునను, ద్రావిడదేశమునను శతావధానాపు కవితావినోదములు మాత్రము ప్రచారమున నున్నట్లు తెలియుచున్నది. కాని దశావధానము మాత్రము మనకు క్రొత్తది. పై దశావధానకవికృతశ్లోక మొకటి విద్యాకర మిశ్రునిచే సంధానింపబడిన విద్యాకరసహస్రకమున నుల్లేఖింప బడియున్నది. సంయోగవిప్రలంభశృంగార ముల విలక్షణత నుద్ఘోషించు నాపద్య మిట నుదాహరింప బడుచున్నది:

శా. 'తాని ప్రాఙ్నృ దివాని యేషు రజనీ
సేహే తమిస్రాపదం,
సృష్టిః సా విరరామ యత్ర భవతి
జ్యోత్స్నాన్నమయో నాతపః,
అ ద్యాన్యః సమయ స్తథా హి పరిత
స్తస్యా ముఖేన్దూదయే,
హస్తాహ స్తికయా హర న్తి తిథయో
రాకా వరాకీ యశః' —'దశావధానస్య'
—(విద్యాకరసహస్రకమ్, ౫౦౨ ప. ౯౯ పు.)

ఈకవిశ్లోక మొకటి క్రీ. శ. ౧౬౭౯ వ వత్సరమున రచింపబడిన చతుర్భుజుని 'రసకల్పద్రుమము' న నుదాహరింప బడి యున్నది. కావున దశావధానకవి క్రీ.శ. ౧౬౭౯ కంటె ప్రాక్తను డని మాత్ర మూహింప జనును. ఈకవిరచన లింక నేమియు దెలియుటలేదు.

'హిందూ' పత్రిక (౧౩-౧౨-౧౯౪౯) లో మద్రాసునగరమున ౧౨ వ తిథిని పి. అరుణ్గంపిళ్ల యను నొక ద్రావిడకవి దశావధాన మొనరించె ననియు నందలి పదివిషయములలో నొకటి జ్యోతిశ్శాస్త్ర కౌశలద్యోతకమనియు బ్రకటింపబడెను. అ దేమన, వెనుకటి యాంగ్లసంవత్సర మెప్పటిదో యొకటి పేర్కొని ఈనెల ఈతేదీనా డేవార మగునో చెప్ప మనుట. ఇది చాల నాశ్చర్యజనక మగు నంశము. ఆ దశావధానవినోదమును జూచిన సహృదయు లెవ రైనను, దానిని గూర్చిన యంశముల నన్నిటిని విశద ముగా బత్రికాముఖమున బ్రకటించినచో నాంధ్ర దేశమునందలి యవధాను లెవ్వ రైనను దానికిని మన దేశమున బ్రచారము కల్గింతు రని యెంచుచున్నాను.

అభినవ పండితరాయల
శతఘంటావధానకౌశలము

క్రీ. శ. ౧౯ వ శతాబ్దమున నత్యద్భుతశతావధాన ములచేతను, భరతాభ్యుదయాదిప్రబంధనిర్మాణముచేతను విశేషవిఖ్యాతి నందిన శ్రీవిద్యావనభినవపండితరాయ మాడభూషి వేంకటాచార్యుల వారి నిశితధిషణాధురంధ రత్వమును బ్రత్యక్షముగా గాంచిన మద్గురుచరణులు స్వర్గత శ్రీపురాణపండ మల్లయ్యశాస్త్రివర్యులు చెప్పిన యంశము నిట నుల్లేఖింపదగును :

వివిధాకృతిపరిమాణములు గల నూఱు కంచు చెంబులపై నొక్కొక్కదానికి, దానిని దెలుపునట్లు సంఖ్యలు గల చీట్లను వరుసగా నొక్కొక్కటివంతున నంటించి యాకాంస్యపాత్రల నవధానికి బరోక్షముగా నుండునట్లు వే ఱొకగదిలో నుంచి తొలిసారి పాత్ర సంఖ్య నుచ్చరించి యొకకఱ్ఱతో నొకదెబ్బ చొప్పున నూఱుపాత్రములసంఖ్యలను వరుసగా జెప్పుచు నొక్కొక్కదెబ్బచొప్పున నొకడు కొట్టెనట. మలిసారి యాతడు తనయిచ్చవచ్చినరీతి నే చెంబుపై గొట్టినను ఆ స్వరవిలక్షణతను సునిశితమేధానిధు లగు నాచార్యుల వారు గుర్తించి, వెంటనే యాయాపాత్రల సంఖ్యను సరిగా జెప్పివేసెడివా రట! ఇట్టి ప్రతిభాప్రదర్శన ములకు, కవితావినోదములకు, పాండిత్యస్పర్ధలకు నిల యము మన భారతవర్షము.

ఆంధ్రతత్త్వము

శ్రీ సత్యవోలు శేషగిరిరావు

అన విని మంత్రు లిట్లనిరి యాంధ్రులతోడ దురం బొనర్పగా
మన కజయంబు చేకురును మానవనాథ భవద్ధితంబు నె
మ్మనమున గోరుచుండుట జుమా వచియించితి మీవిధంబునన్
వినుము తెలుంగువార లతివేలభయంకరు లాహవంబునన్.

అసదృశవిక్రమాఢ్యు లభియాతిసమూహకృతాంతసన్నిభుల్
విస్తృతయశోవిశేషు లగు వీరత్రిలింగుల బాహుశక్తి నీ
వసదుగ నాత్మలోఁ దలఁచి యాహవముం బొనరింపఁజూచినన్
మసఁగి పరాభవాగ్నిశిఖ మాడ్చదె నేఁటి తురుష్కసంతతిన్.

ఆడిన మాట తప్పరు దయానిధు లాహవభీము లాంధ్రు లే
నాడును వారితో దుర మొనర్చి జయంబును బొందఁగోరుటల్
జూడ మహీధ్రమున్ తగలు శూరత దాకి కదల్ప నెంచుటే
వేఁ డయినం గలండె కొఱవిం దలగోకికొనంగ నోప్రభూ.

తెలుఁగుమగంటిమిం గెలిచి ధీరతురుష్కులు సాహసంబు వ
ర్ధిల సమరస్థలిన్ బహాఉదీనుని బట్టఁగ నేర్తురం చెదన్
తలఁచుచు నుంటివేని వసుధాపతి యయ్యది కొండ త్రవ్వి చి
ట్టెలుకను బట్టుటే యగు గదే మన కీపని కూడ దోప్రభూ.

కూరిమి గల్గువో నొడలు కోసి యొసంగుచునుంద్రు, కొంగుబం
గారము లాశ్రితావళి, కకారణబంధులు సజ్జనాళికిన్
శూరత కిక్క లాతెనుఁగుజోదులు కావున నెట్టివారికిన్
వారలతోడి పోరు తలప్రాణము దోఁకకు దెచ్చు నోప్రభూ.

అన విని తుగ్లు కిట్లనియె నాంధ్రులతోడ దురంబొనర్పగా
మన కజయంబు చేకురును మానవనాథ యటంచు మీర లి

ష్ఠన విని యుంటి నిక్క మల యాంధ్రులతోడ దురం బొనర్పఁగా
మనక జయంబు కూడు ననుమానము లే దిది నమ్ము డెంతయున్.

ఏటికి చెప్పఁజూతు రిపు డింతగ నాకడ బందమాట లీ
నాఁటికి తావకీయరసనల్ రిపుసైన్యపరాక్రమంబు బా
హాటముగా పఠించె; హత మయ్యెనె మీ భుజవిక్రమంబు బో
రాట మనంగ జిత్తముల రాయిడి బొందఁగనేల మీరిటుల్?

సరసత్వంబున కాటపట్టు లనియున్ సత్యంబు వాకిళ్లటం
చెరుగంగావలె తెల్గువారి నని యెంతే బల్కుచున్నారు మీ
రరయంగా నలయాంధ్రదేశజులు నిత్యారంభశూరుల్ వసుం
ధరలోనన్ బహునాయకత్వమున నాంధ్రవ్యూహముల్ రూపఱున్.

జననుతి గన్న యాంధ్రజనసద్గుణవృక్షచయంబు చెంత నె
క్కాని ఘనగర్వనామకము క్రూరవనేభ మొకండు నిల్చె నా
వనకరి నైకమత్యవరబాణహతిన్ విదళింపకున్న నే
పున చెలరేగి యా సుగుణభూజములన్ పెకలింపకుండునే?

సకలశాస్త్రపురాణసారసంపదతోడ పూజనీయంబైన బుద్ధిబలము
సకలశాత్రవలోకసంహారణక్రియాప్రవణ మై మించిన బాహుబలము
సకలారివరదుర్గసముదాయలుంటాకమహిమ జెన్నొందిన మంత్రబలము
సకలరాజన్యమస్తకకోటిసుఘటితప్రాభవం బైన యర్థమ్ము బలము
గల్గ నేమాయె; నన్నియు గల్గి యైదువతన ముండనిగతి తెన్గువారిలోన
నైకమత్యము లేదాయె నైకమత్యహీను లగువారి వైభవం బెన్న నేల?
ఐకమత్యవిహీనులౌ నాంధ్రజనుల
బవరమున నోర్చు టెంతటి పని మనలకు
కంపిలమునకు బంపు డఖండసైన్య
మాంధ్రబలముల భుజగర్వ మపనయింప.

బౌద్ధమత పరిణామము

శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ

ఇప్పటికి రెండువేల సంవత్సరముల క్రిందట మన ఆంధ్రదేశవాసులకు అభిమానపాత్రమయిన మతము బౌద్ధము. ఆనాడు మన ఆంధ్రదేశమును బరిపాలించిన సాతవాహనకులజులయిన ఆంధ్రభూపతులు వర్ణాశ్రమ ధర్మపరిపాలకులగు వేదమతావలంబులును, యజ్ఞయాగాదివైదికకర్మనిరతులు నయినను తమ రాజ్యము నందలి ప్రజల ధర్మచింతను పెంపొందించి, వారి ఆదరానురాగములు బడసి రాజ్యాధికారమును బలపరచుకొనుటకై బౌద్ధధర్మము నభిమానించి పోషించిరి. దేశ పరిపాలకులైన మహారాజుల అభిమాన, పోషణముల వలన ఆంధ్రదేశమున బౌద్ధము ముమ్మరముగా వ్యాపించినది.

ఆంధ్రదేశీయులు ఆదిమబౌద్ధమునకు క్రొత్త జీవము పోసి, దానికి క్రొంగ్రొత్త తీర్పుతీరువుల నిచ్చిరి. ఆంధ్రుల చేతిలో బౌద్ధమునకు జనాకర్షకమయిన ఒక క్రొత్తదనమును, మిరుమిట్లుగొలుపు ఒక క్రొత్తతేజమును లభించినవి. ఆనాడు మన ఆంధ్రదేశము గొప్ప బౌద్ధపుణ్యక్షేత్రములతో కీర్తికెక్కి స్థానిక బౌద్ధులకును, భారతీయ బౌద్ధులకును మాత్రమే కాక సర్వబౌద్ధప్రపంచమునకును ఆరాధ్యమై గురుపదము నందినది. మన హృదయము నుద్దీపన మొనరించి, మన ప్రవర్తనను చక్కదిద్ది, మన జీవితమును కళాబంధురము కావించి, మన కంటికి సౌందర్యరసైక దృష్టిని ప్రసాదించి, మన ఆంధ్రజాతికి గొప్ప సంస్కారము కలిగించిన తొట్టతొలితటి ప్రజారంజకధర్మసంప్రదాయము బౌద్ధమే. బౌద్ధము తన నీతిబోధ ద్వారా ఉదాత్తములయిన గొప్ప గుణములను రంగరించి పోసి మనలను మానవులనుగా సరిదిద్దినది. అట్టి బౌద్ధము వందలకొలది సంవత్సరములలో బుద్ధుని నిర్వాణమునవంతరము అనేకపరిణామములను పొందినది.

బుద్ధుడు ప్రతిపాదించిన ధర్మము నవలంబించి, తదనుగుణముగ తమ జీవితమును చక్కదిద్దుకొనువారికి బౌద్ధులని పేరు. బుద్ధుడు ప్రతిపాదించిన మతము శీల ప్రధానమయినది. శీలమునే నేడు మనము నీతియని వ్యవహరించుచున్నాము. సర్వసంగపరిత్యాగము కావించి, సన్యాసాశ్రమమును స్వీకరించి, లోకముతోడి ఐహికవిషయసంపర్కమునకు దూరులై, బౌద్ధ త్రిరత్నములయిన బుద్ధ, ధర్మ, సంఘములను శరణమొంది అష్టాంగయోగమార్గము ననుసరించి ధార్మికజీవనమును గడపుట బౌద్ధుల విధి. ఈకారణమున మొట్టమొదట బౌద్ధధర్మము నాశ్రయించినవారందరును సన్యాసులు; భిక్షావృత్తిని జీవనము గడపిన బౌద్ధభిక్షువులు వీరు. బుద్ధుని యాదేశము ననుసరించి ఈ బౌద్ధ భిక్షువులు బుద్ధధర్మమును గ్రామగ్రామముల, దేశదేశముల ప్రచారముచేయుచువచ్చిరి.

బుద్ధునికి పూర్వమున నుండియు, బుద్ధుని కాలమునను గూడ ఉత్తరహిందూస్థానమునకును, దక్షిణాపథమునకును వర్తకవ్యాపారమును, రాకపోకలును విరివిగా జరుగుచుండెడివి. ఉత్తర, దక్షిణదేశములు రెంటికి నిర్ణీతమయిన రాజపథములు, వర్తకమార్గములు నుండెడివి. బౌద్ధము ఆదిమకాలమున గోదావరీతీరస్థము లయిన అస్సక (అశ్మక) ముళకము లను ఆంధ్రరాజ్యములందలి ముఖ్యనగరములను కోసలదేశరాజధానియైన సావత్థి (శ్రావస్తి) తో గలుపు వర్తకమార్గము లుండినట్లు బౌద్ధవాఙ్మయమువలన దెలియుచున్నది. మగధనుండి ఈ మహావణిక్పథముల ప్రయాణముచేసి బౌద్ధసన్యాసులు ఆంధ్రదేశమున కేతెంచి బుద్ధసందేశమును

పించుచుండిరి. బుద్ధుడు ఉత్తరదేశమున తన ధర్మమును బోధించుచున్న నాటినుండియే ఆ మహాపురుషుని దివ్యవాక్కు ఆంధ్రహృదయము నాకర్షించినది. దక్షిణాపథమునుండి యనేకులు ఆ మహాత్ముని దివ్యసందేశమును విని ఆయనను సందర్శించుట కుత్తరదేశమున కరుగుచువచ్చిరి. ఆయనను సందర్శించుటయే కాదు, ఆయనజీవితమును రూపకముగ రచియించి ప్రదర్శింపుచువచ్చిరి. దక్షిణాపథము (దక్కను) నుండి వెళ్లిన నటులు శోభావతీనగరాధిపతిసమక్షమున బుద్ధనాటకమును ప్రదర్శించి రనియు, అందు నాటకాభిసంధాత (*director*) యే బుద్ధపాత్రమును, తదితరులు బౌద్ధభిక్షుకపాత్రములను ధరించి వినిపించి రనియు అవదానశతక మను బౌద్ధగ్రంథమువలన దెలియుచున్నది. క్రీస్తుశకము మూడవ శతాబ్దినాటికే అవదానశతకము చీనాభాషలోని కనూదిత మగుటచేత అది యంతకు చాలకాలమునకు పూర్వమే రచియింపబడి యుండవలె ననుట నిస్సంశయము. శోభావతీనగరము ఉత్తరహిందూస్థానములోనిది. ఇది బుద్ధుని జన్మభూమి యని కొంద అనుచున్నారు. శ్రీ పి. సి. ముకర్జీ గారు ఈ నగరము నేపాలుదేశమునందు తెరైలోని ఇప్పటి అరోరాగ్రామమే యని నిర్దేశించియున్నారు. ఇట్టిదే మరొక్క నాటకమును గురించిన ప్రస్తావము తిబెత్తులోని కంజూర్ గ్రంథాలయములో ఒక గ్రంథమున గలదని ప్రాచ్యవిజ్ఞానపరిశోధకపండితులయిన సిల్వెయిన్ లెవీగారు వ్రాయుచున్నారు. దక్కనుదేశమునుండి వచ్చిన నటు డొకడు మహాబోధి (*Enlightenment*) నందువరకు బుద్ధుని జీవితమును నాటకముగా రచియించి బింబిసారమహీపతిసమక్షమున ప్రదర్శించెనట. బింబిసారుడు శైశునాగవంశజుడయిన మగధరాజ్యాధిపతి ; బుద్ధునికి సమకాలికుడు. ఈ పూర్వోక్తోదాహరణములవలన ఉత్తర, దక్షిణదేశములకు రాకపోకలు విరివిగా సాగుచుండె ననియే కాక దక్షిణాపథవాసులను బుద్ధజీవితమును, బుద్ధధర్మమును అధికముగ నాకర్షించిన వనికూడ తెలియుచున్నది.

ఆంధ్రదేశమున అప్పటికే వేదమతము వ్యాపించినను అది యజ్ఞయాగప్రధానమయిన దగుటచేత సామాన్యజను లవలంబింప రానిదయి, వారిలో మతవిషయకమయిన ఉత్సాహమును పొంగింపలేకపోయెను. అందువలన నది త్రైవర్ణికుల ధర్మముగనే నిలిచిపోయినది.

కాలక్రమమున బౌద్ధాచార్యులు తమ వాక్చాతుర్యముచేతను, వాదనైపుణి చేతను సామాన్యజనులనే కాక బ్రాహ్మణులనుగూడ ఆకర్షించి వారికి మత మిప్పించుచువచ్చిరి. ఈ కారణమున బౌద్ధము మన దేశమున ప్రబలిన మొదటి దినములలోనే బౌద్ధమతావలంబులై, బౌద్ధమతధర్మ విద్యలందు ప్రావీణ్యమును సంపాదించిన, వేదవిజ్ఞానసంపన్నులయిన బ్రాహ్మణులే కొంద ఉండిరి. ఈ విధమున బౌద్ధము ఆంధ్రదేశమున సామాన్యజనులలోమాత్రమే కాక అగ్రవర్ణములవారిలో సయితము మందమందముగానైనను సుస్థిరముగా నెలవు కుదుర్చుకొనగలిగెను. బుద్ధుడు నిర్వాణము నొందిన కొలదికాలమునకే బౌద్ధధర్మావలంబకులయిన బౌద్ధులు అంతయెక్కువగ గాకపోయినను తగినంతమంది యుండిరి. పరిమితసంఖ్యాకులయిన ఈ యాంధ్రబౌద్ధుల పట్టుదలవలనను, ఉత్సాహమువలననే బౌద్ధసంఘమున ఆంధ్రులకు గొంత ప్రాముఖ్యము లభించుటయే కాక బౌద్ధమతమున అనేకపరిణామములు సంభవించినవి.

బుద్ధుడు నిర్వాణము నొందిననాటినుండి అశోకవర్ధనచక్రవర్తి పాటలీపుత్రసింహాసన మెక్కి పరిపాలనము చేయువరకు గల మధ్యకాలమున బౌద్ధమతచరిత్రలో పేర్కొనదగినవి ముఖ్యముగా మూడే మూడు విషయము లున్నవి. అవి యేవన, (౧) బుద్ధుడు మహాపరినిర్వాణము నొందినవెనువెంటనే రాజగృహమున జరిగిన ప్రథమబౌద్ధసంగీతి; (౨) బుద్ధుడు మహాపరినిర్వాణము నొందిన వందసంవత్సరముల యనంతరము వైశాలిలో జరిగిన ద్వితీయబౌద్ధసంగీతి ; (౩) మౌర్యవంశనిస్తారకు డశోకవర్ధనుని కాలమున మగధ రాజధానియైన పాటలీపుత్రనగరమున జరిగిన తృతీయబౌద్ధసంగీతి.

బుద్ధుడు జీవించియున్నంతకాలమును ఆ మహాత్ముడు బోధించిన ధర్మములును, నీతులును, నిర్దేశించిన ఆచారవ్యవహారనియమములును గ్రంథస్థము కాలేదు.

బుద్ధుడు నిర్వాణము నొందిన అనతికాలమునకే వాటి నన్నిటిని గ్రంథస్థము గావించుటకై బౌద్ధసన్యాసు లందరును జేరి ఒక మహాసభను రాజగృహనగరమున సమావేశపరిచినారు. బౌద్ధాచారవ్యవహారధర్మనిర్ణయము విషయమున జరిగిన బౌద్ధాచార్యమహాసభకే బౌద్ధసంగీతి యని లోకవ్యవహారము. మొదటి సంగీతి జరిగిన కొద్దికాలమునకే బౌద్ధసంఘమునందలి వృద్ధులకును, యువకులకును అభిప్రాయభేదములు కలిగి ఉభయుల మధ్య పెద్ద యంతర మేర్పడినది. దీనికి బౌద్ధసాంఘికులలో కొందరు, ముఖ్యముగా వృజిదేశీయబౌద్ధభిక్షువులు (వజ్జియులు) ఆఃలంబించుచువచ్చిన పూర్వాచారవిరుద్ధమయిన ప్రవర్తనయే, అలవాటులే కారణ మని కొందరందురు.

మొట్టమొదటిమారు ఈ యనాచారములను గని పెట్టినవాడు వైశాలిలో నివసించుచుండిన యశాభిధానుడైన స్థవిరుడు (థేరుడు). ఈ యనాచారములవలన బౌద్ధసంఘమునకు ప్రమాదము గలుగునని వాటిని ఖండించి యితరవృద్ధబౌద్ధసన్యాసులకీవిషయమును దెలియజేసెను. క్రమముగా బౌద్ధులలో ఈ యనాచారములు ప్రబలుచుండుటవలన ఈ ప్రమాదమును నివారించుటకై యతడు కౌశాంబికి వెళ్లి, యచ్చటి స్థవిరులను గలసికొని వారికిని, పిదప అవంతిలోని స్థవిరులకు వర్తమాన మంపి వారికిని ఈ విషయమును దెలిపి, కర్తవ్యమునుగురించి వారితో ఆలోచనలు జరపెను. అప్పుడీయనాచారములను ఖండించి యణచివేయుటకై పశ్చిమసంఘ మను పేర ఒక సంఘ మేర్పడెను. ఈ సంఘమువా రందరును మధ్యహిందూదేశమునందలి పడమటిభాగమునకు చెందినవా రగుటవలన వారి సంఘమున కాపేరు కలిగినది. యశస్థవిరుని నాయకత్వమున నేర్పడిన ఈ సంఘమువారి వాదన నెదిరించి, తమ ప్రవర్తనను సమర్థించుకొనుటకు మగధ, వైశాలి, వృజిదేశీయులయిన బౌద్ధభిక్షువులు ఒకసంఘముగా గూడిరి. వీరి సంఘమునకు ప్రాచ్యసంఘ మని పేరు. యశస్థవిరుని ప్రయత్నములకు ఫలితముగా బౌద్ధసంఘములో ప్రబలుచుండిన ఈ యనాచారములను గురించి చర్చించుటకై వైశాలిలో రెండవ బౌద్ధమహాసంగీతి జరిగినది. వివాదగ్రస్తములయిన విషయములను విచారించుటకు ప్రాచ్య, పశ్చిమసంఘములవారుభయులును ఒక్కొక్కరు నలుగురేసి ప్రతినిధుల నెన్నుకొనిరి. తా మవలంబించుచుండినవి పూర్వమునుండియు వచ్చు నాచారములలో కొద్దిపాటి విభేదములు కాని యవి యనాచారములు కావనియు, వాటిని నైరణసేయదగు ననియు ప్రాచ్యసంఘీయులు వాదించిరి; అవి సైపరాని యనాచారము లనియు, పూర్వాచారవిరుద్ధము లనియు పశ్చిమసంఘస్థవిరులు కంఠోక్తిగ బల్కిరి. ఉభయులకు నీవిషయమున ఏకాభిప్రాయము కుదురలేదు. స్థవిరు లందరు ఏకమై అనాచారపరులందరు బౌద్ధధర్మసంప్రదాయవ్యతిరేకులని తీర్మానించి, అట్టివారిని సంఘబహిష్కృతులను గావించిరి. ఈ మహాసంగీతిలో స్థవిరుల సంఖ్య తక్కువగను, తదితరబౌద్ధభిక్షువుల సంఖ్య యధికముగను ఉండెను. సంఘబహిష్కృతు లందరు వెంటనే వేరు సమావేశమును జరిపి తా మవలంబించునవి అనాచారములు కావనియు, ధర్మసమ్మితము లనియు, స్థవిరుల చర్యయు, తీర్మానములును అక్రమమయిన వనియు తీర్మానించిరి. చివరి కెట్లయిననేమి, స్థవిరులకును, సంఘబహిష్కృతులయిన తదితరులకును ఈవిషయమున ఏకీభావము కుదరక, బుద్ధనిర్వాణానంతరమున వందసంవత్సరములకు బౌద్ధసంఘమున చీలిక యేర్పడినది. కాలక్రమమున ఈ చీలిక మరింత పెద్దదయి ఉభయులును ఒకరికొకరు దూరమయిరి. దానితో వా రొండొరుల కాచారవ్యవహారములలోనే కాక వారు ప్రమాణములుగ స్వీకరించిన మతగ్రంథములలో సయితము భేద మేర్పడినది.

థేరులకును, తదితరసాంఘికులకును ముఖ్యముగా ఈ విభేదము దశవస్తువుల విషయమున (దశవత్థూని) కలిగినది. అభిప్రాయభేదకారకములైన ఈ పదివిషయములును బౌద్ధసన్యాసులు పాటించవలసిన ఆచారనియమములకు సంబంధించిన వగుటచేత వీటివలన బౌద్ధసంఘమున గొప్ప యలజడి పుట్టినది; అశాంతి ప్రబలినది.

ఈ యశాంతికి మూలకారణములయిన నిషిద్ధకార్యములు (చేయగూడని పనులు) ఇవి:

(౧) 'సింగిలోణకప్పా' — అవసరమయినప్పుడుపయోగించుకొనుటకు శృంగము (కొమ్ము)లో పోసి ఉప్పును కూడ దీసికొనిపోవుట.

(౨) 'ద్వ్యంగులకప్పా' — అపరాహ్ణానంతర భోజనము. సూర్యుని యెండనీడ రెండంగుళముల (*digits*) పొడవుమాత్రమే యున్నపుడు భోజనము చేయుట కూడని పని.

(౩) 'గామంతరకప్పా' — ఇరుగుపొరుగు గ్రామముల కరిగి యచ్చట రెండవతడవ భోజనము చేయుట. ఇది అమితభోజన మను దోషము క్రిందికి వచ్చును.

(౪) 'అనుమతికప్పా' — ముం దొకపని చేసి గురువాచార్యానుమతిని తరువాత పొందుట.

(౫) 'అమథితకప్పా' — భోజనానంతరము పాల మీగడ తినుట.

(౬) 'జాతరూపరజతం' — వెండి, బంగారములు బహుమతులుగాను, కానుకలుగాను అంగీకరించుట.

(౭) 'అదసకం నిసీదనం' — అంచులులేని ఆసనమున ఉపవసించుట.

(౮) 'ఆచిణ్ణకప్పా' — చేసినపనిని సమర్థించుకొనుటకొరకు పూర్వదృష్టాంతములను ప్రమాణముగా నుదాహరించుట.

(౯) 'ఆవాసకప్పా' — ఒకటే ఉపవాసవ్రతమును (ఉపోసథ) ఒకటే సీమలో వేరువేరు స్థలములలో గాని, వేరువేరు దినములలో గాని ఆచరించుట.

(౧౦) 'జలోగింపాతుం'(?) — ఇంకను పులిసి కెక్కని తీయని తాటికల్లు త్రాగుట.

వృద్ధాచార్యులయిన స్థవిరులకును, తదితర బౌద్ధ భిక్షు లనేకులకును పైనుడివిన దశవస్తువులను (దశవస్తువులు) కలహభేదకారణమయిన నిషిద్ధాచారములు. సదాచారములు కావని స్థవిరులు. ద్వితీయమహా సంగీతియనంతరము స్థవిరులు అనాచారపరులయిన సాంఘికులను బౌద్ధసంఘమున చేర్చుకొనక బహిష్కరించుటచేత వారొక ప్రత్యేకసంఘముగాను, ప్రత్యేక సంప్రదాయముగాను ఏర్పడిరి. సంఘమునుండి బహిష్కరించిన స్థవిరులకంటె సంఘబహిష్కృతులయిన వారే ఎక్కువమంది యుండుటచేత వారి సంఘమునకు మహాసంఘ మనియు, వారికి మహాసాంఘికు లనియు పేరు కలిగినది. స్థవిరసంఘము నాటినుండి 'థేరవాద సంప్రదాయ' మని వ్యవహరింపబడుచువచ్చినది. తమ సంప్రదాయమునకు మహాసాంఘికులు 'ఆచారియవాద సంప్రదాయ'మని పేరిడికొనిరి.

ఈ సందర్భమున మరియొక విషయమునుగూడ చెప్పవలసియున్నది. థేర, మహాసాంఘిక విభేదమునకు కారణము పైని చెప్పిన దశవస్తువులు కాక మహాదేవాచార్య ప్రతిపాదితములైన పంచసిద్ధాంతములని కొందరందురు. బౌద్ధవాఙ్మయమును తరచి చూచినయెడల దానిలో ఈ రెండు కారణములను గానవచ్చును. అయితే దశవస్తువులు కారణమన్న గ్రంథములు పంచసిద్ధాంతముల ప్రస్తావము నెత్తవు; అట్లే పంచసిద్ధాంతములు కారణమన్నవి దశవస్తువుల సంగతి నెత్తవు. సింహళద్వీపగాథలును, వినయమునకు సంబంధించిన వేరువేరు ప్రతులును బౌద్ధసంఘములోని ఈ చీలికకు దశవస్తువులు కారణమని చెప్పును; బౌద్ధసంప్రదాయములను గురించి తెలుపు ఉత్తరకాలీనబౌద్ధసంస్కృతగ్రంథముల చీనా, టిబెత్తుభాషానువాదముల ననుసరించి యది మహాదేవ ప్రతిపాదితములయిన పంచసిద్ధాంతములవలన నేర్పడినది. ఈ పంచసిద్ధాంతములలో అయిదవ సిద్ధాంతము మన కిపుడంత ముఖ్యమయినది కాదు. మిగిలిన నాలుగు సిద్ధాంతములును ఇవి:

(౧) తనకు తెలియకయే ప్రలోభమువలన అర్హంతుడు పాపము చేయవచ్చును. (పాపకార్యము నొనరించుట సంభవము)

(౨) ఒకడు తా నర్హంతుడు కావచ్చునుకాని ఆ విషయ మతనికి తెలియకపోవచ్చును.

ఆంధ్రులు - చరిత్ర*

శ్రీ నేలటూరి వెంకటరమణయ్య

'ఆంధ్రులు-చరిత్ర' యనునది ప్రస్తుతము చర్చింపదలపెట్టినవిషయము. మొట్టమొదట నాంధ్రు లెవ్వరో విచారించుటయుక్తము. ఆంధ్రులన ఆంధ్రదేశవాసులు; ఆంధ్రదేశ మన నిప్పుడు తెనుగుభాషను మాటాడు జనులు నివసించు దేశముఅని సర్వసాధారణముగా మనము అభిప్రాయపడవచ్చును. కాని చరిత్రపరిశోధకులలో పెక్కండ్రు దీనితో నేకీభవింపరు; ఆంధ్రులును తెనుగువారును నొక్కరు గారు; తెనుగువారి కాంధ్రులతో నెట్టి సంబంధమును లేదు. తెనుగుదేశ మాంధ్రుల నివాసస్థానము గాదు; ఆంధ్రు లాడిన భాష తెనుగు కాదు; అది ప్రాకృతము అని వాదించు చరిత్రపరిశోధకు లెందఱేనియు గలరు; వీరి వాదము సర్వము నంగీకార్యము గాకపోయినను నందు నిజము కొంత లేకపోలేదు. ఆంధ్రుల యాదిమనివాసస్థానము తెనుగుదేశము గాదు. ఉత్తరపారశీకమునం దంక్షునదీతీరమున నాంధ్రులు నివసించుచున్నట్లు కొన్ని పురాణములందు కలదు; వింధ్యప్రాంతదేశమం దుండినట్లు ఐతరేయబ్రాహ్మణము నందు జెప్పియున్నది. గంగాతీరమునం దుండిరని మఱి కొన్ని గ్రంథములందు కానవచ్చుచున్నది. మఱియును ఆంధ్రజాతికి చెందిన ప్రాచీనశాతవాహనవంశజులు దమ శాసనముల నన్నిటిని ప్రాకృతభాషయందు బ్రకటించిరి. అట్లే శాతవాహనవంశజుల నాశ్రయించి గ్రంథరచన చేసిన గుణాఢ్యాదికవులును దమ గ్రంథములను బ్రాకృతభాషయందే విరచించిరి. మఱియు క్రీ.శ. ౭వ శతాబ్దమునకు బూర్వము తెనుగుభాష యుండెనని నిరూపింపదగిన ఆధారము లెవ్వియు లేవు. కావున నాంధ్రుల యాదిమనివాసస్థాన మిప్పటి తెనుగువారు నివసించు దేశము గాదు; వారి భాష తెనుగు కాదని యొప్పుకొనవలసియున్నది. కాని యాంధ్రులు వేఱు, తెనుగువారు వేఱనుట నిజము గాదు. ఆద్యమున నాంధ్రుల నివాసస్థాన మెద్దియైనను బౌద్ధ మౌర్యయుగములనుండియు దక్షిణాపథమున గొంచె మించుమించుగ నిప్పటి తెనుగుదేశమునందే యుండినట్లు బౌద్ధవాఙ్మయమువల్లను, మౌర్యశాసనములవల్లను, గ్రీకుగ్రంథముల వల్లను విదితమగుచున్నది. మఱియు నాంధ్రపథము, శాతవాహనరాష్ట్రము, శాతవాహనకోట మున్నగు స్థలములును, నాంధ్రికానదియు నిప్పటి తెనుగుదేశమునందే యున్నవి. ఇంతియ కాదు; శాసనములందును, వాఙ్మయమందును క్రైస్తవశకప్రారంభశతాబ్దములనుండియు నాంధ్రు లను పేరు తెనుగువారికే చెల్లుచున్నది. కావున మొట్టమొదట నాంధ్రు లెచ్చట నివసించుచుండినను బౌద్ధయుగప్రారంభమప్పటికే వారు ఇప్పటి తెనుగుదేశమునకు వచ్చి యచ్చట స్థిరనివాసము లేర్పఱచుకొనిరి. అప్పటినుండియు నది యాంధ్రావని యాయెను.

ఈసందర్భమున బరామర్శింపదగిన యంశ మొక్కటి కలదు. జాతిచే నాంధ్రు లెవ్వరు? ద్రావిడు లని కొందఱు ఉద్ఘోషించుచున్నారు; ఆర్యు లని మఱి కొందఱు వాదించుచున్నారు. విషయమును నిష్పక్షపాతముగ విమర్శించిచూచితి మేని పైవాదములయం దేదియు సత్యము గాదని తెల్లము గాగలదు. మొట్టమొదట మన మొక విషయమును దృక్పథమునం దుంచుకొనవలసియున్నది. ప్రపంచమునం దెచ్చటను స్వచ్ఛ

* ఇది ౧౯౫౪ డిసెంబరు ౧౨వ తేదీనాడు వాల్తేరు ఆంధ్రవిశ్వవిద్యాలయయూనియన్ వారు చేసిన ఆంధ్రవారోత్సవసందర్భమున నిచ్చిన యుపన్యాసము.

ైన జాతి లేదు; అన్నియు మిశ్రజాతులే. మాటవరు
ు ఆంధ్రజాతి యాద్యమున స్వచ్ఛమైనదని చెప్ప
ందను. వీ రార్తిరాపథికులు. అంశువదీతీరమునుండి
ొకపోయినను గంగాతటమునుండియో, వింధ్యాద్రిసాను
ేములనుండియో యిప్పటి తెనుగుభూమికి వలసవచ్చి
నివాసము లేర్పఱచుకొనిరని యింతకుపూర్వము
్పియున్నాడను. ఆంధ్రులు వలసవచ్చినప్పుడు
ుగుదేశము నిర్మానుష్యమైన కాడు కాదు. రామా
ణకాలమప్పటికే గోదావరీతటదేశమునకు జనస్థాన
ు పేరు వచ్చినది. ఇప్పటి యాదిమజనులు ఖోండులు,
ములను నాటవికజనులని శాస్త్రజ్ఞుల యభిప్రాయము.
్మట దేశమును ద్రావిడు లాక్రమించుకొనిరి. తరు
ే నాంధ్రు లేతెంచిరి. ఈ మూడుజాతుల సంయో
ువలన స్వచ్ఛమైన యాంధ్రజాతి మిశ్రమజాతిగ
ినది. ఆంధ్రద్రావిడసంయోగమువలన కొన్ని
్పులు గలిగినవి. వీనియందు ముఖ్యముగ స్మరణ
ంచుకొనదగినది భాషాత్మకమైనది. ఆంధ్రుల
ు ప్రాకృతమని చెప్పియున్నాను; ద్రావిడుల
ు యరవము. ఉభయజాతుల కలయికవలన భాషా
కర్య మేర్పడినది. ప్రాకృతద్రావిడభాషల
ోగమువలన రెండు నూతనభాష లేర్పడినవి.
్పున తెనుగు, పశ్చిమమున కన్నడము.
్పున ద్రావిడులకంటె నాంధ్రుల సంఖ్య యధిక
టచే దూర్పునాటి యాంధ్రుల భాషయందు
ృతప్రాకృతశబ్దజాలము మెండుగ నిలిచెను;
ముమున నాంధ్రులకంటె ద్రావిడుల సంఖ్య యధిక
ుచే బశ్చిమాంధ్రుల పలుకుబడి ద్రావిడపద
ుష్ట మాయెను. ఇట్లేర్పడిన నూతనభాషలవల్ల
్రమున నొక్కటైయుండిన యాంధ్రజాతి రెండు
ులై చీలినది. తూర్పున ఆంధ్రుల సంఖ్య
ిమునుటచే దాని కాంధ్రదేశ మనుపేరు
యాయెను; పశ్చిమము గర్ణరాజులపేర కర్ణాటక
్రఖ్యాతినందెను. ఆంధ్రకర్ణాటకు లిట్లు వేర్పడి
ులు ప్రభుత్వములక్రింద మెలసినను వారి
ృతి యొక్కటియే. ఈ కారణముచే దక్షిణా
ందలి యన్యప్రజలకంటె నాంధ్రకర్ణాటకుల

కొండోరులతో నెక్కుడు సామ్యము కలిగినది; మఱియు జరిత్రయుగమున గల్గిన పరస్పరసంసర్గము వలన నిది స్థిరమై నిలిచినది. ఈసందర్భమున జ్ఞప్తికి దెచ్చుకొనదగినది చాళుక్యులదండయాత్ర. చాళుక్యులు కర్ణాటకులు; క్రీ. శ. ౭ వ శతాబ్దపూర్వార్ధమున వీరి ప్రభువు ఇమ్మడి సత్యాశ్రయపులకేశివల్లభుడు పూర్వ సముద్రతీరమందు కృష్ణాగోదావరీమధ్యస్థితాంధ్రదేశ మును జయించి యచట దన తమ్ముని కుబ్జవిష్ణుని బ్రతి ష్ఠించెను.

చాళుక్యాగమనముతో దెనుగు దేశచరిత్ర యం దొక నూతనయుగ మారంభమగుచున్నది. జాతీయజీవ నము బహుళముగ మాఱిపోయినది. ఇమ్మడి పులకేశి వల్లభుని విజయముచేత్ల తీరాంధ్రమున వేంగీమండల మున నొక నూతనరాజవంశ మేర్పడుటయేకాక, జన సామాన్యము మిశ్రీభూతమాయెను. చాళుక్యు లాంధ్ర మండలమును జయించి యందు స్థిరనివాసము లేర్ప ఱచుకొన్నప్పుడు వారు తమతోగూడ తమ స్త్రీజన మును, బరివారమును దోడ్కొనివచ్చిరి. మఱియు దమ యధికారమును నిలబెట్టుకొనుటకొఱకు చతురంగ బలముల వెంటబెట్టుకొనివచ్చిరి. వీరందఱును గర్ణాట కులే; వీరి యధికారముక్రింద రాజ్యపాలన నెఱవర్చు టకు వచ్చిన యుద్యోగులును, సకలనియోగిజనులును గర్ణాటకమునుండియే వచ్చిరి. వీరి నాశ్రయించిన బ్రాహ్మణులును, వర్తకము నభివృద్ధిజేసికొనుటకొఱకు వణిజులును, వీరికి గొలువుసేయుటకు శూద్రప్రజయు గర్ణాటకమునుండియే వచ్చి తీరాంధ్రమున స్థిరముగ నిలిచిపోయిరి. ఇట్లు కలిగిన ప్రజాసమ్మిశ్రణమువలన నాచారవ్యవహారములందు కొంత మార్పు కలిగినది. ముఖ్యముగ నీ మార్పు భాషయందు పొడచూపినది. చాళుక్యరాజ్యస్థాపనయైనదాది రాజభాష కన్నడ మాయెను; రాజులే కాక వారి యుద్యోగులును, పరి జనులును, మఱియు దూర్పుతీరమున స్థిరనివాసము లేర్ప ఱచుకొనియుండిన అన్యకర్ణాటకులును కన్నడమునసే భాషించువారు. రాజకీయవ్యవహారములన్నియు దేశ భాషయగు తెనుగునందే నడచుచువచ్చినను చాల కాలమువఱకును చాళుక్యులకు వారి మాతృభాషయగు

కన్నడముపై నాదరము దగ్గలేదు: ఈ కారణమువల్ల కన్నడపలుకుబడులు, మాటలు పెక్కు తెనుగున బ్రవేశించినవి; భాషయందలి శబ్దజాల మిట్లు విస్తరించినను దాని పరిశుద్ధత చెడినది. మహమ్మదీయరాజుల కాలమున నరబీపారశీభాషల సంపర్కమువల్లను, నాంగ్లేయ పరిపాలనయందు ఆంగ్లభాషాసంపర్కమువల్లను నెట్టి మార్పు గలిగెనో యంతకుమించిన మార్పు కన్నడభాష పొత్తువలన చాళుక్యయుగమున దెనుగున గన్పట్టినది.

క్రీ. శ. ౧౧-౧౨ శతాబ్దములలో ద్రావిడుల కలయికవలన గొంచె మించుమించుగ నిట్టి మార్పే మరల గలిగినది. ప్రథమశక్తివర్మ వేంగిసింహాసనము నెక్కినప్పటినుండియు బూర్వచాళుక్యచోళరాజకుటుంబము లకు వివాహసంబంధము లేర్పడెను; వేంగిరాజులు చోళచక్రవర్తుల కరిగాపులైరి; పూర్వచాళుక్యరాజ్యమునం దరవవారికి రానురాను పలుకుబడి హెచ్చజొచ్చెను; రాజరాజనరేంద్రుని నిర్యాణానంతరము వేంగిరాజ్యము చోళసామ్రాజ్యమున లయమై ప్రత్యేకతను గోల్పోయినది. రాజరాజనరేంద్రుని పుత్రుడైన కులోత్తుంగచోళదేవు డుభయరాజ్యముల కధిపతియైనను నతఁ డరవలలో గలిసిపోయెను. అతని యవ్వయు, దల్లియు జోళులయింటి యాడబడుచులు; చాళుక్య రక్తముకంటె జోళరక్తమే యతని దేహమున నెక్కువగ బ్రవహించుచుండినది. అతఁడు పెరిగి పెద్దవాడై విద్యాబుద్ధులు గఱచినది చోళచక్రవర్తియాస్థానమున నే; పెండ్లాడినది మేనమామయగు చోళచక్రవర్తి యిమ్మడి రాజేంద్రదేవుని పుత్రిక యగు మధురాంతకీదేవి నే; కావున నతఁడు చాళుక్యవంశమునకును, రాజేంద్రదేవు డను జన్మనామమునకును స్వస్తిచెప్పి యరవల గలిసి కులోత్తుంగచోళుఁ డను నామమును ధరించుట సహజమే. ఇతని వంశీకులు సంపూర్ణద్రావిడు లగుట యందు వింత లేదు. కులోత్తుంగుడును, నతని సంతతి వారును దేశపరిపాలన దమ యరవ యుద్యోగస్థుల మూలముననే సాగించిరి. పెక్కండ్రు ఆంధ్రదేశమున స్థిరనివాసము లేర్పఱచుకొనిరి. నేటి యాంధ్రబ్రాహ్మణ్యమున మూపవరంతు ద్రావిడబ్రాహ్మణులు గలరు. వీరితోపాటు అరవకరణ యరవవెలమ చేరి ముదలియారు పిళ్ల లనేకులు ఆంధ్రదేశమున నివసించుచున్నారు. వీరియందనేకు లీ చాళుక్యచోళరాజుల కాలముననే యాంధ్రదేశమునకు వచ్చి యచ్చట నెలకొని యాంధ్రులలో గలిసిపోయిరి.

ఈ జాతుల సమ్మేళనచరిత్ర ఇంకను నెంతయేనియు గలదు; కాని ఆంధ్రజాతి కొందఱనుకొనునట్లు స్వచ్ఛమైనది కాదని నిరూపించుటకు పై రెండుదాహరణములును జాలును. వారు కేవల మార్యులును గారు, ద్రావిడులును గారు; ఆంధ్రులు మిశ్రజనులు. అట్లగుట వలన వారియెడ న్యూనత నారోపించుచున్నానని యెంచరాదు. జాతిమిశ్రణ న్యూనతను సూచింపదు; ప్రపంచమున వాసికెక్కి గొప్ప సామ్రాజ్యములను నిర్మించి నాగరికతాభ్యుదయమునకు బ్రధానకారణభూతులైన యవనరోమకపారశీకాంగ్లేయాదులు మిశ్రజనులే. జాతిసమ్మేళనమే వీరి యౌన్నత్యమునకు గారణమని పరిశోధకపండితు లభిప్రాయపడుచున్నారు. ఇది సత్యమని విశ్వసించుచున్నాను.

భారతీయప్రజలలో నాంధ్రులు మొదటిబంతికి జెందినవారు. డంబముకొఱకు చెప్పిన రిత్తమాట కాదు ఇది. వారి ఘనకార్యములే వారి కీ స్థానమును జేకూర్చినవి. ఆంధ్రులు సామ్రాజ్యనిర్మాతలు. భారతదేశచరిత్రయందు సుప్రసిద్ధినందిన సామ్రాజ్యములు రెండు వారిచే సృజింపబడినవి. ఇందు మొదటిది ఆంధ్రశాతవాహన సామ్రాజ్యము. ఐతరేయబ్రాహ్మణకాలమునుండియు నాంధ్రులు భరతఖండమున నుండినను వారి రాజకీయ స్థితిగతులను దెలియజేయు సాధనము లెవ్వియు లభ్యపడలేదు; మౌర్యయుగప్రారంభమున వారు ముప్పది దుర్గములచేతను, లక్ష పదాతులచేతను, రెండువేల గుఱ్ఱములచేతను, వేయియేనుగులచేతను సంరక్షితమైన పురగ్రామఘోషమగు విశాలరాజ్యమున కధిపతు లని తెలియవచ్చుచున్నది; కాని యది యేకరాజ్యమో, పెక్కు రాజ్యముల కూడికవలన నేర్పడిన సంయుక్త సంస్థానమో నిశ్చయించుటకు వీలులేదు; కాని యశోక మౌర్యుని యనంతరము శాతవాహనవంశజుల యాధిపత్యముక్రింద నాంధ్రులు స్వతంత్రులైరి; క్రీస్తుజన్మమున కించుకముందు కాణ్వవంశజుల యధికారమును

గూలద్రోసి పాటలీపుత్రమును స్వాధీనపఱచుకొని మగధసామ్రాజ్యమున కధిపతులై భారతావనియందు జాలభాగమును దమ యేలుబడిక్రిందికి దెచ్చుకొనిరి. సాతవాహనసామ్రాజ్యము క్రీ. పూ. ౨౪౦ వ సంవత్స రమునుండి క్రీ. శ. ౨౨౦ వఱకును ౪౬౦ సంవత్సర ములకాలము వెలసినది. ఇంత దీర్ఘకాలము మఱి యే రాజవంశమును భరతఖండమున పరిపాలించియుండ లేదు. ఆంధ్రు లింత దీర్ఘకాలము పృథివీపరిపాలన మొనర్చియున్నను, వారి చరిత్రనుగూర్చికాని, వారి పాలనక్రింద నడచిన విశేషచరిత్రాంశములను గూర్చి కాని మనకు దెలిసిన విషయ మత్యల్పము. మన యౌదా సీన్యమే మన యజ్ఞానమునకు ముఖ్యకారణము. ఆంధ్రుల ముప్పదిదుర్గములును, పురములును నడ బాడ లేక మాయమై పోలేదు; అవి నశించిపోయినను వాని యవ శిష్టములు భూగర్భమున దాగియున్నవి. ప్రాచీనస్థలము లను గుర్తించి వానిని ద్రవ్విన నివి లభ్యము కాగలవు. వాని నాధారపఱచుకొని యాంధ్రుల పూర్వచరిత్రను బునర్నిర్మాణము సేయుట యసాధ్యకార్యము గాదు.

ఆంధ్రసాతవాహనసామ్రాజ్యమును గూర్చి మనకు దెలిసిన విషయ మల్పమైనను వారి యేలుబడిక్రింద నడ చిన కొన్ని ముఖ్యాంశములను స్థూలముగ వివరించుట కవకాశము గలదు. మొదట పేర్కొనదగినది ధర్మోద్ధర ణము. శకయవనపహ్లవాదివైదేశికజాతుల రాకవలన పశ్చిమోత్తరభారతదేశము పరహస్తగతమాయెను. కుల ధర్మములు గూలిపోయెను; హిందూసంఘబంధములు సడల నారంభించెను; సంస్కృతికే చేటు వాటిల్లెను. వైదేశికులతో బ్రతిఘటించి హిందూస్వాతంత్ర్యమును నిలబెట్టుటకును, హిందూధర్మమును బునరుద్ధరించుటకును దగిన ప్రభు వెవ్వడును ఉత్తరాపథమున లేడాయె. కావున నా కార్యభారము ఆంధ్రసాతవాహనరాజుల భుజములపై బడెను. గౌతమీపుత్ర శ్రీశాతకర్ణి ధర్మ సంరక్షణకు నడుముగట్టి శకయవనాదుల నోడించెను. ఈ విజయమువలన ఆంధ్రసామ్రాజ్యము విస్తరించుటయే కాక, వైదేశికు లనేకులు సనాతనధర్మము నంగీకరించి హిందువులైరి. రెండవది ద్వీపాంతరమున వలసరాష్ట్ర సంపాదన. సాతవాహనుల యేలుబడిక్రింద ఆంధ్రులకు పూర్వదేశములతో వ్యాపారసంబంధ మేర్పడినది. రానురాను వాణిజ్య మభివృద్ధియగుటవలన రాకపోక లతిశయించినవి. నౌకానిర్మాణమునను, సముద్రయాన మునను నాంధ్రులు నేర్పరులగుటవలన ద్వీపాంతరవాణి జ్యము వారిమూలమున నడచుచుండెను. సముద్ర ప్రయాణము సేయు నాంధ్రవర్తకుల సంరక్షణముకొఱకు సాతవాహనప్రభువు లొక నౌకాదళమును నిర్మించి వారికి సముద్రముపై శత్రుభయమును లేకుండజేసిరి. ఆంధ్రులలో వెల్ల గాలింగులు సుప్రసిద్ధనావికులు. క్రీ. శ. ప్రారంభకాలమున వెలసిన మహాకవి కాళిదాసుడు కళింగాధిపతి నిట్లు ప్రశంసించియున్నాడు:

"అసౌ మహేన్ద్రాద్రిసమానసారః
పతిర్మహేన్ద్రస్య మహోదధేశ్చ,
యస్య క్షరత్సైన్యగజచ్ఛలేన
యాత్రాసు యాతీవ పురో మహేన్ద్రః."

ఇందువలన కళింగాధిపతి మహేన్ద్రాద్రికిని, మహో దధికిని అధినాథుడని తెల్లమగుచున్నది. సువర్ణద్వీపము మున్నగు పూర్వదేశములకు కళింగనగరమునుండియే యోడలు బయలుదేరిపోవునవి. ద్వీపాంతరసంబంధమువలన గల్గినది వాణిజ్యాభివృద్ధి యొక్కటియే కాదు; వాణిజ్య మూలమున ద్వీపాంతరవాసులతో మైత్రి కుదిరినది. మాతృ దేశముకంటె ద్వీపాంతరములందు జీవనము సుఖతరమును, లాభకరమును నగుటచేత నసంఖ్యాకు లాంధ్రదేశమును విడిచి సముద్రమును దాటిపోయి యవసువర్ణాదిద్వీపము లందు స్థిరనివాసము లేర్పఱచుకొనిరి. తమతోగూడ దా మవలంబించుచుండిన బౌద్ధశైవవైష్ణవమతములను వర్ణాశ్రమధర్మములను గొంపోయి పూర్వసముద్రద్వీపము లందును స్థిరముగ నెలకొల్పిరి. ఈ కారణమువల్లనే ప్రాచీనచీనాచరిత్రకారులు మలయద్వీపకల్పమును, దత్ప్రాంతద్వీపములను కళింగమని పేర్కొనిరి. మఱియు- నవపరిశోధకులకు నచ్చకపోయినను- శ్రీవిజయ సామ్రాజ్యనిర్మాతలైన శైలేంద్రవంశజులు కళింగము నుండి యవద్వీపమునకు వలసపోయిన రాజులే యని కొందఱభిప్రాయపడుచున్నారు. ఇచట స్మరింపదగిన ముఖ్యవిషయ మొకటి కలదు. ఇది శిల్పసామ్యము. పూర్వద్వీపములకు వలసపోయిన ఆంధ్రులు మాతృదేశ

మున వాడుకయందుండిన శిల్పసంప్రదాయములను దమ వెంట గొనిపోయిరి. బోరోబుదూరున గానవచ్చు నమరావతీ స్తూపలక్షణములును, ప్రతిమావిధానసామ్యమును జావనీయశిల్పమున కాంధ్రశిల్పము మేలుబంతి యని ఋజువు సేయుచున్నవి.

మూడవది శిల్పనిర్మాణము. ప్రాచీనభారతీయ వాస్తువిద్యాచరిత్రయం దమరావతీస్తూపము ప్రసిద్ధి కెక్కినది. వాస్తుదృష్టియం దీ స్తూపము దేశమునందు గానవచ్చు నితరస్తూపములవంటిదే; కాని దాని విశిష్టత శిల్పపై చిత్రితవలన గల్గినది. అందు గానవచ్చు చలువ రాతి జిలుగుచెక్కడపు బనియు, గండారపుబొమ్మలును నచ్చెరువుగొలుపుచు వాని సహజరామణీయకతవలన చూపరుల హృదయములను జూఱగొనుచున్నవి. అమరావతీస్తూపమును బోలి యాంధ్రశిల్పుల నేర్పును బ్రకటించు వాస్తువిశేషములు నాగార్జునకొండ మున్నగు పెక్కుతావుల గలవు. కాని వీనియం దనేకము లింకను భూగర్భముననే స్థాపితమైయున్నవి. వీని నన్నిటిని బయలుపఱచి పరిశోధించి చూచిన ప్రాచీనాంధ్రుల శిల్పవిద్యాపై పుణ్యమును, వారి మతసాంఘిక స్థితులును దెల్లముకాగలవు.

శాతవాహనరాజులు ప్రాకృతవాఙ్మయమును బోషించిరి. ప్రాకృతగ్రంథకర్తలను జేరదీసి వారికి గ్రాసవాసాదులకు సదుపాయములను గల్పించి గ్రంథరచనకు బురికొల్పిరి. ప్రాకృతవాఙ్మయమునకు వారొనర్చిన మేలును దగురీతిని బ్రశంసించుట కిది యదను గాదు; కాని ప్రపంచకథావాఙ్మయమునం దుత్తమోత్తమమైనదని వాసికెక్కిన గుణాఢ్యుని బృహత్కథను మాత్రము పేర్కొనకతప్పదు. గుణాఢ్యుని గ్రంథ మిప్పుడు నామమాత్రావశిష్టమైనను, దాని యుత్కృష్టత సోమదేవుని సంస్కృతీకరణమువల్ల విదితమగు చున్నది. కీర్తికాయులు మహోపాధ్యాయ కళాప్రపూర్ణ బ్ర. శ్రీ వేదము వెంకటరాయశాస్త్రిలవారు సోమదేవుని కథాసరిత్సాగరము నాంధ్రీకరించి యున్నారు. ఇందువలన శాతవాహనయుగమున నాంధ్రనాగరికత యెట్టిస్థితియం దుండెనో కొంత బోధకాగలదు.

ఆంధ్రులు నిర్మించిన రెండవ సామ్రాజ్యము విజయనగరరాయసామ్రాజ్యము. హిందూధర్మసంరక్షణ కొఱకీ సామ్రాజ్యము నిర్మింపబడెను. క్రీ. శ. ౧౩ వ శతాబ్దాంతమున మహమ్మదీయులు దక్షిణాపథమున బొడ చూపిరి. వారి యాగమనముతో దాక్షిణాత్యరాజవంశములకు పోగాలము సన్నమైనది. అప్పుడు దక్షిణదేశమంతయు నాల్గు రాజవంశముల యేలుబడిక్రింద నుండినది; కాకతీయు లాంధ్రదేశమందును, పాండ్యులు ద్రావిడదేశమందును, హొయ్సలులు దక్షిణకర్ణాటకమునను, యాదవు లుత్తరకర్ణాటక మహారాష్ట్రదేశములను బాలించుచుండిరి; కాని వీరెవ్వరును మహమ్మదీయుల ధాటి కోర్చి తమ స్వాతంత్ర్యమును గాపాడుకొనజాలకపోయిరి. క్రీ. శ. ౧౫౬౫-౧౩౩౬ వ సంవత్సరములమధ్య వీరి యధికారము గూలిపోయినది. అంతట హిమాచలమునుండి రామసేతుపర్యంతము వ్యాప్తమైన యావద్భారతావనియు మహమ్మదీయులకు హస్తగతమైనది. స్వతంత్రహిందూప్రభు వెవ్వడును గానరాకపోయెను. హిందూసంస్కృతికిని, ధర్మమునకును బ్రళయకాలము సమీపించినట్లాయె.

చరిత్ర పుట్టినప్పటినుండియు నన్యదేశజులనేకులు తండతండములుగ హిందూదేశమునకు వచ్చి రాష్ట్రములను జయించి రాజ్యములను స్థాపించి పృథ్వీపరిపాలనము గావించిరి; కాని వీరు మహమ్మదీయుల వంటివారు కారు; వీరందఱు కొంతకాలము హిందూదేశమున నివసించిన పిమ్మట హిందూసంస్కృతిని స్వీకరించి హిందూమతధర్మముల నవలంబించి హిందువులై పోయిరి. మహమ్మదీయు లట్లు తమ ప్రత్యేకతను గోలుపోలేదు. దీనికి ప్రధానకారణము వారి మతము. పైగంబరు మహమ్మదు దేవుని కడపటి ప్రవక్త యనియు, నతని మూలముననే దేవుడు మానవజాతికి దన యంతిమ సందేశము నంపెననియు, నీ సందేశము ఖురానునందీవున నుల్లేఖింపబడెననియు, నందు వర్ణింపబడిన మతమే సత్యాత్మక మనియు, నన్యమతము లసత్యము లనియు, నసత్యమును నిర్మూలము గావించి సత్యమునే లోకమున బ్రచారములోనికి దెచ్చుట తమ విధియనియు మహమ్మదీయుల దృఢవిశ్వాసము. కావున వీరి కన్యమత

ద్వేషము సహజమాయెను. మహమ్మదీయుల యేలుబడియం దన్యులకు తావు లేదు. బలాత్కారముగ నన్యులను దమ మతమున గలుపుకొనుటయో, యది సాధ్యముగాని పక్షమున వారిని కాలఁబెట్టి నేలరాచి సర్వనాశము సేయుటయో తప్ప అన్యమార్గములను మహమ్మదీయప్రభువు లెఱుఁగరు. కావున దక్షిణభారతదేశము మహమ్మదీయులకు హస్తగతమైనప్పటినుండి యు నదటి హిందూప్రజలకు గష్టకాలము సంప్రాప్తమాయె ననుట యతిశయోక్తి కాదు. మహమ్మదీయులచే దాము పడిన పాడిన పాటు నప్పటివారే విపులముగ వర్ణించియున్నారు. 'ప్రతాపరుద్రు డను భానుడస్తంగతుడు కాగా లోకమున తురుష్కాంధకారము వ్యాపించినది... దేశము యవనాక్రాంతము కాగా ధనవంతులు విత్తముకొఱకు పలువిధముల పీడింపఁబడిరి. కొందఱు తురకలను జూడగనే ప్రాణములు వదలిరి; ద్విజులు తమ యజ్ఞకర్మలను వదలుకొనవలసినవారైరి; దేవాలయములు పాడైపోయినవి. చిరకాలమునుండియు మహాపండితభుక్తములగుచుండిన అగ్రహారములన్నియు అపహరింపబడినవి. పాపాత్ములగు యవనులు బలాత్కారముగ వ్యవసాయకర్మలవలన జేకూడు పంటలను హరించుటచేత దరిద్రులు, ధనికులు అను భేదము లేక రైతుల కుటుంబములెల్ల నాశమైపోయినవి. ఆ మహావిపత్కాలమునందు ధనము, భార్య మొదలగువానియందు స్వాయత్తతాభావము పోయినది. కల్లు త్రాగవలయును; అవుమాంసము తినవలయును; స్వచ్ఛందవిహారము సేయవలయును; బ్రాహ్మణులను చంపవలయును; దేవాలయముల నిడియఁగొట్టవలయును; దేవతావిగ్రహములను భగ్నముసేయవలయును. ఇది యవనాధముల వృత్తి. వారి వ్యాపార మిట్లున్నయెడల భూమిపై ప్రాణిలోక మింక మను టెట్లు! ఈవిధముగ రాక్షసులవంటి తురుష్కులవలన పీడింపబడిన త్రిలింగదేశము కార్చిచ్చుచేబరివృతమైన యడవివలె తపించిపోయినది.'

పారతంత్ర్యము ననుభవించువఱకును ఆంధ్రులకు స్వాతంత్ర్యముయొక్క విలువ తెలియకపోయినది; మహమ్మదీయుల విజయములవలన ఆంధ్రులకు దాస్యము సంప్రాప్తమై యాతిబాధలు గల్గినను నందువల్ల లాభము గలుగకపోలేదు. విపత్తును దొలగించుకొనుటకొఱకు జనులందఱు నేకమైరి; జాతీయోద్బోధనము గలిగినది; స్వదేశాభిమానము మెండైనది. మహమ్మదీయులను బాఱదోలుట యెట్లు? నష్టమైపోయిన స్వతంత్రమును పునః ప్రతిష్ఠ సేయుట యెట్లు? మ్లేచ్ఛుల దౌర్జన్యముచే నాశనమగుచున్న హిందూధర్మమును మరల నెలకొల్పుట యెట్లు? అను భావము లెల్లవారి హృదయములను కలవరపెట్ట నారంభించినవి. ఆంధ్రనాయకులెల్ల నొక్కచో సమావిష్టులై దాస్యవిముక్తికి మార్గము నారయ నారంభించిరి. దీనికి ప్రతిఫలముగ జాతీయసమితి యొకటి యేర్పడినది. ఆంధ్రప్రజలును, నాయకులును నేకగ్రీవముగ ముసునూరు ప్రోలయనాయకుని దమ కధిపతిగ నెన్నుకొని మహమ్మదీయులతో స్వతంత్రసమరమును బ్రారంభింప నిశ్చయించిరి.

భరతఖండప్రజలలో నెల్ల మొట్టమొదట జాతీయోద్యమమును దలపెట్టి స్వతంత్రసమరమునకు నడుము గట్టినవారు మహారాష్ట్రులని చరిత్రకారులు చర్వితచర్వణముగ వక్కాణించుచున్నారు. ఇది సత్యము కాదని మన ప్రాచీనచరిత్ర ఋజువుచేయుచున్నది. శివాజీజన్మమునకు మూఁడు శతాబ్దములకు పూర్వమే ముసునూరు ప్రోలయనాయకుడు ఆంధ్రజాతీయపతాకము నెత్తి స్వతంత్రసంగ్రామమును బ్రారంభించెను. కావున భరతఖండమున మొదట జాతీయోద్యమమును దలపెట్టినవా రాంధ్రులుకాని మహారాష్ట్రులు గారు. జాతీయస్వాతంత్ర్యపునరుద్ధారణకొఱకు పోరాడి తమ రక్తమును గార్చి ప్రాచీనాంధ్రులు మనకు మార్గదర్శకులైరి.

ఆంధ్రనాయకుల యుద్యమము జయప్రదముగ కొనసాగినది. కాకతీయరాజ్యము గూలిపోయిన పదునైదు సంవత్సరములలోపల నాంధ్రులు తురకలను బాఱదోలి మరల దమ స్వాతంత్ర్యమును స్థాపించిరి. తీరాంధ్రమంతయు నాంధ్రులకు వశపడెను. అంతట నాంధ్రనాయకసంఘాధిపతియగు ముసునూరు ప్రోలయ దివంగతు డాయెను; నాయకులందఱు నేకమై యతని స్థానమున నతని సోదరపుత్రుని గాపయనాయకుని దమ కధిపతిగ నెన్నుకొనిరి. కాపయనాయకు

సాధారణపురుషుడు; దూరదృష్టి గల రాజ్యతంత్ర
ర్మజ్ఞుడు. నష్టమైపోయిన దమ యధికార
ను మరల తెలింగాణమున స్థాపించుటకు
హమ్మదీయులు ప్రయత్నము సల్పకపోరు.
ంతవఱ కాంధ్రులచే నిర్జింపబడిన తురకలు సుల్తా
చే నాంధ్రదేశమున దన యధికారమును సంరక్షిం
టకు గాపుంచిన స్థానికదళములే. హిందువుల తిరుగ
టును, దన మండలాధికారుల మోటమియు, రాజ్య
ష్టమును దెవిసోకినవెంటనే సుల్తాను ప్రచండసైన్య
తో ఢిల్లీనుండి ఎత్తిరాకమానడు. ఢిల్లీసామ్రాజ్యదళ
తో ప్రతిఘటించి పోరాడి తమ స్వాతంత్ర్యమును
బెట్టుకొనుట కాంధ్రులకు శక్తి చాలదు. తాత్కాలి
ముగ నాంధ్రనాయకులకు జయము గలిగినమాట వాస్త
మే; కాని సుల్తానుఱపపత్తి వారి కెక్కడిది?
నికి గల కోశబలసంపదలు వారి కెక్కడివి? కాని
ంధ్రదేశమును దురకలకడనుండి సంపూర్ణముగ
వ్వాధీనపఱచుకొనుటకును, ఆంధ్రస్వాతంత్ర్యమును
ముగ నిలబెట్టుటకును మార్గము లేకపోలేదు. దాక్షి
త్యహిందువులందఱ కేకమై తురకలకు మారొడ్డి నిల
వా రీదక్షిణదేశమును ద్యజించిపోకతప్పదు. అప్పు
క యాంధ్రులకే కాక దక్షిణభారతీయహిందువుల
దఱకిని స్వాతంత్ర్యము చేకూఱగలదు. కాని మిగిలి
ండిన దాక్షిణాత్యహిందూరాజులలో నెల్ల గొప్ప
డును, బలవత్తముడును నగు హొయ్సలరాజుముమ్మడి
ళదేవుని సహాయసానుభూతులు లేక యాకార్యము
వేరదు. కావున కాపయనాయకుడు ద్వారసముద్ర
నకు బోయి బల్లాళరాయనితో జర్చించి యొడంబడిక
సర్చుకొనెను. దీని ఫలితార్థ మేమన, దాక్షిణాత్య
ందూసంఘమునకు బల్లాళు డధిపతియై స్వాతంత్ర్య
ద్ధమును సాగింప నియ్యకొనెను. తెలింగాణము
డి తురకలను దఱిమి యోరుగంటిని స్వాధీనపఱచు
నుటకొఱకు గాపయనాయకునికి దోడు సైన్య మంపె
తరువాత కాపయనాయకునిగూడి ద్రావిడదేశమును
హ్మదాస్యమునుండి తప్పించుట కొప్పుకొనెను. అల్ప
లమందే వారి కడక నెఱవేరెను; మహమ్మదీయ
వ్యము లోడి పాఱిపోయెను. ఓరుగల్లు కాపయనాయ
కునికి హస్తగతమైనది. ద్రావిడదేశముగూడ హిందువు
లకు స్వాధీనపడెను. ద్రావిడదేశ మిట్లు దాస్యవిముక్తి
నందినను, చోళపాండ్యదేశము లింకను మహమ్మదీయుల
యేలుబడిక్రిందనే యుండెను. మధురపాలకుడు ఢిల్లీ
సుల్తానుపై దిరుగబడి స్వతంత్రుడై యరవదేశము నంత
టిని తన యధికారముక్రిందికి దెచ్చుకొనుటకు ప్రయ
త్నము సేయుచుండెను. దాక్షిణాత్యహిందువుల కెల్ల
నాయకుడై వారిని మహమ్మదీయుల దాస్యమునుండి
విడుదలసేయుటకు గంకణముకట్టుకొనియుండిన బల్లాళు
నికి మధురసుల్తానుతో బోఱు తప్పదాయెను. సంగ్రామ
మున గాపయ నాయకుడు పాల్గొనెనో లేదో తెలియదు.
ప్రారంభదశయందు బల్లాళునకే జయము చేకుఱినను,
తుదకతడు క్రీ. శ. ౧౩౪౧ వ సం. న తిరుచునాపల్లి
యుద్ధమున నిహతుడాయెను. అతని సైన్యము సర్వము
రూపుమాసి పోయినది. హొయ్సలవంశ మంతటి నంత
రించిపోయినది.

హొయ్సలబల్లాళుని మరణమువలన దాక్షిణాత్య
హిందూప్రపంచ మనాయకము గాలేదు. అతని స్థాన
మును విజయనగరప్రభువు లధిష్ఠించిరి. విజయనగర
సంస్థాననిర్మాతలు హరిహరబుక్క లను నిద్ద ఱాంధ్ర
సోదరులు. ఆద్యమున వీరు ఓరుగంటిప్రతాపరుద్రుని
కొలువున గోశాగారప్రతీహారులై యుండిరి; క్రీ. శ.
౧౩౨౩ సం.న నోరుగల్లు మహమ్మదీయులచే జిక్కి
నప్పుడు ఆ సోదరు లిద్దఱు నచటినుండి తప్పించుకొని
పోయి కంపిలియందు వీరకంపిలిరాయల నాశ్రయించి
యతని కొలువున జేరిరి; క్రీ. శ. ౧౩౨౭ వ సం.న
ఢిల్లీసుల్తాను కంపిలిరాయలను జంపి యతని రాష్ట్ర
మును దన సామ్రాజ్యమున గలుపుకొన్నప్పుడు హరి
హరబుక్కలు బందీకృతులై ఢిల్లికి జెఱబోయిరి.
సుల్తాను వారిని బలాత్కరించి మహమ్మదీయమతమున
గలుపుకొని చెఱనుండి విముక్తులను గావించెను.
ఇట్లుండ క్రీ. శ. ౧౩౩౦ వ సంవత్సర ప్రాంతమున
నాంధ్రజాతీయసైన్యము లారవీటిసోమదేవుని యాధి
పత్యముక్రింద పశ్చిమాంధ్రమును బూర్వకంపిలిరాజ్య
ముతోగూడ స్వాధీనము జేసికొనెను. ఆవిషయము
దెలియవచ్చినంతటనే ఢిల్లీసుల్తాను హరిహరబుక్కలను

గంపిలిరాజ్యమునకు పాలకులనుగ నియమించి సైన్య మిచ్చి హిందూవిప్లవకారు లాక్రమించుకొన్న రాష్ట్ర మును మరల స్వాధీనపఱచుకొనుటకొఱ కంపెను. మొదట వారి కపజయము గలిగినను విద్యారణ్యస్వామి ప్రసాదమువలన చివరకు జయము చేకూడెను. హరిహర బుక్కు లంతట సుస్థిరులై యచట రాజ్యము సేయ గడగిరి.

హరిహరబుక్క విద్యారణ్యసమాగమము దక్షిణ భారతచరిత్రయందు మఱవరాని విశేషాంశము. మన చరిత్ర నది నూతనమార్గమున ద్రిప్పినది. విద్యారణ్య స్వామి మధ్యయుగహిందూప్రపంచము నుద్ధరింప నవత రించిన మహాపురుషుడు. ఆయనవంటి విశాలహృదయుడైన సన్యాసి యాయుగమున మఱియొక్కడు గానరాడు. శాస్త్రవిజ్ఞానమున నాతని మించినవా రెవ్వరును లేరు. అద్వైతవేదాంతమున మొదటి బంతిలోనివాడు; సర్వ కళావిశారదుడు; సర్వతంత్రస్వతంత్రుడు; రాజ్య తంత్రపారంగతుడు. ఈగుణములన్నియు గొంచెమో గొప్పయో యన్యులయందు గానరావచ్చును. కాని యతని విశిష్టత మ్లేచ్ఛదోషావసన్నమై నశించిపోవ సంసిద్ధమైయుండిన సనాతనహిందూధర్మమును పునరుద్ధ రింపవలయు నను దృఢసంకల్పము; కాని రాజకీయ స్వాతంత్ర్యము లేక హిందూధర్మమును పునరుద్ధరించుట దుస్సాధ్య మని యత డెఱుగును. మఱియు విద్యా రణ్యులవారు ఆంధ్రదేశాంతర్గతమైన ములకనాటి వాస్తవ్యులైనకారణమున నప్పు ఆంధ్రదేశమును ముంచుకొనియుండిన జాతీయాభిమాన మతని హృద యాంతరాళమున నిండుకొనినది. కావున హరిహర బుక్కులను జేరదీసి వారిని మరల హిందూమతమున జేర్చుకొనిన దన యత్నము సఫల మగునని నిశ్చ యించెను. ఆప్రయత్నముగ విద్యారణ్యుల కోర్కె నెఱవేఱినది. హరిహరబుక్కలు స్వామివారి సహా యము నపేక్షించి యాశ్రమమునకు వచ్చిరి. వారికి ఢిల్లీ సుల్తానుప్రాపు గల్గినను దమ యధికారమును నిల బెట్టుకొనుట దుస్సాధ్యమాయెను. అప్పుడు మతముచే వారిరువురును మహమ్మదీయులు. హిందూ జాతీయోద్య మముచే నుద్రిక్తమైన దక్షిణభారతమున మహమ్మదీ యులకు దావులేదు. మఱియు వారు హిందూజన కంటకుడైన ఢిల్లీ సుల్తానుపక్షమున రాష్ట్రపాలనము సేయవచ్చిన మండలాధిపతులు. యుద్ధమున జాతీయ నాయకులచే నిర్జితులై పదభ్రష్టులైనవారు. అప్పటి పరి స్థితులలో దమకు జయముగల్గుట సంశయాస్పదమని వారు తెలిసికొనిరి; మఱియు ఢిల్లీ నుండి తమకు సహాయము రాగలదని యాశించుటకు గూడ తావులేదు.

ఈ విషమావస్థయందు విద్యారణ్యులే తమకు శరణ్యులని యెంచి హరిహరబుక్క లామహాపురుషుని యాశ్రమమునకు వచ్చిరి. ఆయన వారి కాశాభంగము గలిగింపలేదు. మొట్టమొదట ధర్మోపదేశము జేసి వారిచే మహమ్మదీయమతమునకు వీడికో లిప్పించి వారి పితృపైతామహమైన హిందూమతమున జేర్చు కొనెను. కృష్ణకు దక్షిణమున వ్యాప్తమైన యావద్భా రతభూమికిని పంపావిరూపాక్షస్వామి యొడయడనియు, నాదేవుని యాజ్ఞచొప్పున నతని ప్రతినిధులుగ హరి హరబుక్కలు దక్షిణదేశమునంతటిని, స్వాధీనపఱచు కొని పాలింతు రనియు ప్రకటించిరి. హరిహరబుక్క లంతట ఢిల్లీ సుల్తానుని దిరస్కరించి స్వతంత్రులైరి. క్రీ. శ. ౧౩౩౬ వ సంవత్సరము ఏప్రిలు ౧౮ వ తేదీ నాడు రాజ్యాధిపతియగు పంపావిరూపాక్షస్వామి సన్నిధియందు విక్రమాదిత్యుని వజ్రసింహాసనముపై హరిహరరాయలకు పట్టాభిషేకమహోత్సవము నడచెను. ఆ శుభముహూర్తముననే విజయనగర మను నూతన రాజధానినగరమునకు శంకుస్థాపన నడచినది. క్రీ. శ. ౧౩౪౨వ సంవత్సరమున హొయ్సలబల్లాళ దేవుడు మధురమహమ్మదీయులచే వధింపబడిన పిమ్మట నతని స్థానమున హరిహరరాయలు సకలదాక్షిణాత్య హిందూప్రజలకును నాయకుడై మహమ్మదీయులతో ప్రతిఘటించి స్వతంత్రసంగ్రామమును బ్రారంభించెను.

ఇది రాయసామ్రాజ్యసంస్థాపనవృత్తాంతము. ఎంత సంగ్రహముగ జెప్పవలయు ననుకొన్నను దీర్ఘమె యైనది. విషయప్రాశస్త్యము దీనికి ప్రధానకారణము. రాయసామ్రాజ్యము భారతదేశమున నావిర్భవించిన ప్రథమజాతీయోద్యమమునకు ప్రతిఫలముగ నుత్పత్తి యైనది; లయమైపోవుచున్న జాతిమతధర్మములను

సంరక్షించుటకు ప్రజానీక మేకమై విశ్వప్రయత్నము గావించి దుర్జయులని విఖ్యాతిగాంచిన మ్లేచ్ఛమహమ్మదీయులకు మాఱొడ్డి మనోరథసిద్ధి బొందెను. ఇది సర్వకాలసర్వావస్థలయందును ఆంధ్రులు విస్మరింపగూడని చరిత్రాంశము. కావున రాయసామ్రాజ్యసంస్థాపనను గూర్చి ఇంతదూరము నొక్కి చెప్పితిని.

రాయసామ్రాజ్యచరిత్ర జనసామాన్యమునకు దెలియకపోయినను విద్యావంతులకెల్ల గరతలామలకమే; కావున దాని నిచ్చట విస్తరించి చెప్పవలసిన యావశ్యకత లేదు; కాని సువ్యక్తములుగాని విషయములను గొన్నిటి నిట జేర్కొనుట యుక్తము.

మొట్టమొదట చెప్పదగినది దక్షిణభారత సంస్కృతి. ఉత్తరహిందూస్థానమునకంటె దక్షిణదేశమున నేడు వాడుకయందుండు హిందూమతాచార వ్యవహారములు స్వచ్ఛతరమైనవని పెక్కండ్ర యభిప్రాయము. ఇది వాస్తవము. వేషభాషలయందును, ఆచారవ్యవహారములందును ఉత్తరహిందూస్థాన హిందువులు మహమ్మదీయులను బోలియున్నారు. ఈ పోలిక యచటి హిందూమహమ్మదీయప్రజల సమ్మేళనమువలన గలిగినది. దక్షిణదేశమున నట్టి సమ్మేళన కలుగలేదు. ఆర్యధర్మమును సంకరముగానీయక విజయనగరచక్రవర్తులు మూడువందల యేండ్లు సంరక్షించిరి. ఈ మూడువందల యేండ్లును ఈ కార్యమును నిర్వహించుటకొఱకు దురకలతో పోరాడవలసివచ్చెను. ఎడతెగని యుద్ధములు, ప్రజాక్షయము, దేశసంక్షోభ సర్వసామాన్యలక్షణములు. కృష్ణ దాటి రావలయు నని తురకలు, వారిని దాటిరానీయకూడదని విజయనగరచక్రవర్తులు. ప్రధానరణరంగము కృష్ణాతుంగభద్రల యంతర్వేది. హిందూమహమ్మదీయుల రక్తముచే దడిసి యొత్తైన పుణ్యక్షేత్రము; దక్షిణభారతకురుక్షేత్రము. మహమ్మదీయులతో నిట్లు హోరాహోరిగ బోటి తురకల నరికట్టి హిందూమహమ్మదీయుల కలయిక నడ్డుపెట్టి హిందూసంస్కృతిని సంకరముగానీయక గాపాడుటయే కాక దానిని పోషించుటకు పలువిధముల బాటుపడిరి. వేదవేదాంగపారంగతులకు పండితుల కాశ్రయ మొసగి శ్రుతిస్మృతిశాస్త్రపురాణాదుల గూఢార్థములను వివరించుటకు నూతనవ్యాఖ్యలు వ్రాయించి యజ్ఞాదివైదికకర్మలను గావించుటకు దగిన సదుపాయములను గల్పించిరి. మొట్టమొదటినుండి చిట్టచివరవఱకును విజయనగరచక్రవర్తులు వైదికధర్మమును బోషించి వేదమార్గప్రతిష్ఠాపనాచార్యులను బిరుదును సార్థకము గావించుకొనిరి. మఱియు మహమ్మదీయులు నాశముగావించిన ప్రాచీనదేవాలయములను బాగు చేయించుటయేకాక వేలకొలది నూతనదేవాలయములను గట్టించి వానియందు పూజాపురస్కారములు నిరభ్యంతరముగ సాగుటకును, పక్షోత్సవమాసోత్సవవర్షోత్సవములు జరుగుటకును దగు నేర్పాటులను గావించిరి. విజయనగరచక్రవర్తులకు దీర్ఘయాత్రలయందును, పుణ్యక్షేత్రసందర్శనమందును గడు శ్రద్ధ. ఏలిన భూమిని మెట్టి చూడవలయు నను నియమము ననుసరించి ప్రతి వర్షము వారు సామ్రాజ్యస్థితిగతుల నరయ బయలువెడలువారు; రాయసామ్రాజ్యమున వారు త్రొక్కని నదికాని, దర్శింపని పుణ్యక్షేత్రముకాని లేదు; అట్టి సమయముల దానధర్మములచే నర్థిజనులను సంతృప్తిచేయువారు; కావున మతాచారవిషయముల జనసామాన్యమునకు మార్గదర్శకు లైరి. మహమ్మదీయులకు దేశమున బ్రవేశము గలుగనీయక వెడలనడచి ధర్మసంకరము గానీక రక్షించిరి. వేదవేదాంగపారంగతుల కాశ్రయ మిచ్చుటయేకాక దేవతాయతనముల నిర్మించి యాచంద్రార్కము పూజాపురస్కారములు నడచుటకు సదుపాయములను గావించి పుణ్యతీర్థములను క్షేత్రములను సేవించి జనసామాన్యమందు భక్తిశ్రద్ధలు గలుగజేసిరి. ఇది విజయనగరచక్రవర్తులు దాక్షిణాత్యహిందూప్రజలకు గావించిన మహోపకారము. వారి ప్రసాదమువల్లనే నేటివఱకును దక్షిణభారతభూమి స్వచ్ఛమైన హిందూధర్మమున కాకరమైయున్నది.

విజయనగరచక్రవర్తులు ఆంధ్రుల కృతజ్ఞత కెంతయు పాత్రులు. వారి యాంధ్రాభిమాన మపారమైనది. సింహళద్వీపపర్యంతము గల దక్షిణదేశమునం దంతటను ఆంధ్రజాత్యంకురములను నాటుకొల్పిరి; మైసూరునకు బొండు; ద్రావిడచోళపాండ్యభూములకు బొండు; కొచ్చితిరువాన్కూరురాజ్యములకు బొండు. ఎచటికేగినను ఆంధ్రుడు లేని చోటు లేదు; తెనుగు వినరాని స్థలము లేదు. వీరు నిన్న, నేడు ఉద్యోగముకొఱకు పోయినవారు గారు. చిరకాలమునుండి ఆయాదేశముల నెలకొనియుండు స్థానికప్రజలు. వీరి భాష తెనుగే; మనము పలుకు తెనుగు కాదు; మన తెనుగుకంటె స్వచ్ఛతరమైనది. యాసమాట నటుండ

ంచెడు. వీరాడునది శాసనముల తెనుగు, ప్రబంధముల తెనుగు, రాయవాచకపు దెనుగు, రాయలకాలపు దెనుగు భాష. ప్రస్తుతము కర్ణాటద్రావిడాది దేశముల గానవచ్చు వాంధ్రులు రాయలయుగమున నచటికి వలసబోయి యచట నెలకొన్న ఆంధ్రుల సంతతివారు. రాయరాజ్యవ ంబడి బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రాదియష్టాదశవర్ణ ప్రజలును సామ్రాజ్యసంరక్షణకొఱకును, పృథివీపరిపాలన కొఱకును అచటి కేగి ఆయా దేశప్రజలమధ్య స్థిరముగ నిలిచిపోయిరి. ఇట్లు విజయనగరచక్రవర్తుల కృషి కి ఫలముగ నాంధ్రదేశమునకు వెలుపల బృహదాంధ్ర మేర్పడెను. నేడు వీరందఱును కర్ణాటద్రావిడకేరళదేశ వారులుగ. బరిగణింపబడుచున్నను ఆంధ్రులే యనియు న రక్తములోని రక్తమే యనియు మఱువరాదు.

ఆంధ్రవాఙ్మయమునకు విజయనగరచక్రవర్తు లొనర్చిన సేవ యమూల్యమైనది. మొదటి హరిహర రాయలకాలమునుండి ముమ్మడిశ్రీరంగరాయలవఱకును ఆంధ్రకవుల నాదరించని రాయలు లేడు. కావున రాజా శ్రయమున నాంధ్రవాఙ్మయము తామరతంపరగ నభివృద్ధి నొంది బహువిధముల వెలిగినది. రాయల యాస్థాన మాంధ్రప్రపంచమునకు జన్మస్థానము. యక్షగానవచన కావ్యములు మధురతంజాపురనాయకుల ప్రోత్సాహము వలన రూపొందినవి. ఆంధ్రవాఙ్మయచరిత్రకారుల కీవిష యములు పరిచితములే; కావున రాయల యాంధ్ర వాఙ్మయసేవనుగూర్చి విస్తరించి చెప్పవలసిన యవస రము లేదు.

విజయనగరచక్రవర్తులు శిథిలమైన ప్రాచీనదేవా లయములను జక్కజేసిరనియు, వేలకొలది నూతన దేవతాయతనములను నిర్మించిరనియు నింతకుముందు చెప్పియున్నాడను. మఱియు హంపి పెనుగొండ చంద్ర గిరి జింజి తంజావూరు మధురలయందు పెక్కు ప్రాసాదములు నిర్మింపబడినవి. కావున రాయల యేలు బడిక్రింద వాస్తునిర్మాణవిద్య జక్కగ వెంపొందినది; క్రమక్రమముగ నొక నూతనపద్ధతి యేర్పడినది. దీనికి విజయనగరపద్ధతి యని పేరు; దేవాలయసామాన్య రూపము పూర్వముకంటె భిన్నము గాకపోయినను కళ్యాణమంటపనిర్మాణమునందును, శిలలను చెక్కెడు శిల్ప చిత్రీయందును విజయనగరయుగదేవాలయములు దమ ప్రత్యేకతను వెల్లడించుచున్నవి. సౌధనిర్మాణమునందు డ నూతనత గలదు. హంపిలోని పద్మప్రాసాదరాజ్ఞ మజ్జనగృహాదులయందు మహమ్మదీయరాజమందిరముల పోలికలు కొన్ని కానవచ్చుచున్నవి. కావున విజయ నగరసౌధ నిర్మాణపద్ధతి హిందూమహమ్మదీయరీతుల సమ్మేళనము వలన నేర్పడెనని శిల్పవిమర్శకు లభి ప్రాయపడుచున్నారు.

కర్ణాటకసంగీతము విజయనగరసంస్థానమున వెలిగినదే. నేడు ద్రావిడులు తమ కాణాచి యని యుద్ఘోషించుచున్నను దాని వెంపొందించినవా రాంధ్రు లని ఘంటాపథముగ జెప్పవచ్చును. శార్ఙ్గదేవుని సంగీత రత్నాకరము దాక్షిణాత్యగాంధర్వవిద్యకు వేదము వంటిది. మన సంగీతవాఙ్మయమంతయు దీనిపై నాధార పడియున్నది. రాయసంస్థానస్థాపనకు బూర్వ మాంధ్ర సంగీత మేస్థితియం దుండెనో తెలిసికొనుటకు దగు నాధారములు లేవు; కాని యవ్వల నాంధ్రదేశమం దన్ని యెడలను నది జనాదరణకు బాత్రమాయెను. రాచ కొండయందు సర్వజ్ఞసింగమహీపాలుడును, కొండవీటి యందు కుమారగిరి పెదకోమటి వేమారెడ్లును సంగీతశాస్త్ర గ్రంథములు విరచించిరి. విద్యారణ్యస్వాములవా రొక సంగీతగ్రంథమును విరచించిన నైతిహ్యము గలదు. కుమారకంపణయు నతని ప్రధాని సోమప్పయు సంగీత విద్యావిశారదులు. వీరు గ్రంథరచన గావించిన ట్లగ పడదు; కాని క్రీ. శ. ౧౫ వ శతాబ్దపూర్వార్ధమున సాళువగోపతిప్పనయు, కల్లరసను విజయనగరరాయల యాస్థానము నలంకరించిరి. అటుపిమ్మట కృష్ణరాయల యాస్థానవిద్వాంసుడు బండారులక్ష్మీనారాయణ తన సంగీతసూర్యోదయమున కర్ణాటకసంగీతవిశేషములను వివరించెను. అచ్యుతదేవరాయలు సుప్రసిద్ధవైణికుడు. వీణమెట్లను సరిచేసి రాగరాగమునకును వానిని సవరింప వలసిన యావశ్యకత లేకుండ స్థిరపఱచెను. దీని కచ్యుత రాయవీణ యని పేరు. తరువాత నళియరామరాయల కాలమున రామయామాత్యుడు స్వరమేళకళానిధి యను శాస్త్రగ్రంథమును విరచించెను.

అంతవఱకు సరవదేశమున కర్ణాటకసంగీతము ప్రచారమున నుండె ననుటకు సాక్ష్యము లేదు. సంగీత గ్రంథకర్తలును సరవపండితులును గానరారు. అరవదేశ మున కర్ణాటకసంగీతము నెలకొనుటకు ప్రధానకారణ ము తళ్లికోటయుద్ధాంతరము. అటుపిమ్మట రాయ రాజధానియగు విజయనగరము ఖిలపడిపోయెను. రాయ సంస్థానము నాశ్రయించుకొనియుండిన సంగీత

విద్వాంసులును కళావంతులును తంజావురమును జేరి నాయకరాజుల నాశ్రయించిరి. ఆంధ్రు లిట్లు కర్ణాటక సంగీత శాస్త్రమును పెంపొందించి యరవవారి కప్పజెప్పిరి. వా రదిమొదలు దానిని గాపాడుచువచ్చిరి. ఇందుకు వారికి మన మెంతయు కృతజ్ఞులమైయుండ వలయును.

ఇంకను ఆంధ్రులనుగూర్చి చెప్పవలసిన విషయ మెంతయేనియు గలదు. కాని ఇది సమయము గాదు. అట్లనుటవలన ఆంధ్రదేశచరిత్రయంతయు సంపూర్ణముగ మన కెఱుకపడుచున్నదని నాభావము గాదు. మనకు దెలిసినదానికంటె తెలియనివిషయ మెక్కువ. తెలియవచ్చు విషయమునుగూడ చక్కగ గ్రహించుటకు మనకు శక్తి చాలదు; తెలియని విషయము దెలిసికొనుటకున్ను, తెలిసిన విషయమును గ్రహించుటకును పరిశోధన జరుగవలసియున్నది. తెలియని విషయమును దెలిసికొనుట సులభసాధ్యము గాదు. ఏలన మన పూర్వీకులు చరిత్రరచన దలపెట్టలేదు; కావున ప్రాచీన చరిత్రగ్రంథములు మన వాఙ్మయమున లేవు. కాని పూర్వచరిత్రరచనకు వలసిన సాధనములు మనకు ద్రవ్వి తండములుగ గలవు. వీనిని మూడు తెగలుగ విభజింప వచ్చును. ప్రాచీనఅవశిష్టములు:—ఆదియుగము నుండియు మన దేశమున నివసించుచుండిన ప్రజల జాడలు అడపొడలేక నిశ్శేషముగ మాసిపోలేదు. వారు నివసించుచుండిన పట్టణాదులు ఖిలపడిపోయినను వారి యవశిష్టములు భూగర్భమున మరుగుపడియున్నవి. ఇట్టి ప్రాచీనస్థలము లాంధ్రదేశమున నెన్నియో కలవు. ఈ స్థలములనన్నిటిని ఆర్క్యాలజీశాస్త్రానుసారముగ ద్రవ్వి యందు లభ్యమైన యవశిష్టములను బరిశీలించి చూచిన మన ప్రాచీనులచరిత్రయు, వారి సంస్కృతి యౌన్నత్యమును మనకు జాలవఱకు విదితము కాగలదు. అమరావతి జగ్గయ్యపేట ఘంటసాల నాగార్జునకొండల యందలి బౌద్ధస్తూపములను ద్రవ్వి బయలుపఱచువఱకును బౌద్ధయుగమందలి యాంధ్రప్రజాజీవనమునుగూర్చి కాని శిల్పౌన్నత్యమును గూర్చి కాని విశేష మెవ్వరికిని దెలియదు. ఈ యవశిష్టములు వెలువడినపిమ్మట మనచరిత్రజ్ఞానము విపులమైనది. ఇట్లే ఆంధ్రదేశమున గానవచ్చు ప్రాచీనస్థలముల నన్నిటిని ద్రవ్వి పరిశీలించిచూచిన మన పూర్వచరిత్ర యింతకంటె జక్కగ విశదము కాగలదు. వీనితో గూడ పేర్కొనదగినవి శాసనములు. ఇవి రాగిరేకుల మీదను, శిలాతలములను జెక్కబడినవి. ఇందు రాజులను గూర్చియు, వారి శుభకార్యములనుగూర్చియు వారు దేవబ్రాహ్మణాదుల కొసగిన దానములగూర్చియు జెప్పబడియుండును. ఆంధ్రదేశమున నొండు రెండు శిలాశాసనములైన గానరాని గ్రామములు లేవు. తామ్రశాసనము లెన్నియో గుప్తములై యున్నవి. గవర్నమెంటు శాసనపరిశోధకశాఖవారు పెక్కు తామ్రశిలాశాసనములకు బ్రతిబింబములను తీయించి ప్రకటించియున్నారు; కాని మన దేశమున గానవచ్చు శాసనములం దొక్కదానినైన విడిచిపెట్టక ప్రతిబింబములను దీయించి ప్రకటించినగాని మన చరిత్ర సంపూర్ణముగ దెలిసికొనుట కవకాశ ముండదు. ప్రాచీనచరిత్రావశిష్టములను ద్రవ్వి పరిశీలించుట సులభకార్యముగాదు. విశేషధనవ్యయము లేక ఆ పని సాగదు. చరిత్రపరిశోధనయం దాసక్తిగలవారి కందఱికి భూగర్భపరిశోధనకు కొఱకును శక్తిలేదు. గవర్నమెంటు, మ్యూజియములు, విశ్వవిద్యాలయములు మున్నగు సంస్థలకే యది సాధ్యము కాగలదు. శాసనాన్వేషణముగూడ ధనము లేక జరుగదు. దేహప్రయాస కోర్చి పరిశోధకులు శాసనసంగ్రహముకొఱకు దేశముపై ద్రిమ్మరుటకు సిద్ధపడవచ్చును; పయనపు ఖర్చులను భరించుటకు వారికి శక్తి యెక్కడిది? జీవితకాలమంతయు పరిశోధనయందు గడిపి యార్జించిన జ్ఞానమును పుస్తకరూపమున రచించుటకు వలసిన వ్యవధి లేదట! రచించిన గ్రంథములను ముద్రించి ప్రకటించుటకు ధనము లేదట! ఇక వారు గ్రామగ్రామమునకు బోయి శాసనప్రతిబింబముల నెట్లు తీసికొనగలరు?

తరువాత చెప్పదగినది వాఙ్మయము. ముఖ్యముగ మన యాంధ్రవాఙ్మయము. ఆంధ్రభాషకును చరిత్రకును అవినాభావసంబంధము గలదు. ఆంధ్రవాఙ్మయమును జక్కగ నెఱుగనివాడు మంచి చరిత్రపరిశోధకుడు గాజాలడు. చరిత్రజ్ఞానము లేనివానికి మన కావ్యములును, నందును ముఖ్యముగ మన ప్రబంధములును సంపూర్ణముగ నర్థము కాజాలవు. ఆంధ్రగ్రంథములందు సర్వసామాన్య

గగానవచ్చు పీఠికలనుగూర్చియు, శాశ్వసాధ్యంతము నుగూర్చియు నేను చెప్పుట లేదు. కేవలము భాషా డితులు దమ కాంతయాచి యనుకొను గ్రంథభాగ నుగూర్చియే నేను చెప్పనుద్దేశించినది. మన కవులు రి కాలమున వాడుకయందుండిన రాజకీయ సాంఘిక ఆచారవ్యవహారములను దమ కావ్యములందు వర్ణించి రు. వారు చెప్పు కథ రామాయణమైనను అందు ంపబడిన స్త్రీ పురుషులందరును కవుల కాలమున డుక యందుండిన యుడుపులను, భూషణములను ధరిం ; వారికాలపు ఆచారవ్యవహారముల నవలంబించిరి; ్పటి ప్రజలవలెనే వర్తించిరి. కావున మన వాఙ్మ ము చరిత్రరచయితలకు మిక్కిలియు నుపయుక్తముగు ్నది. ప్రాచీనవాస్తుశైశిల్పశాసనాదిపరిశోధనల మన పూర్వచరిత్రకు అస్థిపంజరము నిర్మింప ్చును; వాఙ్మయసంశోధనవల్ల దీనిని రక్తమాంసము పూరించి జీవకళలను గలిగింపవచ్చును.

ఈసందర్భమున పేర్కొనవలసిన చారిత్రక ్మయము కొంత కలదు. సర్వేయరు జనరలు కర్ణలు ిక్ మెకంజీగారు క్రీ. శ. ౧౯ వ శతాబ్ద ప్రారంభ మందు తన గుమాస్తాలను దక్షిణదేశమందలి ప్రతి మునను కంపి యందు గానవచ్చు శాసనములకన్ని వకళ్లను వ్రాయించుటయే కాక యచట లభించు పత్రములను, గ్రామకవిలెలను, కైఫీయతులను సేక ను. ఇవి మెకంజీలిఖితగ్రంథసంచయ మను పేర రాసు ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున గలవు. ్రదేశచరిత్రరచన కివి యమూల్యములు. వీనిని ముద్రించి ప్రకటించిన చరిత్రపరిశోధకులకు మిక్కిలియు నుపయుక్తముగ నుండును.

ఇట్టి కార్యములు సామాన్యులకు సాధ్యములు గావు. ఆంధ్రవిశ్వవిద్యాలయమువంటి గొప్ప సంస్థలు చేయవలసియున్నది. ఇంతవఱకు నీ విశ్వవిద్యాలయాధి పతులు ఆంధ్రదేశచరిత్రపరిశోధనకు దగిన సౌకర్యము లేవియు గల్గించియుండలేదు; అట్లనుటవలన నీవిశ్వ విద్యాలయమున నాంధ్రచరిత్రపరిశోధనయే జరుగ లేదని నా యభిప్రాయము గాదు. కీర్తికాయులైన శ్రీ కె. ఆర్. సుబ్రహ్మణ్యయ్యరుగారు విశ్వవిద్యా లయమువారిపక్షమున ప్రాచీనఆంధ్రదేశచరిత్రను కొంత వఱకు శోధించి *Buddhistic Remains in Andhradesa* అను గ్రంథమును రచించిరి. ఇటీవల సుప్రసిద్ధపరిశోధకులు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు *History of the Reddi Kingdoms* అను గ్రంథమును రచించిరి. ఈ రెండు గ్రంథములును, అందును ముఖ్యముగ శ్రీ సోమశేఖరశర్మగారి రెడ్డి రాజ్యములచరిత్ర అమూల్యమైనవి. కాని యన్యవిశ్వ విద్యాలయములలో నడచుచుండు చరిత్రపరిశోధనతో బోల్చిచూచిన నిదటి పరిశోధన ఎంత యల్పమో బోధ కాగలదు. కాని కాలము మారుచున్నది; ఆంధ్రా భ్యుదయమున నూతనయుగము ప్రారంభమైనది. ఆంధ్ర రాష్ట్రము వచ్చినట్లే. ఆంధ్రవిశ్వవిద్యాలయమున శ్రీకృష్ణగారి వైస్ ఛాన్సలరుషిప్పుయొక్క కతో పూర్వ యుగము ముగిసినది. ఇక విజ్ఞానభాస్కరోదయ మగు నను నమ్మకము గల్గుచున్నది. తథాస్తు.

మేఘసందేశము

౨

'సంపత్'

లలితవనితోపేతములు, సచిత్రము లగుచు
సంగీతమున కైన ప్రహతమురజధ్వనుల
మణిమయస్థానముల, అభ్రంలిహాగ్రముల
నిన్ను విద్యుద్వంతు, సేంద్రచాపుని, స్నిగ్ధ
గంభీరనిర్ఘోషు, నిర్మలాంతస్సలిలు,
నుత్తుంగు నచటి ప్రాసాదములు పురుడించు
నాయా విశేషములతో సామ్యమును నెరపి.

హస్తముల లీలారవింద; మలకలయందు
బాలకుందానువిద్ధము, చారువదనముల
లోధ్రపుష్పపరాగపాండురశ్రీశోభ,
కేశపాశములందు నవకురవకము, చెవుల
కోమలశిరీషమ్ము, సీమంతవీథికల
నీప్రపాదోపలబ్ధములైన నీపములు
అచటి వధువులకెల్ల అందాలు సవరించు.

మధువనికరోన్మత్తఝంకారముఖరములు
నిత్యపుష్పము లచటి వృక్షములు; కలహంసి
కాశ్రేణిరచితరశనాభరణసుభగములు
నిత్యపద్మము లచటి పద్మినులు; మెడలెత్తి
కేకలిడు నిత్యబర్హము లచటి క్రీడామ
యూరములు; ప్రతిహతతమోవృత్తిరమ్యములు
నిత్యచంద్రాతపము లచ్చటి ప్రదోషములు.

అచటి యక్షుల కెల్ల ఆనందజన్యమగు
నయనసలిలమె కాని లే దన్య హేతువులఁ;
కుసుమశరజము, ఇష్టసంయోగసాధ్యమున
కంటె తాపము లేదు; ప్రణయకలహముకంటె
అన్యమగు విప్రయోగోపపత్తియు లేదు;
ఎలజవ్వనముకంటె లే దన్యమగు వయసు.

తారకచ్ఛాయాప్రసూనరచితములైన
సితమణిమయమ్ములగు, హర్మ్యములపై కేగి
ఉత్తమ స్త్రీలతో యక్షు లా పురియందు
కల్పవృక్షప్రసూతము, మధువు, రతిఫలము
తమితోడ గ్రోలెదరు; స్తనితగంభీరముగ
మంద్రముగ పుష్కరధ్వనులు మ్రోగుచు నుండ.

మందాకినీసలిలశిశిరశీకరములైన
వాయువులచే సేవ్యమానలై, తీరరుహ
మందారశీతలచ్ఛాయచే వారితా
తప లగుచు, కనకసికతాముష్టినిక్షేప
గూఢములు, రత్నముల వెనుకుచును క్రీడింతు
రమరప్రార్థితలైన యక్షకన్యాజనము.

ఉచ్ఛ్వసితమై నీవి, శిథిలమగు వెలికోక
తమకమున కంపించు హస్తములతో ప్రేయులు
తొలగింపగా, పాప మభిముఖముగా చనియు
హ్రీమూఢలై చూర్ణముష్టిచే కామినులు
జ్యోతిర్మయములైన రత్నప్రదీపముల
విఫలప్రయత్నమున నార్పచూచెద రచట.

ప్రియతముల భుజబంధములు సడలి కెడలీడు
వనితలకు మృదులాంగసురతజనితగ్లాని
సమయించు నచ్చట, మేఘావకుంఠనము
తొలగి విశదములైన చంద్రపాదములచే
స్ఫుటజలలవస్యందులైన శశికాంతములు
తంతుజాలావలంబము లర్ధరాత్రమున.

సతతగతిప్రేరణముచే విమానాగ్రభూ
ముల జొచ్చి, నీవంటి జలముచము లాలేఖ్య
ములయందు స్వజలకణికాదోషమును గూర్చి,

ంటనే శంకించి, ధూమనిర్గమవాన
్రతినిపుణములు, జర్జరములునై, అవ్విట
ాలమార్గములచే నిష్క్రమించుచు నుండు.

క్షయ్యముగ నుండ అంతర్భవననిధులు
రత్యహము విబుధవారాంగనలతో గూడి
ాముఖులు పరిహాససల్లాపచతురులై
్రాజ మను పేరి బహిరుపవనమునందు
్నరులు రక్తకంఠములతో ధనపతియు
గానములు చేయ చూరలాడెద రెలమి.

్వరితగత్యుత్కంపములచేత అలకపతి
ములైన మందారపుష్పములు, పత్ర వి
్యదములు, కర్ణచ్యుతములైన కనకార
ందములు, స్తనపరిసరచ్ఛిన్నసూత్రములు
రములు, ముత్యాల పేరు లభిసారికల
్గాన్వములు తెలుపు నరుణోదయములందు.

ఖాత్తుగా నచట నివసించు ధనపతికి
ుడైన ఆ మహాదేవు తలపున వెఱచి,
ప్పదజ్యము ధనువు మన్మథుడు కైకొనడు;
ాభంగములతోడి నయనవిక్షేపముల
విలక్ష్యమోఘచతురవనితావిభ్ర
ములచే సిద్ధించు నతని ఉద్యమ మెల్ల.

్రతమోహనవిభ్రమాదేశదక్షమగు
నురసము, చిత్రపరిధానములు, సప్రవా
ులైన పుష్పోద్గమము, వివిధభూషణ
ల్పములు, చరణకమలన్యాసయోగ్యమగు
క్షారుణద్రవము, - కామినీసకలప్ర
ధనము లవ్విట ఒక్క సురతరు విచ్చు.

పతిని వేశమున కుత్తరముగా చనిన
పతిసదనశ్చారుతోరణావరణమై
్యదీయాగార మచట దూరమునుండి
పించు; ఆ గృహోపాంతమున మత్ప్రియా
ితనతోష్పితము గలదు హస్తప్రాప్య
్పనమితము బాలమందారతరు వొకటి.

దందు మరకతశిలాబద్ధసోపాన
స్నిగ్ధవైదూర్యనాళికాసౌవర్ణ

వికచారవిందసంఛన్నమై, యొక కొలను.
దాని తోయములందు కృతనివాసములైన
కలహంస లపగతోద్వేగములు నిను గనియు
ఆశింప వవి సన్నికృష్టమగు మానసము.
దాని తీరమునందు వెలయు క్రీడాశైల
మమల పేశలనీలమణిరచితశృంగమై,
కనకకదళీవేష్టనప్రేక్షణీయమై,
నా ప్రేయసికి చాల ప్రియమగుటచే సఖుడ
కాతరస్వాంతమున, స్ఫురితవిద్యుద్వంతు
వీక్షించి, భావింతు దానివలెనే నిన్ను.

కురవకావృతమైన మాధవీమండపము
కేసర రక్తాశోక మొకటి చలపల్లవము
కమనీయమగు నొక్క కేసరము కననగును
దోహదచ్ఛద్మమున నాదు సహచరియైన
ప్రియురాలి వామపాదము కోరు నం దొకటి
వదనమదిరాశరసము కాంక్షించు నింకొకటి.

తన్మధ్యసీమలో తోచు నసతిప్రౌఢ
వంశప్రకాశమగు మరకతపు దిమ్మపై
స్ఫటికఫలకము, వాసయష్టి, కాంచనమయము
సుభగశింజానవలయకరతాళములచేత
దివసావసానముల దానిపై నాడించు,
మీసుహృత్తుల నీలకంఠముల నా కాంత.

హృదయనిహితములైన ఈ లక్షణములచే
ద్వారపార్శ్వములందు లిఖితములు శంఖప
ద్మాకృతులు పరికించి, నను బాసి నిజముగా
క్షీణకళతో నుండు భవనమును కనగలవు.
సూర్యాస్తమయమైన నుక శతపత్రము
స్వీయశోభను తాను పోషింప లేదుకద!

శీఘ్రసంపాతలాఘవబుద్ధితో నీవు
కరికలభదేహాల్పతను స్వీకరించుచును
రమ్యసానువు, ప్రథమకథితమగు, క్రీడాద్రి
పై వ్రాలి, అల్పాల్పభాసమును, ఖద్యోత
నికరవిలసితనిభము, విద్యుదున్మేషమును
దృష్టి నంతర్భవనముల పఱుప సర్హుడవు.
తన్వి, యౌవని, శిఖరిదశన, మధుబింబోష్ఠి
తనుమధ్య, చకితహరిణీనేత్ర, నతనాభి,

పృథులశ్రోణీభరాలసగమన, సంరూఢ
కఠినకుచభారమున కించిదవనతవతు,
ఆ విధాతృని యువతిగతమైన ప్రప్రథమ
శిల్ప మనదగుదాని నచట దర్శించెదవు.

దూరసహచరమైన ఒంటి జక్కవవంటి
దాని, మితభాషిణిని, నాకు ప్రాణప్రాణ
మును పోల్చుకొనగలవు; గాఢమగు నుత్కంఠ
బరువుగా ఈనాళ్లు కడచిపోవుచునుండ
పసిదాని, శిశిరమథితమ, పద్మలతవోలె
మారురూపము పడినదానిగా భావింతు.

ప్రబలరుదితోచ్ఛూననేత్ర మశిశిరదీర్ఘ
నిశ్వాసభిన్నవర్ణాధరోష్ఠము, వికల
లంబాలకచ్ఛన్న, ముఖకరన్యస్తమై
హస్తవిన్యస్తమగు ప్రియురాలి నెమ్మోము
మేఘావకుంఠనముచేత తేజోలుప్త
మైన చంద్రుని దైన్యమును దాల్చు నిజముగా.

బలి నొసంగుచుకాని, భావగమ్యము విరహ
కృశమైన నారూపమును వ్రాయుచునుగాని,
మధురవచనములతో పంజరములో నున్న
సారికను దీనముగ, 'పతిని స్మరియింతువా
రసికురాలా! అతని కత్యంతప్రియవుకదా'
అని యడుగుచునుగాని తొలుత నీ కగుపించు.

లేదేని, మలినవసనోత్సంగమున వీణ
నుంచుకొని, ప్రియునామచిహ్నితము గేయమును
పాడబోయెడువేళ, నయనసలిలముచేత
నార్ద్రమగు తంత్రులను తుడచెట్లొ తుడుచుచును
మాటిమాటికి తాను కూర్చుకొను మూర్ఛనలె
విస్మరించుచునుండునో తాను ప్రేమమయి!

లేకున్న, విరహదివసస్థాతావధికి
ఇంకెన్ని నెలలుంచు దేహళీదత్తపు
ష్పములచే లెక్కించి నేల నుంచుచుగాని
మనసులో నే వేవొ వలపుపోకళ్ల సుఖ
మనుభవించుచుగాని, కనిపించు నీ కచట
దుచుగా విరహిణుల కివె వినోదము లగును.

వ్యాపారవతి యగుట పగటివేళల దాని
తగా వలవంత పీడింపకుండినను
రాత్రివేళల నిర్వినోదయై యేడ్చునని
శంకింతు; ఉన్నిద్ర, నవనిశయనను, సాధ్వి
నడిరేయి నాదు సందేశమున సుఖపెట్ట
సద్మవాతాయనము చేరి చూడుము దాని.

విరహశయనమునందు, సన్నిషణ్ణైకపా
ర్శ్వను, మనోవ్యథకృశను, ప్రాగ్దిశామూలమున
హిమకరుని తనువువలె పాండురకళామాత్ర
శేష, నిచ్ఛారతుల నాతోడ క్షణములై
కడచిపోయిన నిశలె విరహదీర్ఘములైన
తన కవోష్ణాశ్రువులతో గడపు ప్రేయసిని.

అమృతశిశిర మ్మగుచు, జాలమార్గమునుండి
పడిన వెన్నెలపైపు తొలిప్రీతితో బోయి,
పోయినట్లే తిరిగివచ్చి, ఖేదముతోడ
చక్షువుల సలిలగురుపక్ష్మముల మూయుచును
మబ్బుకొను దివసమున నటు సుప్తమిటు ప్రబు
ద్ధము కాని మెట్టతామర కుద్దియగుదాని.

ఆగండతలంబములు, చరితశుద్ధస్నాన
పరుషాలకల, నధరకిసలయక్లేశయగు
నిశ్వాసపవనమున విక్షేపమొనరించు
దాని, మత్సంభోగ మెట్లు కలలోనైన
కలుగు నని, నయనసలిలోత్పీడరుద్ధావ
కాశయగు నిద్ర నాకాంక్షించు మత్ప్రియను.

తొలి విరహదివసమున కుసుమదామమును వీడి
ఏ సిగను కట్టెనో, ఏది శాపాంతమున
ఎడరుడిగి నాచేత నుద్వేష్టనీయమో,
ఏది స్పర్శక్లిష్టమో కఠినవిషమమై,
ఆ సిగను, చెక్కిళ్ళ బడిన సవరణలేని
కొనగోళ్ల పలుమారు సవరించుకొనుదాని.

ఆభరణశూన్యయై, ఆ అబల మృదులమై
తరచు శయ్యోత్సంగనిహితమగు తన మేను
అతికష్టమున నెట్లొ ధరియించుచుండగా
గుండె చెరువైపోయి నీకు తప్పక కనుల
నీరు జలజల రాలు; ఆర్ద్రహృదయుల కెల్ల
దీనకరుణావృత్తి ఎల్లపుడు నుండుకద!

మనసెల్ల నాయందె లగ్నమైయున్నట్టి
స్నేహమయిగా దాని నెఱుగుదును కావునసె

ట్టిదని భావింతు నీ ప్రథమవిరహమున;
తే నందగాడ నను తలపు వాచాలునిగ
న్ను చేయుటలేదు; నీ కచిరకాలమున
నేను చెప్పినదెల్ల ప్రత్యక్షమగు నన్న.

ఱంగురులచే రుద్ధమగు నపాంగప్రసర
ంజనస్నేహశూన్యాంచలము, మధునిరా
రణమున విస్మృతభ్రూవిలాసము నగుచు
వు చేయక కాగ, ఉపరిసంస్పందితమగు
రిణాక్షిలోచనము, మీనసంక్షోభమున
లకువలయశ్రీని పుణికించు ననుకొంటు.

నద్భవగతిచేత చిరపరిచితమ్మైన
ముక్తాల మొలనూలు తొలగించి, నానఖ
క్షతములకు నెలియగుచు, సురతాంతమున నేను
స్తసంవాహనము చేయ నోచిన దైన
రసకదళీ స్తంభగౌరవర్ణమనోజ్ఞ
ము దాని వామోరు వదరు నని భావింతు.

వేగినపు డామె లబ్ధనిద్రాసుఖము
నుభవించుచు నున్నచో చేరి, ఒత్తిగిలి,
స్తనితవిముఖుడ వగుచు, ఒక జాముసే పచట
స్వకొను మోజలక! ఎట్టులో స్వప్నమున
నేను లభియింపగా గాఢపరిరంభమున
లదు సద్యశ్శిథిలకంఠగళితభుజలత యగుట.

వ్యజలకణికాశీతలానిలముచే లేపి,
భినవములగు మాలతీజాలకములతో
హరడిల్లుచువచ్చి, త్వత్సనాథము గవా
క్షము చూపులు నిలుపు ఆ మనస్వినితోడ
ద్యుదంతర్లీనుడవు ధీరుడవు నగుచు
స్తనితవచనములతో చెప్ప మొదలిడు మిట్లు:

ఓ. చిరంటీ! నేను నీమగని నెచ్చెలిని;
హృదయనిహితములైన అతని సందేశముల
తోడ నీకడకు వచ్చిన వారివాహమను;
విరహిణీవేణిమోక్షోత్సుకుల, పథములో
స్రపడుచున్నట్టి ప్రోషితుల బృందముల
స్నిగ్ధమంద్రధ్వనుల త్వరపెట్టు ఖచరమను.'

ఇట్లు పలికిన నిన్ను, పవనతనయుని జనక
సుతవోలె, ఉత్కంఠితోచ్ఛ్వసితహృదయమున
మోమెత్తి చూచి, సంభావించి, అటుపైని
సర్వ మవహితబుద్ధితో వినును; మిత్రముఖ
సంప్రాప్తమైన కాంతోదంత మంగనా
జనములకు సంగమాత్కించిదూనము సౌమ్య!

ఓరి ఆయుష్మంత! నావచనములవలన
పుణ్య మొడిగట్టుకొని, ఆమెతో నిట్లనుము:
'ఓసి అబలా! రామగిర్యాశ్రమమునందు
విరహి, అవ్యాపన్నుడైన నీ సహచరుడు
నీ కుశల మడిగెనని' లేని ఆపద వచ్చి
పడినవారికి తొలుత చెప్పవలసిన దింతె.

'ఏదైన బిగ్గరగ చెప్పదగినదె యైన
సఖులెదుట ఆననస్పర్శలోభముచేత
వచ్చి చెవిలో చెప్ప తమకించుచుండెనట!
అత డిపుడు వినరాని కనరాని దూరమున
ఉత్కంఠతో చెప్పికొన్న ఈ మాటలను
నానోటితో చెప్పవలసివచ్చెను నీకు.

'అంగసౌభాగ్యము ప్రియంగువున, ముఖకాంతి
శశియందు, చకితహరిణీప్రేక్షణములలో
కనుచూపు, కేశసంపదవన్యబర్హిబ
ర్హములందు, భ్రూవిలాసము నదీవీచికల,
వ్యర్థముగ పరికింపచూతు నయో! చండి!
దేనిలో వెదకినను సామ్య మనునది లేదు.

'ప్రణయకుపితవు నిన్ను ధాతురాగములచే
శిలమీద చిత్రించి, నన్ను నీ చరణముల
పడినట్లు చేయదలచినయంత, ముహురుపచి
తాస్రువులు క్రమ్ముకొని నా దృష్టి లోపించు
చిత్రఫలకమునందుకూడ మన సంగమము
సహియింపలేడేమొ క్రూరుడై దైవమ్ము.

'ఎట్టులో స్వప్నసందర్శనప్రాప్తవగు
నిన్ను నా నిర్దయాశ్లేషమున బందిగా
చెరపెట్టు తమకమున రిత్తబయలున చేతు
లెత్తి చాచిన చూచుచున్న వనదేవతల

స్నిగ్ధముక్తాస్థూలబాష్పములు నిజముగా
తరుకిసలయములందు రాలియుండకపోవు.

'అప్పుడే దేవదారుద్రుమపు కిసలయ
పుటమ్ములను నిర్భిన్న మొనరించి, తత్క్షీర
నిష్యందపరిమళము పుక్కిలించుచు వచ్చి
దక్షిణముగా వీచు హిమశైలపవనముల
కౌగిలింతును నేను గుణవతీ! మున్న చట
నీ తనూస్పర్శ నవి పొందె నేమో యంచు

'వర్షధారాసిక్తమైన వసుమతివోలె
గంధిలము, నీముద్దుమొగమునకు దూరమై
కృశుఁడనైయుండియును మన్మథుఁడు బాధించు.
ఆశాంతసంక్రాంతనిబిడమేఘావ్యక్త
సూర్యాతపములైన గ్రీష్మాంతవాసరము
లయ్యెరొయ్యో! చెప్పు మిక నేరీతి గడచునో!

'అతిదీర్ఘయామలగు ఈ త్రియామల నెట్లు
క్షణములుగ సంక్షేప మొనరింప సాధ్యమో!
పగలు సర్వావస్థలం దెట్లు మందమం
దాతపము కాఁగలదో! చటులనయనా! ఇట్లు
దుర్లభప్రార్థనము నాచిత్త మతితీవ్ర
మగు వియోగవ్యథల దిక్కులేనిద యయ్యె!

'ఎన్నెన్నో విధములనో తలపోసి ,తలపోసి
నన్ను నేనే ఊరడించుకొనుచున్నాను.
కావున నీవును కాతరత్వ మంతగ పొంద
వల దింక కల్యాణి! అచ్చముగ సుఖ మొకటె
దుఃఖమొకటె కలుగు నెవ్వనికి? ఈదశలు
చక్రనేమిక్రమముచే క్రిందుమీఁదగును.

'భుజగశయనమునుండి శార్ఙ్గి మేల్కొనుసరికి
శాపాంతమగు నాకు; నీకనులు మూసుకొని
ఈ నాల్గు శేషమాసము లెట్లో గడలించు
మటుపైని పరిణతశరచ్చంద్రికానిశల
విరహదివసములలో పరిగణించుచునున్న
ఆయామనోరథము లనుభవింతుము లెమ్ము.

'మున్ను నీ వొకసారి పర్యంకమున నన్ను
పెనవేసికొని నిదురపోయి ఎందుకో లేచి
గట్టిగా నేడ్వసాగితి; వపుడు పలుమారు
ప్రశ్నింప, దుష్కృతవ! ఎవతెతోనో నీవు
క్రీడించుచున్నటులు స్వప్నమున కంటినని
లోలోన నవ్వుచును చెప్పితివి కాదటే!

'ఈ అభిజ్ఞానదానముచేత క్షేమముగ
నుంటినని తెలిసికొని అసితనయనా! నీవు
కౌలీనమున అవిశ్వాసినివి కావలదు
ఎందుకో స్నేహములు భోగరహితములగుచు
విరహమున విధ్వంసమగు నంద్రు; ప్రియులయెడ
ఉపచితరసమ్ములై ప్రేమరాశియె యగును.'

ప్రథమవిరహోదగ్రశోకయగు నామె నీ
రీతిగా నోదార్చి, త్రినయనవృషోత్ఖాత
కూటశైలమునుండి సన్నివృత్తుఁడ వగుచు
వచ్చి, సాభిజ్ఞానముగ చెప్పి మత్ప్రియా
కుశలవచనములతో నిలుపు ప్రాతఃకుంద
కుసుమశిథిలమ్మైన నా జీవితముకూడ.

హే సౌమ్య! ఈ బంధుకార్యమును చేయ
నెంచితివికద! బదులు చెప్పుటచేతనే నీకు
ధీరతను కల్పింపలేనులే! యాచింప
గా చాతకమ్ములకు మౌనముగ నుండియును
జల మొసగుచున్నావు; ఇష్టజనములయెడల
ఈప్సితార్థక్రియయె సుజనులకు ప్రత్యుక్తి.
సౌహార్దమునగాని, నవవిధురు డనిగాని,
నీ అనుక్రోశభావముచేతనేగాని,
తగనిదైనను నీవు, వేడికొంటినిగాన
ఈప్రియము నొనరించి పొ మ్మిష్టమగుకడకు
వార్షికశ్రీతోడ; నీ కిట్టివిరహమ్ము
మెరపుతో క్షణమైన కలుగకుండునుగాక."

అని యక్షుఁ డాగిపోవు రుద్ధకంఠమున
స్నేహయాచ్ఞాదీననయనముల చూచుచును
దీర్ఘవిరహార్తాప మున్నట్లు నిలబడిన
నీ అగాధప్రణయగాథ విని ఎవఁడోయి
నీకు చిరదూతగా మారిపో డనినట్లు
మంద్రమంద్రస్తనితసాంత్వనము వినిపించె.

కథానిక:

రెండవ భార్య

•

శ్రీ సురేశచంద్రచక్రవర్తి

నాలుగుసంవత్సరాలు వివాహజీవితం గడిపి పద్దెనిమిదోయేట శేఫాలిని హఠాత్తుగా హృద్రోగంతో మరణించినప్పుడు, నా హృదయవీణలోని తంత్రులన్నీ ఒక్కసారిగా పటపటమని తెగిపోయిన ట్లనిపించింది. దుఃఖానుభూతిలోని సౌఖ్యచ్ఛాయ కూడా నాకు చిక్కకపోయింది. సూర్యాస్తమయం కాబోతూ ఉంది. దహనసంస్కారం చేసి శ్మశానం నుంచి అప్పుడే యింటికి తిరిగివచ్చాను. నా హృదయ వీణలోని తంత్రులను అజ్ఞాతవైణికు డెవరో తిరిగి బిగించి, పూరవీరాగాన్ని ఆలాపిస్తూ, ఈ విశ్వప్రపంచాన్ని ఒక విశాలక్రందనంలో ముంచెత్తిన ట్లనిపించింది. మునిమాపు కనుచీకటి, విషాదచ్ఛాయలతో దిక్కుల నలముకొన్నది. గాలి వీచినప్పుడల్లా ఒక అవ్యక్తధ్వని నిరాశ్రయురాలైన అనదవలె రోదించసాగింది. ఈ జగత్తులో యికరెవ్వరూ లేరు; నా అన్నవారు ఒక్కరూ లేరు. ఒక స్వప్నస్మృతి మాత్రం మిగిలింది. కాని ఆ స్వప్నముకూడా యిప్పుడు ఎక్కడికో, సృష్టిలోంచిపూర్తిగా వెలుపలికి, మాయమైపోయింది. పడకటింట్లో ప్రవేశించి తలుపు వేసుకున్నాను. ఇదే ఆ పడకటిల్లు. ఈగది యీనాడు ఎంత అయథార్థంగా కనబడుతోంది! కాని పూర్తిగా అయథార్థమూ అనిపించటంలేదు. అలా అనిపించినా బతికిపోయేవాణ్ణి! ఇది యథార్థమూ అయథార్థమూ కాని మధ్యస్థితి. యథార్థత తన అధికారాన్ని వదలిపెట్టలేదు; అయథార్థత దాని స్థానాన్ని ఆక్రమించనూ లేదు.

బల్లమీద దీపం వెలుగుతోంది. దణ్ణావ నిత్యం నా డే చీరెలు రెండుమూడు నలిగి ముడతలుపడి గజిబిజిగా వేలాడుతున్నై. చదివినవరకు గుర్తుగా పూచికపుల్ల ఒకటి ఉంచి 'నాకాథంగం' టేబిల్ మీద మూసి పడేసి ఉంది. దిక్కులేనట్లు దీనంగా నావంక చూస్తున్నట్లనిపించింది. ఏమో జడవస్తువులుమాత్రం సుఖదుఃఖాలు అనుభవించవని ఏముంది? ఈ అనుభవించే శక్తి చరాచరాలన్నిటికీ ఉందనే నా కారోజున అనిపించింది. కుంకుమబరిణె పగం తెరిచి బల్లమీద ఒరగిలబడి ఉంది. గుండెల్లోంచి కుస్తుకవంటి ఎత్తున పొంగి పొరలుకొనివచ్చిన దుఃఖాన్ని దిగమింగుకోలేక పసిపిల్లడిలాగా పరుపులో తల దూర్చి వెక్కివెక్కి ఏడవటం మొదలుపెట్టాను. కాని, యేదైనా ఒక లోటు తీరుతుందన్న ఆశ ఇంతకామూ కనిపించనప్పుడు దాన్ని పట్టుకుని అనవసరంగా చిరకాలం బాధపడుతూఉండడం మనుష్యస్వభావం కాదని మీరు ఎరుగుదురు. ఈ విధమైన తీరని లోటువల్ల కలిగే దుఃఖంతో మనుష్యుని అంతరాంతరంలో తత్క్షణమే అజ్ఞాతంగానో, జ్ఞాతంగానో పోరాటం ఆరంభమై తీరుతుంది. నావిషయంలోనూ, అట్లాగే జరిగింది. ఒక రోజున అతి స్పష్టంగానూ అతి గాఢంగానూ నన్ను అలముకొని అలమించిన దుఃఖం కాలముయొక్క ఉపచారంవల్ల క్రమక్రమంగా శమించి ఛాయామాత్రమై మిగిలింది. మరికొంత కాలానికి చూతునుగదా నా మనసులో శేఫాలిస్మృతిమాత్రమే ఉంది; ఆమెను గూర్చిన దుఃఖం నాలో లేశమైనా లేదు. మిగిలినది కేవలం గతాన్ని గూర్చిన సెంటిమెంటలిజమ్. బహుశా యిది చదివిన తర్వాత మీ రనవచ్చును. జీవితంలో ఒకనాడు యింత గాఢంగా అనుభవించిన దుఃఖం తుదకు యీవిధంగా పరిణమించడం మనుష్యునియెడ చాలా లజ్జాజనకం అని. కాని మీకు ధర్మోపన్యాసం యివ్వడానికి నే నిక్కడ కూర్చోలేదు; జరిగిం దేదో జరిగినట్లు చెప్పడమే నా ఉద్దేశ్యం అని మీరు గుర్తించాలి.

ఏది ఏమైనా రశామిని గతించిన తర్వాత ఎనిమిది మాసాలకు మా అమ్మ మళ్ళీ పెళ్ళి చేసుకోమని బలవంతపెట్ట నారంభించేసరికి ఆమెమాటను నేను నిష్ఠురంగా కాదని తోసెయ్యలేక పోయినాను. దీన్ని బట్టి పునర్వివాహం చేసుకోవాలన్న కోర్కె నాకు ఏమాత్రమో ఉండిఉండాలని మీరు ఊహించరాదు. నేను పెళ్లి చేసుకుంటే మాఅమ్మ సంతోషిస్తుందని ఎరుగుదును. పెళ్లి చేసుకోకూడదని నా మనస్సు గట్టిగా చెప్పకపోవడంచేతను, అమ్మను అనవసరంగా నొప్పించడం ఇష్టం కాకపోవడంచేతను నన్నావిషయమై ఆమె కదిలించినప్పుడు దానికి అవునని గాని, కాదని గాని నేను సమాధానం యివ్వలేకపోయినాను. 'మౌనం సమ్మతిలక్షణం' అన్న లోకోక్తిని బట్టి మా అమ్మ నామౌనాన్ని అంగీకారంగా అర్థంచేసుకొని రెండో భార్యను వెదికే ప్రయత్నంలో లగ్నమైంది.

వంగదేశంలో దేనికైనా అభావం ఉండవచ్చును గాని పద్ధెనిమిది ఎనభై సంవత్సరాల మధ్యవయస్సు గల పురుషుడి కెవ్వడికీ పెళ్లి చేసుకోవలచుకుంటే, కన్యలకు మాత్రం అభావం ఉండదు. ఫలితంగా, పూర్తిగా సంవత్సరమైనా దాటకముందే చంచలతో నాకు తిరిగి వివాహం అయింది. బెంగాలీసమాజంలో అవరోధాన్ని పాటించినట్లు మరేదేశప్రజలూ పాటించరు. యువతీయువకులు ఒకరికొకరు యింత అనభిగమ్యులూ, యింత రహస్యమయులూగా ఉండటం మరేదేశంలోనూ లేదు. నవవధూవరుల మధ్య యీ యవనిక కొంతవరకు అపసారిత మవుతుంది. అయితే అది శుభదృష్టి సమయంలోగాని, వివాహసమయంలో జరిగే వేడుకల్లోనూ ముచ్చట్లలోనూగాని కాక, ప్రథమసమాగమదినాన వాసకశయ్యలో నిభృతనికేతంలో జరుగుతుంది. ఆ రోజున దూరం సమీపస్థమౌతుంది. ఇంతకాలమూ మేలిముసుగులో దాగి ఉన్న రహస్యం కన్నుల యెదుట సాక్షాత్కరిస్తుంది. మునుపు కంటికికూడా అందనిది అపుడు చేతి కందుతుంది. అందుచేతనే ఆ ప్రథమమిలనరాత్రి బెంగాలీ తరుణీతరుణులకు పట్టరాని ప్రతీక్షతోనూ, తీరని తమకముతోనూ పరిపూర్ణమైఉంటుంది. కాని ఆనాడు నా మనఃప్రాణాలు నవవధువుకోసం అంత వ్యగ్రమై లేవు. ఏమంటే నా హృదయ తంత్రి నారీస్పర్శచే యిదివరకే ఒకసారి ధ్వనితమై ఉన్నది. అందుచేత తిరిగి అక్కడ నూతనసమూర్ఛనారావం సృష్టించడం సాధ్యం కాదు. మానవజీవితంలో ఏదైనా అనుభూతి పునరావృత్తమైతే, మొదటిసారి ఉన్నంత తీవ్రంగానూ, తీక్ష్ణంగానూ అది రెండవసారి ఉండజాలదు. రహస్యం అజ్ఞాతమైఉన్నప్పు డున్నంత సమ్మోహం, మాదకతా జ్ఞాతం అయినతర్వాత ఉండటం అరిది కాని ఏ జీవితో నేను చిరకాలసంబంధం ఏర్పరచుకున్నానో ఆ వ్యక్తియెడ నాలో ఏవిధమైన కౌతూహలంగాని, ఔత్సుక్యంగాని కలగలేదని మీరు తలపోసేట్లయితేమాత్రం, మనుష్యుని ప్రకృతే మీకు అర్థం కాలేదని భావించవలసి వస్తుంది. ఆరోజురాత్రి నేను భోజనానంతరం తాంబూలచర్వణంచేస్తూ పడకటింట్లో ఈజీచేర్లో ఊగుతూ మాసపత్రిక పేజీలు తిరిగేస్తున్న సమయంలో వెలుపల వరండాలోంచి కాలి అందెల చిరుసవ్వడి నాచెవిని పడగానే, మోహముద్గరుని శ్లోకం బిగ్గరగా ఏకరువుపెట్టాలన్న ఉద్రేకం నాలో కలగలేదు. ఇటువంటి నూపురధ్వనే నా శయనగృహప్రాంగణంలో యిదే రాత్రివేళ యింత మృదువుగా యిదివర కొకసారి నాకు వినిపించింది. కాని ఆ రోజున ఆసవ్వడి విన్నప్పుడు నావక్షంతాలూకు వామపార్శ్వం పూర్తిగా అచేతనం కాకపోయినా, అపూర్వమైన ఆనందంతో పులకితమై, అవరుద్ధహృదయద్వారాలు ఒక్కసారిగా తెరుచుకున్నట్లయిందనిమాత్రం చెప్పగలను. కాని నాహృదయప్రాంగణంలో ధ్వనించిన నాటినూపురనిక్వణానికీ, నేటి మంజీరశింజితానికీ శబ్దంలోగాని, అర్థంలోగాని చెప్పదగిన ప్రభేదం ఏమీ లేదని నేనెరుగుదును. ఉంటే తాళంలోమాత్రమే వ్యత్యాసమేదైనా ఉండవచ్చును. అందెలు మెల్లిమెల్లిగా నాపడకటింటి తలుపు చేరువకు వచ్చి ఆగినై. కాలి అందెల సవ్వడితోపాటు కబరీభరపు సౌరభం నా శయనగృహం నాలుగుమూలలా వ్యాపించింది. ఇంతకాలమూ బావురుమంటున్న నాగదికి ఒక్కసారిగా జీవకళ వచ్చినట్లయింది. నేను ఈజీచేర్లో నడుమెత్తి నిటారుగా కూర్చున్నాను. గదిద్వారందగ్గరకు అందెలచప్పుడు వచ్చి

గటంలోనే ఏవో గుసగుసలు ప్రారంభమయినై.
వనఘువు ఒంటిగా రాలేదని అర్థమయింది. ఉత్తర
ణంలోనే చంచలను నాగదిలోకి తోసి నాచెల్లెలు
ర్ణ కొంటెగా నవ్వుతూ, "ఇదిగో అన్నాయ్!
విడే మీఆవిడ. తెలిసిందా? అరె! అంత సిగ్గుపడ
వేం" అంటూ గదితలుపు లాగి బైట గొళ్లెంపెట్టి
ళ్లిపోయింది. చంచలమీద నాదృష్టి పడగానే
ండెలు గతుక్కుమన్నయ్. మంచినిగినైన
ర్రింగును తొక్కిపట్టి అమాంతం వదిలిపెట్టితే ఎలా
ందుకు మాకుతుందో అలా కుర్చీలోంచి ఒక్క
రిగా దిగ్గున లేచి నిల్చున్నాను. ఎవ రాక్షసి!
ంచలేనా? కాదు! కాదు! అది నా రేఖామిని!
ప్పటికి సుమారు అయిదేళ్ల కిందట రేఖామిని ఆటువంటి
ాలిచీర కట్టుకుని అవిశ్రంగానే మేలిముసుగు వేసు
ని యిలాగే నాపడకటింటిద్వారంవద్ద వచ్చి
ుచుంది. ఇప్పుడు వచ్చినది చంచలా? కాదు కాదు,
మూర్తికి కాదు. రేఖామిని ప్రత్యక్షంగా కనిపిస్తూ
ంటేనే! అది నా మినీయే! నే నొక్క అంగలో
ారండగ్గరకు వెళ్లి నా మినీని గుచ్చి కౌగిట ఎత్తు
న్నాను. అక్కన అదుముకొని అలాగే పలుతుగ్గోకి
త్తుకొని వచ్చాను. ముఖముమీది మేలిముసుగును
క్కకు లాగివేశాను. ముఖంవంక పరకాయించి
చాను. కాదు, కాదు. ఇది మినీ కాదు. ఈమె
ంకోర్తు! నేను ఉన్మాదునివలె తక్షణమే ఆమెను
ిలోంచి జారవిడిచాను. ఆ విసవటంలో ఆవిసు
చంచల నిలవనోకుక్కలేక ఎదురుగా ఉన్న
ిలుమీద పడ్డది. బల్లమీద ఉన్న దీపం తల్ల
కలై టప్‌టప్‌మని మండి ఆరిపోయింది. నేను దొడ్డి
ప్రవాకిలి తెరిచి తోటలోకి వెళ్లి ఒక రాతి బెంచి
ద కూలబడ్డాను. నామనస్సులో అప్పుడు చిచ్చు
ంటోంది. ఒంటిమీద ముచ్చెమటలు పోస్తున్నై.
ఃకు నే నెవర్ని? శ్రీ రాంపూర్ జమీందార్
ఘూతిరంజన్ రాయినా? కాదు. గంగవెఱ్ఱులెత్తిం
ఉన్మాదుణ్ణి. నే నుండవలసిన అసలు స్థానం
ిచ్చాసుపత్రి. ఎలాగో రాత్రి గడిచి తెల్లవారింది.
బహిఃప్రపంచం నాకు తెలిసేవరకూ, నేను మొట్ట
మొదట బెంచీమీద ఎలా కూర్చున్నానో అలాగే
కూర్చొని ఉన్నాను. తూర్పుదిక్కున తెలిరేఖలు
తోచసాగినై.

చల్లనిగాలి మెల్లిగా వీస్తోంది. దాని మృదు స్పర్శకు నా మేను, మనస్సు కొంత తెప్పిరిల్లినయ్. తెలిరేఖలు మాయమై ప్రాగ్దిశాకాశం అరుణరాగరంజిత మైంది. పగటి వెలుగులో రాత్రిటి ఘటనలు ఎక్కడో ఎప్పుడో వచ్చిన దుస్స్వప్నంలాగా తోచినై. కథా సరిత్సాగరంలోని ఒక జీర్ణపుట చినిగి కొట్టుకుని వచ్చి నాపక్కన పడితే అది చదివిన ట్లనిపించింది. కాని ఇది ఏమయినా రాత్రి జరిగిన సంఘటనలు నా మనస్సుమీద గాఢమైన ముద్ర వెయ్యకుండా మాత్రం పోలేదు.

ఆ మర్నాటిరాత్రి స్వర్ణ చంచలను కూడా తీసుకునివచ్చి నా గదిద్వారంముందర నిల్చున్నప్పుడు, స్వర్ణముఖంలోను, కళ్లలోను క్రిందటిరాత్రి తోచిన హాస్యరేఖ లేవీ నాకు కనిపించలేదు. పెదవులు అభిమానంతో తీక్ష్ణరూపం తాల్చినై. కళ్లలోనుండి ఏదో ప్రశ్న తీవ్రతరంలాగా ఉద్గతమౌతోంది. స్వర్ణ అన్నది: "అన్నాయ్, ను వ్వవర్ని మోసం చేసినా నాదగ్గర నీ ఆటలు సాగవు. ఇవాళ తోటవైపు తలుపు కూడా బైట గొళ్లెం వేసొచ్చాను. సభ్యంగా ప్రవర్తించడం నేర్చుకు నేవరకూ రోజూ ను వ్విలాగే రాత్రిపూట బందీగా గడపవలసొస్తుంది." చంచలను గదిలో దిగవిడిచి తలుపు దగ్గరగా లాగి స్వర్ణ తిరిగి వెళ్లిపోయింది. అసంభవమూ, కల్పనాతీతమూ అయినది అనుకోకుండా కళ్లయెదుట జరిగితే మనస్సు విభ్రాంతమైపోవటం సహజం. కాని ఒడలెల్లా కనుచేసి అఘటనా ఘటనకోసం నిరీక్షిస్తూన్న వ్యక్తికి ఏ పరిస్థితిలోనూ మనస్సు వ్యస్తమవటం సాధ్యం కాదు. ఈవిధమైన స్థితమనోవృత్తితో చంచలకోసం నేను ఆరోజురాత్రి నిరీక్షిస్తున్నాను. చంచలను, రేఖామినికి సాదృశ్యం భ్రాంతిజనితం కాదన్, యథార్థమేననీ నా కా రెండవరోజున చంచలను చూడగానే స్ఫురించి పడ్డది. అదే ఎత్తు! అదే నిల్చుంటే భంగి! అదే ఆకారం! ఆరోజున చంచల లేతఆకుపచ్చవలువ

కట్టింది. చంచలకూ, రేబామినికీ ఉన్న పోలిక శరీరాంగుల పోలికలవల్ల ఏర్పడిందికాదు. ఈ పోలిక చంచల శరీరగతమే; నా మనోగతం కాదు. చంచల నిలబడే ఉంది. నామనస్సులో భీషణమైన సంక్షోభం రేగుతోంది — నేను ఏంచెయ్యను; ఏం చేస్తే యుక్తంగా ఉంటుంది, ఎంత ఆలోచించినా పాలు పోలేదు. నేను చంచలకు అపరాధం చేశా నన్నమాట నాకు స్పష్టంగా తెలిసివచ్చింది. గడచినరాత్రి జరిగిన దానికి సంజాయిషీ యివ్వటం సాధ్యం కాదు. ఒక వేళ సాధ్యమైనా ఆ సంజాయిషీ మరెవరికద్దనైనా చెప్పుకోవచ్చునుగాని చంచలవద్ద చెప్పుకోరానిది. కొంతసేపటికి ఆ సందిగ్ధస్థితి మరీ దుస్సహం కాగా నేను నీరసంగా "చంచలా, యిలా రా" అన్నాను. సంకోచంతో మెల్లమెల్లగా అడుగులో అడుగు వేస్తూ చంచల దగ్గిరికి వచ్చింది. ఈ సంకోచం నవవధువు ప్రథమసంభాషణలో కనబరిచే లజ్జ కాదు. తరుణ వయస్సులో ప్రేమతిరస్కృతివల్ల కలిగే నిర్వేదజనిత మైన లజ్జయిది. నేను చంచల నడిచే తీరునే తదేకంగా చూస్తూ కూర్చున్నాను. ఆ నడక అచ్చంగా రేబామిని నడకే. రేబామిని చనిపోయిందని నేను ఎరుగుండకపోయినట్లయితే ఆ నడిచివస్తున్నది మినియే, మినియే, ముమ్మాటికి మినియే అని నేను పందెంచరచి చెప్పేవాణ్ణి. చంచల నా పక్కను వచ్చి నిలబడగానే మేలిముసుగు వెనుకకు తొలిగించి ఆత్రంతో చూచాను. ఊహూఁ, మినీ కాదు. తక్కిన అంగాల్లో పోలిక లెన్ని ఉన్నా ముఖకవళికలో మాత్రం పోలిక లేదు. చంచల నావంక తలెత్తి చూసింది. నేను ఆమెకళ్లలోకి చూశాను. కారునలుపుగా ఉన్న ఆ చేరెడుచేరెడు కళ్లూ అమితమైన బాధతో నీరసంగా నావంక చూడగానే, ఆచూపు నాగుండెల్లోకి దూసుకొనిపోయి చురుక్కున పొడుచుకుంది. నా హృదయంమీద తీవ్రమైన కశాఘాతం తగిలినట్లయింది. చంచలచూసిన ఆ మూగచూపులో భావం ఉంది; వినతి ఉంది; ప్రాణపణంగా అణచిపెట్టుకున్న ఒక ఆక్రందనధ్వని, జీవితంలోని కట్టడపటి ఆశ భగ్నమైపోయినప్పుడు కలిగే నిర్వేదం ఉంది. తలలు తెగనేసే తలారికీ, నాకూ తేడా లేదనిపించింది. నా అపరాధానికి ఏమని క్షమాపణ చెప్పుకోను? నేను చంచలను దగ్గరకు తీసి మృదువుగా స్పృశిస్తూ లాలించాను. చంచలకనుకొలకులు కొలనులైనయ్. చంచలను బుజ్జగిస్తుండగా నాదృష్టి ఆమె చేతిమీద పడ్డది. ఉలిక్కిపడ్డాను. చేతిలో ఉన్న ప్రతిగీతా నాకు యిదివరకునుంచీ పరిచితమైనదే. ఈ చెయ్యి మినీచేతికి నకలు. వేళ్లు కొనదేరటం, కెంపుదేరటందగ్గర్నుంచీ అంగుళివిన్యాసంవరకూ అంతా ఒకటే. చంచలచేయి వెనక్కి తిప్పిచూశాను. ఉంగరపు వేలుమీది పుట్టుమచ్చకూడా తప్పలేదు. నేను విస్మయంతో కళ్లప్పగించి చంచలచేతులవంక తదేక దృష్టితో చూస్తున్నాను. చంచల అలతి స్వరంతో తడబడుతున్న వాక్కుతో "ఏమిటి చూస్తున్నారు!" అని ప్రశ్నించింది. నేను చంచలప్రశ్నకు సమాధానం యివ్వకుండా తప్పించాను. ఇలా అన్నాను: "నాది వింత ప్రకృతి. లోకంలో అందరిలాగా గాక నాకు ప్రేమ మొదట చేతివ్రేళ్లమీద ప్రారంభమవుతుంది. చంచలా, నీ చేతు లెంత అందంగా ఉన్నయ్!" చంచలకళ్లు ఆనందంతో మెరిసినై. పెదవులమీద హాస్యరేఖ తోచి అంతలోనే లీనమైపోయింది. మనస్సులో శంకాంకురం పూర్తిగా తొలగలేదు. చంచల ఆరోజురాత్రి నావంక సారించిన ప్రథమదృష్టి ఇంకా నాకళ్లయెదుట వ్రేలుతూనేఉంది. నేను లోపలలోపల ఎంత దుఃఖం దిగమింగుకు, కుమిలి బాధపడుతున్నా, చంచలకు నేనుమాత్రం దుఃఖకారణం కాగూడదని ఆనాడు నాలో నేను గట్టిగా శపథం చేసుకున్నాను. చంచలను సంతోషపెట్టడానికి నా చేతనయినంతా ప్రయత్నించాలని నిశ్చయించుకున్నాను.

స్వర్ణ కొన్నిరోజులతర్వాత అత్తగారింటికి వెళ్లిపోయింది. మేము దంపతులము ఇరువురమూ మొత్తం మీద ఏదోవిధంగా రోజులు వెళ్ళదీయడానికి ప్రారంభించాము. కాని రోజులు గడుస్తున్నకొద్దీ ఒక విపరీతమైన మనోభావం నన్ను ఆవేశించి తన వశవర్తిగా చేసుకోడం మొదలుపెట్టింది. ఈ మనోభావాన్ని వదిలించు

...పోవాలని నేను ఎంతగట్టిగా ప్రయత్నిస్తూవచ్చానో నా మనస్సు నది అంత గట్టిగా పొదివి పట్టుకోడం మొదలెట్టింది. మనశ్శాంతి, సౌఖ్యము అనేవి నానాటికీ నాకు దూరమై కలలోమాటలైనవి. నా జీవితం లోపలా వెలుపలాకూడా ఒక మహాభ్రాంతిమీద ప్రతిష్ఠితమైంది. ఈ భ్రాంతి నాకంటే బలీయమై నన్ను లోబరుచుకుంది. దీని బారినుండి తప్పించుకోడం నా కతరం కాదు. క్రమక్రమంగా, క్షణక్షణం నా ప్రతి రక్తకణంలోను, స్నాయువుస్నాయువులోను అతీత జీవితపురహస్యప్రభావం ఒకటి అల్లిబిల్లిగా అల్లుకుపోసాగింది. ఈ ప్రభావంముందు, చంచలవ్యక్తిత్వము, అస్తిత్వము పరాభూతమై ఎక్కడికో మాయమైపోయినై. కాని ఈ భూతకాలచ్ఛాయయే నా సుఖదుఃఖాలకు నిధానం. నా ఆనందానికి, నా నిర్వేదానికి పట్టుగొమ్మ. అతీతముయొక్క అస్పష్టతముందు వర్తమానముయొక్క స్పష్టతే చెదిరిపోయింది.

నేను ఆదరిస్తున్నది, ఆరాధిస్తున్నది ఎవర్ని? చంచలనా? కాదు. భూతకాలపు అదృశ్యవ్యక్తి ఎవరో చంచలవెనుక పొంచిఉండి నేను చంచలకు అర్పిస్తున్న ఆదరాన్ని తెరువాటుకొట్టి సంగ్రహించుకొని పోతున్నట్లు తోచింది. నాఆరాధన, నాఆదరం చంచలబహిరాకృతిని దాటి ఆమెహృదయంలో ప్రవేశించలేకపోయినై. చంచలను ముద్దుచేస్తున్న సమయంలో నా కనులఎదుట ఆడేది చంచలరూపం కాదు; రేబామినిరూపం. రేబామిని హేలావిలాసాలు, సౌందర్యము నాకనుల ఎదుట అతి స్పష్టంగా రూపుకట్టి, ప్రత్యక్షంగా ఉన్న చంచలను తిరోహితం చేసేవి. ఆహా! ఈ విధివైపరీత్యంతో, ఈ చిత్తవిభ్రాంతితో నేను ఎలా తలపడగలను? తలపడినా ఎలా గెలవగలను!

కాని మిథ్యాచరణలో అంతరంగికులైన స్వజనాన్ని చిరకాలం వంచించడం సాధ్యంకాదు. అందులోను నిరంతరంగా ఒకరి సమక్షంలో ఒకరు కాలం గడపవలసిన ఇద్దరు వ్యక్తుల మధ్య, అవ్యక్తులలో ఒకరు రెండవ వ్యక్తియొక్క హృదంతరాలలోకి అలముకొని అల్లుకొని పోజాలస్తుంటే, ఇది అసలే సాధ్యపడదు. అట్టి వ్యక్తులమధ్య అవ్యక్తంగానే ఒకరి మనోభావాలను ఒకరు అవగతం చేసుకోగల గ్రహణశక్తి ఒకటి ఏర్పడుతుంది.

తన అంతరాత్మకు నా అంతరాత్మ ఎంత సన్నిహితముగా వచ్చినా సమైక్యం కాజాలదనీ, రెంటికీ మధ్య ఏదో దాటరాని అవరోధం ఉన్నదనీ గ్రహించడానికి చంచలకు ఎక్కువకాలం పట్టలేదు. ఈ అవరోధాన్ని తొలగించటం ఎలాగో చంచలకు తెలియలేదు. తొలగించగల శక్తి గాని, తొలగించాలన్న వాంఛగాని నాలో అంతకుముందే లేవు.

క్రమంగా చంచలయెడ నా మనస్సులో, ఒకదానికొకటి పూర్తిగా విరుద్ధమైన రెండు భావాలు గూడుకట్టుకున్నయ్. ఒకటి, చంచలయెడ ప్రబలమైన ఆకర్షణ. రెండవది దానికి సరిసమానమైన వైముఖ్యము. చంచలలో ఉన్న మినీపోలికలు - ఆమె మేనిఛాయా ఆమెరెండుచేతులూ - యివే నా సౌఖ్యసర్వస్వం. ఆమెచేతులను నాచేతి నిడుకొన్నప్పుడు ఏదో ఒక మాదకత నామనస్సును నింపివేసేది. ఏకోఒక అలౌకిక స్వప్నంలో వర్తమానం లుప్తమయ్యేది. రేబామిని సూక్ష్మసాన్నిధ్య మేదో నాకుగోచరమయ్యేది. అప్పుడొక గభీరశాంతమయతృప్తి నా అంతరాత్మను ముంచెత్తేది. జగత్తులో నేను నెరవేర్పవలసిన కర్తవ్యం పూర్తియైనట్లూ, భగవంతుడిచ్చిన యీ జన్మలో నేను తీర్పవలసినఋణం అంతా నిశ్శేషంగా తీరిపోయినట్లూ, జీవితాన్నిగూర్చి నా చరమవాక్యాన్ని నేను చెప్పివేసినట్లూ ఆ సమయంలో అనిపించేది. కాని నాకళ్లు చంచలముఖంమీద పడగానే ఈ నా స్వప్నజగత్తు సర్వమూ ముహూర్తములో ఎక్కడికో ఎగిరి మాయమైపోయేది. దాని భీకరఅనృతత్వము అంతలోనే బయలుపడేది. ఈ ముఖమే నా దుఃఖ మంతకూ మూలము. ఈ ముఖము మినీముఖము అయితే! క్రమంగా చంచలముఖముమీద అవజ్ఞతోనూ, అసహ్యముతోనూ నా మనః ప్రాణాలు విషమయమైపోయినై. చంచలను నేను వదిలిపెట్టలేను. కాని ఆ వదిలిపెట్టలేనిది చంచలను కాదు! నా యీ మనస్సులోని ఔదాసీన్యం చంచలహృదయంలో సత్వరమే ప్రవేశించి మర్మా

ఘాతం కలిగించింది. చంచల అప్పటినుంచీ, నాసమ్ముఖంలో కూడా మేలిముసుగును తీసేదికాదు. నేను కూడా ఎప్పుడూ తియ్యమని అడగలేదు. నా అంతట నేను తియ్యలేదు. ఈవిధంగా రేపుమాపులూ వారాలూ నెలలూ గడచిపోయినై. నిరంతరము అవగుంఠనవతియైన చంచలను చూస్తూఉంటే నాహృదయంలో ఒక్కొక్క సారి హఠాత్తుగా విద్యుదాఘాతం తగిలినట్లయ్యేది. ఆ ముసుగులో ఉన్న మూర్తి చంచలేనా? లేక రేణామినియా? జీవితంలో మీ రెప్పుడైనా తీవ్రమైన నైరాశ్యాన్నీ, విరక్తినీ అనుభవించారా? సంసారంమీదా, సృష్టిమీదా, భగవంతుడిమీదా హృదయం తిరగబడటమంటే ఏమిటో మీకు తెలుసునా? ఈ బ్రహ్మాండంలో ఆద్యంతమూ సమస్తమూ అస్తవ్యస్తంగా ఉన్నట్లూ, అర్థరహితమైన ఈ అవ్యవస్థలో ఎక్కడా హృదయంగాని, కరుణగాని, దయగాని లేశమాత్రమైనా లేనట్లూ, ఈ జీవితము దిగ్దిగంతాలవరకు వ్యాపించిన ఒక మహామరుభూమియైనట్లూ, భావురుమంటున్న ఆ మరుభూమిలో చురుకు చురుకున పొడిచే కాంతికిరణాలూ వాలుకణాలూ తప్ప మరేమీ లేనట్లూ మీ కెప్పుడైనా అనిపించిందా? కాని నా కింత నైరాశ్యం ఎందుకు? నన్ను వేధిస్తున్న ఆ ప్రశ్నయే దీనికి కారణం. ఆమె చంచలా? రేణామినియా? దుస్సహమైన అవమానంతో చంచల ఆరోజు కారోజు ఎండిపోసాగింది. ఆ ఘోరఅవమానమునుండి ఆమెకు ముక్తి లేదు. తక్షకవిషదష్టమైన వృక్షమువలె క్రమంగా వసివాడి మరణోన్ముఖమైంది. తోడ్తోడనే నాకు ఆమె యెడ మినీకారణంగా కలిగిన రాక్షస ఆకాంక్షకూడా ప్రబలంకాజొచ్చింది. ఈ రాక్షస ఆకాంక్షను తృప్తిపరచటమే చంచలతో నాకున్న అవసరము. క్రమంగా నా మనసులోనుండి సంకోచమూ, వెనుకాటూ మాయమైపోయినై. చంచల కొక ప్రత్యేక వ్యక్తిత్వము, ఒక ప్రత్యేకజీవితము ఉన్నవన్నమాటే నేను మరిచిపోయాను. చంచల అంతరహితమైన దుఃఖం సుంటా జీవితాన్ని వెళ్లబోయ నారంభించింది. ఈ దుఃఖప్రవాహంనుండి ఆమెకు విడుదలకలగటం ఎప్పుడు? ఎలాగ?


ఈవిధంగా కొన్నిరోజులు గడిచినై. ఒకరోజు రాత్రి మినీగురించి ఆలోచిస్తూ నేను ఎప్పుడు నిద్ర పోయినానో పోయినాను. నిద్రలో నాకు కల వచ్చింది—మినీ వచ్చి నా పక్కన నిలబడి కడుపు చెక్కలయ్యేట్టు పగలబడి నవ్వుతూ "ఇదిగో చూడు మళ్లీ తిరిగొచ్చాను. నేను వచ్చినతర్వాతకూడా నిద్ర లేవవా?" అని అన్నది. వెంటనే నాకు మెలకువ వచ్చింది. కళ్లు తెరచి చూశాను. చుట్టూ చిమ్మచీకటి. నాపక్కన, పైకి రానివ్వకుండా అణచుకుంటున్న సన్నని ఏడుపు ఎవ్వరిదో వినిపించింది! చంచల!

అయ్యో, నేను చంచలను ఏమని ఓదార్చగలను! నా ఓదార్పు వంచన కాదా! ఒకవేళ ఓదార్చినా నా సాంత్వనవచనాలు ఆమెహృదయాన్ని స్పృశించ గలవా? నా నాలుకచివరిమాటలు ఆమెఅంతరాత్మకు శాంతిని చేకూర్చగలవా? లేవు. నానోట ఒకమాటైనా పెగిలిరాలేదు. చంచల యిలా నిక్కతీరుగా ఏడుస్తూ ఎన్నిరాత్రులు గడిపిందో కదా!

అంతలో మాఅమ్మ తలుపుకొట్టి పిలిచింది. నేను పలకగానే, "అబ్బాయీ, చూడు, ఎవరిదో కారు మన వాకిటిముందర వచ్చిఆగింది" అని అంది. కారువచ్చిన చప్పుడు నేనుకూడా విన్నాను. కాని నాదృష్టి అటు పోలేదు. అమ్మవచ్చి కారు మాగుమ్మంలోనే ఆగిందని చెప్పడంతో చలనం కలిగి మంచం దిగి గబగబా బైటికి వెళ్లాను. గేటుదగ్గర మా మామగారి కారు నిలబడిఉంది. షోఫర్ జేబులోంచి చీటి తీసి చేతికిచ్చాడు. చీటి తెరిచి చూశాను. చంచలతండ్రి వ్యాధిగ్రస్తుడైఉన్నాడనీ, రోగస్థితి యిప్పుడో అప్పుడో అన్నట్టుగా ఉందనీ, రాత్రికూడా గడవటం కష్టమని డాక్టరు చెప్పాడనీ, చంచలకోసం తండ్రి నోరు మాటపడకుండా పలవరిస్తున్నాడనీ, ఈ కారులోనే చంచలను వెంటనే ప్రయాణంచేసి పంపవలసిందనీ ఆ ఉత్తరంలో ఉంది. నేను గబగబా యింట్లోకి వెళ్ళి అమ్మకు విషయం తెలియజెప్పి, చంచలబుజాలమీద ఒక శాలువకప్పి యిద్దరం వెళ్లి కారులో కూర్చున్నాము. కారు వాయువేగంతో దూసుకుపోయింది.

తెల్లవారుతూ తెల్లవారుతూ ఉంది. హారిసన్ రోడ్డుమీది దీపాలు అప్పుడే ఆర్పేశారు. మా కారు రోడ్డుమలుపు తిరిగి అమ్హర్స్ట్ వీథిలో చంచలపుట్టింటి ఎదుటికి వచ్చి ఆగింది. కారు సమ్ముఖంలో ఆగటంతోనే నా బావమరిది అమూల్య యింట్లోంచి బైటికి పరుగెత్తుకొనివచ్చి చంచలను తీసుకొని లోపలికి వెళ్లాడు. నేను డ్రాయింగురూములో కూచుని నిరీక్షిస్తున్నాను. అయిదునిమిషాలుకూడా కాలేదు. ఇంతలో మేడపైన ఏదో అలజడి వినిపించింది. అమూల్య ఉద్విగ్నస్వరంతో "విభూతిబాబూ, విభూతిబాబూ, యిటోకపారి రండి" అని కేక పెట్టాడు. నేను చకచకా మెట్లెక్కి రోగిగదిలో ప్రవేశించాను. చంచల మేలిముసుగు లేకుండా తండ్రిమంచంపక్కన నిలబడి రోగి వంక చూస్తోంది. రోగి మంచంలో జేరగిలబడి కూర్చుని ఉన్నాడు. చిక్కి పాలిపోయిన ఆముఖంలో, లోతుగా గుంటలుపడిఉన్న ఆ కళ్లు ఏదో అదృశ్యలోకపు ఆలోకంతో తళతళ మెరుస్తున్నై. నేను లోపలికి రాగానే రోగి నిరాశాస్వరంతో నిస్పృహాగా "నాయనా, యిదేమిటి? ఎవరిని తీసుకొచ్చావు! ఇది నా చంచల కాదే!" అన్నాడు. నేను నాభార్య వంక తిరిగి చూచాను. క్షణకాలంపాటు - లిప్తలో సహస్రాంశంసేపు - నా నరనాడులలోనూ రక్తప్రవాహం ఆగిపోయింది. ఉత్తరక్షణంలోనే చిమ్మనగ్రోవిలోంచి వసంతం చిమ్మినట్లు రక్తం నా సర్వ అంగాలలోకీ చిమ్మి నన్ను ఉన్మత్తుణ్ణి చేసింది. ఆకలిగొన్న బెబ్బులివలె నే నొక దూకు దూకి నాభార్యను గ్రుచ్చి కౌగిట ఎత్తుకొని గుండెల కదుముకున్నాను. ఒక మహావిజయగర్వంతో నా హృదంతరాళం, పున్నమినాటి కడలివలె, ఉప్పొంగిపోయింది. నేను రోగివంకకు చేయెత్తి సమ్ముఖమృత్యువును కూడా లెక్కచేయకుండా ధిక్కారంగా స్వరం పెట్టి, గొంతు చించుకుంటో యిలా అరిచాను: "కాదు కాదు! యిది మీ చంచల కాదు! ఇది నాభార్య శేభామిని." మరణాహతుడైన రోగి చాపకట్టుగా పక్కలో కూలబడ్డాడు. నా ద్వితీయభార్యను ఆరోజున నేను మొదటిసారి చుంబనంచేశాను.

[అనువాదం: శ్రీ వేలూరి తారకం]



ప్రమద్వరాదర్శనము

శ్రీ పి. గణపతిశాస్త్రి

రురు డామెం గని, విస్మయావహవధూరూపమ్ము సమోన్మాదను
స్థిరనేత్రమ్ముల జిత్ర మద్దిన, వనశ్రీస్వీయరూపమ్మునం
జరియింపం జనుదెంచెనో! యని నిమేష మ్మొంచె, నంతంత, నాం
తరభావాళి విలీనమైన ప్రతిమాత్వ మ్మందె నిశ్చేష్టతన్.

కన్నెయు నవ్విధిం బువులు గాంచి, సుమాపచయమ్ము నెంచి, యా
సన్నమహీజశాఖ నొక సన్నని రెమ్మ గ్రహించి, వంచి, యం
దున్న విరుల్ గ్రమక్రమసముద్యతదక్షిణపాణి ద్రుంచి, యుం
చె న్ననలుం జివుళ్లు తన చెంగట బుష్పసముద్గకమ్ములో.

ఒక పదిపూవు లామె యెటులో శ్రమ కోరిచి కోసెగాని, వ్రే
ళ్ళకొనలు శ్రీవురించె; నవలా గ్రహియించిన కొమ్మ పట్టొకిం
చుక సడలం దటాలున వసుంధరపై దరుశీర్ణపుష్పమా
త్రికములు రాల, శాఖ దివికి న్నెగసెం ద్విగుణీకృతోద్ధతిన్!

అరమణీప్రవాళిక రయమ్మున దాటిన రెమ్మ గాంచి, క
ల్హారదళమ్ము వోలె నెరుపై రుధిర మ్మెగజిమ్మ కేల ని
ట్టూరుపు లూర్చి, బాధ కెటులో నిలువన్, సహాకారముం ద్యు[illegible]
కారత జూచి, తర్జని ముఖాన నదల్చె విలోలశాఖికన్!

ఆ రుచిరాంగి కే లెడదయం దనిలేరితకుంకుమోజ్జ్వలాం
గారహసంతిలీల నధికమ్ముగ నాతని నేచె; వ్రేల్మిడిం
జేరువ రెమ్మ సజ్జ హావణింపగ జేసె దదీయహస్త; మొ
య్యారము వీడి, యామె దరియం జనె నాతని పాదయుగ్మమున్.

అత డటు లామె జేరి, తరుణాంగనలం గని మేలమాడు ప
ద్ధతి దరికేసి రాని హసితమ్మున ముంగట నిల్చి, "తన్వి! నీ

పతిసుకుమారమూర్తివి! శయమ్ములు నెత్తురు లొల్కు! బాల వా
క్కుతెవు! సుమమ్ము లొక్క చిటుకన్ వడిగోయుదునో!" యనెంగృపన్.

అన విని తన్వి దీర్ఘనయనాంచలముల్ వడి జార్చి, సౌకుమా
ర్యనుతికి జెక్కిళుల్ పరిసరమ్ముల నించుక జాజువార, న
ల్లన నవగుంఠనమ్ము లకలం డిగజార్చుచు గ్రేవ కేగి, ని
ల్చె నొక నితంబమూని, పరిశిష్టపదాంగుళు లుర్వి వ్రాలగన్.

ఆమె మెరుంగుజూడ్కులు తమంత గెలంకుల బర్వ లెత్త నెం
తే మహితోత్సుకత్వము వహించుచు గన్గొనలందె నిల్చె; నే
దో మృదువాణి భావ మధరోపరిరక్తిమదాక జేరి, యా
లో మటుమాయమయ్యె! నెదలోతుల బొంగిన సిగ్గు వెల్లువన్!

ఒకపరిమైన బాల యధరోష్ఠ మొకింత మెదల్పకుంట వా
నికి వనితాంతరార్థసరణీపరిమోహితబుద్ధి కంత గ
న్యకయి పూలు గోయుటా! తనంతట దా జనుటో యెరుంగ నిం
చుకయును దారిలేమి నిక శూన్యత నెమ్మది గ్రమ్మె మంపుగన్.

[‘ప్రమద్వర’ నుండి]



తెలుగు ఏకాంకిక

శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి

ఆంధ్రవాఙ్మయవసంతోదయం అనడానికి వీలైన ఈ నవయుగంలో ఖండకావ్యమూ, కథానికా, ఏకాంకికా మూడు విశిష్టరూపాలు. ఖండకావ్యాల్లో ఒకవ్యక్తిభావాలే వుంటాయి. కథానిక ఒకవ్యక్తి కల్పనని చూపిస్తుంది. ఏకాంకికలో కవి వ్యక్తుల్ని భావాలూ, ఆశయాలూ, ఆశలూ ఊహించి, వాటికి జగడం పెట్టి మనకి విస్మయం కలిగేటట్టుగా పరిష్కారం చేస్తాడు. తెలుగులో మూడువందలకి పైగా వున్నాయి ఏకాంకికలు. వీటి నన్నిటినీ రచనాదర్శాల్ని బట్టి ఆరురకాలుగా విడదీయవచ్చును.

చరిత్రలోనూ, పురాణాల్లోనూ ఉన్న కథలు తీసుకుని అవి జరిగినట్టుగా చూపించేవి చారిత్రిక నాటిక లందాము. కవి ఆకాలపు పరిస్థితులూ, అప్పటి వ్యక్తుల గుణశీలాలూ గుర్తించుకుని వీటికను గుణంగా చారిత్రికనాటిక రచిస్తాడు. గుడిపాటి వారి భానుమతీ, నోరినరసింహశాస్త్రిగారి సర్పసత్రమూ జ్ఞాపకమొస్తున్నాయి. భారతకథలో భానుమతిపేరే గాని పెంపు కనబడదు. అభిమానధనుడూ, అనుమానపు ముద్దా అయిన దుర్యోధనమహారాజుని గాఢంగా ప్రేమించిన భానుమతిని చలంగారు చెక్కి తయారు చేసి ప్రాణంపోశారు. సర్పసత్రం జనమేజయుడి సర్పయాగాన్ని చిత్రిస్తుంది. యాగప్రారంభమూ, నాగలోకవాసుల సంక్షోభమూ సరేగాని తక్షకుణ్ణి పిలిచిన దగ్గిర్నుంచి యాగం ఆగేవరకూ పెలరేఋలాగ పరిగెత్తించారు శాస్త్రిగారు నాటికని. బుచ్చిబాబు 'తిష్యరక్షిత'లో తిష్యరక్షిత మెరుపులాగ మనయెదుట నృత్యంచేస్తుంది. చరిత్రలో దొరికే ఒకటిరెండు అస్థికల్ని పట్టుకుని తిష్యరక్షితని జ్యోత్స్నాభిసారిక లాగ తయారుచేశారు సుబ్బారావుగారు. ఈయనదే 'ఓమర్ ఖయ్యాం' జ్ఞాపకమొస్తోంది. ఓమర్ ఖయ్యాంకి వీరు కూర్చిన సాకీ చూడవలసిన వ్యక్తేకాదు, వినవలసిన వ్యక్తికూడాను.

ఊహించి రచించిన నాటికల్లో ఖండకావ్యాల్లాంటివి కూడా చాలా కనపడతాయి. ఈ నాటికల్లో జగడం ఉండదు. భక్తితన్మయతా, భావగౌరవమూ, సన్నివేశసౌందర్యమూ మట్టుకే ముఖ్యంగా వుంటాయి వీట్లో. అవధానిగారి జగజ్జ్యోతి జ్ఞాపకం వస్తోంది. బుద్ధుని దంతం సింహళం చేర్చే ప్రయత్నంతో దంతపురినుంచి పడవలో బయల్దేరతారు హేమాచలా, ఆమె భర్త దంతకుమారుడూను. నావ మెట్ట యెక్కి వారిద్దరూ సైకతాల్లో నిద్రపోతూంటే, నాగరాణీ, రాజూ వచ్చి దంతం సంగ్రహిస్తారు. గిరిబాల అనే దేవకన్య వారిని మందలించి, దంతాన్ని తిరిగి హేమాచలజడలో ఉంచుతుంది. తెల్లవారి, వారి నావ సముద్రతరంగాలమీద తేలిపోతూంటే—

'జయతు అమరవిమలశాంతి
జయతు సుగతదంతకాంతి'

అని హేమాచలగీతం వినబడుతుంది. ఈ కథ చక్కని కావ్యంలాగ లేదూ? కృష్ణశాస్త్రిగారి కృష్ణాష్టమీ, ధనుర్దాసూ, ఊర్వశీ, శర్మిష్ఠా ఈజాతివే.

ఏకాంకికల తొలిరోజుల్లో బయల్దేరాయి దీక్షి లుగారి వ్యాఖ్యాననాటికలు. ఇవి వ్యాఖ్యాన పాలు. నాటికారూపంలో వుంటాయి అంతే. గొండలా, బాపిరాజూ ఇలాంటివి చాలా రచిం రు. వీట్లో జగడమూ తక్కువే; నాటకత్వమూ తక్కువే. వ్యాఖ్యానాన్ని చివ్వరికి తోసి, కథ నడి

...స్తారు జి. వి. కృష్ణారావు గారు 'భిక్షాపాత్ర'లో. ...ది చాలా బిగుతుగా వుంటుంది. చదవండి ఒకమారు.

“ఊహాచిత్రాల్ని ఖండకావ్యాలన్నారూ, ...ఖ్యానాటికల్ని వ్యాసాలన్నారూ, కథల ...చేమిటి ? వాటిని పోలిన నాటికలు లేవా!” అని ...గుతారేమో. ఉన్నాయి. ఖండకావ్యమూ, ...వ్యాసమూ, కథా ఏకాంకికకంటె ముందు పుట్టాయి. ...బట్టి వాటి పోలిక నాటికల్లో కనబడుతుంది. ...మూరి నాగేశ్వరరావు, ముద్దా విశ్వనాథంగార్ల ...టికలు కథల్లాగే వుంటాయి. శివశంకరశాస్త్రిగారి ...ప్రభువాక్యము' కూడా చాలామట్టుకు కథే.

జీవితంలోని తునకల్లాగ కనపడే ఏకాంకికలు ...లావచ్చాయి తెలుగులో. పల్లాది రామకృష్ణశాస్త్రి ...ాల', పింగళి నాగేంద్రరావు 'సంసారం', వెంపటి ...గభూషణం 'కళాకేళి', నార్ల వెంకటేశ్వరరావు ...టికలన్నీ ఈరకం రచనలు. పాశ్చాత్యుల ఏకాం...లు ఈ రకంగానే వుంటాయిట. సమాజానికి ...పైనే కాకుండా లోతుకి చూచి రచిస్తే ఈరకం ...ాటికలు బాగుంటాయి.

“కవి సాధారణమానవులకంటె సున్నితమైన ...ష్టి కలవాడు. భావ శున్న శక్తి తెలిసినవాడు, ...ను నాటిక రచించి ఆడిస్తే సాధారణమానవుల మన...ల్లోని ఇంజన్లు పరిగెత్తుతాయి. ఎంతమందో తమ ...ామం పాడుచేసుకుని అతని నాటికలు ఆడితే ...స్తారు. ఈ శక్తినంతా పక్కదారిపట్టించి తాను ...ర్తించుకున్న ట్రామాకథలు చూపించడానికా అతను ...టికలు రచించడం ! పరుల విరామకాలం తన ...కోసం ఉపయోగపరుచుకునే కవికీ, పరుల సొత్తులం ...సౌఖ్యంకోసం ఉపయోగపరిచే వేదాంతికీ మరి ...ా రేమిటి ?” అని తర్కించుకుని, చాలా మంది ...లు ఉపదేశం చెయ్యడంకోసం నాటికల్ని వినియో...న్నారు. 'సిద్ధాశ్రమం' లో సోమయాజుల వెంకట...మూర్తిగారు 'వలపు నియమజీవితంవల్ల నశించి...ను' అంటున్నారు. నిర్బంధిస్తే వలపు తిరగబడుతుం...న్నారు 'భద్రకాళి' లో అవధానిగారు. పెద్ద..., కట్టుబాట్లు శుద్రవాళ్లమీద కర్రపెత్తనం చెలా యింతదానికేగాని, వారిదాకా వస్తే ఎగిరిపోతాయంటున్నారు ముద్దుకృష్ణగారు 'టీకప్పులో తుపానులో'. ఈ సందేశాల్లో ఇమిడివున్న సూక్ష్మదృష్టీ, వివేచనశక్తీ బట్టి ఉంటుంది ఆ నాటికల పలుకుబడి. రాజమన్నారుగారి నాటికలకి రెండు గుణాలూ వున్నాయని నా అభిప్రాయము. అనర్థాలయిన కట్టుబాట్లతో మన ఊళ్లు అనాథలకి దయ్యాల్లంకలైపోతున్నాయంటోంది వారి 'దయ్యాల్లంక.' వేశ్యల్ని పెళ్లాడినవాళ్ని ఈసడిస్తూనే ఆ వేశ్యలవెంటే పడతారే, 'ఛీ ఛీ, ఏమి మగవాళ్లు !' అంటోంది వారి కనకాంగి. 'ప్రేమాభిమానాలు వేశ్యలకి లేవని నిందిస్తాంగాని ఇవి వారికి నిష్ఫలం. అవమానం మృత్యువులాగ వారి నీడలోనే తిరుగుతూ పగబట్టినట్టు వెంటాడుతుంది' అంటుంది వారి 'నిష్ఫలం'. వృద్ధులు చిన్నపిల్లల్ని పెళ్లాడి వారిని దుఃఖపెట్టి తాము దుఃఖపడుతున్నారే, ఈ తప్పెవరిది అని అడుగుతోంది వారి 'తప్పెవరిది'. ఎంత ఎత్తువేసి బోల్తా కొట్టించయత్నించినా, మొత్తానికి దొంగభక్తులే ప్రజల్ని మోసగించడంలో కృతకృత్యులయ్యేటంత అజ్ఞానం ప్రజల్లో నిండిపోయిందంటుంది వారి 'వైకుంఠాచార్యులు'.

సందేశాలివ్వాలంటే పరమార్థంగానే కాక పరిహాసంగాకూడా యివ్వొచ్చు. తెలుగుకళ్ళకర్తలు కచటతపలనే సందేశం పరిహాసమూలంగానే అందుతోంది మనకి 'కచటతపాల్లో'! కానైతే పరిహాసనాటికలు ప్రహసనాలైపోతే, వాటి సందేశం మరుగుపడిపోయి అగ్రదర్శనం కేవలం కాలక్షేపానికే పనికొస్తుంది. విశ్వనాథ కవిరాజు ఏకాంకికలు వినోదకరంగా నడుస్తూ, చూచేవారి అపేక్షని లాగుతూ పోతూనే ప్రేక్షకులకి సంస్కారం తెస్తాయి. కాలక్షేపం చేస్తూనే సందేశాన్ని అందిస్తాయి. దొంగలో మరాలు, అపకృతి, దొంగాటకం, నారసులు, వైవాహికం, షూటింగు—చాలా వున్నాయి వారి స్వంత ఏకాంకికలు. ప్రహసనాల్లోలాగ ఒకడు పీకోవల పన్నడమూ, నాయకుడు ఎత్తైత్తి అడుగులు వేస్తూనే ఆ వలలో చిక్కుకోవడమూ చూపించే పేలవనాటికలు

కావు వారివి. వారి నాటికల్లో వ్యక్తుల్లోని అసందర్భపు గుణాలకి ప్రతిగా ప్రతినాయకులు మనకి కూడా తెలియకుండా పైయెత్తులు వేస్తారు. దొంగాటకంలోని దొంగయొక్క దొంగవేషమూ, డొంకలో మరాబుభావమూ, వైవాహికంలోని వియ్యంకుడి అజ్ఞాతవాసమూ, మనకి తెలియకపోయినా, నాయకుడి తైతక్కలు చూసి ఆనందిస్తూనేవుంటాం. చివ్వరికి కవి రహస్యంకాస్తా బయటపెట్టగానే హాస్యవాతావరణంలోంచి పైకి తేలి, నాటికయొక్క సందేశం మనకి గోచరిస్తుంది. విశ్వనాథకవి రాజు నాటికల నిర్మాణం మెచ్చుకోతగింది.

"రచనాదర్శాలు చెప్పారూ, రచనాసంవిధానం మాట ఏమిటి ?" అని అడుగుతారేమో - మనవిచేస్తున్నాను. ఈ ఏకాంకికల్లో ఒక్క ఘటనా, ఒక్క సందేశమూ, ఒక్క వ్యాఖ్యానమూ ఏకో ఒక్కటే విషయం వస్తువు. నాటిక అంతా ఈ ఒక్క విషయాన్ని పోషించడానికే నడిచిపోతుంది. ఈ విషయం మాత్రము బరువైనది కావాలి. అల్లుడు అమ్మాయిని అత్తవారింటికి తీసికెళ్లడమూ, ఒక కవిగారు రాజదర్శనం చెయ్యడమూ, రాముణ్ణి గుహుడు సన్మానించడమూ, ఒక శకునపక్షిగాణ్ణి సుఖకుటుంబం తరిమేయడమూ, ఇవి ప్రూనకుని చెప్పవలసిన సన్నివేశాలు కావేమో నంటాను. ఏకాంకికాకారుడు రాజమన్నారువలె సమాజపుతోటల్లోకి చూచి, అక్కడ కోరికిన పరమ సత్యాల్ని ఏకాంకికల్లో పొదిగి యివ్వాలి గాని, సమాజమనే సరస్సులో బాతుల్లాగ విహరిస్తూ, ముక్కు కందిన వస్తువుల్లా ప్రజల కందించడమతో తృప్తిపడకూడదు. ఏకాంకికా రచన శ్రద్ధతో కూడిన పని. కవి చేసిన ఈశ్రద్ధకి ఫలం తగినంత వుండాలి. పోషించిన ముసలమ్మకి సొమ్ము తగలేసి చదువుకూ చచ్చిపోయిన విద్యార్థి చేసిన "ద్రోహమూ'', రోజూరోజూ పోట్లాడుకుని "తెల విడాకు" తీచ్చుకునే దంపతుల కయ్యమూ, ఎంతసేపూ తెరలోనే జరిగిపోయే "టీపార్టీ", ఆయుర్వేదపు వైద్యాన్ని నమ్ముకుని కుమార్తెని నష్టపోయినకుటుంబముయొక్క "ప్రారబ్ధమూ" పట్టుకొచ్చి ప్రజలమీద రుద్దడము ఏమంత ఘనకార్యమూ ?

సందేశగౌరవంతరవాత చూసుకోవలిసింది రచనలోనిశక్తి. ఎంత చక్కని సందేశమైనా రచన సరిగా లేకపోతే పల్చబడిపోతుంది. వేటకాడు పావురాన్ని కూల్చడానికి అమ్ముని సానబట్టి వంపు తీర్చినట్టు, ఏకాంకిక రచించే కవి కథాక్రమానికి అనవసరపు వంపులు తీర్చి శక్తివంతంగా నడిపించాలి. ఉదాహరణకి రాజమన్నారు 'నిష్ఫలం' చూడండి. జమీందారుగారు అప్పులపాలైపోతే అతను ఉంచుకున్న వేశ్యని బతిమాలి ఆమెనగలు తెచ్చి అప్పుతీర్చాలని జమీందారిణి ఆమెగడప ఎక్కుతుంది. తన సుఖం కొంత హరించినందుకు ఆమెమీద గల ద్వేషాన్ని తొక్కుకోలేక పోయినా ఎలాగోలాగ సముదాయించుకుని నగ లిమ్మంటుంది. "ఆపని ఇదివరకే చేశాను. ఆయన అప్పుల్ని తీర్చి నా నగలు ఖర్చయిపోయినాయి" అంటుంది చిత్రరేఖ. పెద్దింటి గర్వం బుర్రకెక్కి జమీందారిణి "మీ యవ్వనం అమ్మితే కొనుక్కునేవారు లేరా ?" అంటుంది. చిత్రరేఖ నైః పొంటుంది. జమీందారు చాటునుంచి వచ్చి భార్యకి సర్ది చెప్పబోతాడు. ఉంపుడుకత్తెకి ఇంతకంటె గౌరవం జరగడానికి వీలుంటుందా ? రాజమన్నారుగారు చిత్రరేఖని హిమాలయం ఎక్కించారు ఆమెఔన్నత్యాన్ని చక్కగా చిత్రించి. కాని— ప్రపంచం అలాగ లేదే ! ఎంత ప్రేమించినా వేశ్యకి గౌరవం ఏదీ ! ? సరిగ్గా ఆక్షణానికి జమీందారుని పట్టవచ్చిన అసురాం సేటుని ఎలాగేనా పంపించేయడానికి చిత్రరేఖ కిందికి వస్తే, 'వర్తకులకుమాత్రం సొను లక్కరలేదా ?' అని విషబీజం నాటుతుంది కులమింటి వధువు. దానితో ఆమెంగరాజామనస్సు విరిగిపోయి 'పోదాం పద'మంటాడు. చిత్రరేఖ తెరుచుకు వచ్చిన దారినే వీరిద్దరూ వెళ్లిపోతారు. ఒక్కసారి అగాధంలో పడిపోతుంది వేశ్య !...విషాదాంతగాథలు వింటూనేవుంటాం. అందులోని పాత్రల్ని, వారి ఘనతని చూపిస్తూనే పైపైకి ఎక్కువవెళ్లి వారికి సంఘదృష్టిలో వచ్చిన 'న్యూనత' వల్ల వారు తలక్రిందుగా పడిపోయినట్టు చూపించడము రాజమన్నారుగారి రచనల్లో విశిష్టత. ఇందువల్ల మొదటిఘట్టాల్లో

ఆ విషాదపాత్రలమీద సానుభూతి ఘాత్రీగా పెరిగి, చివరిఘట్టంలోని వారి పతనంతోబాటు ప్రేక్షకుల మనస్సుల్లోని పెళుసుదనం విరుగుతుంది. రాజమన్నారు రచించిన ఏమిమగవాళ్లు, నిష్ఫలం, విముక్తి దయ్యాల్లంక, తల్లిప్రాణం ఇదేవరస! వారి నాటికలు మనగుండెలమీద చాళ్లు గీస్తాయి.

"ముందేం జరుగుతుందీ?" అన్న అపేక్షని పోషించడము రచనాసంవిధానంలోని రెండో అంగం. రెండుపుటల్లో జరిగిపోయే సంభాషణని ఇరవైపుటలకి సాగదియ్యడమూ, నాటికమీద గేయాల తెర దింపెయ్యడమూ ప్రేక్షకుల్ని లాగడానికి సాధనాలే కావచ్చు కాని ఇలా లాగడము ప్రారంభిస్తే వారు నాటిక "ఇంకా ఎంతసేపు సాగుతుందీ" అనో, "ఇంతసేపూ కూచుంటే ఇప్పునా పేరీగ" అయిందనో విసుక్కుంటారు. విశ్వనాథకవిరాజు పెద్దపులినీ, సింహాన్నీ ఒక బోనులో పెడుతారు. అవి నిజంగా పోట్లాడుకుంటున్నట్టే కనబడతాయి. కయ్యాన్ని కొట్లదాకా తీసుకొచ్చి చివ్వరికి పైతోట్లు తీసిపారేసి 'దొంగాటకం'లోలాగ ఇద్దరు బావమరదుల్ని, 'డొంకలో పరాబు'లోలాగ బావామరదళ్లనో, 'క్రయగామిగ'లోలాగ అమాయిక ప్రేమసీస్రేయులోన్న, 'అపశ్రుతి'లోలాగ పెంకిప్రేయసుల్ని చూపిస్తారు. "వీరి, వీరి తస్సాబొడ్డూ అందుకురా, కరుచుకోకుండానే అంతఅడావిడి చేశారూ" అని మనం ఆనందిస్తాం. పాత్రల కయ్యాలలో మట్టుకు కుంచితమైన సత్వాలు గట్టి దెబ్బతింటాయి. ఇదే కవిరాజు ఏకాంకికలకి ఫలం. మాటల మడతల్లో కాకుండా సన్నివేశంవల్ల హాస్యం సాధించడమూ, పాత్రలో దూరి తానే పలక్కుండా వారిచేతనే పలికించడమూ ఎలాంటి తత్వంలోనైనా పరే సొగసు చూపించడమూ ఆయన ప్రత్యేకత.

తెలుగుఏకాంకిక పత్రికాభూమి వదలి రంగభూమిలోకి రావాలి. శ్రీ రాజమన్నారుకి నిశితమైన భాష, శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రికి లోతులు చూడగల దృష్టిఅలవడాలి. వార్ల సందేశాలకి బరువూ, బుచ్చిబాబు వాక్యాలికి వక్తృత్వమూ అలవడాలి. శ్రీ కృష్ణశాస్త్రి కవితాకన్యకి ఇహలోకయాత్రా, శివశంకరశాస్త్రిపాండిత్యానికి కార్యదీక్షా అలవాటవాలి. అయితే, అప్పుడూ ఏకాంకికలకి రంగాభిషేకం. విశ్వసాహిత్యంలో ప్రవేశించిన తెలుగు ఏకాంకికకి అప్పుడూ విభాత మహోత్సవం.



సుగుణ

[పెద్దకథ]

శ్రీ బలివాడ కాంతారావు

(గతసంచిక తరువాయి)

౧౦

కాలేజీపరీక్షలింకా వారంరోజులున్నాయనగా వేగంగా రమ్మనమని రంగారాయ రంనుంచి వుత్తరం వచ్చింది. నాకు వెళ్లాలని లేదు. ారణం నేనొక అమ్మాయి నాదే అనుకొని మురిసి ోతున్నాను. రచయితగారి బలవంతంమీద వెళ్లాను.

నా మనసులో సావిత్రిని మాడనక్కర్లే దను న్నాను. పట్నంలో నా లాడ్జికి యెదురుగా త్తగా ఒక కుటుంబం దిగింది. తెరకప్పిన కిటికీ ాటుగా ఒక అమ్మాయి నావేపే చూస్తుండడం త్రించాను. రానురాను ఆ అమ్మాయి నాదే అనుకొని రిసిపోవటం మొదలుపెట్టాను.

రంగరాయపురం వెళ్లాక యెక్కడికీ వెళ్లలేదు. టిలోనే కూర్చున్నాను. భోజనం అయ్యాక పరుపు ద చారబడ్డాను. నాకు ఆ సాయంత్రమే తిరిగి ్లిపోదామని వుంది. అమ్మ నాకు దగ్గరగానే డకు చారబడి కూర్చుంది. పట్నంలో నా భోజనం, వుసంగతి యెత్తాక అంది: 'ఏం నాయనా, యెదిగిన ని యెంతకాలం వుంచుకుంటారు ? సావిత్రి వస్తే కేం విచారం వుండదు'

'ఏం సావిత్రి, ఏంటమ్మా యిదంతానూ. సావి ని పెళ్లి చేసుకుంటా నని యెవ రన్నారు ? ' న్నాను చిరాకుగా అమ్మవేపు చూస్తూ...

అప్పటి అమ్మపరిస్థితి చెప్పలేను. ఆ పెదిల ఒక్కసారిగా వణికింది. కళ్లల్లో అంతలోనే నీరు అల ముకుంది. చెయ్యి నా చెంపవరకూ వచ్చిందికాని గబ్బున ఆ కుడిచేతిని యెడమచేతితో పట్టుకొని గబ్బున తల త్రిప్పి అలా లేచి వెళిపోయింది.

చాలాసేపటికిగాని అమ్మ తిరిగి రాలేదు. యీసారి బ్రతిమాలింది. సావిత్రికీ, నాకూ చిన్నప్పుడు ఆడుకోవటంతప్ప మరేసంబంధం లేదని చెప్పాను.

'తప్పు నాయనా, అమ్మదగ్గర అబద్ధం ఆడతా వురా ? ఆ వేళ రాత్రి పెరట యేం చేశావో నేను చూశానురా' అంది.

నేను కాసేపు మాట్లాడలేదు. నేను తిరస్క రించటం తప్పని నాకు తెలియకపోలేదు. కాని, సావిత్రిని కట్టుకుంటే నా కేమీ సుఖం వుండదని అను కున్నాను. నా కీ పెళ్లి ససేమిరా యిష్టం లే దని చెప్పేశాను.

అమ్మ అలా గోడకు చారబడి మౌనంగా చాలా సేపు కూర్చుంది. నేను యింటి వాసాలవేపు చూస్తు న్నాను పరుపుమీద చారబడే.

'ఆకలి వేసేటప్పుడే అన్నం పెట్టిదా మను కున్నాను. సరే లే నాయనా ! యిప్పుడు పోయే దేం లేదు. ఇదంతా నా మనసులోనూ, మీ నాన్న గారి మనసులోనే వుండిపోయింది. సావిత్రి మా పిల్లే అను కొని ఆ పచ్చేదో మీ నాన్నగారే యిచ్చి పెళ్లి

చెయ్యిస్తారులే' అని అక్కడనుంచి లేచి వెళ్ళిపోయింది.

సావిత్రి వచ్చి నన్ను దూషణలతో బాధపెట్టుందేమో అన్న భయం పోకలే. ఎదురింటి అమ్మాయి లేడికళ్లు నన్ను ఆవేళ సాయంత్రమే తిరిగి పట్నంలోనికి తీసుకొచ్చాయి. అయినా రెండురోజుల వరకు సరిగ్గా లేను. నే నేమీ యింటి విషయాలు చెప్పకపోవటం, యిలా చికాకుగా వుండటం చూచి మా రచయితగారు 'యింట్లో అంతా క్షేమమేకదా' అన్నారు. 'అంతా క్షేమమే. పెళ్లి చేస్తామంటే అప్పుడే వద్దని వచ్చేశా' నన్నాను.

'బాగా ఆలోచించే ఆ మాట అన్నావా తమ్ముడూ?' అని ప్రశ్నించారు. ఈ ప్రశ్న నాకు చాలా క్రొత్తదిగా కనిపించింది. 'నీలాంటివాళ్లకి పెద్ద లోటు వుంది—ఆలోచించా మనుకుంటారుగాని నిజానికి ఆలోచించరు'

'అలాగా' అనేసి వూరుకున్నాను.

ఒకనాడు నాచేతికి ఒక కథ యిచ్చి 'నువ్వే చదువుకో తమ్ముడూ. నీలాంటివాళ్లకి చూపించినా నష్టంలేదు' అన్నారు. ఆ చివరి మాటల్లో అర్థం కొన్నాళ్లు పోయాకగాని తెలుసుకోలేకపోయాను.

"శేఖరం పెళ్లాన్ని పూర్తిగా నమ్ముతాడు. ఆడంబరం లేని మనిషి. విశాలహృదయుడు. భార్యకు ఆడంబరం హెచ్చయినా భర్తని ప్రేమించటంలో పూర్తిగానే ప్రేమిస్తుంది. అప్పుడప్పుడూ భర్తని ఆడంబరజీవితంలోనికి లాగుకపోటానికి ప్రయత్నిస్తుంది. ఆమెలా ఖరీదైన బట్టలు వేసుకోమని బలవంతంకూడ పెట్టుంది. కాని ఆయన చలించడు. శేఖరం భార్యని నిరాడంబరజీవితంలోనికి లాగుకొనిరావాలని యెప్పుడూ ప్రయత్నించలేదు. ఆమెకూ బుద్ధివుందని ఆమెయిష్టానుసారం సంచరించటానికి సంపూర్ణ స్వాతంత్ర్యం యిస్తాడు.

ఆమె మామూలుమనిషి కాబట్టి లొంగుబాటు వుండదనుకోలేం. ఆమె ఒకసారి చూసిన వ్యక్తి మళ్లీ కనిపిస్తాడు. అప్పుడు అసహ్యించుకుందిగాని రానురాను ఆ వ్యక్తి భర్తకంటె అందంగా కనిపిస్తాడు. ఆ వ్యక్తి ఆమెను వశపరుచుకోవాలని సర్వవిధాలా ప్రయత్నిస్తాడు. సౌందర్యం ప్రేమకు మూలం అని, యెంచుకున్న లలిత వానికి లొంగిపోవటంలో ఆశ్చర్యం యేమీ లేదు. భర్త తన కిచ్చిన స్వేచ్ఛని ఆయనతో పొత్తు కుదుర్చుకోడానికి వినియోగించింది.

భార్య యిప్పుడు పొందిన మార్పుతో శేఖరం యేమీ కాలేదు. మామూలుగానే వున్నాడు. ఆమె లేని తలనొప్పులు, జ్వరాలు తెచ్చుకుంటే ఆఫీసుకు సెలవుపెట్టి మరీ ఆమెక్రింద సేవ చేసేవాడు.

ఇలాంటి విషయాలు లోకంఅంతా కోడై కూసినా అసలువాడిచెవులో వెయ్యటానికి జడుస్తారు! శేఖరం ఒకవూరు పనిమీద వెళ్తుండేసరికి ఒక ఆప్త స్నేహితు డెదురై వున్న సంగతి చెప్పి యికనైనా మేలుకోరా అంటాడు. శేఖరం వాడిని గట్టిగా కౌగలించుకొని యేడుస్తాడు. స్నేహితుడు ఓదారుస్తుంటే మెల్లగా నవ్వి 'నేనూ, నా పెళ్లాం మామూలుమనుష్యులంరా. నా స్నేహితుడు మామూలుమనిషి కాడనే నా గర్వం యీ ఆనందబాష్పాలని స్రవించిం' దంటాడు.

ఊరికి వెళ్లలేదు. ఒక్కడే జనసంచారం లేని చోట కూర్చొని తను అంతగా ప్రేమించినభార్య యిలా చేసిందంటే నమ్మలేడు. చీకటిపడ్డవరకు అలా ఆత్మవిచారణ చేసుకొనే కూర్చుంటాడు. ప్రేమమయమైన జగత్తులో ప్రేమ కెప్పుడూ పరాజయం లేదని ఆశతో యింటికి వచ్చేస్తాడు.

భార్య 'లేరు. ఊరికి వెళ్లారు' అని అంటూ తలుపు తీస్తుంది, యింకెవరో అనుకొని. లోనికి పోతాడు. మంచంక్రింద దాగున్న ఆ వ్యక్తి భయంతో వణికిపోతుంటాడు. 'నువ్వూ నాలాంటి మనిషివే తమ్ముడూ! నాలా నీకూ కోరిక లున్నాయ్. నీకూ సుఖపడా లని ఆశ వుంది. పాపం! చలితో వణికిపోతున్నావ్. మంచంమీద పడుకొని దుప్పటి కప్పుకో తమ్ముడూ. పరిచర్యలు నేనైనా, లేక లలితైనా చేస్తాం' అని ఆదరిస్తాడు. ఆ వ్యక్తి సిగ్గుతో లేచి వెళ్లిపోతాడు.

ఆయనమీద చూపించిన జాలి అప్పట్లో భార్య మీద చూపించలేకపోతాడు. ఆయన వెళ్ళగానే భార్యకు ఒక్క చెంపపెట్టు తగిలించి మంచంమీద పడుకోబెట్టాడు.

చాలారాత్రివరకూ యిద్దరూ అలా మౌనంగానే వుంటారు. అప్పటికిగాని శేఖరంమనసు యథాస్థాయిలో పడలేదు. అమానుషంగా ప్రవర్తించినందుకు క్షమించమని భార్యను వేడుకుంటాడు.

అమరుచటిరోజునుంచి ఆమె కొంత మారినా ఆ వ్యక్తిమీద దృష్టిమాత్రం పోలేదు. ఆయన ఆమెను విడిచిపెట్టినట్లు లేదు. శేఖరం తన మనసును అదుపులో వుంచుకోడానికి యెన్నోవిధాల ప్రయత్నిస్తాడు. భార్యను 'తప్పు, అలా చెయ్యొ'ద్దని బ్రతిమాలుతాడుకూడాను. ఉన్మాదిలా మారిపోతుంది. శేఖరంమీద యెదురుతిరుగుతుంది. మరేమీ మాటాడకుండా యింటినుంచి వెళిపోతాడు. మొదట యెక్కడైతే జ్ఞానోదయమైందో అచోటునే వెళ్లి కూర్చుంటాడు. ఒకనాడు ఆమెతొడమీద తల పెట్టి కళ్లల్లోనికి నవ్వుతూ చూస్తూ పాడిన] లలిత జ్ఞాపకానికివస్తుంది. ఇప్పుడలా పాడమంటే పాడదు. ఉద్రిక్తుడవుతాడు. ఆమె కాదంటే విషం త్రాగించి తొడమీద ఆమె తల పెట్టి ఆ అనుభూతి పొందా లనుకున్నాడు. కాని తనకోసం నిండుప్రాణాన్ని బలిపెట్టటం తలచుకొని నాలుకకరచుకున్నాడు. మళ్లీ ఆయన అక్కడనుంచి లేచేటప్పటికి ప్రేమమయమైన జగత్తులో ప్రేమకు పరాజయం లేదని నిర్ధారణకు వస్తాడు.

భార్యను లాలిస్తాడు. నీలాంటి భార్య దొరికినందుకు గర్విస్తున్నా నంటాడు. నీ వేం చెప్తే నేనలా చేస్తాను. నన్నింట్లో వుండమంటే వుంటాను. పొమ్మంటే పోతానుగాని నిన్ను స్తుతిస్తూ మిగతా జీవితం గడుపుతాను అంటాడు. పోనీ యేదైనా పనున్నప్పుడే యింటికి వస్తాను. వేరెక్కడైనా కటిక నేలమీద పడుకోమంటే పడుకుంటాను. ఇలా భార్యను మాటలతో ఆదరించటం కాకుండా తనే వంట చేస్తానని వెళ్లేవాడు. చీపురు పట్టుకొని నేనే తుడుస్తానని తుడిచేవాడు. వేడినీరు కాచి, సబ్బు, స్నానాల గదిలో భార్యకోసం అమర్చేవాడు. నీకేరకం చీర లిష్టం, చెప్పు, తెస్తా నడిగేవాడు. ఇలా ఆమె సేవ చెయ్యటమే తన పరమావధిగా పెట్టుకున్నాడు. ఆ వ్యక్తితో మాట్లాడుకుంటే విననట్టే వూరుకొనేవాడు. వాళ్లే కంగారుపడుతుంటే వాడు వెళిపోయాక భార్యదగ్గరకు వెళ్లి వాడగ్గర జడుస్తే నేనీ యింట్లో వుండలే నంటాడు. నివ్వు కడుపునిండా తినకపోతే నా కాకలివేస్తుంది. నివ్వు బాధపడితే నేనూ బాధ పడతాను. అని యిలా యెన్నోవిధాల ప్రేమ తొణికిసలాడేటట్లు భార్యను లాలిస్తాడు.

నిజంగానే యీసారి ఆమెకు జ్వరం వచ్చింది. ఆజ్వరం రావటానికి ఒక కారణం - ఆమె మామూలు మనిషి. రెండో కారణం శేఖరంఅపారప్రేమ. డాక్టరు మందిస్తున్నాడు. శేఖరం రాత్రి పగ లనకుండా భార్యక్రింద సేవ చేస్తునేవున్నాడు. ఆ వాడిన ముఖాన్ని ఆ వ్యక్తి ఒక్కసారే చూశాడు. ఎలా వుందని వెగటుగా పలకరించాడు. జవా బివ్వటానికి బాధ పడింది. శేఖరం వచ్చి జవాబు చెప్పాడు 'రోజూ నివ్వు కాస్సేపు వచ్చి కూర్చో తమ్ముడూ! మనిషి దగ్గరగా వుంటే జబ్బున్నవాళ్లకు ధైర్యంగా వుంటుంది'—యీ మాటలతో ఆయన వెళిపోయాడు గాని ఆమె చనిపోవటమే మంచి దనుకుంది. ఆమె కళ్లల్లో నీరు చూసిన శేఖరం, తన ప్రవర్తనలో తప్పుంటే క్షమించమని వేడుకుంటాడు. పరితాపంతో కుళ్లిపోతున్న ఆమె మాట్లాడదు.

'నన్ను నేను ప్రేమించుకోలేను. ప్రేమించుకొనివుంటే నిశ్చింతగా ఆనాడు చెప్పినందుకు ఆ ఖరీదైన బట్టలే కట్టేందును. అసమర్థుణ్ని. అసమర్థుణ్ని కట్టుకున్నందుకు నా తప్పులను పరిదిద్దు లలితా' అని భార్యను వేడుకుంటాడు.

ఆమె గట్టిగా కళ్లు రెండుచేతులతో మూసు కుంటుంది. అలసిపోయి ఒక్కసారి కెవ్వున కేక వేస్తుంది. కళ్లంట నీరు కారిపోతుంటుంది. భార్య పరివర్తనాన్ని గ్రహిస్తాడు శేఖరం.

'పవిత్రతనదులలో సుడిగుండా లున్నాయని వూహించటం మానలేదు, నీ పవిత్రజీవితంలో యీ సంఘ

ున జరిగిందని నిన్ను ప్రేమించటం మానలేను' అని ార్యపాదాలమీద చెయి వేసి చెప్తాడు.

ఆ ప్రేమకు లొంగ వసుకుంటుంది. అయినా ఆయన ోసం బ్రతికా లనుకుంటుంది. ఆ రెండు రోజులలో ామూలుగా లేచి కూర్చుంటుంది.

ఆ వ్యక్తిమాత్రం ఆమెను విడిచిపెట్టేటట్టు ేడు. యీసారి బలవంతం చేస్తాడు. బ్రతిమాలుతుంది. ిపోమంటుంది. కాని మొదటి చనువే వుపయో స్తాడు. ఆమె సహించలేక కాళ్లతో తంతుంది. ఆ ామోహాన్మాదికి శేఖరం చేరసుకుగా కనిపిస్తాడు. రేపు ల్లారేసరికి శేఖరంతల నరుకుతానని శపథం చేస్తాడు. ిపోతున్న వాడిని పిలుస్తుంది. 'ఆయనని చంపకండి. ా యింట్లో ఒక మహాత్ము డున్నాడు. యిలాంటి ిత్రమైన గుడిలో ప్రణయ కాంక్షజరపడం నా ్టంలేదు. సరే మీతో ఎక్కడికి వచ్చేమన్నా వచ్చే ాను' అంటుంది.

'రేపు తెల్లవారుఝామున వస్తా'నని వెళిపోతాడు.

ఆరాత్రంతా మేలుకొనే వుంటుంది. నిద్రపో న్న శేఖరంపాదాలని పువ్వులతో పూజిస్తుంది. ఃఖం అపుకోలేక వెక్కి వెక్కి గుండెను గట్టిగా ్టుకొని యేడ్చేస్తుంది. తలను చేతులతో అదిమి ్టుకొని ఆ పాదాలదగ్గర పెట్టి కళ్లు మూస్తుంది. ఆయ ి కౌగలించుకోలేక ఫోటోని గట్టిగా పట్టుకొని ర్వన కేక వేస్తుంది.

శేఖరానికి తెలివివచ్చి భార్యను తన ప్రక్కనే ుకో పెట్టుకుంటాడు. 'నివ్వు ఎంత బాగున్నావ్ ా' అంటూ ఆమెను ఓదారుస్తాడు.

తెల్ల వారింది. శేఖరం లేచేటప్పటికి భార్య కన ేదు. అలా మేడమీద చాలాసేపు కూర్చొని శూన్యం ానికి పిచ్చిగా చూస్తాడు.

మూడోరోజు పత్రికలో 'ఒక పతివ్రతఅమర ితం' అనే శీర్షికతో వున్న విషయాన్ని చదువు ాడు. లలిత అనే యించుమించు పద్దెనిమిదేళ్ల యువతి ్రతక శేబరాన్ని ఒక సత్రములోని గదిలోనించి ోలీసులు బయటకు తీశారని, ఆమె అక్కడ వ్రాసి ్టిన వుత్తరంలో ఒక్క లలిత అనే పేరుతప్ప ఆమె

కేవూరో లేదని. ఆ వుత్తరంలో విషయా లీవట— 'నాది యీవూరు కాదు. నిన్న నేనూ, యింకొక వ్యక్తి కలిసి యీవూ రొచ్చాం. సుబ్బరాయుడుగారి సత్రంలో దిగాం. నిన్నరాత్రి ఆయనకు విషం యిచ్చి శాశ్వతనిద్రపుచ్చి తలుపు తాళం వేసి యీ సత్రంలోనికి వచ్చాను. నాభర్తపేరు నాకు ఎత్తాలని లేదు. ఆయన ఒక మహాత్ముడు. నే చంపిన వ్యక్తికి ఆయన స్వతంత్రం యిచ్చారు. లోకం కోడై కూసింది. నిజానికి ఆయనకూ నాకూ యేమీ లేదు. ఆనతో నా భర్తని విడచి వచ్చేస్తేగాని, లేదా అంటే ఆయనను ఖూనీ చేస్తానని బెదరించాడు మొన్ననే. నా కింకేమీ పాలుపోలేదు. యీ భూమిమీద ఒక మహా త్ముని వుంచటానికి నాలాంటివాళ్లు చచ్చినా పోయే దేమీ లేదు. యీ వున్మాదితో యిలా వచ్చేశాను.

'ఇక్కడ వుంచిన డబ్బు దహనసంస్కారాలకు చాలనుకుంటాను. ఇద్దరినీ కాల్చేటప్పుడు వాడి చితిమీది పొగ నా చితిమీదికి రాకుండా చేయమని యీ మానవలోకాన్ని ప్రార్థిస్తున్నాను.'

శేఖరం చదివి అలా ఆకాశంవేపు చూశాడు. తను ప్రేమమయజగత్తులో ప్రేమకు పరాజయం లేదని ఎక్కడైతే తెలుసుకున్నాడో అక్కడకు పరుగెత్తి ఆచోటుమీద సాష్టాంగపడి ప్రణమిల్లుతాడు.

'సుగుణా! యీ కథ నాచే చదివించి 'తమ్ముడూ! ఆ వ్యక్తికి వచ్చిన చావు ఎంత హేయమైనదో ఆలో చించు.' అన్నారు.

నేను వూరుకున్నాను యింకా ఆ కథలోని ఘట్టాలే నా మనసులో వుండిపోవటంచేత.

'నేను కొన్నాళ్లల్లో యీవూరు వదిలేస్తున్నాను. నన్ను జ్ఞాపకంవుంచుకుంటావని ఒక పని చెయ్యబో తున్నాను. కబుర్లవల్ల నే నేమీ మంచిని సాధించలేను. యిదిగో కార్డు. ఒక వుత్తరం వ్రాసిపెట్టు' అని అందిచ్చారు.

ఆయన చెప్తుండగా వ్రాశానిలా. 'మహారాజశ్రీ నాన్నగారికి. నమస్కారములు. యీవుత్తరం అందిన వెంటనే మీరు బయలుదేరిరావలసిం దని. ప్రార్థి స్తున్నాను. చిత్తగించవలెను' అని చెప్తూ సంతకం

పెట్టు తమ్ముడూ అన్నారు. నా కేమీ అర్థంకాక ఆయనముఖం వేపు చూశాను. ఆయనముఖంలో నా కేం కనిపించలేదుగాని సంతకంమాత్రం పెట్టకుండా వుండ లేకపోయాను. ఎడ్రసు వ్రాయించి చేతిలోని కార్డు తీసుకొని వెళ్లిపోయారు.

౧౧

నాన్న వచ్చారు. రచయితగారు నాన్నగారికి నమస్కరించి 'నేనే బాబూ మీకు రమ్మనమని వుత్తరం వ్రాయించింది' అన్నారు. మా నాన్నకు ఆయనను పరిచయం చేశాను.

ఆ వేళ సాయంత్రం ఆయనా, యింకొక మేష్టారూ వచ్చారు. ఆ పిలకా, ఆ నామం చూసి యింతకుముందు ఆయనకు నేనూ, మా బృందం కమ్మ కట్టాం. ఆయన యింకొక హైస్కూల్లో మేష్టారు. మళ్లీ ఆయనను చూడగానే 'యేం పిలకా ?' అందా మనిపించింది. కాని ఆయనా మా నాన్నా, ఎంతో దగ్గర వాళ్లలా పలకరించుకున్నారు.

ఇద్దరూ కుశలప్రశ్నలు వేసుకున్నాక నా విష యం వచ్చింది. మా రచయితగారు మొదలుపెట్టారు 'బాబూ ! మీరు డబ్బున్నవాళ్లు. కాని పిల్లలను పెంచ టం మీకు తెలీ దంటున్నాను. క్షమించండి. మీ అబ్బాయి యిలా పాడవటానికి కారణం మీరే అంటాను. అయిం దేదో అయిపోయింది. పూర్తిగా పాడవకుండా యిప్పుడైనా మేల్కొనటం మంచి దని వుత్తరం వ్రాయించాను. కుర్రవాడి వూహాలు వేరే అవ టంవల్ల చదువుమీద శ్రద్ధ లేదు. షోకిల్లా అయి పోకిరీ వేషాలు నేర్చుకుంటున్నాడు. నే ననుకున్న గురువులు మీ స్నేహితులుకాబట్టి మరే అపోహాలూ పడక్ఖ్లేదు. మీ అబ్బాయిని ఆయనచేతుల్లో పెట్టండి. ఇంతకంటే పెంకెఘటాల్ని వంచేశారు. అసలు యిలాంటివాళ్లు వేగంగానే లొంగిపోతారు. ఆయన యింట్లోనే వుంచేయటం మంచిది !'—ఆయన అంత చెప్పా డేగాని అనవసరం. మా నాన్న మనసు సావిత్రిని నేను పెళ్లాడ ననటంతోనే మారిపోయింది.

'మీ యిష్టం' అన్నారు. 'వాడిని బాగుచేసే పూచీ మీది. వాడికీ, నాకూ యేమీ సంబంధం లేదు. మీకూ నాకే యిక. మీ పేరనే డబ్బు పంపిస్తాను' మేష్టారుచేతిలో చెయి వేసి నాన్న అన్నారు. ఆ పిలకని చూసి వెక్కిరించేబదులు భయపడే పరిస్థితి వస్తోందని నా కెక్కడలేని కోపం వస్తోంది నాన్న మీద, రచయితమీద. నాన్న మీద తిరగబడి నే చెయ్య గలిగింది యేమీ లేదని నాకు తెలుసు. పండిన బుర్ర. జడిపింపులకు లొంగేరకం కాదు. అక్కడనుంచి లేచి గబ్బున బయటికి జారిపోయాను. దీని కంతటికి ముఖ్య కారణం నాదగ్గర చేరిన ఆ నల్లి అని మండిపోతున్నాను లోపల.

'యీ వేళ ఒక ఆరుజతలు ఖద్దరుబట్టలు తీయండి మీవాడికి. తరవాత యీ పెట్టెల్లోని బట్టలన్నీ యెవరి కైనా దానం చెయ్యండి' అని ఆ మేష్టారు గంభీరంగా అంటున్న మాటలు బయట నిలబడ్డ నా చెవుల్లో పడ గానే మరి అక్కడ వుండలేకపోయాను. నా వెనకాలే మా రచయిత వచ్చారు.

'తమ్ముడూ ! నీ విషయంలో యేం చేసినా యేం మాట్లాడినా నీకు తెలిసినట్లుగా చేశాను. పాపం అనే పదంమీద నీకు విశ్వాసం వుంటే నామీద ద్వేషం మనసులో మాలగనియ్యక. నన్ను లెంపలు వాయించు, సంతోషంగా స్వీకరిస్తా' నని ముఖాన్ని నాదగ్గరగా పెట్టుంటే—అబ్బా ! అదేమిటో ఆ ముఖం చూశాక నా చేతులే కావు, శరీరం అంతా వణికింది. ఆ తలమీద అభిమానంగా చేయి వేశాను.

ఆమరుచటిరోజు ఆ యిల్లు ఖాళీచేస్తుండగా ఆ యెదురింటాయన 'ఏం తమ్ముడూ ఖాళీ చేస్తున్నావేం ?' అని వచ్చి పలకరించారు. ఆయనతో మాట్లాడాక ఆ కథలోని శేఖరానికీ యీయనకూ యేం భేదం లే దనిపించింది. మా రచయితగారిని మనసులో నమస్కరించకుండా వుండలేకపోయాను. ఎదురింటా యనకు ఏదో ద్రోహం తలపెట్టా నని బాధపడ్డాను కూడాను.

మేష్టరుగారింట్లో నే గడిపిన జీవితం సూక్ష్మం గానే చెప్పేస్తున్నాను. రోజుకురోజూ నాలో వచ్చిన మార్పు, ఆసంఘటనలు చెప్తే చాలాకాలం అవుతుంది. వారింట్లోనే నా భోజనం. మేష్టారుగారి భార్యను చూసి అమ్మ అని పిలవకుండా వుండలేకపోయేవాణ్ణి. చదువుకోని ఆడవాళ్లు మొద్దులే అనుకున్న నా వూహా

యింత తెలివిహీనమైంకో ఆమెను చూశాకే తెలుసు
న్నాను. ఆమెకు పిల్లల్ని పోషించటం తెలీదని
యెవ రనగలరు ?

నా వేషం వెంటనే మారిందిగాని నా భావ
మాత్రం అంత వేగంగా మారలేదు. నా యీ కొత్త
వేషం చించుకున్న ట్లుండేది. బడిలో కూర్చోడానికి
సిగ్గువేసేది. యీ మార్పుతో అందరికంటే ఆమూల
కూర్చున్న అమ్మాయిలు పరిహసించటం చూసి నా
కడుపు వచ్చింది. కాని యేం చెయ్యను ? కోపంతో
యింటికి వచ్చేసరికి ఆ పిల్లలు అన్నయ్యా అంటూ
న్ను ఆడించటం. వాళ్లే నాకు కథలు చెప్పేవారు.
అమ్మ దగ్గర కూర్చుని కొడుకుకంటే హెచ్చుగా
చూసుకుంటుంటే యివన్నీ మరచిపోయేవాణ్ణి.

మా రచయితగారు రోజూ కొకసారైనా కలుసు
కొనేవారు. ఆయన కున్న స్నేహితులగురించీ, వాళ్ల
నిరాడంబరజీవితంగురించీ చెప్తుండేవారు. ఇవన్నీ
విన్నాక రానురాను నా వేషంమీద నాకే గౌరవం
కలగనారంభించింది.

నే నక్కడ గురుకులవాసం చేసి విద్య నేర్చు
కున్నా ననవచ్చు. ఆ యింట్లో వున్నప్పుడు నా మన
సెంతో ప్రశాంతంగా వుండేది. ఒక చాప తలగడ
యిచ్చి నే పడుకొనేవరకు మేష్టారు దగ్గరే కూర్చొని
ప్రపంచంలోని విజ్ఞానవిషయాలు చెప్తుండేవారు. ఏ
మైనా చేస్తే నేనే ఆ తప్పు పోల్చుకొని సరిదిద్దు
కోవాలి. వేకువఝామున లేపి ఆయన దగ్గర కూర్చొని
చదివించేవారు.

అంత విలాసాల్లో తిరిగినవాడిని, యీ కట్టు
బాట్లకు, యీ నిరాడంబరజీవితానికి లొంగిపోయా
నంటే కారణం లేకపోలేదు. ఆయన ప్రపంచజ్ఞానం
యెదుట, ఆ నిర్మలమైన మనస్సుయెదురుగా, ఆ
ప్లమైన కుటుంబందగ్గర నేను వాళ్లని గౌరవించాలని
అనుకోకుండానే గౌరవిస్తున్నాను. నిజానికి అదే
గౌరవం అనిపించుకుంటుంది.

నాలో శృంగారంమాత్రం పూర్తిగా చచ్చి
పోలేదు. యిప్పటికీ ఆ శేషం వుంది. యీ విషయం
మాత్రం ఆయన గుర్తించారని నాకు తరవాత ఆయన
రాసిన ఉపదేశాన్నిబట్టి తెలిసింది. ఆ కుటుంబఅభిమానానికి,
గొప్పతనానికి జోహారు లర్పించుకున్నాను. వేషం
చూచి యెవర్ని వెక్కిరించానో వాళ్లలోనే జీవితం
అంటే యేమిటో తెలుసుకొనే మహత్తు వుందని
గుర్తించాను. నా మనసుకు నొప్పి లేకుండా నేనే
యిది నిజం అని ఒప్పుకునే అవకాశాలను కల్పించా
రాయన.

మా రచయిత వెళ్లిపోయేముందు నన్ను తనతో
కొంతదూరం తీసుకవెళ్లారు. ఆయన అన్నారు
'తమ్ముడూ ! నీవు పెళ్లి వేగిరంగా చేసుకోవటమే
మంచిది. పెళ్లాన్ని యెంచుకొనేటప్పుడుమాత్రం
నీకంటే తెలివైన పిల్లని పెళ్లాడు. మేష్టరుగారు నీ
అర్థంలేని అహంభావాన్ని ప్రేమ, జ్ఞానంతో యెలా
అణిచారో ఆమెకూడా నీ దాంపత్యజీవితంలో అలా
అణచివేస్తుంది. యీ అహంభావం యిప్పుడు తాత్కా
లికంగా జ్ఞానంయెదుట అణగుంది. మేష్టరుగారిని విడిచి
పెట్టాక మళ్లీ అది తలయెత్తుతుంది. నీ బ్రతుకు సుఖంగా
పోవాలంటే నీకంటే తెలివైన పిల్లని పెళ్లిచేసుకో.
తెలివైనవాళ్ల మనసు మనం యెలా ఆకర్షిస్తా
మంటావ్ ? నాకు తెలిసినమట్టుకు తెలివైనవాళ్లు
యెదుటివారి చిత్తశుద్ధిని కాంక్షిస్తారుగాని ధనకనక
వస్తువాహనాలు, డాంబికవేషాలను చూస్తా రని అను
కోను.'

ఇదే సుసుణా, నా మనసులో నాటుకొని నిలచి
పోయింది. ఆ సంవత్సరం వేసవిసెలవులలో రంగా
రాయపురం వెళ్లలేదు. మేష్టరుగారు పంపించవని మా
నాన్నకు వుత్తరం వ్రాశారు. విజ్ఞానంకోసం ఆయన
యిచ్చిన వుపన్యాసాలతో నా మన సెప్పుడూ నిండి
పోయేది. ఆసంవత్సరం పాసయ్యాను. చాలా మంచి
మార్కులు వచ్చాయి. నాన్నను పిలిపించి 'మీ
అబ్బాయికి యీ చదువు చాలు. ఉద్యోగంమీద
దృష్టి పోతే మంచిది. ఆ పని నే చెయ్యగలనని అను
కుంటున్నాను. మీరు పెళ్లి ప్రయత్నంలో వుండటం
మంచి'ద న్నారు. దీనినిబట్టే ఆయన నన్ను కనిపెట్టు
కొనే వున్నారని తెలుసుకున్నాను. శృంగారంమీద
నా దృష్టి పడకుండా మరలిస్తామని ఆయన యీలా
వుద్దేశపడివుండవచ్చు.

ఉద్యోగంలో చేరాను. ఏవో సంబంధాలు వచ్చాయిగాని నా కేదీ నచ్చలేదు. యివేవీ నాకు నచ్చవని తెలిసినప్పటికీ వెళ్ళి చూసి యెదుటివారికి చాలా ఆశాభంగం కలిగించేవాడిని. మన సంఘంలో యిది చాలా తప్పుపని అని నే తరవాత బాధపడ్డాను.

యీవూరు బదిలీఅయింది. యీ పెద్దపట్నంలో వేషానికే గౌరవం. డాంబికానికే విలువ. శృంగారానికే ప్రాధాన్యం. నా మనసు మళ్ళీ వెనుకటి రోజులను తలచకుండా వుండలేకపోయింది.

సుగుణా, నా జీవితంలో ఆరోజు మరచిపోలేను. రోడ్డుమీద తలెత్తుకొని నడుస్తూ పోతున్నావ్. చూశాను. నే నెందుకో—కాదు—ఏదో పరిచయం వున్నట్లు—ఆగిపోయాను. నా ప్రక్కన వున్న గుమాస్తా నవ్వాడు. 'యింతా అంతా కాదు గర్వం. ఎంద రొచ్చినా నచ్చలేదు. వెర్రోడులా అలా చూస్తావేం?' ఆయనమాటలనుబట్టి, తరవాత ఆయనకు నీ గురించి కనుక్కోగా తెలిసిన విషయాలనుబట్టి చూస్తే నేనేదో గగనకుసుమంకోసం ఆశిస్తున్నా ననిపించింది. నిన్ను చూశాక నాలో సంచలనం కలిగింది. కాని నీలో నా కేమీ కనుపించలేదు. చింతా చిరాకూ లేకుండా హాయిగా నడచి వెళ్ళిపోతున్నావ్. నాకంటె తెలివైనదానివని నిర్ధారించుకున్నాను. మా రచయిత గారి సుభాషితాలు ఆధారంగా చేసుకొనే మీ యింటికి పెళ్ళిచూపులకు వచ్చాను. నా కళ్ళల్లో నీటికి కారణం నీవు వూహించిందే నిజం.

ఏదో నవలలో చదివాను—పల్లెటూరిపిల్ల ప్రేమ గురించి. ప్రేమించినవాడు ఆమెను మరచిపోయినా యింకా వాడికోసమే పలవరించి ఆఖరికి ప్రాణత్యాగం చేస్తుంది. సరి! ఇవన్నీ కల్పితకథలు. వాస్తవికజీవితంలో యేమీ లేదు. సావిత్రి ఐదునెలల క్రితమే పెళ్ళి చేసుకుంది. ఇప్పుడు సుఖంగా కాపరం చేస్తోంది. ఇలాంటివా ళ్ళుండబట్టే ఎవడో కవి ప్రేమ గ్రుడ్డి దన్నాడు. సుగుణా! యీ రాత్రి జాగరం చెయ్యించావ్—బల్లప తెల్లారేవరకైనా పడు...

యింకా నా మాటలు నా నోటనే వున్నయ్.

సుగుణ 'ఉహూఁ హాఁ... అమ్మ' అంది అలసటతో బాధగా.

'ఏం సుగుణా' అన్నాను ఆత్రుతగా.

సుగుణ యేమీ మాటాడకుండా పొట్ట చేత పట్టుకొని సులుచుక పోతోంది. ఆమె కడుపునొప్పితో బాధపడుతున్నట్లుంది. నే గభ్భున లేచి పరుపుమీదకు తీసుకవచ్చాను.

మాటాడలేకపోతోంది. అప్పటి పరిస్థితి చూశాక నాకే భయంవేసింది. డాక్టరుదగ్గరకు వెళ్లటానికి ఒక్కర్తెను విడిచి వెళ్లట మెలా? ఏం చెయ్యటమో తోచక సుగుణను గట్టిగా పట్టుకున్నాను

'సుగుణా!' అన్నాను అంతే.

'హాఁ' అంది అలసటతో.

'కడుపులో నొప్పిగా వుందా?'

'హాఁ'

'డాక్టరు...' సగంలోనే ఆగిపోయాను.

'అబ్బా...వద్దు...మీ గుండెమీద చారబడితే ఆ నొప్పి అదే పోతుంది' చాలా హీనస్వరంతో అంటూ అలా పొట్ట చేతపట్టుకొని నా వక్షంమీద తల ఆన్చింది. కళ్లు మూసుకొనే వున్నయ్.

ఆమె యీ నమ్మకంమీద నాకు గౌరవం లేదు. డాక్టరుకోసం నా మనసు తహతహలాడిపోతోంది. నొప్పి రానురాను గుండెల్లోనికి వస్తున్నట్లుంది. వంగి సులుచుకొని బాధపడుతోంది. యిరుగుపొరుగువాళ్ల నెవరినైనా కేక వేద్దా మనుకున్నాను.

కాని సుగుణ బాధతోకూడిన హీనస్వరంతో అంది—

'న...న్ను...మరచిపోండి...'

నా సుగుణ నెలా మరుస్తాను? యీ నాలుగు రోజుల్లో జన్మజన్మాలకూ మరచిపోకుండా చేసింది. ఇంత హఠాత్తుగా యీనొప్పి రావటానికి కారణం నేనే అనిపించింది. ఆమెను నిద్రపోకుండా చేశాను.

సుగుణ మళ్లా అంది...'మరచిపొండి...శేల'

'సుగుణా, నేనూ నీతో వస్తాను.' అని
ట్టిగా ఆమెను దగ్గరగా చేర్చుకున్నాను. నా కన్నీటి
ోట్లు ఆమెవక్షంపై వ్రాలిపోతున్నయ్.

'మీరు నన్ను గుడ్డిగా ప్రేమిస్తున్నారు' యీ
ాటలు రావటంతో...

'లేదు సుగుణా, నే నలా అనుకోలేదు.'

'అయితే! సావిత్రికూడ మీవిషయంలో అలా
నుకోలేదు.'

నాకు బుద్ధి వుందని నే ననుకున్నా ఒక్కసారి
న్నతంగా యెలా పోగలుగుతాను? సుగుణకు శాగ్ర
ద్ధికి జోహారు లర్పించకుండా వుండలేకపోయాను.
యం, యింకెవరితోనో వెళ్లిపోతానని చెప్పి న న్నేడి
ంచి చివరికి నవ్వించి నన్నొక శుద్ధపూజ్యంలా
యారుచేయు లేదు.

సుగుణ మెల్లగా జారి నా తొడమీద తల
చ్చింది. సగంమూసిన కళ్లతో చేతులతో పట్టుకున్న
ీరకొంగువేపు చూస్తూ అంది...

'పాపం! ప్రేమ గుడ్డిదని సావిత్రికి తెలీదు.
దేమిటో నాకూ తెలీదు. మనసులోని నికా
న్ని వెలిగ్రక్క యిదే ప్రేమ అనుకొని అసలు
ప్రేమకి అంధత్వం కల్పించకండి. సావిత్రి మిమ్మల్ని
రచిపోలేదు. మీకంటే యెన్నోరెట్లు మంచిమనసు
ల మనిషికి శరీరం అప్పచెప్పలేక నాలుగు దెబ్బలు తిని
ారంతో జులక్రితమే కన్నవారింటికి వచ్చిందట. అన్ని
షయాలూ అత్తయ్య చెప్పేసరికి మీమీద నాకు
సహ్యం వేసింది. ఇది మీకూ నాకూ సంబంధించిన
షయంకాబట్టి అత్తయ్యగారుండగా మామూలుగానే
ున్నాను.

మీ నోటినుండి మీ జీవితం వినవిది అలా
చిరాకుగా వుండటం తప్పని యింతవరకుతీసుకొచ్చాను.
పిల్లలు చేసిన తప్పులకు తల్లిదండ్రులు బాధ్యులు
కారంటే నేను ఒప్పుకోను. మా నాన్న యున్నతంగా
యెలా పోవటమో చిన్నప్పటినుంచి నూరిపోశారు.
పరీక్షాసమయంలో ఆయన లొంగిపోయినా నేను
ధైర్యంగా నిలవగలిగాను.

'సావిత్రిలాంటి స్త్రీ యిద్దర్ని ఒక్కసారిగా
ఒకేవిధంగా ప్రేమించలేదు. నేను రేపురంగారాయపురం
వెళ్తాను. సావిత్రితో పరిచయం చేసుకొంటాను. నేను
వుత్తరం వ్రాశాక మీ రొకసారి రండి. ఆనాడు మీ
పాదాలమీద కన్నీళ్లతో మీ అమ్మకోసం యెలా
చెయ్యివేసిందో అలా మీరు వాళ్కోసం చెయ్యివేసి
'క్షమించు అమ్మా' అనండి. ఆ అమ్మ అన్న మాటతో
ఆమె మీమీద వున్న ప్రేమను మాతృప్రేమగా మార్చి
వేయగలుగుతుంది. మిమ్మల్ని బిడ్డగా చూసి ఆదరించ
గలుగుతుంది. అప్పుడే ఆ హృదయంలో పెళ్లాడిన
భర్తకు చోటీయగలుగుతుం దనుకుంటాను.

సుగుణ మెల్లగా ఆగిఆగి నా హృదయానికి
హత్తుకున్నట్లు మాట్లాడుతుంటే సావిత్రిపట్ల నా తొలి
ప్రవర్తన యెంత హేయమైందో గుర్తించుకున్నాను.
నా దృష్టి కరుణామయ మైంది.

'మంచి చేయమంటే కా దంటానా?'
అన్నాను.

సుగుణ యేమీ మాటాడలేదు. ఒక్కసారి కళ్లు
బాగా విప్పి నా కళ్లల్లోకి చూసింది. మళ్లీ దృష్టి చీర
కొంగుమీదకు పోనిచ్చి శాంతంగా అంది: 'అవును,
అందుకే నేను గర్వపడుతుంటాను, నా మొగుణ్ని నే
నెంచుకోగలిగా నని.'



మాయావాదము

శ్రీ వేలూరి శివరామశాస్త్రి

జీవము లనంతములనంతములుగా పుట్టుచున్నవి, పెరుగుచున్నవి, గిట్టుచున్నవి. మనకు ప్రత్యక్షముగా కనబడు జీవచరిత్ర మిది. ఇదియే ప్రపంచము.

ఇటులు పుట్టువుతోడను, పెంపుతోడను, చావుతోడను మనకు నిత్యమును అనుభవము కలదు. ఇట్టి ప్రపంచము సత్యమే యని అందరూ అనజాలరు. ఏల? నిన్న జూచినది నేడు లేదు, నేడు చూచినదియు రేపుండబోదు. కావున ఇది అసత్యమని యందమా, అటులను అనజాలము. ఎందుచేత? కొన్ని యేండ్లపాటు కాని, కొన్నాళ్లపాటుగాని యీ ప్రపంచమును, దీని యునికిని మనము ప్రత్యక్షముగా చూచుచున్నాము. కాబట్టి ఈ ప్రపంచము లేదని అనవలెను? ఉన్నదని వచించుటకా వీలు లేదు. లేదని వచించుటకా వీలు లేదు. అనగా అనిర్వచనీయము. ఇది ఇట్టిదని వివరముగా చెప్పుట నిర్వచనము. నిర్వచనము చేయుటకు వీలులేనిదనిర్వచనీయము. ఈ ప్రపంచస్వరూపము మనకు తెలియదు. ఇది యింద్రజాలము. ఇది మాయ. మాయావాదమున కిదియే సంక్షేపము.

మాయ - అనిర్వచనీయము

మాయావాదమునకు వివర్తవాద మనియు, అనిర్వచనీయవాద మనియు ఇంకను పలుపేరులు కలవు. ఈ పేరు లన్నిటిలో అనిర్వచనీయవాద మను పేరే మాయావాదమును సాకల్యముగా తెలుపగలయది.

మనము దేనిని మాయ యని యందుము? దేనిని కనులార జూచి 'ఇదిలేదు' అని చెప్పజాలమో, పరిశోధించి చూచినచో దేని స్వరూపమును తెలుపు మాట మనకు దొరకదో, అట్టి వస్తువు మాయ అని యందుము. అదియే అనిర్వచనీయము. గారడివాడు మనము చూచుచు చూచుచు నుండగా మన కనులయెదుటనే మావిటెంక పాతి కొలదికాలములో దానిని మొలిపించి పూయించి కాయించి మనచేత తినిపించును. మనము దానిని నిక్కమయిన మామిడిచెట్టు కాదని యనగలమా? దానికిని మామిడిచెట్టునకును తేడా యేమేని కలదా? కాని గారడివాడు చేసిన ఆ మామిడిమొక్క నేమని యందుము? 'ఇది మాయ', 'ఇది అనిర్వచనీయము' అని యందుము. ఏల యిటులందుము? మనము మన కన్నులు పెట్టుకొని దానిని చూచితిమి.

మన కనులతో జూచినదానిని చూడలే దని యపలపించు టెటులు? అది యటుండగా ఒక అరగడియలో ఒక యెండు టెంకనుండి పూతతో కాతతో కన్నులపండువుగా నిది యెటులు పెరిగెనో యది మన కెటులు తెలియును? మనకే తెలియని దానిని మన మొరుల కేమి తెలుపగలము?

కలదని తెలిసిన వస్తువు కలిమిని సిద్ధముచేయుటకు వీలులేకపోయినయెడల ఆ వస్తు వనిర్వచనీయమని యందుము. అదియ మాయ. ఈ ప్రపంచముగూడ మనకు కనబడుచున్నది. విచారించి చూడగా నశించిపోవుచున్న దని యేర్పడుచున్నది. కావున నీ ప్రపంచ మున్నదని చెప్పుటకుగాని, లేదని చెప్పుటకుగాని వీలు లేదు. దీనికన్న మాయ యనగా నేమున్నది? ఇదియే యనిర్వచనీయము. అనిర్వచనీయమే మాయ.

ఆరంభవాద సమీక్ష

"కారణముకంటె కార్యము జాతిగా వేరు. వేరే కానిచో తొల్లిగూడ కోక యను బుద్ధి యుండవలెను. అట్టిది లేదే. మరియు 'నూలిపోగులు తెమ్ము' అని యనుటకుబదులు 'కోకను తెమ్ము' అని యెవడును అనడు. మరియు 'నూలు తెమ్ము' నిన ఎవడును కోక తేడు. కోకను కట్టుకొనను కప్పుకొనను వచ్చునుగాని

నూలిపోగులను కట్టవచ్చునా, మరి కప్పుకొనవచ్చునా? ఉత్పత్తికి ముందు కోకతోపాటు దానియాకారవిశేషముగూడ గానరాదు. నూలిపోగుల లెక్కయు, కోక లెక్కయు నొక్కటి కాదు. నూలిపోగులు పెక్కులు. కోకయో ఒకటి. కావున సంఖ్యయందును నైక్యము లేదు. ఇటులు బుద్ధిభేదము, శబ్దభేదము, కార్యభేదము, ఆకారభేదము, సంఖ్యాభేదము ఇన్ని భేదములు కలవు. కావున తొల్లి లేనేలేని కోక, సాలెవాని పనితనమున ఉత్పన్న మగును. కలిమితో, అనగా సత్తతో సంబంధమే పుట్టుక" అని ఆరంభవాదు లందురు. ఇది ఎంత యుక్తమో చూతము.

కార్యమునకును, కారణమునకును భేద ముండుట వలననే బుద్ధిభేదాదులు సంభవించు ననికదా యింత ఘోష. అవస్థాభేదమువలనను బుద్ధిభేదాదులు సంభవించునే. మరియు నొక దోషము. కోక తయారయిన పిదపగూడ నూలిపోగులు వినాశము చెందక కనిపించుచునేయుండునుగావున అపుడు నూలు, కోక అను రెండు వస్తువు లుండుటచే రెట్టి పరిణాము ముపలబ్ధము కావలసివచ్చును. అటు లుపలబ్ధమగుటలేదు. కావున నవస్థాభేదముతో నావిర్భవించుటయే పుట్టుక అని యనవలెను. కావున కార్యము కారణముకన్న భిన్న మనియు, అభిన్న మనియు ననుటకు వీలులేదు. కాగా కార్య మనిర్వాచ్యము. కార్య మెల్ల మాయామయము.

పరిణామవాదసమీక్ష

'కారణమే కార్యము. కారణమువినా కార్యమునకు వేరుగా నొక యస్తిత్వమే లేదు. ఒకే వస్తు వవ్యక్తమగుచో కారణము. వ్యక్తమగుచో కార్యము.' అని కదా పరిణామవాదు లందురు. ఇది యెంత సంగతమో యిక నాలోచింతము.

తాడు - పాము

ఉన్నవస్తువే ఒకానొకపు డుంపెదు. మన మొకానొక సమయమున తాటిని పాముగా జూతుము. చూచుటేకాక పామనుకొని కాలుసేతులు వడవడ వడక దూరముగా పారుదుము. ధీరు డయినచో దానిని కఱ్ఱతో శాదునని యనుకొందుము. నిక్కమున కది పాము కాదు. కొంచెమునేపుమాత్రమే అది పాము. అంతమాత్రమున అది పామై తూర్పుండునా? ఈమాదిరిగనే మన చుట్టుపక్కల నున్న కుండ, కొండ మొదలగువాని ఎరుక నిక్కపుటెరుకయే యని పాతుకొని పోయిన మన నమ్మిక మాతాటిపామువలె భ్రమ కాదని ఎవరనగలరు?

అవిద్య

మాయావాదులు తాడు పామని తోచుటకు గల కారణ మేమి చెప్పిరో యిట తెలిసికొనుటావశ్యకము. తాడును చూచి పామని అనుకొనుటకు రెప్పపాటుముందు 'ఇది తాడు' అను ఎరుక మన కున్నచో 'ఇది పాము' అను నూహ కలుగదని అందరును ఇయ్యకొందురు. దీనివలన తాటిస్వరూపము నెరుగకపోవుటయే పామని అనుకొనుటకు కారణ మని సిద్ధించుచున్నది. తాటి నెరుగకపోవుట కేవలము జ్ఞానాభావమే కాదు. ఇదొక భావపదార్థము. మాయావాదులు దీనినే అవిద్య అని అందురు. అవిద్య యనినను, అజ్ఞాన మనినను ఒకటియే.

ఆవరణము

ఈ యవిద్య రెండు పనులు చేయుచుండును. ఆ పనులనుబట్టి యీ యవిద్యను మనము పోల్చుకొనగలము. ఆ రెండు పనులలో నొకటి ఆవరణము; మరియొకటి విక్షేపము.

'వస్తువు లే దనిగాని, 'వస్తువు భాసించుటలే' దని గాని వ్యవహరించుటకు కారణమయినది ఆవరణము. ఈ రెంటిలో మొదటిది అసత్త్వావరణము. రెండవది అభానావరణము.

విక్షేపము

అజ్ఞానము వస్తువు నావరించుటయే కాక దానిపై దాని విపరీతధర్మము నారోపించును. ఇది విక్షేపము. తాటిని చూడబడని యపుడు 'తాడు లేదు' అని గాని, 'తాడు భాసింపలేదు' అనిగాని మన మనుచుందుము. ఇట్టి వ్యవహారమువలన తాటిని అజ్ఞాన మావరించెనని మనము గ్రహింపగలము. అజ్ఞాన మిటు లావ

రించినవెంటనే తాటికి లేని ధర్మమును తాటి కారో పింతుము. ఎటులు? 'ఇది తాడు' అని వ్యవహరింపక 'ఇది పాము' అని వ్యవహరింతుము. ఇటులు వ్యవహరించుటవలన 'తాడు' అని తెలియని అజ్ఞానము తాటి స్వరూపము నావరించి 'పాము' అని వ్యవహరించుటకు కారణ మాయెను. అజ్ఞానమునం దున్న యీశక్తిని విక్షేపమని అందురు.

అ భా వ ము

అజ్ఞాన మజ్ఞాన మని అనఁగానిదంతమాత్రమున జ్ఞానాభావమని కాని, శూన్య మని కాని అనఁగొన రాదు. ఏలనగా, అజ్ఞానము వస్తువు నెటు లావరించునో అటు లవ్యక్తవస్తువుగా ప్రకాశింపజేయును. అభావము గాని, శూన్యముగాని దేనిని ఆవరింపనుజాలదు. ప్రకాశింపజేయనుజాలదు. ఈ రెండు పనులను భావపదార్థమే సాధింపగలదు. అభావపదార్థము సాధింపజాలదు. అజ్ఞానము, లేక అవిద్య ఇటు లొకదెస ఆవరణమును, మరియొకదెస విక్షేపమును జేయుచుండగా దీనిని అభావ మనియు, శూన్య మనియు నెటు లనగలము? అవిద్య ఆకాశకుసుమమువలె ఉత్తిక్క కాదు. మరియు ఘటము లేనిచోట ఘటాభావమువలె శుద్ధ-అభావము కాదు.

అజ్ఞానమునకు ఆవరణవిక్షేపము లను రెండు శక్తులు కల వని చూచితిమి. మన మిక ఇది విచారింప వలెను:—

మన మొక పత్తినే ఒకపుడు కోక యనియు, మరొకపుడు నూ లనియు, ఇంకొకపుడు ఏ కనియు, వే రొకపుడు పింజెయనియు అందుము. వీని వీని స్వరూపము పత్తిస్వరూపమే యని యెటులు తెలిసి కొందుము? 'పత్తియే కోక యని వాడుక వడసినపుడు కోక పత్తిస్వరూప మేల కాదు?' అని పరిణామవాది యనును. 'ఈనియమము ననుసరించి తాటియొక్కయు స్వరూపము పా మేల కాదు?' అని, మాయావాది అనును. ఒకానొకపుడు తాడుగూడ పాముగా తోచె గావున పత్తిస్వరూపము కోక యయినటులు ఒకానొకపుడు తాడుగూడ పాముగా తోచెగావున పాము రజ్జుస్వరూప మని యంగీకరించుట పాడి గాదా?, అటులయ్యు ఏదో ఒక సమయమున తాటిని పాముగా వ్యవహరించినను 'పాము రజ్జుస్వరూపము' అని ఎవరును అంగీకరింపరు.

త్రాటిని పాముని తలతుముకాని పామే యని యనము. పత్తినిగూడ కోకయని తలచియు కోక పత్తికి రూపాంతర మని యంగీకరింతుము. ఇటు లేల యంగీకరింతుము? వస్తుతత్త్వమును విపరీతముగా తలచుటయకాక దీనికి కారణ మేమేని కలదా?

మరియు నొకటి. కోక నూలు విచ్చె ఏకు ఈ మొదలగునవన్నియు పత్తియొక్కయే స్వరూపము లని పరిణామవాదు లందురు. ఈ సిద్ధాంతము యుక్తికి పద భ్రంశ మాపాదించును. ఏలనగా, పత్తియు కోకయు ఒకేయొక వస్తు వగునెడల దేనిదేనిని మనము పత్తి యని వాడుదుమో దానిదాని నెల్ల కోకయే యని ఒప్పుకొన వలసివచ్చును. ఏలన పింజెయు పత్తియే, నూలును పత్తియే, విచ్చెయు పత్తియే, పడుగును పత్తియే, పేకయు పత్తియే, కోకయు పత్తియే. వీని నన్నిటిని కోక యని యంగీకరింపగలమా? ఏదో ఛిద లేనిచో నూలికిని, కోకకును ఛిద యెటు లుండును? ఛిద కల దనుచు అంతయు పత్తియే యనుట యెటులు యుక్తిసహము? ఈ కారణమువలననే మాయావాదులు 'కారణముకన్న కార్య మభిన్నమును గాదు. మరి భిన్నమును గాద'ని యందురు. కాగా కార్య మనిర్వాచ్యము. 'ఇది లే దేలేద'ని ఎగురగొట్టివేయ రానప్పటికిని 'ఇది ఉండనేయుండును'అని నిర్వచించుటకును వీలు లేని దేదో అది అనిర్వాచ్యము, లేక మాయ.

సత్ఖ్యాతివాదు లిటు లందురు:—ఆలిచిప్ప లోగాని, ముత్తెపుజిప్పలోగాని వెండి కొలదిపా లుండును. అటు లుండబట్టియే మనకు వెండి తోచుచున్నది. లేని వస్తు వెటులేని తోచునా? తోచు నని యందురేని వెండియే యేల తోపవలె, కుండగాని బండగాని యేల తోపకపోవలె? పోలిక యుండుటజేసి అటులు తోచు నని కొంద రందురు. పోలిక సంస్కారమును మేలుకొలిపి స్మృతిని కలిగింపగలదేకాని వెండిని ప్రత్యక్షము చేయలేదు. కాన ఆలిచిప్పలోను, ముత్తె

చిప్పలోను వెండి కలదు. పంచీకృతము లగు పంచభూతము లెచటను నుండుటచే నన్నియు నన్నిట నున్నవి. ఆలిచిప్పరూపుగా నున్న పృథివిలో తేజోంశమను వెండి కొలదిపాలుతో నున్నది. ఇటులే రజ్జుసర్పముగూడ నిక్కమే. 'రజ్జు సర్పభ్రాంతి'యను వాడుక సర్పాంశము స్వల్ప మను నభిప్రాయమువలననే కలిగినదికాని సర్పాంశ లేనేలేనందువలన గలిగినది కాదు. మరియు కామిలారోగికి శంఖము పచ్చగా కనబడును. అదియు నిక్కమే. చూచువాని కనులలో నున్న పిత్తద్రవ్యముతో సంయుక్తములగు నేత్రకిరణములకు శంఖముతో సంయోగము కలదుగదా.

మరియు మంకెనపూవుదాపున నున్న స్ఫటికపు ఎఱుపుగూడ నిక్కవమే. నీటిలో నొక తేజోద్రవ్యము నుంచుచో నిక్కముగ దాని యుష్ణస్పర్శ నీటికి కలుగును. నీరు వేడెక్కును. అపుడు దానిని వేడినీరు అని యందుము. అటులే స్ఫటికముతో గూడిన మంకెనపూదాలునందలి నిక్కపు యెఱుపే స్ఫటికమునందు భాసించును. అపుడు ఎఱ్ఱని స్ఫటికము అని వాడుక కలుగును. ఏతావన్మాత్రమున విషయమసత్యము కాదు. దాపుల నున్న అన్ని వస్తువుల మీదను ఎఱుపు ప్రసరించును. కాని ఎఱుపు కనబడదు. స్వచ్ఛమగుటచే స్ఫటికమునందే కనిపించును.

ఇటుల అద్దమునందలి ప్రతిబింబమును నిక్కమే. అద్దమునకు దవిలి మరలివచ్చిన నేత్రకిరణములకు స్వముఖముతో సంబంధము లేదా? కలలలో గనబడు రథాదులన్నియు నిక్కమే. కలగన్నవానికే కాని పించినను వెనువెంట నశించినను అవి నిక్కములే. అఘటనఘటనాసమర్థుడగు నీశ్వరుడే వానిని సృజించును.

ప్రపంచముగూడ సత్యమే. కావున నిటులు అంతటను ఉన్నవిషయమే కనబడు నని తెలియునది.

అనిర్వచనీయఖ్యాతివాదు లిటు లందురు:— 'ఉన్నదానికే ప్రతీతికాని లేనిదానికి ప్రతీతి పొసగదు' అని యనుచో ఆ యునికి తాటిపామువలె ప్రాతిభాసికమా, లేక తాడువలె పారమార్థికమా? ప్రాతిభాసిక మనుచో మా కిష్టమే. పారమార్థిక మనుచో ఎండమావులలో నీరు తోపకపోవలయును. 'త్రివృత్కరణముచేగాని, పంచీకరణముచేగాని పృథివిలో జలాంశముండుట నిక్కమే. త్రివృత్కృతముగాని పంచీకృతముగాని అగు విశిష్టపదార్థమునందు జలత్వము లేదు. ఎక్కడనో ఒకమూల నున్నను అది కనబడునది కాదు' పంచీకరణ మనగా వేర్పఱచుటకు వీలుకాని కలగలుపు. పంచీకృతికి మున్న భూతము లతిసూక్ష్మములు. అవి ప్రత్యక్షయోగ్యములు కావు. పంచీకృతికి పిదపగూడ అందలి నీటిని వేరుగా జూపనయితి కాదు. 'ఈనీటిపాలలతియుమునను దవ్వుల నున్నవారికి గనబడునుగాని దాపుల నున్నవారికి గనబడదు' అని యనుట ఏటి యుక్తి? దాపుల నున్నవారికే 'ఇది నీరు కాదు' అని తోచును. 'ఉన్నదానికే ప్రతీతి' యను మతమున ఉన్న నీరే లేనియటులు తోచెడిగాన అన్యథాభాస మెటులు కాదనగలరు? కావున ఆలిచిప్పరూపుతో నున్న పృథివిలో తేజోంశమగు వెండి కొలదిపాలుతో నున్నదనుట తగదు. మరియు ఆ యాలిచిప్పలో నున్న తేజోంశము వెండిగనే యేల కనబడవలె? మెరుపుగ, సూర్యుడుగ నేల కనబడకపోవలె? కలగలుపునకు ముందు తేజోంశము సర్వసాధారణముకదా. పంచీకృతమున, వెండిగా పరిణతమున అగు తేజోంశము కొంత ఆలిచిప్పలో కలిసి భాసించు నని యందురేని తేజోంశమచట గలిసె ననుటకు తగు ప్రమాణ మేమి? వెండిగా తోచుటయే ప్రమాణ మని యందురా యీ తోచుటకి వలననే 'ఉన్నదే తోచును' అని సిద్ధించినయెడలనే కదా వెండిపా లుండుట సిద్ధించును. మరి వెండిపా లుండుట సిద్ధించినయెడలనే అట్టి తోపికవల్ల 'ఉన్నదే తోచును' అను మాట సిద్ధించును. ఇటు లిది ఒకదానికొకటి లంకెయై నారాయణమే కగును. పోనీ, తలతలలాడు గుణములు కలదగుటవలన అలిచిప్పలో వెండి పోలిక తోచుటచే వెండిపా లందు కల దందురేని పోలిక గల వస్తువులందు పోలిన వస్తువుల అంశ లుండి తీరు నను నియమము లేదు. తన నలుపబోలిన పుల్లయ్య నలుపయుం డెల్లయ్యకు తన దను భ్రాంతి కొడముచున్నది. అచట ఎల్లయ్య నలుపయవయవములు పుల్లయ్యవలువలో చొరబారవుకదా. అట్టియెడ

'ఉన్నదే తోచును' అను మాట పాటి యెట్లు లగును? తనవలువలు కాలిపోయిన వని తెలియని ఎల్లయ్యకు తనవలువల బోలిన పుల్లయ్యవలువలు జూచినపుడు తన వని భ్రాంతి పుట్టును. ఈ రీతిగా తటస్థించు దోషము లనేకములు గావున నిది చింత్యము.

శంఖము - స్ఫటికము

'శంఖము పచ్చగా నున్న' దను ప్రతీతియందును, మంకెనపూదరి నున్న స్ఫటికమునందు 'స్ఫటికమెఱ్ఱగా నున్న' దను ప్రతీతియందును పచ్చదనము పిత్తద్రవ్యమునందును, ఎఱ్ఱదనము మంకెనపూవునందును గలవు గాన మాయిక మగు పచ్చదనమును, మాయికమగు నెఱ్ఱదనమును కల్పింపవలసిన పని లేదు. కాని యిచట ఆ పచ్చదనమునకు శంఖసమవాయమును, ఎఱ్ఱదనమునకు స్ఫటికసమవాయమును మాయికమే. మరియు పిత్తద్రవ్యమున పచ్చదన మియ్యకొనవలెనో ఆ పచ్చదనమును మాయికమే. అనగా గుణమునకును, గుణికిని సమవాయ సంబంధము ఉండును పచ్చదనమును, ఎఱ్ఱదనమును గుణములు. పిత్తద్రవ్యమును, మంకెనపూవును గుణులు. పచ్చదనమునకును పిత్తద్రవ్యమునకును, ఎఱ్ఱదనమునకును స్ఫటికమునకును సమవాయసంబంధ ముండును. ఇది పచ్చదనమునకును శంఖమునకును, ఎఱ్ఱదనమునకును స్ఫటికమునకును ఉండదు. కాన పచ్చదనము శంఖసమవేతముగను, ఎఱ్ఱదనము స్ఫటికసమవేతముగను ఉన్నటులు తోచుట మాయికము.

అద్దము - ప్రతిబింబము

అద్దములో కానిపించు ప్రతిబింబము నిక్కమయిన ముఖముకే. కాని అద్దమునం దంటని మోమంటినటులు కలుగు ప్రతీతి సిద్ధించుటకును, అభిముఖ్యాదులకును అనిర్వచనీయ మగు అంటు, అనగా సంబంధము ఉత్పన్న మగు నని యియ్యకొనవలెను.

కల

సమస్తమగు అర్థజాతమునకును అదృష్టము సాధారణకారణము. స్వసంబంధముచే సుఖముగాని, దుఃఖముగాని కలిగింపని పదార్థ మొకటియు నీ ప్రపంచమున లేదు. కలలలో అట్టి పదార్థములు కోకొల్లలు. వీనినిగూడ భగవంతుడే సృజించె నని పలుకుదమో ఎవని యదృష్టమునుబట్టి సృజించె నని యే మందుము? కలలో పదార్థములు జీవకల్పితములు. ఈ కల్పనయు స్మృతివిశేషరూపము. రజ్జుసర్పము, శుక్తిరజతము మొదలగున వన్నియు స్వప్నపదార్థములవలె ఆయా యీ వానిచేతనే అనుభవింపదగినవియు, ఆయాయా కాలములతో పాటే సమయునవియు గావున నివి యన్నియు మాయికములే. అచింత్య మగు భగవచ్ఛక్తి కలలో నిట్టి వింతలను సృజింపగలదని అనుకొని రజ్జుసర్పమును, శుక్తిరజతమును సృజింపజాల దనుట అరిది. ప్రపంచమునందున్న కార్యము లన్నియును పయి యుక్తులనుబట్టి అనిర్వచనీయములయినచో నీ ప్రపంచరూపమగు కార్యము మాయామయ మేల కాదు? కలలలో మన మెన్నియో విచిత్రవస్తువులను కనుచుందుము. అట నొక జగత్తే సృష్టమగును. అది నశించును. మనము పుట్టినటులును, చచ్చినటులును కలగందుము. రథ మెక్కుదుము. రాజ్య మేలుదుము. ఏ డూళ్లు బిచ్చమెత్తి తిన్నాళ్లు తిప్పలు బట్టుదుము. ఇట్టి కలలలో కనటయే సత్యముకాని కనిన వస్తువు లన్నియు కల్ల. దర్శనమే నిక్కము. కల గనునంతసేపే అచటి వస్తువుల బ్రతుకు. మేలుకొనుట తోపాటే వస్తువు లెక్కడి వక్కడ అస్తమించును. సమవాయికారణ మనుము, అసమవాయికారణ మనుము, ఉపాదానకారణ మనుము, నిమిత్తకారణ మనుము, వీనిలో నేకారణముచే నీ కార్యములు కలిగె నందువు? ఏయే పరమాణువులవల్ల ఈ సృష్టి యాయె నందువు? మరి యే యే పరమాణువు లెందెందు లయమై స్వప్నవిలయ మాయె నందువు? ఇచట నే కారణమును లేదు. ఏ కారణము లేకున్నను జీవుడు తలవెంట్రుకలన్ని కార్యములతో వ్యవహరించుచున్నాడు. ఈ వ్యవహారములో విషయము లన్నియు అలీకములు. విషయము లలీకములయినను వ్యవహారము సత్యము. ఇది ఎంత విచిత్రము! చాల కాలమువరకును వ్యాపించియుండు జాగ్రదవస్థ కలుగగనే క్షణికమగు కల విలయమై తోడుతోడ కలలో గనిన దెల్లయు కల్ల యయినటులు మన యీ జాగ్రదవస్థారూప

నుగు కలయు భగ్నమై పోయినపిదప నీ జాగ్రదవస్థ కంటె మరియొక గొప్ప జాగ్రదవస్థ కలుగదా? మరియు ఆ జాగ్రదవస్థలో ఇప్పటి జాగరణరూప మగు నీ పెద్ద కలయు అలీకమై తోచదా?

అలీకము

మునుపు లేనిది, ముందు ఉండబోనిది, ఈ రెంటినడుమ కొంతకాలముపాటు వ్యవహారగోచర మయినది అలీకము. ఈ యలీకవస్తువు స్వభావ మేమి? ఎప్పుడు నొక మాదిరిగా నుండక మారుచుండుట దీని స్వభావము. ఈ ప్రపంచ మలీకము. ఇది ఎప్పటి కప్పుడు మారుపు చెందుచుండును. దీని రూప మేదియు నిత్యము కాదు. మరియు నిది వినాశి. దీని స్వరూప మెవరును నిర్వచింపజాలరు. ఇది సత్తు కాదు, అసత్తును గాదు. ఇది సత్తగు నేని దీనికి వినాశ ముండదు. మరియు నిది ఏకవిధముగ నే యుండవల యును. ప్రపంచ మటు లుండదు. దీని నసత్తనియు చెప్ప వలను కాదు. ఏలనిన అసత్తు ప్రత్యక్షగోచరము కాదు. ఏది సత్తు కాదో, అసత్తునుగాదో అది మాయ. కావున నీ ప్రపంచము మాయ.

'తాటిపాము నంతకు ముందు లేదు, ఇక ముం దుండబోదు; ఈ నడిమి కాలమున మాత్రము తోచును. ప్రపంచమునందలి వస్తువు లన్నియు నంతే. తెలిసిన పిదప తాటిపామునకు 'ఇది పాము కాదు' అని బాధ కలుగును. నశించుపిదప కుండ మొదలగుదానికిని పెంకు లుగా విరిసిన అవస్థలో 'ఇది కుండ కాదు' అని యీ మొదలుగా బాధ కలుగును' అని కదా పైఘట్టమంతయు ప్రతిపాదించునది. ఇచట 'పిదప తెలివికిచే ప్రతీతి కాలమునందలి పామునకుగూడ బాధ కలుగును; కుండ కటులు కాదే?' అని యనినచో ప్రతీతికాలమున దోచు నాకుండయునికి క్షణికతుల్యము కావున దాన కుండ మొదలగున వన్నియు పారమార్థికములని నిర్ణయింప వలను కాదు. తత్త్వజ్ఞానదృష్టిలో ప్రాతీతికాలిక మగు కుండ మొదలగువానికిని బాధ ఉండనేయున్నది. 'బద్ధజీవుని దృష్టిలో లేదే?' యని యనుచో నదియొక లెక్కలోనిది కాదు. భ్రాంతుని దృష్టిలోగూడ తాటి పాము నెడల బాధ లేదు. మరియు నొక ఎల్లయ్య తాటిని జూచి పామని భ్రమసి పారిపోయె ననుకొందము. వాని కది తాడని తెలియదు. కాన బాధ లేదే అని అనినంత మాత్రమున అది పామైపోదు. అచట బాధకు యోగ్యత యున్నచో జాలును. ఎల్లయ్య అటనుండి పారిపోవుటచే తాడను యథార్థ జ్ఞానము వానికి కలుగమి బాధలే దను నెడల, బద్ధునకును ఆత్మయాథార్థ్యజ్ఞానము లేనందు వలన బాధ లేకపోవుట తుల్యమే కదా!

కావున నీ ప్రపంచము మాయ. ఇటు లగుచో ప్రపంచమునందలి యీ వస్తువులన్నియు మాయా మయములేనా? కాగా ప్రపంచ మంతయును మాయ యేనా? కాదు. ఏది మారుపు చెందునో, ఏది ఎల్లప్పుడును ఉండదో, ఏది నశించునో అదియే మాయామయము. ఒక్క వస్తువు తక్క ఈ ప్రపంచమునం దన్ని వస్తువు లును మారుపు చెందును. నశించును. కావున ఆయొక్క వస్తువే మాయామయము కాదు.

ఆ వస్తు వేది?

ఆత్మ.

[పరిశిష్టము]



[కథానిక]

గుడ్డిదైవం

'అమరేంద్ర'

"బాగా ఆలోచించావా, కరుణా? ఇది ఒక నాటితో తీరిపోయేది కాదు. ఇది ఒక నిమిషంలో తేల్చి చెప్పే విషయం కాదు"

"బాగా ఆలోచించే చెబుతున్నాను. ఈ విషయంలో మీరు అనవసరంగా దిగులుపడకండి. నామాట నమ్మండి."

"నమ్మకేం? నీ మాటమీద నాకేం అపనమ్మకం? కాని బాగా ఆలోచించే ఈ మాట అన్నావా అని మళ్లీ అడుగుతున్నాను."

"నాకు మీలాగా అయినదానికీ కానిదానికీ ఆలోచనల్తో తల బద్దలుకొట్టుకోటం చేతకాదు. అయినా ఇందులో అంత ఆలోచించవలసిన విషయం నాకేమీ కనబడటంలేదు" అని కరుణ బదులుచెప్పేసరికి భర్త శాస్త్రి అంతటితో తృప్తిపడి ఊరుకున్నాడు. ఆ విషయాన్ని ఇంకా పట్టి పల్లార్చటం అనవసరమనిపించింది.

కళ్ళు మూసినా తెరిచినా కరుణకి మరిది ముఖమే కనిపిస్తుంది. జాలిగొలిపే ఆ దీనమైన ముఖాన్ని చూసి ఆమె గుండె జలదరించిపోతుంది. నిజానికి ఆలోచించవలసిందేమీ లేదనిపిస్తుంది. ఎంత తరిచిచూసినా అది తనకర్తవ్యమేమో ననిపిస్తుంది. ఆ భారం దైవమే తనమీద పడేసినట్లూ, అది తను ఎల్లాగైనా సరే నెరవేర్చితీరాల్సినట్లూ కరుణకి తోచింది.

కాని శాస్త్రికిమాత్రం లోపల ఎందుకో బెదురుగా వుంది. ఈ భారాన్ని తమరిద్దరూ మొయ్యగలుగుతారో లేదో? కరుణ చెప్పినమాటలు ముఖప్రీతికి అన్నవి కావని శాస్త్రికి బాగా తెలుసు. కాని కరుణ ఈ మాటమీదనే నిలబడగలుగుతుందా అని భయం.

మర్నాడు తెలతెలవారుతుండగా వాళ్లిద్దరూ బయలుదేరారు. బండీవచ్చి వాకిట్లో నిలబడింది. కదలబోయే బండీదగ్గిరికి మామగారు వచ్చి కళ్లొత్తుకుంటూ నిలబడ్డారు. ఎంతకీ మాట పెగిలిరావటంలేదు. చివరికి ప్రయత్నంమీద "మీరే వాడికి తల్లీ తండ్రీ—" అని ఇక మాట్లాడలేక ఆగిపోయారు. "వెళ్లొస్తాం, నాన్నా. నువ్వేమీ దిగులుపెట్టుకోకు" అని శాస్త్రి బండీ ఎక్కాడు. ఇంతసేపూ మెదలకుండా వున్న కరుణ ధైర్యంచేసి "మీరేమీ దిగులుపెట్టుకోవద్దు; వెళ్లొస్తాం." అంది. కరుణమాటల్లో అభయమిస్తున్న ధ్వని స్ఫుటంగా వినిపించింది. కోడలిమాటలువింటుంటే మామగారి దుఃఖమంతా గాలికి తేలిపోయే వానమబ్బులాగా చెదిరిపోయింది. విషాదచ్ఛాయలతో అలుముకున్న ఆయనముఖంలో సంతృప్తి ఒక్కక్షణంసేపు మెరిసిపోయింది.

చూస్తుండగానే బండీ కనుచూపుమేర దాటి దూరపు మామిడితోపుల్లో కలిసిపోయింది. శాస్త్రి తండ్రిశరీరం అక్కడ నిలబడిందన్నమాటే కాని హృదయంమాత్రం ఆ బండీతోనే సాగిపోతోంది. మళ్లీ ఎన్నాళ్లకి చూస్తానో అన్న ఆరాటం. ఇక ముందురోజులు ఏవిధంగా గడుస్తాయో అన్న భయం. గుండెల్లో పొంగిపొర్లే దుఃఖం. దూరాన కొండలచాటునించి పరువిడివస్తున్న ఉషస్సు. ఆ అరుణకాంతులలో ఆర్తినంతటినీ మరిపించగల శాంతి. "అవును. నా చేతుల్లో ఏముంది? నేను ఊరికే చూస్తూ నిలబడవలసినవాడినే. నిజం. ఇదంతా నాటకంలాగా నడిచిపోవలసిందే. నేనుమాత్రం చూస్తూ నిలబడటం తప్ప చెయ్యగలిగిందేమీ లేదు" అనుకున్నాడు. ఈ అసహాయతలోనే

ఏదో ఓదార్పు కనిపించింది. ఈ చేతకానితనంలోనే ఆయన కేదో మనశ్శాంతి కనిపించింది.

"బాబుగారూ! ఒక్కరూ అరుగుమీద కూచున్నారేం?" అని తంబూరా మీటుతూ ముష్టికి వచ్చిన ముసలిబైరాగి పలకరించాడు.

"అంతా వెళ్లిపోయారు నాయనా." అని బదులుచెప్పి కళ్లు తుడుచుకుంటూ అరుగుమీదే చతికిల బడిపోయాడు.

౨

"చూశారా, మన మధువి పాముచెవులండోయ్! చీమ చిటుక్కుమంటే చాలు గిర్రున ఆవేపుకి తిరిగేస్తాడు."

"అవునవును. వాడి నాలుకకూడా బలే పలచన. మనం ఏ ధ్వనిచేస్తే తనూ ఆ ధ్వని చేస్తాడు."

"నిజమే. పిల్లడికి మంచిసత్తుకూడా వుంది. చెప్పులచప్పుడు అవగానే 'అన్న'అంటూ కాళ్లూ చేతులూ ఎగరేస్తాడు. నేను ఇంట్లో ఏమూలవున్నా సరే గాజుల చప్పుడు విని "ఒదిన...ఒదిన" అంటాడు."

"అదుగో మన మాటల సందడికి అప్పుడే నిద్ర లేచాడు"అని శాస్త్రి ఉయ్యాలలోంచి మధుసూదనుని ఎత్తుకునివచ్చాడు. మధు తన చిన్నిచేతుల్తో అన్నగారి ముఖాన్నీ,ముక్కునీ తడుముతున్నాడు. జాలివేసి ముద్దు పెట్టుకుని "మధూ! ఇది ఎవర్రా?"అని అడిగాడు. కిలకిల నవ్వుతూ సొట్టలుపడ్డ బుగ్గలతో ముద్దుగా "వొదిన" అనేసరికి కరుణ మరిదిని తన చేతుల్లోకి తీసుకుంది. ఉంగరాలు తిరిగిన జుట్టుని చేత్తో సవరించి ధగధగమెరిసే మధుముఖంకేసి చూడగానే కరుణ కళ్లలో నీళ్లు గిర్రున తిరిగినయ్. ఇది చూసి "దేనికి కరుణా" అన్నాడు శాస్త్రి. "ఏమీలేదు. దేవుడు ఇంత చిన్నచూపు ఎందుకు చూశాడా అని నా విచారం"అని కరుణ కళ్లు తుడుచుకుంది. "అదే నాకూ బాధగా వుంటుంది. ఇంత అందమైన ముఖాన్ని చేసిన వాడు ఆ కళ్లు రెండూ ఎందుకు దయచేయలేదూ? ఎందుకింత కనికరం లేకపోవాలి?" అన్నాడు శాస్త్రి.

కరుణచేతుల్లో కేరింతలు కొడుతున్న మధుకి అన్నకీ వొదినకీ మధ్య నడుస్తున్న మాటలు అర్థం కాలేదు. అందుకే తన చేతుల్తో తాళంగాలు వాయిస్తూ "లాంలాం"అని దీర్ఘాలు సాగించాడు. తను ఏదో పెద్ద పాటకచేరీ చేస్తున్నంత తన్మయం కలుగుతుంది మధుకి. ఇది విని పట్టలేని సంబరంతో కరుణ "చూడండీ! మన మధుకంఠం గంధర్వులకైనా వుంటుందా? మా బాబునికదూ, పాడు, మీ అన్నయ్యకి వినిపించు" అనగానే మధు మరీ పారవశ్యంతో "లాంలాం సీతాలాం" అన్నాడు. వినగానే శాస్త్రికి తన తమ్ముడొక గొప్ప సంగీతపాటకుడైపోతాడనే నమ్మకం కలిగింది. "దైవం చల్లటి చూపు చూస్తే మనవాడు మంచి గాయకుడవుతాడు కరుణా" అన్నాడు శాస్త్రి.

"తప్పకుండాను. మధుకి ఇంత అన్యాయంచేసిన దేవుడు ఆపాటి మేలు చేయకపోతాడా?"అంది కరుణ.

మధుదురదృష్టం కళ్లు లేకపోవటమేకాదు. పుట్టగానే తల్లి చనిపోయింది. శాస్త్రిని కన్నతరవాత ఇరవైరెండేళ్లకి ఆమెకి మళ్లీ కానుపు వచ్చింది. కళ్లులేని మధుని భూమిమీద పడేసి ఆవిడ కళ్లుమూసుకుంది. అప్పటినించీ మధుని సాకే భారమంతా కరుణమీదనే పడింది. కాపురానికి వచ్చి సరదాగా ఏడాది అయినా గడవకుండానే సుడిమరిది భారం అంతా కరుణమీదనే పడింది.

౩

పడుకోబోయేముందు మధు పక్కమీద కూచుని "రఘుపతిరాఘవ రాజారాం" అని కంఠం ఎత్తాడు. ఏదో చదువుకుంటున్న శాస్త్రి పుస్తకం మూసేసివచ్చి తమ్ముడి పక్కమీద కూచున్నాడు. అన్నగారి అలికిడి విని మధు పాట ఆపేశాడు. "తప్పు మధూ! నన్ను చూసి బెదురుతా వెందుకూ? పాడు. భయందేనికి? నేనూ వింటాను" అని గడ్డం పుచ్చుకుని బతిమాలాడు. కాని మధు సిగ్గుతో వంచిన తలఎత్తలేదు, పెదవి కదపలేదు. ఇంతలో వంటింట్లోంచి కరుణవచ్చి "మా బంగారు తండ్రివికదూ, పాడవూ?" అంది మధుతల నిమురుతూ,

వదినగారి ఆభరా చూసుకుని "పతితపావన సీతారాం" అని చరణం అందుకున్నాడు.

వింటుంటే శాస్త్రికళ్లు తడిసిపోయినయ్. తమ్ముడికంఠంలో ఏదో తెలియని జాలివుంది. వినేవాళ్ల గుండెల్ని బద్దలుకొట్టే వింత శక్తి వుంది. ఒక్క చరణం విన్నా! బాధతో కళ్లు తడిసిపోయినయ్. కాని ఈ బాధని మరిపించే మాధుర్యంకూడా అతనికంఠంలో వుంది.

మధు పాట ఆపివేశాక కళ్ళు తుడుచుకుంటూ కరుణ అక్కడినుంచి వెళ్లిపోయింది. శాస్త్రి అక్కడే కూచుండిపోయాడు. తనుకూడా దుఃఖపడి ఏం లాభం? దుఃఖంతో చేజారత్తికూచుంటే తనకి కలిసివచ్చే దేముంది? కాని ఏమిటి చెయ్యటం? తన బాధ్యత ఎల్లా నెరవేర్చటం? తన గుడ్డితమ్ముడి జీవితాన్ని ఎల్లా తీర్చి దిద్దటం? ఏమీ పాలుపోవటంలేదు. ఏమైనప్పటికీ తమ్ముడిభారమంతా తనే వహించాలి. తమ్ముణ్ణి గురించి ముసలివయస్సులోవున్న తండ్రిమనస్సుని కష్ట పెటనీయకూడదు. మధునిగురించి విచారం వదలివెయ్య మని తండ్రికి మాట ఇచ్చాడు. ఆ మాట నిలుపుకోవల సిందే. కళ్లులేని కొరతలేకుండా తమ్ముడికికూడా ఏదో ఒక బతుకు తెరువు కల్పించాలి. కాని అది తనబోటి వాడికి ఎల్లా వీలవుతుంది? తనకి వచ్చే కొ స్తతంతో కుటుంబం వెళ్ళదీయటమే కష్టంగా వుంది. అటువంటి తను తమ్ముడికి ఏం సదుపాయాలు కల్పించగలడు? ఆలోచిస్తే అంతా అగాధంగా కనిపిస్తున్నది.

మధు నిద్రపోయాడు. మీద పంచ కప్పి శాస్త్రి లేచివెళ్లాడు.

"కరుణా, మధుని బళ్లో వేద్దామా?" అన్నాడు.

"తప్పకుండానూ"

"కాని అది మన తాహతుకి మించిన బరువవు తుందేమోనని సంకోచిస్తున్నాను"

"అయినాసరే. తప్పదు. దేవుడు ఎల్లాగో అన్యాయంచేశాడు. మనం కూడా ఏమీ చెయ్యకుండా వూరుకుంటే ఎల్లాగు చెప్పండీ?"

"అయితే ఏం చెయ్యమంటావ్ కరుణా?"

"మనం ఒకపూట పస్తుపడుకునిఅయినాసరే మధుని బళ్లో చేర్పించవలిసిందే. చదువుతోపాటు సంగీతంకూడా నేర్పించాలిసిందే."

"అయితే రేపు చేర్పించమంటావా?"

"ఇంకా ఆలస్యం దేనికి? సంగీతమే వస్తే మధుకి చాలిన' గాయకుడే వుండ దనిపిస్తుంది. మధు కంఠం ఎత్తితే చాలు ఎందుకో వొళ్లు జలదరిస్తుంది."

"అవును కరుణా, మధు ఏది పాడినా ఎంతో దీనంగా గుండె కరిగేట్లుగా వుంటుంది. తన కింత అన్యాయంచేసిన దేవుడికి ఏదో దీనంగా విన్నవించు కుంటున్నట్లుంటుంది. అయితే రేపే చేర్పిస్తాను."

౪

అది గుడ్డివాళ్లకీ, మూగవాళ్లకీ, చెవిటివాళ్లకీ చదువుచెప్పేబడి. మధు ఒక పెద్దపుస్తకం ముందు వేసు కుని చూపుడువేలుతో తడుముకుంటూ కళ్లున్న పిల్లడి లాగా అక్షరాలూ, వేళ్లూ చదువుకున్నాడు. తడువు కుంటూ అక్కడికివచ్చిన ఇంకోపిల్ల కాస్సేపు నిల బడి, ఆ కంఠం విని చిరునవ్వుతో "ఏయ్, నీ పే రేమిటీ?" అని పలకరించింది.

"నా పేరా? మధుసూదన్."

"అంతపెద్ద పేరా? మధూ అంటే బాగుం డదూ? ఏం? ఒప్పుకుంటావా? కోపం వస్తుందా?"

"కోపం దేనికి? అంతా నన్ను మధూ అనే పిలుస్తారు."

"అయితే నేనూ అల్లాగే పిలుస్తానేం, మధూ."

"సరే. అయితే, నీ పే రేమిటో చెప్పవా?"

"నువ్వు అడగకుండా ఎందుకు చెబుతా నేమిటీ?"

"అడుగుతున్నానుగా. ఇక చెప్పు మరి."

"చెప్తాను. సుధ."

"మీ దేవూరు సుధా?"

"నాకు తెలియదు."

"మీ అమ్మా, నాన్నా ఎక్కడున్నారు?"

"నాకు తెలియదు."

"అయితే నువ్వెప్పుడూ ఇక్కడే వుంటావా?"

"అవును."

ఇంతలో "ఒరేయ్, ఏంచేస్తున్నావురా? దొంగ గాగా ఈ మూలనక్కి ఎక్కడ కన్నంవేద్దామని కుట్ర చేస్తున్నారా?" అని బిగ్గరగా అరుస్తూ గోపాలం వచ్చాడు. "ఎక్కడా? నీ చెవులో" అని సుధ ఫక్కున నవ్వింది. "ఎందుకమ్మా అల్లా ఇకిలిస్తావ్? నీ పళ్లు రాగానే వున్నయ్‌లే, బిక్కుఫుగింజల్లాగా" అని గోపాలం అరిచాడు. మధు నవ్వుతూ గోపాలం దెయ్యపుచ్చుకునిలాగి కూచోబెట్టాడు. "చెవిటిగోపాలం చెవులో కన్నంవేస్తాం" అని సుధ తన చేతులో వున్న పలకమీద పెద్దఅక్షరాలతో రాసి ఎత్తిచూపించింది. గోపాలం మండిపడిపోయి "నేను చెవిటివాణ్ణయితే నువ్వు నుడ్డిగొక్కిరాయివి కావా? మహాలావు నీకే వొచ్చిందిలే రాయటం?" అని సుధచేతులోంచి పలక నుంజుకోబోయాడు. మధు అడ్డంవచ్చి "ఎందుకురా అంతకోపం? నిన్నేం తప్పుమాట అనలేదుగా" అని బిగ్గరగా అన్నాడు. గోపాలం మరింత ఉగ్రుడైపోయి "ఏకిపినట్లే వుంది నువ్వు చెప్పేది. నాకు చెవుడని ఎవరు చెప్పారూ? ఇందాకటినించీ మీరు ఆడుకున్న కబుర్లన్నీ వినటం లేదనుకున్నారా?" అని గట్టిగా అన్నాడు. గట్టిగా మాట్లాడితేకాని ఇతరులకూడా వినపడదేమోనని గోపాలం ఎప్పుడూ అరిచినట్లే మాట్లాడుతాడు. వాడి మాటలకి సుధా, మధూ పగలబడి నవ్వేసరికి వాడి కోపం శృతిమించిపోయి "మాడండి, మేష్టారుతో చెప్పి మీ పని పట్టిస్తాను కాసుకోండి" అని బెదిరిస్తూ పెద్దపెద్ద అంగలేసుకుంటూ వెళ్లిపోయాడు.

"మధూ, నిన్నటికృతి వచ్చిందా" అంటూ సంగీతంమేష్టారు వచ్చాడు. ఆయనా గుడ్డివాడే. ఆరోయేట మశూచికంవచ్చి కళ్లు పోయినయ్. అప్పట్నుంచీ ఈ బళ్లోనే చదివి ఇప్పుడిక్కడే వుద్యోగం చేస్తున్నాడు. ఆయన ఫిడేలు వాయిస్తాడు. వీణ వాయిస్తాడు. టైపు కొట్టగలడు. సైకిలుకూడా బడి ఆవరణలో తొక్కగలడు. బళ్లో మధు చేరినదగ్గరనించీ అతనిమీద ఆయనకి ప్రత్యేకమైన శ్రద్ధా, అభిమానమూ.

ఆయన పిలవగానే మధువచ్చి పాట మొదలుపెట్టాడు. తన ఫిడేలు తెచ్చుకుని సుధ ఆ కృతిని వాయిస్తూవుంది. పాట అయిపోగానే మాష్టారు మధుతలని చేత్తో నిమిరి "మధూ! ఇంత మంచికంఠం వుండటం ఎంత అదృష్టం!" అని వెళ్లిపోయాడు.

ఈ మాటలు వినేసరికి సుధ మనస్సు ఒక్క గంతేసింది. మాష్టారు తనని పొగడినా తనకి అంత సంతోషం కలిగేదికాదు. కాని చిలిపిగా పైకిమాత్రం "అబ్బాయి ఉబ్బిపోతున్నాడు-నన్నేకదా మాష్టారు పొగడారని". అంటూ ఎత్తిపొడిచింది. "పోనీలే, పాపం విచారపడకు. నీ వాయిద్యాన్ని నేను పొగడతానులే" అని నవ్వుతూ అన్నాడు మధు.

గోపాలం గర్వంగా పరిగెత్తుకుంటూ వొచ్చి "రండి. పందెం. మీ ఇద్దర్లో ఎవరైనాసరే. ఇల్లాంటి బొమ్మ వెయ్యండి, పస తెలుస్తుంది" అంటూ తనువేసిన బొమ్మని చూడలేకపోయినందుకు సుధనీ, మధునీ హేళనచేశాడు.

"అవును మహాలావు నీకొక్కడికే వొచ్చునులే కుక్కబొమ్మలూ కాకిబొమ్మలూ గీయటం" అంది సుధ.

"కాకపోతే. నీలాగా పొడుగాటి బెత్తంపెట్టి తీగలమీద బరకటం అనుకున్నావా? వీడిలాగా నోట్లో పళ్లన్నీ కనబడేట్లు గొంతు చించుకోటం అనుకున్నావా? ఈసారి చెవిటి గోపాలం అనండి చెబుతాను మీ పని" అంటూ గోపాలం వెళ్లిపోయాడు.

౨

"ఊరుకో తండ్రీ. మా బాబువిగా. ఇదుగో మీనాన్న వొచ్చేవేళయింది. ఏడవకు తండ్రీ, పాల డబ్బా తెస్తారు" అంటూ కరుణ కొడుకుని ఎత్తుకు తిప్పుతూ సముదాయించింది. ఈ సంజాయిషీతో తృప్తిపడక పూచికపుల్లలాటి కాళ్లూ చేతులూ ఆడిస్తూ గుక్కపట్టి ఏడవటం మొదలుపెట్టాడు. పగిలిపోవటానికి సిద్ధంగావున్న బెలూన్‌లాగా వుంది కుర్రాడి లివర్‌జబ్బుపొట్ట. కాళ్లూ చేతులూ నిలవకుండా ఏడుస్తున్నాడు. దూలానికి వేలాడుతున్న గుడ్డవుయ్యాలలో పడుకోబెట్టి ఎంతోసేపు వూపింది. సొమ్మసిల్లి కుర్రాడు నిద్రపోయాడు.

తరవాత ఎంతోసేపటికి శాస్త్రి ఇంటికివచ్చాడు. కరుణకి ముఖంమాపించలేకపోయాడు. ఉత్తచేతుల్తో నే

ఇంటికి తిరిగివచ్చాడు. గూట్లో గుడ్డిదీపం గుప్పు గుప్పుమంటోంది అవసాన దశలోని ప్రాణంలాగా. ఉయ్యాల వూపుతున్న కరుణ భర్తముఖంకేసి చూసింది. సంగతులన్నీ చెప్పకుండానే తెలిసినయ్. సహించలేని ఆవేదనతో ఆమెగుండె మండిపోతోంది. ఎంత ఆపుకున్నా ఆగకుండా ఉప్పెనలాగా ఆక్రోశం వస్తోంది. ఈ బాధలవల్ల కరుణకి భర్త మీద ఎందుకో తెలియనికోపం. అతను తనకీ, తన బిడ్డకీ ఏదో ఘోరమైన అన్యాయం చేస్తున్నట్లు అనిపిస్తుంది. తమ కేదో అపచారం చేసినట్లు అతనిమీద అక్కసు పట్టలేక విసురుగా అంది కరుణ "ఇప్పుడేం చెయ్యమంటారు ?"అని.

శాస్త్రి తడబడుతూ "ఏంచెయ్యను? నెలాఖరు. ఎక్కడా అప్పుకొరకలేదు. అందరినీ అడిగి లేదనిపించుకున్నాను."అని దీనంగా అన్నాడు.

కరుణ "పిల్లాడు గాలిఆకలితో మెలికెలు తిరిగిపోయి ఏడ్చిఏడ్చి సొమ్మసిల్లి పడుకున్నాడు. వాడు నా ప్రాణానికి వుసూరుమంటున్నాడు. ఎందుకొచ్చిన సంతానం ? పుట్టగానే పోయినా పీడ విరగడైపోయేది" అని పరుషంగా అంది.

"అదేమిటి కరుణా ? అల్లా మాట్లాడతావేం!" అన్నాడు శాస్త్రి భార్యధోరణికి ఆశ్చర్యపడుతూ.

"ఏం తప్పు మాట్లాడాను? పిల్లడికి పాలుపొయ్యటానిక్కూడా మనకి కష్టంగా వుంది. నేను అన్న మాటలో తప్పేముంది? నిజంగా వీడు బతకటం ఎవరికి ఉద్ధరింపు ?"

"కన్న కొడుకుని చేతులారా చంపుకునే కసాయివాడి ననుకున్నావా? నాకుమాత్రం వాడిమీద ప్రేమ లేదా ?"

"ఏంలాభం? వాడి ప్రాణం నిలపటానికి చేతులు రాకపోయాక ఆపేక్ష వుంటే ఏంలాభం ?"

"ఇప్పుడేం చెయ్యమంటావు చెప్పు? నావల్ల తప్పేముంది?"

"మీకు తోచినట్లు చెయ్యండి. కడుపులో ఆపేక్షవుంటే వుపాయాలు వాటంతటఅవే తోస్తయ్" అంటూ చరాలున లోపలికి వెళ్లిపోయింది కరుణ సంభాషణ తుంచివేసి.

ఎవరినడిగినా బదులుదొరకలేదు. నెలాఖరుగనక అందరికీ డబ్బు కటకటగా వుంది. కొడుక్కి పాల డబ్బా తేటానికి చేతులో కానీకూడా లేదు. పోనీ తండ్రికిరాస్తే? ఆయన పల్లెటూర్లో దస్తావేజులు అమ్ముకుంటూ అతికష్టం మీద కాలక్షేపం చేస్తున్నాడు. ఆయన తన కేం సాయం చేస్తాడు? ఏదైనా అడిగినా ఆయన కడుపుమాడ్చుకుని పంపవలసివస్తుంది. పైగా ఎంతో బాధపడతాడు. మరి ఈ చిక్కులోంచి బైట పడే దారి ఏముంది? ఆలోచనల్తో సుడితిరిగిపోతూ శాస్త్రి గుడ్డవుయ్యాలలో కళ్లు మూసుకుని సొమ్మసిల్లి పడివున్న కుర్రాణ్ని చూశాడు. గుడ్లని తొలుచుకుంటూ నీళ్లు చిందినయ్.

"బియ్యం తేవటం మరిచిపోయారా ?" అని లోపలినుంచి అడిగింది కరుణ.

"మరచిపోలేదు. కాని—" అని ఆగిపోయి శాస్త్రి తల వంచుకున్నాడు. "అయితే జీతం వచ్చేదాకా పస్తులుపడుకోవలసిందేనా ?" అని వొణుకుతున్న కంఠంతో అడిగింది కరుణ. శాస్త్రి బదులు చెప్పకుండా తల వంచుకుని నిలబడ్డాడు.

కరుణ లోపల సలసల కాగిపోతోంది. ఇన్నాళ్లనుంచీ ఎన్నో బాధలు నిబ్బరంగా సహించింది. ఒక్కనాడైనా నోరెత్తి భర్తని పల్లెత్తుమాటయినా అనలేదు. కాని ఇవాళ తనకళ్లముందే కన్నకొడుకు నకనకలాడిపోతుంటే కరుణ చూస్తూ వూరుకోలేకపోయింది. లోపలినుంచి ఆవేశం, శోకం పొంగి వస్తున్నయ్. "ఇక నే నీ బాధలు పడలేను స్వామీ !" అని కంపిస్తున్న కంఠంతో, రగులుతున్న కడుపుమంటతో అరిచింది. ఈ మాటలు శాస్త్రికి చురుక్కున తాకినై. "కరుణా ! నాలాటి దురదృష్టవంతుడి భార్యవైనందుకు నీ కీ బాధలు తప్పవు"అన్నాడు. విని కరుణ త్రుళ్లిపడింది. కరుకుగా "తప్పని బాధలకి నేను వెరిచేదాన్ని కాను. చేతులారా తెచ్చుకున్న వాటి నే నేనింక సహించలేనని చెబుతున్నాను" అని శాస్త్రి ముఖంకేసి చూసింది. అతని ముఖాన కత్తి వేసినా

త్తురుచుక్క లేదు. "అయితే కరుణా! ఈబాధ
లన్నీ నేను చేతులారా కొని తెచ్చుకున్నవేనా?
కన్నకొడుకుని ఎవరైనా చేతులారా చంపుకుం
టారా? కట్టుకున్న భార్యని ఎవరైనా కావాలని ఉప
వాసాలు పడుకోబెడతారా? నిజంగా దీనికంతకీ
నేనే కారకుడినని నీవుద్దేశమా?" అని ఆవేశంతో అడి
గాడు. ఇన్ని ప్రశ్నలకీ టూకీగా కరుణ ఒక్కటే
జవాబు చెప్పాలని "ముందూ వెనకా చూసుకోవద్దా?"
అంది. "అంటే నీ వుద్దేశం?" అని శాస్త్రి కోపంగా
అన్నాడు. "ఏమీ లేదు. మమ్మల్నిద్దరినీకూడా
పోషించవలసిన భారం మీమీద వుందని గుర్తుచేస్తు
న్నాను. అంతే" అంది కరుణ.

ఈదెబ్బ శాస్త్రికి సూటిగా ఘాటుగా తాకింది.
నికి తట్టుకోటానికి ఎంతోసేపు పట్టింది. ఇప్పుడు
రుణవుద్దేశం కొంత తెలిసింది. ఇప్పటికి ఆమె తనను
దోషిగా ఎందుకు పరిగణిస్తున్నదో అర్థమయింది. కాని
ఈ కరుణేకదా ఆనాడు తనకి అంత చేయూత
చ్చింది? ఈమేకదా తన సుడ్డికమ్మణ్ణి బళ్లోచేర్పిం
మని అంత పట్టు పట్టింది. తలుచుకోగానే కళ్లు తిరిగి
య్.

"కరుణా! గుర్తు లేదా నీకు?" అని అడుగు
తుంటే కరుణ మధ్యలోనే అడ్డంవచ్చి "మీరడగబోయే
ప్రశ్న నాకు తెలుసు. నేను మరిదిభారమంతా
వహిస్తానన్నాను. చదువూ,సంగీతం చెప్పించమన్నాను.
నిజమే. కాని కన్నకొడుకుని మలమల మాడ్చి చంపు
కోనా? నాచేత్తో నాకడుపుకే చిచ్చుపెట్టుకుంటానా?
నేనేం దేవతనికాను. నేను మామూలుమనిషిని" అని
తీవ్రంగా అంది.

శాస్త్రి నిర్ఘాంతపోయి మౌనంగా నిలబడి
పోయాడు. కరుణ మళ్లీ అందుకుని "మనకి వచ్చే
దాంట్లో సగం మరదికి పంపితే మనం ఏం తిని బదకాలి?
మీరున్న ఏంచేసినా సరేకాని ఈ నెలనించీ అల్లా పంపి
తే నే నూరుకోను" అంది.

"ఏం చేస్తావేం?"

"ఏం చేస్తానా? వాడూ నేనూ కలిసి ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటాం. అంతే. ఇంకేం, చేస్తాం" అని కరుణ కఠోరంగా బదులుచెప్పింది.

ఇంతలో తలుపుకొట్టిన చప్పుడయింది. "వొదినా, తలుపు తియ్యవూ?" అని మధు కంఠం వినిపించింది. కరుణ గబగబా వెళ్లి తలుపు తీసింది. వొదినగారి చెయ్యి పుచ్చుకుని కాళ్లతో తడుముకుంటూ మధు మెల్లిగా లోపలికి వచ్చాడు.

"ఎవరు తీసుకొచ్చార్రా మధూ? ఎంతసేపయిందీ?" అని శాస్త్రి ఆశ్చర్యంగా అడిగాడు.

"గోపాలం దింపి వెళ్లిపోయాడు. చాలాసేపయింది."

"అయితే తలుపు కొట్టలేదేం?" అంది కరుణ.

"చాలాసార్లు పిలిచాను. తలుపు కొట్టాను" అన్నాడు మధు. ఈ జవాబు విని కరుణ నిలువునా నీరయిపోయింది. ముఖం వివర్ణమైపోయింది. సిగ్గుతో ముగ్గిపోయి మధుకేసి చూడలేకపోయింది. ఇందాకటినించీ తనకీ, భర్తకీ మధ్య నడచిన మాటలన్నీ విన్నాడేమో! వింటే అతని మనస్సెంత నొచ్చుకుంటుందో? అసలే సుతిమెత్తని మనసు. ఎంత బాధపడతాడో? తను అన్నమాట్లలో తప్పేమీలేదు. కాని అవి విని మధు ఎంత తలకిందులైపోతున్నాడో! ఈ బాధే శాస్త్రినీ, కరుణనీ దహించివేస్తోంది.

మధు తడుముకుంటూ వుయ్యాలదగ్గరికి వెళ్లి నిద్రపోతున్న చంటివాడిని చేతుల్తో నిమిరాడు. వేళ్లకి చల్లగా తగిలి "వొదినా" అని కేకపెట్టాడు. కరుణ పరుగున వచ్చి ఉయ్యాల్లోంచి కుర్రాణ్ని తీసి "అయ్యో నా తండ్రీ!" అని ఒక్క శోకం పెట్టింది.

శాస్త్రి కాళ్లూ చేతులూ ఆడక శిలావిగ్రహం లాగా నిలుచున్న చోటే నిలబడిపోయాడు.

"బాబూ" అంటూ మధు కుప్పున కూలబడిపోయి ఏడవటం మొదలుపెట్టాడు.

కరుణ దీనంగా శోకాలుపెడుతుంటే పరిసరమంతా ప్రకంపించిపోయింది. కుర్రాడి వికృతమైన శవాన్ని ఒళ్లో పెట్టుకుని ఎంతోసేపు ఏడ్చింది. ఈ దారుణమైన శోకంతోపాటు మధుహృదయం

ఎంత గాయపడిందో అన్న బాధ కరుణని వేధిస్తూనే వుంది.

౬

"మధూ! ఒక్కడివీ ఇక్కడ కూచున్నావేం? మాట్లాడవేం" అంటూ సుధ దగ్గరికి వచ్చి కూచుని అతని చేతులని తన చేతుల్లోకి తీసుకుంది.

"ఏం లేదు, సుధా! నేను వెళ్ళిపోతున్నాను"

"ఎక్కడికి?" అని ఆదుర్దాగా అడిగింది సుధ.

"ఎక్కడికైనా సరే. నాలాటివాళ్ల బ్రతుకు అందరికీ బరువే"

"అందరికీనా? కాదు పొరపాటు"

"పొరబాటు కాదు. నిజం. నన్నుగురించి మా అన్నయ్యా, వొదినా ఎన్నో కష్టాలు పడుతున్నారు. వాళ్లకి కొంచెంకూడా సాయం చెయ్యలేను. ఎందుకు నేను బతికి? నన్ను పుట్టగానే మా అమ్మ చంపేస్తే ఎంతో బాగుండేది"

"ఛీ! అల్లాటి పాడుమాట లనబోకు"

"కాదు సుధా, నేను నిజం చెబుతున్నాను. ఇక రేపు నీకు కనిపించను"

"ఎక్కడికి వెళ్తావో చూస్తాను. అందరికీ చెప్తాను. వెళ్లకుండా కట్టిపారేయిస్తాను"

"నీకు పుణ్యముంటుంది సుధా. నన్ను వెళ్లిపోనీ. ఇది ఎవరికీ చెప్పబోకు. నేనింక మా అన్నయ్య ముఖమూ, వొదినముఖమూ చూడలేను. నన్ను వెళ్లిపోనీ. నేను వెళ్లిపోతే ఎవరికీ విచారంవుండదు"

"మధూ! పొరబడుతున్నావ్. ఎవరికీ విచారం వుండదనుకుంటున్నావా?" అంటుంటే సుధ గుడ్డి కళ్లలోంచి రాలిన నీటిబొట్లు మధుచేతులమీద చిందినయ్. సుధముఖాన్ని చేతుల్తో నిమిరాడు. ఆ మెజుట్టుని వేళ్లతో సవరించాడు. ఏదో తెలియని ఆనందంతో పొంగిపోయాడు.

"నేను కూడా వస్తా" అంది సుధ ఎంతో లాలనగా.

"ఎక్కడికి" అన్నాడు ఆశ్చర్యంతో మధు.

"నువ్వెక్కడికి వస్తే అక్కడికే"

"వొద్దు. నేను తిరిగిరానిచోటికి వెళ్లిపోతున్నాను."

"ఛీ! పాడుమాటలు అనద్దని చెప్పలా. పిరికిపంద లాగా మాట్లాడతావేం? మనిద్దరం కలిసి పారిపోదాం. నువ్వు పాడు. నేను ఫిడేలు వాయిస్తాను. దేశదేశాలూ పాటలు పాడుకుంటూ తిరుగుదాం. మనమీద లోకానికి దయకలగదా? మనపొట్టలు నిండకపోతయ్యా?" అంది సుధ. ఈ మాటలు వినేసరికి మధుప్రాణంలేచి వొచ్చింది. అతని గుడ్డిహృదయంలో ఎన్నెన్నో ఆశలు గంతులు వేసినయ్. పట్టలేని సంబరంతో సుధ చేతిని గట్టిగా నొక్కుతూ "అయితే రేపే" అన్నాడు. "ఓ అల్లాగే." అంది సుధ.

౭

"ఏమండీ, మధుజాడ ఏమయినా తెలిసిందా? పాపం ఏమైపోయాడో కదా" అంది కన్నీళ్లతో కరుణ. మరిది పారిపోయినదగ్గరనుంచీ కరుణకి అహర్నిశలూ అతనిస్మరణే. నెలలు నిండిన మనిషి. ఈబరువు కొంతా. మంచానికి అంటుకొనిపోయింది.

వెతికి వేసారిపోయి ఇంటికి తిరిగివచ్చిన శాస్త్రి "ఎక్కడా జాడ తెలియదు. ఎంత వెదికినా లాభం లేకపోయింది. మానాన్నముఖం ఎల్లా చూస్తానిక?" అన్నాడు.

"పాపం! భారమంతా మనమీద పెట్టారు. దిక్కుమాలినదాన్ని ఎన్నిమాటలన్నానో. ఎంత నొచ్చుకున్నాడో. నన్ను ఏం చేసినా పాపం లేదు, మీకు తోచిన శిక్ష వెయ్యండి. అప్పటికిగాని నాకు మనశ్శాంతి లేదు"

"నీ తప్పేముంది కరుణా? ఎందుకు నువ్వింత విచారపడతావు?"

"మరెవరిది తప్పు? పాపం! మధు ఎక్కడున్నాడో?"

"ఎక్కడున్నప్పటికీ వాడికేం ఫరవాలేదు. వాణ్ణి భగవంతుడే కాపాడతాడు కరుణా!"

"అంతకంటే కావాల్సిందేముంది? మధు ఎక్కడున్నా సుఖంగా వుండాలనే నా ఆరాటం" అంటూ కరుణ "అబ్బా!" అని మూల్గింది. శాస్త్రి పరుగున వెళ్లి మంత్రసానిని తీసుకొచ్చాడు.

చాలా కష్టపు కానుపు. రాత్రంతా కరుణ యమయాతనపడింది. తెల తెలవారుతుంటే పురుడు వచ్చింది. బొడ్డు కోసి పిల్లడికి స్నానం చేయిస్తూ మంత్రసాని "అబ్బాయికి గుడ్లు రెండూ లేవు తల్లీ!" అని ఒక్క కేక వేసింది. బాధతో సొమ్మసిల్లి వున్న కరుణ ఈమాట వినగానే మూర్ఛపోయింది. పురిటిగది బైటినుంచి శాస్త్రి "ఏమిటే? పిల్లడికి కళ్లు లేవా? తల్లి ప్రాణానికేం ఫరవాలేదుకదా?" అని కేక పెట్టాడు. లేదని మంత్రసాని హామీయిచ్చింది.

ఎంతో సేపటికి కరుణకి స్పృహ వచ్చింది. "భగవంతుడా! ఎటువంటి ప్రాయశ్చిత్తం చేశావు తండ్రీ" అని శోకాలు పెట్టింది. పురిటిగదిగడపలో నిలబడి శాస్త్రి కళ్లులేని పసిగుడ్డుకేసీ, తల్లడిల్లుతున్న తల్లికేసీ నిర్జీవప్రతిమలాగా చూస్తూ నిలబడిపోయాడు. ఎంతో సేపటికి తెప్పరిల్లుకుని "విచారపడకు కరుణా, ఇది ప్రాయశ్చిత్తం అనుకోటం దేనికి? ఇది భగవంతుడి ప్రసాదం అనుకుని స్వీకరిద్దాం. ఎందుకు చెప్పు, ఏడ్చి ఏం లాభం? మనచేతులలో ఏముంది?" అంటూ ఆపుకోలేక గుడ్డ నోటికి అడ్డం పెట్టుకున్నాడు.

"ఏడ్చి లాభంలేదు. కాని ఏడవకపోతే నాగుండె బద్దలైపోతుంది" అంటూ కరుణ వెక్కి వెక్కి ఏడ్చింది.

భార్యాభర్తలిద్దరూ అప్రయత్నంగా మధుని తలుచుకుని కుమిలిపోయారు. ఏదో అదృశ్యశక్తి చేతుల్లో చిక్కుకున్న కీలుబొమ్మల్లాగా ఇద్దరూ గిలగిల తన్నుకున్నారు.



రామదాసు బంధింపబడిన గోల్కొండకోట

శాలంకాయనులనాటి రెండుక్రొత్త తామ్రశాసనములు

శ్రీ భావరాజు వెంకటకృష్ణరావు

శాలంకాయన నృపతుల తామ్రశాసనముల, రెండుగుదులు కృష్ణాజిల్లా గుడివాడతాలూకా కౌనుకొల్లుగ్రామమున సుమారు పదిహేనుసంవత్సరముల క్రిందట పాటిమట్టికొఱకు కోటగోడలు మీఁద యినవి త్రవ్వుచుండగా దొరకెను. పాటిదిబ్బలు త్రవ్వించుకొనుచున్నవారికి ఆ రాగిరేకుల గుదులు బంగారమని తోచెను. అంతట తక్కువరేకులే యున్న గుదియొక్క కడియమును, రాజముద్రికతోసహా, కంసాలిచేత తెగగొట్టించి కరగించి ధ్వంసముజేసిరి. ఈ వార్త ఎట్టులో ఊరివారందరికిని మెల్లగా దెలిసెను. అంతట మిగిలిన రేకులను, గుదినికూడ చెడగొట్టకుండ యూరి కరణంగారైన శ్రీ చిన్నకోట దుర్గావరప్రసాదరావుగారు కాపాడగల్గిరి. రేకులమీద అక్షరము లుండుటవలన ఊరివారి కందరికిని ఆ తామ్రశాసనముల వివరములను తెలుసుకొను కుతూహలము కలిగెను. కరణముగారు, ఇతరులునుగూడ ప్రాచీన శాసనములను జదువగల్గినవారికి ఆ రాగిరేకులను జూపిరి గాని వారి కౌతుకము నెరవేరలేదు. ఆ రోజులలోనే ఎవ్వరో శాసనపరీక్షకై రెండవ గుదియొక్క కడియమును తెగగొట్టియుండురు. ఆ శాసనముల సంగతి నాకు కర్ణాకర్ణిగా తెలిసి కౌనుకొల్లుగ్రామమునకు పోయి, కరణంగారి స్నేహమువల్ల, వాటిని సంపాదించితిని. ఇపు డీశాసనములను రెండింటిని ప్రకటించుచున్నాను. ఈ రేకులు నావద్దకు ౧౯౩౮ వ సంవత్సరము లోనే వచ్చియున్నను కారణాంతరములవలన ఇంతవఱకు వీటిమీద గల శాసనములను ప్రకటింపజాలక పోయితిని. ఈ శాసనపు రేకులను నా కొసగిన శ్రీ చిన్నకోట దుర్గావరప్రసాదరావుగారికి నా కృతజ్ఞతాభివందనముల నర్పించుచున్నాను. వారు శ్రద్ధవహింపక పోయినచో, ఎన్నడో ఈ రేకులు నాశనమైయుండి యుండును. ఈ గుదులు రెండింటిమీద రెండుశాసనము లున్నవి. ఒకటి ప్రాకృతభాషలో నున్నది; రెండవది సంస్కృతములో నున్నది.

కౌనుకొల్లు చాల ప్రాచీనమైన మహాగ్రామముగా కన్పించును. కౌనుకొల్లు అటు వేంగీపురమునుండి సముద్రపుటొడ్డున నున్న ప్రసిద్ధరేవుపట్టణమునకును, ఇటు రాష్ట్రమునకో మండలమునకో ముఖ్యనగరమైన గుడివాడకు బోవు రాజమార్గమున, మహాపథమున, నుండియుండును. ఆనాటి రాచబాటలు, మహాపథములు ఏనాడో నశించిపోయెనుగనుక, వాటి నీ కాలమున గుర్తింపలేము. ఆనాటి దేశపరిపాలనవిధానమునుబట్టి పదేసిమైళ్ల కొక దుర్గ ముండెను. అట్టి మహాదుర్గ మొకటి కౌనుకొల్లుగ్రామమున నుండెను. అది స్థలదుర్గమై యుండెను. పాటిమట్టికొఱకు ఆ గ్రామమువారు ప్రాచీనమైన కోటనంతయు త్రవ్వి నామరూపములు లేకుండజేసిరి. మనవారికి ప్రాచీనచరిత్రయందు అభిమానము శూన్యము. ప్రాచీనవస్తుచయముకూడ మచ్చునకైన నుండనీయరు. అక్కడ పాటిమట్టిలో దొరకిన ప్రాచీననాణెములను—బంగారము, వెండిలో చేయబడిన ప్రాచీననాణెములను—ఎన్నింటినో, మరియొక వరుని కంట బడకుండ కరగించివేసిరి. అవిఘముగా ప్రాచీనాంధ్రదేశచరిత్రను

...న్నటికిని తెలియరాకుండ మంటగలిపిరి. ఇంకను ...న్ని నాణెములు అక్కడక్కడ నున్నవని వినికిడి. ...సాపత్యముగనైనను వాటిని తెలిసినవారికి చూపుట ...య్యకొనని మన ప్రజల మౌఢ్యమును ఎంతని ...ందింపను!

ఈ రెండు తామ్రశాసనములును, అతిప్రాచీన ...ాలమున, అనగా క్రీస్తుశకము మూడవ శతాబ్దాంత ...ాలమునుండి, ఐదవశతాబ్దప్రారంభమువఱకు, ఆంధ్ర ...శభాగమైన వేంగీదేశము నేలిన శాలంకాయన రాజ ...ంశమునకు జెందిన భూపాలురచే వ్రాయబడెను. ...క్క రాజవంశపు చరిత్రమునుమాత్రమేకాక, ఇతర ...షయముల నేకములను దెలుపుచుండుటచేత నీ శాసన ...ములు చాల ముఖ్యములైనవి. ఆంధ్రభాషకు, ఆంధ్ర ...కును సంబంధము కలిగిన వగుటచేత ఈ శాసనముల ...ాశస్త్యము మరింత ఎక్కువయగుచున్నది. ఈ శాస ...ములవలన క్రొత్తవిషయము లనేకములు తెలియవచ్చు ...న్నవి. నా శక్తికొలది వీటిని ప్రకటించుచున్నాను. ...డితులైనవారు నా దోషములను మన్నించి, తమకు ...చిన నూత్నవిషయములను దెలిపి పరిశీలింతురు ...క. ముందుగా, ఈ రెండింటిలో, ప్రాకృతభాషా ...సనమును, తరువాత సంస్కృతభాషాశాసనమును ...కటింతును. శాసనపరిశోధకుల యొక్కయు, ...స్కృత, ప్రాకృత భాషాపండితులయొక్కయు ...భిప్రాయము ప్రాకృతభాషాశాసనము లతిప్రాచీనము ... లిపికూడ ఆ మతమునే సమర్థించుచున్నది. ...ాకృతభాషాశాసనముల లిపి మిక్కిలి ప్రాచీనతర ...నది. కావున ముందుగా ప్రాకృతభాషాశాసనమును ...కటింతును.

౧. శాలంకాయన నందివర్మ
కానుకొల్లు ప్రాకృతశాసనము

ఈ శాసనపు రేకుల గుదియందు ౧ రేకు ...న్నవి. ఈ రేకులకు ఎడమవైపున అరంగుళము మధ్య ...తగల రంధ్ర మున్నది. వానినుండ కడియమును ...చ్చి, ఆ కడియముయొక్క రెండు కొనలను దగ్గరకు ..., వానిపై రాజముద్రికను అతికించినారు. ఈ కడియమును కత్తిరించి, రాగిరేకులమీద, లిపిని ముందెవ్వరో పరిశీలించియుండిరని యింతకుముందే తెలిపితిని. రాజముద్రికమీద ఏయక్షరము లుండెనో, ఏ లాంఛనప్రతిమ పోతపోయబడియుండెనో తెలియ రాకుండ అంతయు నున్నగా అరిగిపోయినది. రాజముద్రిక ఒకటింబావుఅంగుళము పొడవును, ఒకఅంగుళము వెడల్పును కలిగి కోలగానున్నది. రేకులను గుదిగా పట్టిన రాగికడియముకూడ ఇంచుమించుగా అరంగుళము మందము కలిగియున్నది. ఈ శాసనపు రాజముద్రికమీద నేమియుండెనో తెలియనప్పటికి శాలంకాయన తామ్రశాసనముద్రికలపై నేమి యుండునో తెలుసుకొనుటకు ఆధారమున్నది. ఇంతవరకు శాలంకాయనుల తామ్రశాసనములు—ఇపుడు ప్రకటింపబడు వానితో కలిసి—ఏడు దొరకియున్నవి. వీటిలో నరసాపురమునందు దొరికిన విజయదేవవర్మ ప్రాకృతశాసనము (ఎపిగ్రాఫియా ఇండికా, సం ౯ పుటలు ౫౬-౫౯) నకును, విజయస్కందవర్మ కంతేరు తామ్రశాసనమునకును (ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక: సం. ౧౧ పుటలు ౧౧౩-౧౨౪) కడియములపై రాజముద్రికలు గలవు. అందు శాలంకాయన రాజలాంఛనాదులు ముద్రికలు కానవచ్చుచున్నవి. విజయదేవవర్మ శాసనపు రాజముద్రికపై నున్న ప్రతిమను పులియని హుల్షు పండితుడు భ్రమపడినాడు. రాజముద్రిక బాగుగా అరిగియుండుటా భ్రమకు కారణము. కంతేరుశాసనముద్రికపై నంది లాంఛనము స్పష్టముగా తమకు కనబడుచున్నదని కామరాజు వెంకటలక్ష్మణరావుగారు తెలిపియుండిరి. కాని, ఏవో రెండు అక్షరములు కొంచెము దూరముదూరముగా 'నం'అని 'ది'అని చదువుటకు వీలుగా నున్నవికూడ ముద్రికపై నున్నట్లు లక్ష్మణరావుగారు తెలిపిరి. కావున శాలంకాయనుల రాజలాంఛనము నంది యని నిర్ణయింపవచ్చును. విజయదేవవర్మశాసనముద్రికమీద నున్నది నందిగాని, పులి గాదని కూడ ఇపుడు సిద్ధాంతము చేయవచ్చును.

ఈ శాసనపురేకులు ఏడుంబావుఅంగుళముల పొడవు గల్గి, రెండుంముప్పాతిక అంగుళముల వెడల్పుతో మంచి మందముగా నున్నవి. శాసనపుగుదిని

తూచగా ౬౪ తులముల బరువున్నవి. రాజముద్రికయు, కడియమును గలిపి తూచగా ౧౬ తులముల బరువున్నది. శాసనపు రేకులు చెక్కు చెదరక మంచి స్థితిలో నుండుటవలన, వాటిపై నున్న లిపియు చక్కగా క్రొత్తదనమును కలిగియున్నది. ఈ రాగిరేకులలో మొదటిదానిమీదను, కడపటిదానిమీదను ఒకప్రక్కనుమాత్రమే వ్రాత యున్నది. మిగిలిన ఆరురేకులమీదను రెండు ప్రక్కలనుగూడ వ్రాత కలదు. పుస్తకమునందు పుటలమీద సంఖ్య లుండునట్లు ఈ రాగిరేకులన్నింటిమీదను అన్ని ప్రక్కలనుగూడ ప్రాచీన అక్షరపల్లివిధానపు అంకెలు గలవు. ఈయంకెలు రంధ్రమున కెగువను, ఎడమవైపున నున్నవి. పుటల,లేక రేకుల సంఖ్య తెలుపు అంకెలుగాక, ౫, ౬, ౭ రేకుల మీద అపూర్వములయిన సాంకేతికములు గలవు. అవి గూడ అంకెలేమో, వాటి యర్థమేమో, అవి యెందులకు వేయబడినవో యెఱుంగరాదు. ఇట్టివి అక్షరపల్లి అంకెలను బోలనివాటిని ఇంకెక్కడను చూడము.

ఈశాసనము క్రీ. శ. మూడునాలుగు శతాబ్దముల నాటి "వేంగి"లిపిలో వ్రాయబడినది. ఇందలి యక్షరములు ఇంచుమించుగా సమకాలీనములైన పల్లవశివస్కందవర్మహీరహడగల్లితామ్రశాసనము, అతనిదే మైదవోలు తామ్రశాసనము, బృహత్ఫలాయనజయవర్మమహారాజు కొండముదితామ్రశాసనముల లిపిని బోలియున్నది. ఖ, బ, వ, ళ, ధ లు చాలా ప్రాచీనమైన భట్టిప్రోలు, జగ్గయ్యపేట ప్రాకృతబ్రాహ్మిలిపులం దున్నట్లున్నవి. అచ్చులు—ఆ, ఇ, ఎలు ఇంకను అతిప్రాచీన బ్రాహ్మిలిపిరూపమును బోలియున్నవి. విజయదేవవర్మప్రాకృతశాసనములోని 'ఆ' 'ఈ' ల కంటె ఇందలి అచ్చులు కొంచెము ప్రాచీనతరములుగా కాన్పించుచున్నవి. క్రీ. పూ. నాటి శాసనములందువలె, అప్పుడప్పుడు అనుస్వారము తరువాత వచ్చు అక్షరమును ద్విత్వముగా వ్రాయు నాచారముకూడ నీ శాసనలిపియందు కానవసును. అనుస్వారము బదులు మకారమును వ్రాయు పద్ధతికూడ ఇందుగలదు. (ఉ: అమ్హా, ధమ్హా.) "అరక్ఖసంవినయికం" (పం. ౧౯) అని వ్రాయుటకు బదులు 'అరక్ఖసంవినఇకం' అని వ్రాయబడియున్నది. మధ్యమ అచ్చును జొప్పించుట వింత విషయము. త, వ లను, ద, డలను ఇంచుమించుగా ఒక్క పోలికను వ్రాసినాడు లేఖరి యీశాసనమందు. త, వ లను గుర్తించుటకు వీలుగా 'త' కు కుడికాలు కొంచెము వంపుతిరిగి యున్నట్లు కాన్పించును. ఉదాహరణము: పరిగ్గహితస్స (పం. ౨), ఖాణితవ్వ (పం. ౬), ఎతస్స (పం. ౧౦), వితరామి (పం. ౧౪), ఆహరిత (పం. ౨౦) ఇత్యాదులు. వచనేన (పం. ౩), పట్టియనం (పం. ౯), పెసన (పం. ౫), సాసనమ్ (పం. ౨౪) ఇత్యాదులు. 'డ' 'ధ' భేదమునున్న (పం. ౬) అనుమాటయం దొక్కచోటనే కానవచ్చును. 'ద' కును, 'డ' కును గలభేదము పాద (పం. ౨) పీడిహ (పం. ౮, ౧౮లు) అను పదములందు పరికింపవచ్చును. తకార మకారపొల్లులు (త్, మ్) కూడ ఈశాసనమునం దుపయోగింపబడినవి. ఉదాహరణములు: ఫలమ్ (పం. ౩౪). హలమ్ (పం. ౩౩, ౩౮లు), ధరేత్ (పం. ౩౨). ఇతరప్రాకృతశాసనములందు దీర్ఘాక్షరములతో వ్రాయబడినమాటలు కొన్ని—వద్ధనత్థం (పం. ౨) బాధం (పం. ౨౯) పీలం (పం. ౨౯) అనుమాటలు హ్రస్వాక్షరములతో వ్రాయబడినవి. అవి వద్ధనాత్థం, బాధాం, పీలాం అని యితరశాసనములందు గానవచ్చును. *

శాసనభాష మొదటనే తెలిపితిని ప్రాకృతమని. ఈ ప్రాకృతభాష శాలంకాయనులనాడు కృష్ణా గోదావరీమండలములందు జనులు మాటలాడుకొనుచుండిన దేశభాష కావలయును. చివరనుమాత్రము రెండు వ్యాసగీతలు (పం. ౩౦-౩౪) తప్ప శాసనమంతయు ప్రాకృతగద్య. ఈ ప్రాకృతము పాలీ(మాగధి) ప్రాకృతము కాదు. దానికి, దీనికి పోలికలు తక్కువ. కార్లీ, నాసికాదిగుహాల శాసనభాషకును, దీనికిని వ్యత్యాసము కొంత గలదు. ఇది ఆంధ్రప్రాకృత, సంస్కృతప్రాకృతపదముల సమ్మిళితముగా నున్నది. ఒకవిధముగా పల్లవరాజుల మైదవోలు, హీరహడగల్లి శాసనముల ప్రాకృతభాషను బోలియున్నదని తెల్పు

* హీరహడగల్లి, మైదవోలుశాసనములు చూడవచ్చును—దీర్ఘాక్షరములకొరకు.

...చ్చును. ప్రాచీనసంస్కృతరూపములు: ఇచ్చత్తైణ (పం. ౧౦) వంటివి; మహా (పం. ౧౦)-అస్మైహి అనుటకు మారు; ఇట్లే విధానేన మొదలయినవాటిని ...దాహరణములుగా చూపవచ్చును. నాటకాదులలో ...పయోగింపబడిన ప్రాకృతముకంటె ఈశాసనభాష ...గాంచెము ప్రాచీనతరమైనదని నుడువవచ్చును. ఈ దా...హరణములు చూడుడు. రెండచ్చుల మధ్య వచ్చు ...హల్లులు ద్విత్వమును పొందలేదు. 'భట్టారక'లోని 'క', ...'వచనేన'లోని 'చ', మహారాజలోని 'జ', విజయలోని 'జ' ...వరతిస్సలోని 'త', రథకారలో 'థ', పదలో 'ద' మార్పు ...చెందక అట్లే నిలిచియున్నవి. ఈ శాసనభాషయందు ...మరికొన్ని విశేషములుకూడ కలవు. సాధారణముగా ప్రాకృతములో 'ణ' వచ్చును. ఇందు 'ణ'కు బదులు 'న' యుపయోగింపబడినది. ఉచ్చారణసౌలభ్యము ...నకు హల్లులు కొద్ది మార్పు చెందిన పదము లిందు ...కలవు. ఉ. పముహ (ప్రముఖ) (పం. ౪), సఝాయ (స్వాధ్యాయ) (పం. ౧౧), చతువెజ్జ (చతుర్వేది) (పం. ౧౩) ఇత్యాదులు. అట్లే భట అనుపదము 'భడ' అని ...సాధురూపమును బొందెను. ఆరీతిగనే విశేషములని తృతీయావిభక్తిబహువచనరూపములు 'పిసెహి' 'పరిహారేహి' పంచమీవిభక్తిరూపము, వెంగీపురా (త్) షష్ఠీవిభక్తిరూపములను ఎత్తిచూపవచ్చును. 'సవణ' అనుటకు 'స' అను అక్షరమును, దివస మనుటకు 'ది' యను నొక్క అక్షరమును వ్రాయు సంప్రదాయము చాల ప్రాచీనమైనది, యీ శాసనమునందు కానవగును. ఇది నాసికాదిగుహల ప్రాకృతశాసనములందును, పల్లవ బృహత్ఫలాయనవంశజుల తామ్రశాసనములందును కానవచ్చును.

ఈ శాసనము నందివర్మమహారాజుయొక్క దానకార్యమును జాటుచున్నది. దానము వేంగీపురము నుండి చేయబడినట్లు అజ్ఞాపింపబడిరెను. బప్పభట్టారక పాదపరిగ్రహీతుడైన (భక్తుడు-ఆరాధించువాడు) నంది వర్మమహారాజు పిడిహ గ్రామమును తనకు ధర్మ, ఆయు, బలములు వృద్ధిపొందుటకును, శాలకమహారాజకు కుమారఖండపోతని (స్కందపోత) యశము వృద్ధి పొందుటకును ఒకానొక రథకారకులజుడైన చతుర్వేదోపాధ్యాయునికి అగ్రహారముగా రథకారవిధానమున దానముచేసెను. ఆ విషయమును మహారాజు నోటిమాటలతో తెలుపగా, దానిని తామ్రశాసనమున లిఖించి ప్రకటించిరి. ఇది శాసనములోని ముఖ్యవిషయము. ధర్మశాస్త్రములు, స్మృతులు మొదలయిన వాటియందు తెలుపబడినరీతిగా యథోక్తముగా నీశాసనము రచింపబడలేదు. రాజాజ్ఞ మహారాజునోటివెంట నేరీతిగా వెలువడెనో ఆరీతిగానే రాగిరేకులపైన వ్రాయబడెను. 'శాలకమహారాజ' అనుపదము మున్నెడును శాసనములందు కనబడదు. 'శాలకమహారాజ' అనునది పల్లవరాజుల శాసనములలోని 'యువమహారాజ' అను పదమును బోలినదనియు, రెండుపదములును ఒకే అర్థము నిచ్చునవి యనియు నూహింపవచ్చును. ఖండపోత (స్కందపోత) నందివర్మమహారాజు కుమారుడు కావచ్చును. పోతశబ్దము ప్రాచీనాంధ్రభాషలోనిది. పోత, పోతడు, పోతి, పోతడు అను పదములు ఆంధ్రసారస్వతములో గానవచ్చుచున్నవి. ఒకప్పుడు వాటి కుండిన మర్యాదాసూచకమైన అర్థము నేడు గాదు, కొన్ని వందల యేండ్లక్రిందటనే లోపించెను. రాజకుమారులకు, రాజకుమారితలకు నామములకు చివర పోత, పోతి యని చేర్చబడుచుండినట్లు శాసనములవలన తెలియుచున్నది. మంగియువరాజుకుమార్తె, మాడవవిష్ణువర్ధనునితోబుట్టువు నగు పృథివిరాజకుమారికి పృథివిపోత్రి యని పేరు.*

'స్కంద'యొక్క దేశీయప్రాకృతరూపము 'ఖంద లేక, కంద'. శాలకమహారాజు పేరు 'ఖంద'. ఆ పేరుకు రాజకుమారుడని సూచించుటకు గౌరవసూచకమైన 'పోత' శబ్దము చేర్చబడెను. అందువలన అతడు ఖందపోత యయ్యెను.

ఈ శాసనమునుబట్టి చూడ నందివర్మమహారాజునకు భార్య యొకరో యిద్దరో—కనీసము ఒకరైనను రాజ్యము చేసియుండవలయునని తోచును. అంతేకాదు. నందివర్మ తాను బప్పభట్టారకపాదపరి

---

* మాడవవిష్ణువర్ధనుని ఈపూరుతామ్రశాసనము: ఎపిగ్రాఫియా ఇండికా, సం. ౧౯, పుట ౫౮, పంక్తి ౨౦.

గ్రహీతుడ నని తెలుపుకొనుటబట్టి, అతని పూర్వము అతని తండ్రి రాజ్యము చేసియుండవలయుననియు ఊహించుటకు అవకాశము కనబడుచున్నది. బప్పభట్టారకుడనగా, పూజ్యుడైన తండ్రిగారని యర్థము. ఈ యర్థమందే బప్పభట్టారకశబ్దము శివస్కందవర్మ హీరహడగల్లి తామ్రశాసనమునందుగూడ ఉపయోగింపబడెను. *

నందివర్మమహారాజు శాలంకాయనుడు కాడేమో యని సంశయింప నవసరము కాన్పింపదు. అందులకు కారణములు గలవు. మొదటిది ఈ ప్రాకృతశాసనమును, రెండవది సంస్కృతశాసనమును ఒకేచోట దొరకుట. రెండవ - సంస్కృత-, శాసనము శాలంకాయన స్కందవర్మమహారాజుదని శాసనమునందే యున్నది. అదియటు లుంచినను, నందివర్మ అన్న పేరు శాలంకాయనరాజవంశమునందు మూడుసార్లు కానవచ్చుచున్నది. తాతపేరు మనుమనికి పెట్టు ఆచారము ఆంధ్రదేశమునందు ప్రాచీనకాలమునుండి యున్నది. కావున నందివర్మ యను రాజు శాలంకాయనుడుగాక అన్యుడు కాజాలడు. శాలంకాయనులవలెనే, విష్ణుకుండులు, పల్లవులు, చాళుక్యులు కూడ తాతపేరు మనుమనికి పెట్టుకొనుచుండిరి. శాలంకాయనశాసనములన్నింటిని పరికించగా, మువ్వురు నందివర్మలు, ఇద్దరు హస్తివర్మలు, ఇద్దరు స్కందవర్మలు కానవత్తురు. మన శాసనమునిచ్చిన నందివర్మ ప్రాకృతభాషవాటి వాడు గావున, వానిని మొదటినందివర్మగా మనము నిర్ణయింపవచ్చును. మరియొక కారణము శాలంకాయనులకు పూర్వము వేంగీపురము ఎవ్వరికిని రాజధానిగా నుండినట్లు కాన్పించదు. ఆ నగరము ఆదినుండియు శాలంకాయనులకే రాజధానియని చెప్పవచ్చును. అది శాలంకాయనులతో ఆవిర్భవించియుండును. మన శాసనదాత మొదటినందివర్మ—అతనిని ప్రాకృతసంప్రదాయానుసారముగ నందివమ్మ యనియే ఇంతటినుండి యుదహరింతుముగాక—తన శాసనమును శాలంకాయన రాజధానినగరమునుండియే ప్రకటించినాడు గావున, అతడును శాలంకాయనుడు కావలసియుండును. నందివమ్మ శాలంకాయనుడయినను, అతడే మొదటి మహారాజనిగాని, పారమేష్ఠిత్వమును బడసిన మొదటి నరపతి యనిగాని వచింపజాలము. అతనికి పూర్వము పరమేశ్వరత్వమును సంపాదించిన మహారాజులు ఒకరిద్దరయిన నుండియుందు రని యూహింపవలయును. శాలంకాయనులు తొలుత శాతవాహనచక్రవర్తులకు సామంతనృపులై వెలసి, కొంతకాలము ఇక్ష్వాకుచక్రవర్తులకు గూడ సామంతులై యుండి, వారి యనంతరము, అనగా క్రీస్తుశకము మూడవ శతాబ్దముమధ్యభాగమున సర్వస్వతంత్రులై పారమేష్ఠిత్వమును బడసియుండినట్లు దోచును. ఇంతకును శాలంకాయనస్వతంత్రరాజ్యస్థాపకు డెవ్వరో తెలియదు: మన మొదటి నందివర్మమాత్రము కాజాలడు.

ఈ శాసనమందు వచ్చు 'ముత్యద' పదమొకటి గూడ వింత దైనది. ఈ పదము ఒక యుద్యోగిని తెలుపుచున్నట్లున్నది. ఈ పదము విజయనందివర్మ యొక్క కొల్లేటి†, 'పెదవేగి'‡ తామ్రశాసనములు రెంటి యందును గానబడుచున్నది. ఇది విజయస్కందవర్మ కంతేరు తామ్రశాసనమునందుగూడ గానవచ్చును. §

విజయనందివర్మకొల్లేటిశాసనమును ప్రకటించిన డాక్టరు బర్నెలు ఈ పదములు 'మున్యద'అని చదివెను. అట్లే డాక్టరు ఫ్లీటుగారుకూడ చదివిరి. కాని డాక్టరు బర్నెలు తన పాఠము సరియైన దనునో కాదో యని శంకించెను. ఆ పదమునకు అర్థము చెప్పుటకు బూనుకొనజాలక, తెనుగుభాషలో నది గ్రామాధికారిపదవిని సూచించు నొక నియోగము కావలయుననిమాత్రము సూచించిరి. ముత్యదశబ్దము నేటి 'మోతాదు' కావచ్చుననియు, అది యొక యుద్యోగమునకు పేరనియు, ఆ శబ్దమును తాను

* ఎపిగ్రాఫియా ఇండికా—సం. ౧ పుట ౮, నోటు ౧౫. ఇండియన్ ఆంటిక్వేరి, సం. ౫, పుట ౨౪౨ ఆదిగా—డా. ఫ్లీటుగారి వ్యాసము.

† ఇండియను ఆంటిక్వేరి: సం. ౫, పుటలు ౧౭౫-౧౭౬.

‡ భారతి. సం. ౧ పుటలు ౧౧౦ఆదిగా.

§ ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక—సం ౧౧.

నరసారావుపేటతాలూకాలో అక్కడక్కడ వింటి
మనియు వైకుంఠవాసిరైన సి. ఆర్. కృష్ణమాచార్యుల
వా రొకసారి తెలిపియుండిరి. పశ్చిమకృష్ణాజిల్లాలో
కూడ గ్రామాధికారిని 'మొతాదు' అని పిలుచువాడుక
ఉన్నట్లు నేనుకూడ వింటిని. గ్రామములో సరిగా
భూమియంతయు సాగులోనికి వచ్చెనో, లేదో పరీ
క్షించుటకును సరిగా అన్ని భూములకు నీటిపారుదల
సరిగా నున్నదో లేదో చూచుటకును నియోగింపబడిన
యొక యధికారి ముత్యద. కాబట్టి ఒకవాడు, పద
హారువందల సంవత్సరములనాటి "ముత్యద" క్రమక్రమ
ముగా ఉచ్చారణయందు మార్పుచెంది నేటికి మొతా
దుగా మారినట్లు ఊహింపవచ్చును. సోమశేఖరశర్మ
గారు * ముత్యదయని చదివిన పాఠము సత్యమైనదని
అంగీకరించుటకు వీలులేదు. మన ప్రస్తుతపు శాసన
దుగా మారినట్లు ఊహింపవచ్చును. సోమశేఖరశర్మ
రు *. ముత్యదయని చదివిన పాఠము సత్యమైనదని
అంగీకరించుటకు వీలులేదు. మన ప్రస్తుతపు శాసన
మున నిస్సంశయముగ వీరిబరు 'ముత్యదా' యనియే
యున్నది. శాస్త్రిగారి శాసనప్రతిబింబములను పరిశీలిం
చగా, నస్పుటగూడ ముత్యద యనియే యున్నది.
డాక్టరు బర్నెలుగారి సందేహము సమంజసమైనది.
కావున ముత్యద యనుపాఠము యథార్థము కాజాలదు.
ముత్యదశబ్దమే క్రమమైనది. కాని యిందుల కొక
ప్రతిబంధకము కనబడుచున్నది. విజయదేవవర్మ
ప్రాకృతశాసనమునందు 'ముత్యద'కు బదులుగా 'ముతుద'
శబ్దము గానవచ్చుచున్నది. ఈ 'ముతుద' 'ముత్యద'కు
పాఠాంతరమైన గావచ్చును.

నందివమ్మమహారాజు కాలపువాడో నిర్ణయిం
చుట కీశాసనములోని కొన్ని పదములు తోడ్పడు
చున్నవి. 'బప్పభట్టారకపరిగ్గహితస్స' యను బిరుదము,
ఇక్ష్వాకులనాటి నాగార్జునికొండశాసనములందు† గాన
వచ్చు 'విరూపఖపతి మహాసేన పరిగహితస' అను
బిరుదమును, బృహత్పలాయనజయవర్మమహారాజు
యొక్క కొండముదిశాసనమునందు‡ వచ్చు 'మహేశ్వర
పాదపరిగహీతస' బిరుదములను స్ఫురింపజేయుచున్నది.
'పరిగహీత' శబ్దము ఇక్ష్వాకులకాలము దాటినతరువాత
వ్యవహారమునుండి జారిపోయెను. దాని స్థానమునందు
భక్తస్స అను పదము జదిరెను. అంతటనుండి పల్లవ,
శాలంకాయనుల శాసనములందు బప్పభట్టారకపాదభక్త
అన్న బిరుదువచనము వ్రాయబడియెను. ఈ కారణమును
బట్టి 'పరిగహీత' పద ముపయోగింపబడినకాలము
భక్తపద ముపయోగింపబడిన కాలముకంటె ప్రాచీన
తరమైనదిగా నెంచవలసియుండును. అప్పుడు, విజయ
దేవవర్మప్రాకృతశాసనము మన కానుకొల్లువందివమ్మ
ప్రాకృతశాసనమునకుతరువాతి దనియు, ప్రాచీనతరమై
నది మన నందివమ్మశాసనమే యనియు నిర్ణయింపవలసి
యుండును. అట్టిచో, నందివమ్మ విజయదేవవర్మకు
పూర్వుడు అని కూడ నిర్ణయము చేయవలసియుండును.
నది మన నందివమ్మశాసనమే యనియు నిర్ణయింపవలసి
యుండును. అట్టిచో, నందివమ్మ విజయదేవవర్మకు
పూర్వుడు అని కూడ నిర్ణయము చేయవలసియుండును.
మరియొక విషయముగూడ నీ సిద్ధాంతమునే బలపఱచు
చున్నది. ఈదానశాసనము వేంగీపురమునుండి నందివమ్మ
మహారాజుయొక్క విజయరాజ్యవర్షములు ౧౦ సంవత్స
రమున, వర్ష ఋతువునందు, రెండవపక్షమున, మొదటి
దినమున నొసగబడెను. ఈరీతిగా ఋతువును, పక్ష
మును, తిథిని తెలుపు ఆచారము ప్రాచీనతరమైనది.
విజయదేవవర్మప్రాకృతశాసనమునందు శాసనపు తేది
విజయరాజ్యసంవత్సరము పుష్యమాసమున కృష్ణపక్ష
మున దశమి యని తెలుపబడినది. నెలపేరు శుక్లకృష్ణపక్ష
ములు, తిథులు తెలిపిన శాసనములు ఋతువులు తెలిపిన
వాటికంటె కొంచెము తరువాతివి. కావున ఈకారణ
మును బట్టికూడ విజయదేవవర్మకంటె మన నందివమ్మ
ఎక్కువ ప్రాచీనుడని, అతనికి నిస్సంశయముగా
బూర్వుడని నిశ్చయింప వీలుకలుగుచున్నది.

లిపి, శాసనభాష, శాసనపుతేదీ తెలుపు
పద్ధతి మొదలయినవాటినిబట్టి నందివమ్మమహారాజు
విజయదేవవర్మకు పూర్వుడని నిర్ణయింపగలిగితిమి.
కావున, వాటినిబట్టియే, యీ శాసనముకూడ శివస్కంద
వర్మమైదవోలు, హీరహడగల్లితామ్రశాసనముల
కాలమునాటిదని నిర్ణయింపవచ్చును. ఆ శాసనములు
క్రీ. శ. మూడవశతాబ్దపు నడిమిభాగమునాటివిగా ఈ

* భారతి, ౧ వ సం. పుటలు ౧౧౦.

† ఎపిగ్రాఫియాఇండికా, సం. ౨౦ పుట. ౧౬

ప్రాకృతశాసనముగూడ నించుమించుగా నాకాలము నాటిదే యగును. నందివర్మమహారాజుగూడ క్రీ. శ. మూడవశతాబ్దపు నడిమికాలమువాడో, లేక కొంచెము తరువాతివాడో గావచ్చును. నాగ్రంథమునందు * పల్లవశివస్కందవర్మమహారాజురాజ్యకాలము క్రీ. శ. ౩౨౫-౩౪౫ అని నిర్ణయించితిని. మొదటి నందివర్మమహారాజు శివస్కందవర్మమహారాజునకు సమకాలీనుడుగావచ్చును. పైనుడివిన కారణములబట్టి— ఈశాలంకాయనన్పపాలుని రాజ్యకాలము ఇంచుమించుగా క్రీ. శ. ౩౪౦ మొదలుకొని ౪౫౦ వఱకు సాగియుండవచ్చునని ఊహింపవచ్చును. ప్రస్తుతమింతకంటె సూక్ష్మముగ మొదటి నందివర్మకాలము నిర్ణయింపజాలము.

శాసనమున పేర్కొనబడిన స్థలములలో వేంగీపురము చాల ప్రసిద్ధి గన్నది; అది ఎల్లరకును దెలిసినదేయున్నది. పశ్చిమగోదావరిజిల్లా ఏలూరునకు ఐదుఆరు మైళ్లదూరమున నున్న పెదవేగి, చినవేగి యను గ్రామములే పూర్వము వేంగీపురమై యుండెనని పండితుల యభిప్రాయము. ఆ ప్రాచీనగ్రామముల చెంతను, దెందులూరుపాటి దిబ్బలయందును నేటివఱకు దొరకుచునేయున్న ప్రాచీనవస్తుసంచయమువల్ల ఒకప్పుడు వేంగీపురము పెదవేగిచినవేగిప్రాంతములనుండి దెందులూరు గ్రామమువఱకు విస్తరించియుండెనని విదితమగును. దెందులూరునకు పూర్వపుపేరు దెందులూరు. అది విష్ణుకుండిమహారాజులకు కొంతకాలము రాజధానిగా నుండెను. పెదవేగి, చినవేగి, దెందులూరుప్రాంతములందు లభించుచున్న ప్రాచీననాణెములను (ముఖ్యముగా బంగారునాణెములను), రాగిరేకులమీద నుండు శాసనములను, ఇంకను ప్రాచీనములైన వస్తువులను దొరకినపుడు ధ్వంసముచేయక, రహస్యముగా కరగించి రూపు మాపు చేయక, వలువురికి చూపించి ప్రచురపరచినచో ప్రాచీనకాలపు చరిత్ర ఎంతేని బయటపడగలదు. దత్తగ్రామము 'పిడిహ' ఎక్కడ నుండెనో ఎఱుగరాదు. అది యుండినవిషయము శాసనమందు తెలుపబడలేదు. కావున ఇదమిత్థమని పిడిహగ్రామమునుగురించి ఏమియు తెలుప సాధ్యముకాకున్నది. 'పిడిహ' శబ్దము రూపు మారియుండినట్లు ఊహింపవచ్చును. అది, శిచిరాకయియుండవచ్చును. అయినను శాసనములు లభించిన కానుకొల్లుప్రాంతమున 'పిడిహ'మును ఏ గ్రామముతో నైన ముడిపెట్టవచ్చునేమో ప్రయత్నించిచూచెదము. కానుకొల్లుకు ఐదు, ఆరు మైళ్ల దూరమున పడుమటదిశగా పెద్యేరు అను ప్రాచీనఅగ్రహారగ్రామము గలదు. ఒకవేళ ఆ పెద్యేరు ప్రాచీనపు పిడిహ గావచ్చునని ఊహింపవచ్చును. జనులనోట 'పిడిహ' 'పెయ్య' 'పెర్యొ'అయి పెద్యేరుఅగుటకు అవకాశ మున్నది. 'ఊరు'పదము 'పెయ్య' లేక 'పెర్యొ'పదముతో చేర్చబడి పెద్యేరు అయియుండును. పెద్యేరు పాడు విస్తీర్ణముగల చాల ప్రాచీనమైన అగ్రహారగ్రామము.

ఈ శాసనమునందలి విషయములన్నింటిలో ప్రతిగ్రహీతవిషయము ముందుగా మనసున కెక్కును. అగ్రహారమును ప్రతిగ్రహించిన చాతువజ్జ (చతుర్వేది) రథకారకులజుడు. అతని గోత్రనామములు, నివాసగ్రామము మొదలైన విషయములలో ఒక్కటియు దెలుపబడలేదు. ఆ విషయము మిక్కిలి చిత్రముగా నున్నది. ప్రాయశః ఆ రథకారచాతువజ్జ ఆ చుట్టుప్రక్కలను, కాకున్న వేంగిపురమునందును విఖ్యాతుడైనవాడు, ప్రసిద్ధిగన్నవాడును గావలయును. దానకాలమందు ఆ చాతువజ్జ, మహారాజుసన్నిధియందు నిలచియుండి, దానమును ప్రతిగ్రహించియుండును. ఈ యూహకు శాసనభాష అవకాశమిచ్చుచున్నది. ఆ రథకారచాతువజ్జకు, అనగా చతుర్వేదములను అధ్యయనముచేసిన ఆ రథకారకులజునకు నందివర్మమహారాజు పిడిహగ్రామమును రథకారవిధానముగా దానముచేసెనట! స్మృతి, ధర్మశాస్త్రగ్రంథములందు దానకాండలందు రథకారవిధానమని యొచ్చటను తెలుపబడియున్నట్లు లేదు. నేడు రథకారకులమువారమని తెలుపుకొన్న విశ్వబ్రాహ్మణకులమువా రెవ్వరైన రథకారవిధానమని యేదైన తమకు దెలిసిన స్మృతి, ధర్మశాస్త్రగ్రంథములలో నున్న దెలుపుదురుగాక. నే ననేకమంది విశ్వబ్రాహ్మణశిష్టులను అడిగితిని. ఎవ్వరును దెలుపజాలక పోయిరి. రథకారకులమే చాల హీనస్థితికి వచ్చియుండుటచేత రథకారకులసంప్రదాయములు, ఆచారములు మొదలయినవి అనేకములు క్రమముగా నశించియుండును. విశ్వబ్రాహ్మణులకు వేదాధికార మున్నది.

* 'హిస్టరీఆఫ్‌ది ఎర్లీ డైనాస్టీసు ఆఫ్ ఆంధ్రదేశ' పుటలు ౩౦-౩౧.

ర్యబ్రాహ్మణులకువలె వారికిని మఠ్యాధికార మున్నట్లు కనబడును. ఇప్పటికిని రథకారకులము వారమని తెలుపుకొను విశ్వబ్రాహ్మణశిష్టులు వేదాధ్యయన అధ్యాపకములను చేయుచున్నారు. శాలంకాయనమహారాజుల ఏలుబడినాడు, క్రీ. శ. మూడు, నాలుగు శతాబ్దములనాడు, ఈ రథకారకులమునందు ఎట్టి ఆచారవ్యవహార ముండెనో, ఏ సంప్రదాయములు పాటింపబడుచుండెడివో కొంచె మూహించుటకు ఈ శాసనము తోడ్పడుచున్నది.

రథకారకులము ఆంధ్రదేశమున నెట్లు వర్ధిల్లుచుండెను, విశ్వబ్రాహ్మణులమే రథకారకులమూ, ఆర్యబ్రాహ్మణసంఘమునకు విశ్వబ్రాహ్మణకులమునకు గల సంబంధ మెట్లుండెను ఇత్యాదివిషయములు చర్చనీయములు చాల గల్గుచున్నవి. ఆకాలమున— అనగా క్రీ. శ. ౩, ౪ శతాబ్దములవఱకు—రథకారకులమునకు ఒక యున్నతస్థితి యుండిన ట్లూహింపవచ్చును. ప్రాచీన యుగములనుండి విశ్వబ్రాహ్మణులు వేదములను పౌరుషేయములుగా గ్రహించుచువచ్చిరి. ఆర్యబ్రాహ్మణులు అతి ప్రాచీనకాలమున, అనగా, క్రీ. శ. ఏడవ శతాబ్దమునకు పూర్వము, శంకరభగవత్పాదులు అవతరించుటకు పూర్వము వేదములను పౌరుషేయములుగా గ్రహించిరో, లేక అపౌరుషేయములుగా గ్రహించిరో ఎఱుగరాదు. కాని శంకరభగవత్పాదులు మాత్రము ఆర్య(దేవ)బ్రాహ్మణసంఘమునకు వేదము లపౌరుషేయము లనియే శాసించెను. నాటినుండి, విశ్వబ్రాహ్మణులు ఆర్యబ్రాహ్మణసంఘమునకు మిక్కిలి దూరమైపోయినట్లు తోచును. విశ్వబ్రాహ్మణులు, అనగా రథకారకులమువారు వేదములు పౌరుషేయము లని వాదింతురు. ఈ విశ్వాసమే దేవబ్రాహ్మణ విశ్వబ్రాహ్మణసంఘములకు తెగని స్పర్ధను కల్పించెను.

"తైత్తిరీయబ్రాహ్మణమునందు, అనగా అది యవతరించిన కాలమునాడు—బ్రాహ్మణ, రాజన్య (క్షత్రియులు) వైశ్యులతోపాటు రథకారులను ఒక ప్రత్యేక సమానహక్కులు గల వర్ణముగా, శాఖగా వివరింపబడిరి. కాని అంతమాత్రమున రథకారులు దేవబ్రాహ్మణ సంఘములో చేర్పబడి రని యూహింప వలనుగాదు. వైశ్య జాతులలో నొక తెగకు చేరినవారని నుడువవచ్చును." ఇది మెక్డొనెల్, కీత్ పండితుల యభిప్రాయము.* రథకారులు శూద్రసమాను లనుటకుగూడ నొక ప్రమాణమున్నది. కాత్యాయనశ్రౌతసూత్రమునం దొకచోట† రథకారులు శూద్రసమాను లనియే తెలిపినాడు. కాని అథర్వణవేదమం దొకచోట‡ రథకారులు, కర్మారులు (కమ్మరులు) బ్రాహ్మణక్షత్రియ వైశ్యకులములతోపాటు రాజునెన్నుటకు హక్కుగలవారని, ఆర్యసంఘమువారితోపాటు సమానసత్త్వగౌరవము గలవారని తెలుపువాజసనేయసంహితయందు రథకారకులము సమానగౌరవముగలదిగా ఉదాహరింపబడెను. శతపథ బ్రాహ్మణమందు రథకారుడు గణనీయుడుగా తెలుపబడినాడు. రథకారకులమునకు గౌరవ మీయబడినది.

వేదకాలమున రథకారులు వారి పారిశ్రామిక కౌశలమునకు పేరువడసియుండిరి. వారి కులగౌరవము ఆనాడు ఉన్నతస్థితియం దుండెను. రాను రాను వారి పారిశ్రామికవృత్తికి గౌరవము తగ్గుటచేత కాబోలు కులమునకు గూడ పూర్వ ముండిన ఉచ్చస్థితి నశించెను. (ఇది *Macdonnel*, *Keith* పండితుల యభిప్రాయము)

రథకారకులమునుగురించి జార్జి బూలరుపండితు డిట్లు వ్రాసినాడు.§ వేదోక్తములయిన క్రతువిధానములందు రథకారుని ప్రసక్తి యున్నది. అతని కొక అధికారమున్నది. శూద్రుడైనను రథకారుడు కొన్ని గౌరవము లనుభవించుచున్నాడు. నిస్సంశయముగా రథకారుని రక్తమందు శూద్రరక్తము లీనమైయున్నది. కాని యితరశూద్రులతోపాటు రథకారుడుగూడ శ్రౌతకర్మలయందు పాల్గొనుట కధికారము గలిగియున్నాడు. అగ్న్యాధానమను శ్రౌతకర్మయందు రథకారుడు పఠింపవలసిన మంత్రములు కొన్ని తైత్తిరీయబ్రాహ్మణమునందు గలవు. బోధాయనుడు తన ధర్మశాస్త్రమునందు రథకారుడు శూద్రస్త్రీయందు వైశ్యపురుషుని వలన జన్మించినవాడు రథకారు డైనట్లును, అతనికి

---

* *Vedic Index, Vol. II.* పుట ౨౬౫.

† I. 1, 9. వ్యాఖ్యాతకూడనట్లే నుడివినాడు: IV 7, 7; IV 9, 5.

‡ అ. *IV 5, 6.*

§ *Introduction to the sacred Books of the East. Vol. XIV-pp. xxxviii-xxxix.*

ద్విజునికివలె ఉపనయనసంస్కార ముండినట్లును తెలుపుచున్నాడు. అతడొకచోట తన గృహ్యసూత్రములందు (*II*. ౕ-౯) "వసంతే బ్రాహ్మణం, గ్రీష్మే రాజన్యం, శరది వైశ్యం, వర్షాసు రథకారం." అని బ్రాహ్మణునికి ఉపనయనసంస్కారము వసంత ఋతువునందును, క్షత్రియునకు గ్రీష్మమందును, వైశ్యునికి శరదృతువునందును, రథకారునికి వర్ష ఋతువునందును జరుపవలె నని శాసించియున్నాడు; మరియు నందరికిని ఉపనయనసంస్కారము వసంతమునందే జరుపవచ్చుననిగూడ తెలిపియున్నాడు. ఆపస్తంబుఁడు సంకరజాతులన్న సరిపడదు. శూద్రసంకీర్ణుల కాతడు ఉపనయనసంస్కారార్హత లేదనెను. కాని రథకార కులమునకుమాత్రము బోధాయనుని మతము నంగీకరించినాడు. ('గృహ్యసూత్రములు *II*,4,10,5; ధర్మసూత్రములు *II*,*i*,1,18).

కొంతకాలముక్రిందట 'రథకారాధికరణమ్' అను సంకలితగ్రంథమును జూచితిని. దానిని ఇద్దరు కర్తలు తమ సొంతపేరులతో ప్రకటించియుండిరి. రెండింటియందును విషయ మొక్కటియే. మొదటిది ౧౯౩౦ సంవత్సరమున ప్రకటితమయ్యెను. గోదావరి జిల్లా పేరూరిబ్రాహ్మణులకును, విశ్వబ్రాహ్మణులన బడు రథకారులకును జరిగిన వాద ప్రతివాదముల నన్నింటిని సంకలనముచేర్చి, కనపర్తి బసవాచార్యుడను విశ్వబ్రాహ్మణుడు ప్రకటించెను. దానినే అక్కడ ప్రకరణ మిక్కడ, ఇక్కడ ప్రకరణ మక్కడ మార్చి రెండవవారు—దంతెనాల నాగేశ్వరశాస్త్రి ప్రకటించినారు. ఈగ్రంథము ద్వారా పలువురుపండితులచే విశ్వకర్మవంశజులగు విశ్వబ్రాహ్మణపండితులు "రథకార బ్రాహ్మణునకు స్వాధ్యాయాద్యగ్నిష్టోమాంతములగు వేదోక్తసర్వకర్మకలాపములకు సర్వస్వాతంత్ర్యంబు గల"దని సిద్ధాంతీకరించుటకు ప్రయత్నము జరిగెను. ఇది క్రీ. శ. ౧౯౫౯ వ సంవత్సరమున జరిగెను. ఆనాడు జీవించియుండిన పండితులవంటి విశ్వబ్రాహ్మణపండితు లీనాడు కానవచ్చుటలేదు— ఆనాటి ప్రయత్నమునుబట్టి చూడ రెండువందలసంవత్సరములక్రిందట పూర్వాంధ్రదేశమున త్వష్టృవంశ సంభూతులగు బ్రాహ్మణులే రథకారబ్రాహ్మణులైరనియు, ఇతరు లావాచ్యాధికారమునకు అనర్హులనియు సిద్ధాంత మొకటి వెలువడెను.

ఆ విషయ మట్లుండనిచ్చి, ప్రాచీనశాసనములలో నెక్కడనైన రథకారులు ఉదాహరింపబడిరాయని పరిశోధింపగా, రాజరాజనరేంద్రుని కుమారుడైన మొదటి కులోత్తుంగచోడదేవుని శాసన మొకటి కనిపించెను. అది ఆ చక్రవర్తివిజయరాజ్యవర్షములు ౪౮ వ సంవత్సరమునాటిది. అది క్రీ. శ. ౧౧౧౮ సంవత్సరమునకు సరిపోవును. ఆ శాసనము తిరుచ్చిరాపల్లి తాలూకా, ఉయ్యకొండ-తిరుమలై అను గ్రామమున ఉజ్జీవనాథస్వామివారి గుడిలో అమ్మవారి గుడియొక్క ఉత్తర, తూర్పుపైపులగోడమీద నున్నది. అందు రథకారకులమునుగురించి కొంత కథ యున్నది. వర్ణములు, జాతులు మొదలగువారి కులతెగవుల పరిష్కార మందు వివరింపబడెను. ఏయేకులములవా రేయే వృత్తులు అవలంబింపవలయునో గూడ నిర్ణయింపబడెను. రథకారులు అనులోమజాతివా రనియు, మాహిష్య జాతిపురుషునకు కరణీస్త్రీకి జన్మించినవాడు రథకారుడనియు సిద్ధాంతీకరింపబడియెను. అప్పుడు సమావేశమయిన స్మృతి, పురాణేతిహాస,ధర్మశాస్త్రవేత్తలు, యాజ్ఞవల్క్య, గౌతమ, కౌటిల్య, బోధాయనాది స్మృతి, సూత్ర, ధర్మశాస్త్రకర్తల మతముల ననుసరించి, వారి గ్రంథములను ప్రమాణములుగా స్వీకరించి, కొన్ని నియమములను చేసిరి. అప్పుడు సమావేశమైన పండితప్రకాండులు బ్రాహ్మణులు రాజాశ్రయచతుర్వేదిమంగళమను అగ్రహారవాస్తవ్యులు. వారి నిర్ణయ మీవిధముగా జరిగెను. (౧) మాహిష్యుడనగా క్షత్రియ పురుషునికిని, వైశ్యస్త్రీకిని జన్మించినవాడు. (౨)కరణి యనగా వైశ్యజనకునికిని, శూద్రజననికిని పుట్టిన స్త్రీ. (౩) రథకారుడనగా మాహిష్యజనకునికిని, కరణీజననికిని జన్మించినవాడు. రథకారుని వృత్తి: అతడు శిల్పి. కావున అతని వృత్తులు: ౧. వాస్తుశిల్పము (*Architecture*) ౨. రథములు, బండ్లు నిర్మించుట. ౩. దేవాలయగోపురములు, వాటిపై చిత్రములు నిర్మించుట. ౪. బ్రాహ్మణుల యజ్ఞయాగాది క్రతువులం దుపయోగించెడి స్రుక్కు మొదలయిన పరికరములు తయారుచేయుట. ౫. దేవాలయమంటపములు, ప్రాసాదములు నిర్మించుట. ౬. రాజప్రాసాదములు, రాజభవనములు నిర్మించుట. ౭. సువర్ణాభరణములు, రత్నాభరణములు, కిరీటములు తయారాది

...తిభూషణములు చేయుట అని నిర్ణయింప ...డెను. రథకారుడు అనులోమజాతివా డగుటవలన ...తిలోమజాతివానికన్న గొప్పకులమువాడు. ప్రతి ...ోమ డనగా పై తరగతిస్త్రీయందు క్రిందితరగతి ...రుషునివలన కలిగినవాడు. క్షత్రియస్త్రీయందు ...శ్యభర్తవలన జనించినవాడు ప్రతిలోమ డగు ...న్నాడు. ఆ పఠాసమావేశమున నిర్ణీతమైన విషయ ...ములలో నొకటి రథకారునకు ఉపనయనాధికారము ... దన్నది. ఇంకొకటి ఉపనయనముతో పాటు ...ాన్య (క్రతువులు చేయుట) ఆధానము, అనగా ...ంత్రోచ్చారణతో సంస్కారపూర్వకముగా అగ్నిని ...పించుటలో కూడ రథకారునికి అధికారము ...దన్నది. కాని, అనులోమ డగుటవలన రథకారునికి ...పనయనసంస్కార మున్నంతమాత్రాన, నిత్యాగ్ని ...హోత్రము, నిత్యోపాసనము, పంచమహాయజ్ఞములు, ...గా దేవయజ్ఞ, పితృయజ్ఞ, బ్రహ్మయజ్ఞ, భూత ...యజ్ఞ, మనుష్యయజ్ఞము లాచరించుటకును, అధ్యయన ...ాధ్యాపకములు చేయుటకును అధికారము లేదని నిర్ణ ...యింపబడెను. ఉపనయనముకూడ వేదవిహితమైన ...మంత్రములతో జరిపించుటకు వీలులేదని ఆ విద్వత్సభ ...వారు ప్రమాణములు జూపిరి. [illegible] ...లై వాస్తవ్యులగు బ్రాహ్మణపండితులు వివిధవర్ణ ...ములు, జాతులు, వారివారి వర్ణాశ్రమధర్మములు, ...హక్కులు మొదలగువాటిని నిర్ణయించుట కూడ ఆనాటి ...సంఘపరిస్థితు లెట్లుండెనో తెలిసికొనగల్గుచున్నాము. ...విప్రులగు బ్రాహ్మణులు రథకారకులవిషయములు ...నిర్ణయించుటకూడ ఒక ముఖ్యమైన విషయము. ...బ్రాహ్మణులైన స్మృతి, సూత్రకారులు, ధర్మశాస్త్ర ...కర్తలుసృజించిన వర్ణము కాదు రథకారకుల మనికూడ ... ఉదాహరించిన శాసనమువలన దెలియుచున్నది. ...రథకారకులను వేదకాలమందుకూడ గలరు. 'రథకార' ...శబ్దమునకు నిర్వచనము శబ్దకల్పద్రుమమందు ఇట్లున్నది: ...డు కరణీగర్భే మాహిష్యజ్జాతః. యథా వాజస ...నేయసంహితాయాం (3౦. ౬) స్త్రీపరత్వం ప్రమదే ...కుమారీపుత్రం మేధాయై రథకారం ధైర్యాయ ...తక్షాణమ్......"

ఈ విషయ మిట్లు లుండ: పూర్వాంధ్రదేశభాగ ...న కృష్ణా, గోదావరీనదుల మధ్య నున్న ప్రాంత మందు రథకారకులమువార మని చెప్పుకొను విశ్వబ్రాహ్మణులు కలరు. వారు కృష్ణయజుర్వేదమును అధ్యయనముచేయుదురు. వేదము నంతయు అధ్యయనముచేసినవా రీకాలమున గానరారు. వీరిలో కొన్ని పన్నాలు క్రమపాఠముచేసినవారు గలరు. వారు దేవబ్రాహ్మణులకన్న అధికులమని తలంపుకొనుచుందురు. వారును ఆర్య (దేవ)బ్రాహ్మణులవలె ఆపస్తంబగృహ్యసూత్రములనే అనుసరింతురు. విశ్వబ్రాహ్మణపురోహితుడు లభించనపుడు ఆర్యబ్రాహ్మణపురోహితుచే ఆహ్వానించి షోడశకర్మల నాచరింతురు. ఉభయగోదావరీమండలములం దున్న విశ్వబ్రాహ్మణులకు కృష్ణా గుంటూరు జిల్లాలయందున్న విశ్వబ్రాహ్మణుల కున్నంత పలుకుబడి లేదు. రథకారులను విశ్వబ్రాహ్మణులలో పంచాణంవారని కూడ ఒక శాఖవా రున్నారు. వారు కంసాలి, కమ్మర, కంచర, కాసె, వడ్రంగికులముల వారుగా కనబడుచున్నారు. వీరిలో వీరికి భోజనప్రతి భోజనములు, కన్నెల నిచ్చి పుచ్చుకొని వివాహములు చేసుకొనుటలు ఉన్నట్లు కానరావు. వీరిలో కొంతమంది ఆచారవ్యవహారములందు శిష్టులు గాక పోవుటవలన శూద్రులక్రింద పరిగణింపబడుచున్నారు.

ఈవిధముగా ఒక దుస్థితికి వచ్చినది ఈ రథకారకులము. పూర్వము రథకారులు తమ హక్కులు, సంప్రదాయములు నిలువబెట్టుకొనుటకు బ్రిటిషుప్రభుత్వ మేర్పడినతరువాత అచ్చటచ్చట సివిలుకోర్టులందు వ్యాజ్యములు నడిపించినట్లు వినుదుము. రథకారకుల స్థితి చే డీవిధముగా నుండినను, పదునారు వందలసంవత్సరములక్రిందట ఆంధ్రదేశమున, శాలంకాయనమహారాజుల పాలనమున ఎట్లుండెనో, మనకు దొరికిన యీ శాసనమును బట్టి ఊహించుకొనవచ్చును. వేదయుగమునాడే యే మర్యాదలను, హక్కుబాధ్యతలను కలిగియుండిరో, అట్టివాటిచే క్రీ. శ. 3, ౪ శతాబ్దములకాలమున ఆంధ్రదేశమునం దీ రథకారకులము కలిగియుండె ననుటకు మన ప్రస్తుతశాసనము ప్రమాణము.

ఈ దానశాసనమును అమలుజరిపించిన ఆనతి (సంస్కృతము—ఆజ్ఞప్తి) హస్తిసామి యట. శాసనపు చివరభాగమున నున్న వాక్యము సరిగా చదువుటకు వీలు కానందున అది అర్థమగుటలేదు. ఆ హస్తిస్వామి—గజసాహిణి—మహారాజకొలగల భృత్యుడైన హడప్పయని కాబోలు ఆ వాక్యముయొక్క భావము.

[1]శాసనము—మూలము


మొదటిరేకు—రెండవవైపు

౧ విజయ వేంగీ
పురా [।*]
బప్పభట్టారక
౨ [2]పాదపరిగ్గహీ
త స్స మహా
రాజ
౩ సిరి నందివంమ
స్స వచనేన
పి—




రెండవరేకు—మొదటివైపు

౪ డిహగ్గామె ము
త్య దప్ప ము
హా గామె
[3]౫ పవ్వ పము గ్గ
పవ్వాసో గ
పెపన
౬ కులపుత్త[4] భవ
మనుస్సా ఛాణి
తవ్వ [॥+]



రెండవరేకు—రెండవవైపు


౭ ఇహహి అమ్హా
ధమ్మాయుబల
వద్ధ
౮ నత్థం[5] శాలక
మహారాజ
కుమార
౯ ఖందపొత్తస్స
యసత్తి పత్థి
యనం



---


1. వసాద్దకు వచ్చిన రాగిరేకులమీద నున్న పాఠము.
2. ఇక్కడ '౧' అను అంక ఉన్నది.
3. ఇక్కడ '౨' అంక కలదు.
4. కులపుత్త (కులపుత్రుడు); గౌరవకుటుంబమునకు చెందిన యువకుడు.
5. చావుకేవి ప్రాకృతశాసనమందు 'బలవద్ధీయం' అని యున్నది. ఎపిగ్రాఫియా ఇండికా, సం. ౮ పుట ౧౪౩, పంక్తి ౮
6. "మహారాజ" అని వ్రాసి "మహారాజ" అని దిద్దినాడు లేఖకుడు.

మూడవ రేకు— మొదటివైపు




౧౦ ఇచ్ఛ త్తైణ మ
యా ఎతస్స
పాహాను
౧౧ గ్గహసమత్థిప్ప
వావా గోత్తి
చ—।
౧౨ రణతపస్స
జ్ఝాయ2 నిగ
తస్స

మూడవ రేకు— రెండవవైపు



౧౩ అగ్గహారరఖా
కార చాతు
విజ్జస్స
౧౪ ఎవ పిదిహ
గ్గా వెంు అగ్గ
హార ర
౧౫ థ కర విధా
వెనసంపదల్తో
[+ లిఖిస్సయ]

నాల్గవ రేకు— మొదటివైపు



౧౬ అగ్గహార స్స
ఇమెపరిహార
౧౭ విలరావి
[+]అప్ప
వెసం3 అణ
౧౮ మసం4 అలో
నఖాతకం5
అరక్త


1. ఇక్కడ '3' అంకె గలదు. 2. 'జ్ఝా' అను అక్షరమునకును 'య' అక్షరమునకు నడుమ ఏకొ స్వల్ప
ముకాని యక్షరమొకటి వ్రాసి, దానిని లేఖరి చెరిపివేయుటకు ప్రయత్నించినాడు. (3 ఇక్కడ '౪' అంకె
గలదు) 3. అప్పవెసం, అణమసం, అలోనఖాతకం—ఈ మూడుమాటలు నాసికగుహల శాసనములందు అంత్యాను
స్వారము లేకుండ వ్రాయబడియున్నవి. ఇందు మాత్రము హీరహడగల్లిశాసనమం దున్నట్లు అనుస్వారాంతముగా
నున్నవి. ఈవిషయము శాసనకాలమును నిర్ణయించుటకు తోడ్పడును. [4-ఇక్కడ '౬' అంకె ఉన్నది.] 4.
"అణమసం" అనుమాటలోని 'ణ' ను 'ణో' అను అక్షరముగా చదువుటకు వలనుపడదు 'ణో' "ణొద్ధరేత్" అను
మాటలో (పం 32) ఇంకొకమాదిరిగా వ్రాయబడినది. నాసికగుహాశాసనములందు, కొండమువిశాసనమందు "అణొ
మసం", లేక "అణొమసం" అని వ్రాయబడియున్నది. [5 ఇక్కడ '౧౮' అంకె ఉన్నది.] 5. అలోన (భూ

నాల్గవ రేకు — రెండవవైపు

౧౯ సంవిన ఇకం
అ చొ ల్లక
కూరక ఖట్ట

౨౦ గ్గహాణం అ
హారితపం ణ
సాక

౨౧ పుప్ఫళ దు
ద్ధదధి ఘత




ఐదవ రేకు — మొదటివైపు

౨౨ తక్కా గ్గహాణ
మా దికం ఏ
తెహి

ర ౨౩ పరిహారె హి
సెసెహిపి అ

౨౪ లిహిత చు
క్కా లిహి తె
హి సవ్వ—




ఐదవ రేకు — రెండవవైపు

౨౫ జాతి పరిహా
రెహి పరిహా

ట ౨౬ ధ పరిహారా
పె ధ చ
[| +] మొచ

౨౭ ఖు ఏతం సా
సనం అప్ప
మానం



కం) అని హీరహడ గల్లిశాసనములో నున్నది. (ట ఇక్కడ నున్న సాంకేతిక చిహ్నమేదో తెలియరాదు.) 'త' 'ప' క్రింద మారుట ఇందు కానరాదు. ఇది గమనింపదగిన విషయము.]


ఆరవ రేకు — మొదటివైపు

౨౮ శాతవ్యు ణ
శాబ్దం సీలం
బాజ్ఞో
౨౯ తేష్వం ఖు న
సరి త్య ష్వ
జవు జా
౩౦ త్తి [| +]
ధవతిచాత్రి 1




ఆరవ రేకు — రెండవవైపు

౩౧ స్వద త్తమ్వ
రద త్తం వా
యో నృపో
౩౨ నో ద్ధ రద్ధ
రేత్ 3[| +]
జాతే జాతే



ఏడవ రేకు — మొదటివైపు

౩౩ సబితి విష
వ ద్యా లహా
లమ్4
౩౪ హా ల మ్ 6
[| +] బహు
భిర్వ్యా సుధా
దత్తా బహు




1. లేఖరి యిచ్చట కొన్ని మాటలో, అక్షరములో విడిచిపెట్టినాడు.
2. ఇక్కడనున్న సాంకేతిక చిహ్నమేదో అర్థము కాలేదు.
3. 'త్' (తకారపొల్లు) పంక్తిక్రింద, అదిపొల్లు అని తెలియుటకు కావలయు, వ్రాయబడినది.
4. ఇక్కడ '౭' అంకె ఉన్నది.
5. ఇక్కడనున్న సాంకేతికచిహ్నము ఏదో తెలియదు.
౬. మకారపొల్లు, ఈ రెంటు తావులందునుపంక్తిక్రింద వ్రాయబడినది.

ఏడవరేకు—రెండవవైపు



౩౫ భిర్వానుపా
లితం[1 +]
యస్య
౩౬ యస్యయదా
భూమి[2] స్త
స్య తస్య
౩౭ తదా ఫ
[ల +] మ్
—[+]

ఎనిమిదవరేకు—లోవైపు



౩౮ సంవ ౧౦ ౪
వాస్త ౫ దివ
౧ హస్తిపావి
౩౯ ఆణత్తి[3] ।
మహారాజపు
తోళాగల
[4] ౪౦ పుత్తో హద
ప్పగ్గహా నారిక్ష
వరోయను ౬॥

---

1. ఇక్కడ ‘ూ’ అంకె ఉన్నది.

2. ‘భూ’ ‘మి’ అను రెండు అక్షరములకును నడుమ ‘బి’ అని తోచెడు ద్విత్వాక్షర మొకటి వ్రాయబడియున్నది. అది యెందులకు వ్రాయబడెనో తెలియరాకున్నది.

3. “ఆణత్తి” చాళుక్యుల కాలము నాటి “ఆజ్ఞప్తి”ని జ్ఞప్తికి దెచ్చుచున్నది. మైదవోలు ప్రాకృతశాసనమందు ‘అవతి’యని యీ పదముయొక్క మరియొకరూపము గానవచ్చుచున్నది. (ఎపిగ్రాఫియా ఇండికా, సం ౬, పుట ౮౭ పంక్తి ౨౭.

4. ౪౦ వ పంక్తి ఏమియు అర్థము కాలేదు.

12

ఆంధ్రీకరణము

పం. ౧-౩. విజయ వేంగిపురమునుండి, బప్ప భట్టారకపాదారాధనముచే అనుగ్రహింపబడిన సిరి (శ్రీ) నందివంమ (నందివర్మ) మహారాజు వాచా యీ రీతిగా ఆజ్ఞాపించుచున్నాడు.

పం. ౪-౬. పిడిహ గ్రామమునందు రాజాజ్ఞను యథావిధిగా పాలించు ముత్యద ప్రముఖునకును, సర్వ సమగ్రులయిన నియోగులందరికిని, కులపుత్రకులకును భటమనుష్యులకు (కావలిభటులు) మా యాజ్ఞను తెలుపవలయును.

పం. ౭-౧౫. మాకు ధర్మము, ఆయువు, బలము వృద్ధిపొందుటకును, శాలకమహారాజు కుమారఖంద పోతనికి యశము, బలము, సుఖము వృద్ధిపొందుటకును అభిలషించి, క్షేమ శాపానుగ్రహసమర్థుడును, నానా గోత్రచరణతపస్స్వాధ్యాయనిరతుండును అగు అగ్రహారవాస్తవ్యుడును, రథకారకులమువాడైన ఈ వాసు దెజ్జకు (చతుర్వేదికి) రథకారవిధానముగా పిడిహ గ్రామమును అగ్రహారముగా దానముచేసితిమి.

పం. ౧౬-౩౦. ఆ అగ్రహారమునకు ఈ పరిహారములుకూడ నిచ్చినాము. రాజకీయోద్యోగులు, చారులు మొదలయినవా రాయగ్రహారము చొరరాదు. ఏరీతిగను రాజపురుషులు ఆ యగ్రహారమునందు క్షోభ్యము కలిగించుకొనరాదు. రాజపురుషులు ఉప్పు చేసుకొనుటకై యా గ్రామమునుండి చవుటిమట్టిని త్రవ్వుకొనరాదు. రాష్ట్రియులు (అనగా) రక్షకభట శాఖ—పోలీసుఉద్యోగులు, ఆ గ్రామమును జొరరాదు. ఆ అగ్రహారమునుండి రాష్ట్రియులు మొదలయిన నియోగములుగలవారు రాజ్యపాలనకార్యము లందు అవసరమునుబట్టి, వండిన యన్నము, గడ్డలు, కుండలు, సైనికులకు మంచములు మొదలయినవి తెప్పించుకొనరాదు. ఆ యగ్రహారీకులకు కాయగూరలు, విస్తళ్లు, పుల్లెలు, పండ్లు, పెరుగు, పాలు, నేయి, మజ్జిగ మొదలయిన వస్తువులు రాజకీయోద్యోగులకు పొగింపను బాధ్యత లేదు. ఈ పరిహారములే కాక మిగిలిన చిల్లరపరిహారములగూడ నన్నింటితో ఆ అగ్రహారమును దానముచేసితిమి. కావున ఈ వృత్తాంతమును తెలిసికొని నియోగులందరు ఆ అగ్రహారమును సర్వకరపరిహారముగా కాపాడవలయును. ఎవ్వడైనను మా యాజ్ఞ నుల్లంఘించి యగ్రహారీకునకు ఎట్టి బాధనుగాని, పీడనుగాని కలుగజేసినచో వానిని తక్షణము యముడు చంపగలడు. (అనగా రాజ శిక్షకు పాత్రు డగుచున్నాడు.)

పం. ౩౦-౩౬. ఇంక నొక విషయము. తానిచ్చిన దానమునైనను, పరనృపు డిచ్చిన దానము నైనను ఎవడు ఉద్ధరించి పాలించి రక్షింపడో, వాడు జన్మజన్మములందు హాలాహలముకంటె భీకరతరమైన విషము త్రాగుచుండును. అనేకమంది రాజులచేత భూమి దాన మీయబడినది. అనేకమంది నృపులచేత దానములు పాలింపబడినవి. వారివారి ధర్మకార్యము లనుబట్టి ఫలము ననుభవించుచున్నారు.

పం. ౩౭-౪౦. విజయరాజ్యవర్షములు ౧౪ వ యేట వర్షఋతువు ౨ వ పక్షమున, ప్రథమదివసమున యీ దానము చేయబడినది (లేదా లిఖియింపబడినది) హస్తిహ్యాపి (గజసైన్యమునకు వాహిణి కావచ్చును) ఈ శాసనమునకు ఆణత్తి (అజ్ఞప్తి) అనగా అమలులోనికి తెచ్చువాడు. మరియు కొగలమహారాజు పుత్రుడైన హసప్ప శ్రేష్ఠమైన ఈ దానమును కాపాడును.

కవపటి వాక్యమునకు సరిగా నర్థము చెప్పలేక పోతి నను సంశయము గలదు.

[ఈ శాసనమును అన్వయించుటయందు నాకు బ్రహ్మశ్రీ నూరిసుచ్చి కృష్ణమూర్తి ఎం. ఏ. గారు (మద్రాసు గవర్నమెంటు ఆర్ట్సుకాలేజీలో ఆంధ్రమునకు లెక్చరరు) ఎంతో సహాయము చేసిరి. వారియెడల నాకుగల కృతజ్ఞత నిందుమూలముగా తెలుపుకొనుచున్నాను.]

ఉన్మాదం

కుదిరేజాడ్యంకాదా?

శ్రీ వల్లమన్నాటి కుటుంబరావు

వెఱ్ఱి, పిచ్చి, ఉన్మాదం, మనశ్చాంచల్యం— యివన్నీ ఒకేరకం. వెఱ్ఱికి వెయ్యివిధాలని ఒక సామెతకూడా ప్రచారంలో వున్నది. అంటే వెఱ్ఱి పట్టినవాడు అనేకతీరులుగ మాటలాడుతాడని. ఏవిషయానికి యెంత మోతాదు ప్రసంగం అవసరం అనేది వుండదు అవ్యక్తిసంభాషణలో. పిచ్చివాని వాగుడు సంధిప్రలాపంక్రింద జమచేయవచ్చు.

ఇద్దరు వ్యక్తులు యేదో వాదనలోకి దిగుతారు. అందులో ఒకడు మితభాషి. రెండవవాడు అతివాగుడు గాడు. తను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అని పేనుగులాడే రకం. ఆ వాగుడుకు అంతూ పొంతూ, తలా తోకా వుండదు. ఈమాదిరి వ్యక్తి మితభాషికి పిడుగ కనపడతాడు. చివరకు "నీవు యేమి మాటలాడు తున్నావో నీకే తెలుస్తున్నట్లు నాకు తోచుట లేదు. నీవు వట్టి పిచ్చివాడవు" అనేసి లేచిపోతాడు సంభాషణ పెరగనీయకుండాను.

ఒకవ్యక్తిపైన అసహ్యం యేర్పడితే రెండవ వ్యక్తి తన స్నేహితునితో "పోనిద్దూ, వాడొక పిచ్చివెధవ" అంటూ వుండడం మామూలు. మనశ్చాంచల్యంతో సంచరించే మనిషికి సంఘంలో గౌరవస్థానముండదు. అవమానం, తలవంపులూను. ఉన్మాదిని చూస్తే రాక్షసుడుగానో, కుష్ఠురోగిగానో కనపడతాడు. వాడు సంఘానికి తలనొప్పి. ప్రజ వాని మాటలకు, చేష్టలకు, చర్యలకు ఖాతరుచెయ్యరు. పిచ్చి, ఉన్మాదం, వెఱ్ఱి, మనశ్చాంచల్యం యివన్నీ అన్ని జాడ్యాలవలెనే ఒక రుగ్మతగా ప్రజచేత పరిగణింపబడు తూన్నప్పటికీ చికిత్సాప్రయత్నాలుమాత్రం జరగడం లేదు.

ఏరుగ్మతేగాని ముదరనీయరాదు. ప్రారంభంలోనే తగిన శ్రద్ధ, చికిత్స వడిపితే తగ్గకపోదు. అన్ని రుగ్మతలవలెనే ఉన్మాదానికికూడా నిదాన మున్నది. మూలకారణం వెదికి చికిత్స చేస్తే మిగతరుగ్మతలు తగ్గినట్లే ఉన్మాదజాడ్యాన్నిగూడ లొంగుబాటులోనికి తేవచ్చు.

ఉన్మాదరోగం కుదిరేది కాదని అనేకుల భావం. క్షయ, ఉబ్బసం, మధుమేహం మొదలైన అనేకరాజరోగాలకంటె ప్రమాదకరమైనదనీ, దానికి చికిత్సే లేదనీ బహుజనాభిప్రాయం. అన్నిరుగ్మతల లోను మనశ్చాంచల్యరోగం నాగరకరోగం. అన్ని రోగాలూ ప్రత్యక్షరోగాలు. ఉన్మాదరోగం ప్రత్యక్షమూ కావచ్చు, నటనా కావచ్చు. నాగరకం ధనవంతుల సొత్తు. మనశ్చాంచల్యరోగంవలన వారికి చాలా ఉపయోగాలున్నాయి, జైలుప్రాప్తినుండికూడ విముక్తి లభిస్తుంది. ఒక ఘరానామనిషి, లేదా ధనవంతుడు యేదైనా ఒక క్రిమినల్ కేసులో చిక్కుకుని దానినుండి విముక్తికి ఉపాయం తోచనప్పుడు మనశ్చాంచల్యరోగం పెద్దఅండగా ఆదుకుంటుంది. ఈ సందర్భంలో మనశ్చాంచల్యరోగం యీ ప్రత్యేక

...వ్యక్తికి పుట్టినప్పటినుండి వున్నట్లు నిరూపించటానికి ప్రయత్నిస్తారు బంధుకోటి, స్నేహితబృందం ఆ వ్యక్తిని చిక్కులలోనుండి తప్పించటానికి. మనశ్చాంచల్యం అనే అస్త్రాన్ని లేనదీని యెన్నటూ చెయ్యని ...కొన్ని అవకతవక చర్యలు, చేష్టలు ఆ వ్యక్తికి ఆపాదిస్తారు. తమ పార్టీని వ్యాజ్యచిక్కులనుండి తప్పించటానికీ, తను చేపట్టిన కేసు జయంపొందటానికి ...లాయరుసహితం ఒక్కొక్కప్పుడు మనశ్చాంచల్యమనే అస్త్రప్రయోగాన్ని విసరటానికి జంకు కొంతు లేకుండా తయారవుతాడు. మనశ్చాంచల్యరోగమనే నెపమిూద ఒక ప్రమాదకరమైన కేసులోనుండి బయటపడ నుద్యుక్తుడైన వ్యక్తి యొక్క ప్రత్యర్థి ...కీలు వానిని పరీక్షకు పెట్టవలసినదిగా కోరక ...పోవడు. ఆపరీక్షకు తగిన ఫలం పిచ్చిఆసుపత్రి ...క్కటే. కేసులో చిక్కుకొన్న వ్యక్తియొక్క ...లాయరు తన పార్టీకి మనశ్చాంచల్యరోగ మున్న ...టూవుంటే ప్రత్యర్థికక్షీలు అదంతా పుద్ధఅబద్ధ ...మంటూ యిరుపక్షములవకీళ్లు తమకు రావలసిన ఫీజును ...పుచ్చుకుంటారు. కోర్టువ్యాజ్యములలో యీమాదిరి చిక్కులు సహజమని యెల్లరు యెరిగిన విషయమే. ...వరకు ఆ వ్యక్తి "పిచ్చివాడు" క్రింద జమఅవు ...న్నాడు. పిచ్చిఆసుపత్రిలో కూర్చుని బుద్ధిబద్ధిలేని ...ప్రసంగం, వెఱ్ఱిచూపులు పటిస్తుంటే పిచ్చివాడేనని ...నక యేమంటారు!

మనుష్యప్రాణికి చిక్కులు చికాకులు, కష్టాలు ...ష్టాలు తటస్థపడటం సహజం. ఆయాసమయాలలో ...చ్చి యెక్కొట్టున్నది అది ప్రతి మనుష్యప్రాణి ...నుకుంటూవుండడం మామూలు. స్త్రీలో యిది మరీ ...హెచ్చు. స్త్రీ రజస్వలఅయినవెనుక, గర్భిణిగ నున్న ...డు, రజోదర్శనము నిలచిపోవునపుడు, అనగా ...యూగ్లాండ్సుకు సంబంధించిన మార్పు తటస్థించు ...పుడు కొన్నివికారములు యేర్పడుచున్నవి. ఈ గ్లాం...డ్సులో మార్పు తీవ్రతరమైనకొలది ఆవికారాలు అంత తీవ్రతరమై మనసు చాంచల్యం చెందుచున్నది. ఒక ...డు ఒక డాక్టరుకు టెలిఫోను వచ్చింది. అది ఒక తల్లి చేసింది. తన బిడ్డ అపాయకరస్థితిలో వున్న దనీ, డాక్టరును నిలుచున్నపాటున బయలుదేరి రమ్మనమనీ చెప్పింది. ఆ డాక్టరు ఆమెయింటికి రాగానే "డాక్టరు, డాక్టరు, వచ్చారా, వచ్చారా" అంటూ ఆదుర్దాతో ఆయన్నే కౌగలించుకున్నది. "ఏమిటి విశేషం" అన్నాడు ఆయన. తనబిడ్డ ప్రమాదస్థితిలో వున్నదని అప్పటికిగాని ఆమె చెప్పలేకపోయింది.

కొందరు షేరుబ్రోకరువ్యాపారం చేస్తారు. ఈ వ్యాపారంలో కంపెనీ షేర్లు కొనడం, లాభానికి అమ్మడం ప్రభావం. లాభమూ రావచ్చు, నష్టమూ రావచ్చు. ఇలాగే దూది, బంగారం, వెండి వస్త్రాలు కూడ. ఈ వ్యాపారాలు చేసే నష్టపడినవ్యక్తులు అనేకులు "వాకు ఆహారం సహించదు, నిద్రరాదు, మనసు పారదు, ఏమిటో చెప్పరాని వికారం, బలహీనత యేర్పడింది" అంటూ డాక్టరుదగ్గరకు పరుగులెత్తెదరు. ఇలాగే డాక్టర్ల చెంతకు తరుచు అనేకమందివ్యక్తులు భయముతో, పిచ్చియెత్తేటట్టున్నదనో వస్తూవుండటం సహజం.

ఇదంతా చూస్తే పిచ్చి అంటే యెలా వుంటుంది, యెలా యేర్పడుతుంది, పిచ్చి లేనివాడంటూ లేడే ఒకవ్యక్తికూడా అనే అనేకసందేహాలు తయారవుతున్నాయి. నిబ్బరంతో కూడినవాళ్ళు, సమస్తం యెరిగినవాళ్లు తమ వాక్యములో పిచ్చి, ఉన్మాదం, వెఱ్ఱి, మనశ్చాంచల్యం అనే పదాలను కుడిచివేసుకుంటారు. సందేహాలున్న వ్యక్తులు వెంటనే ఏవిధమైనజాప్యం లేకుండా తగిన డాక్టరుదగ్గరకు సలహా నిమిత్తం పోతారు.

ఆదుర్దా, ఆవేశాలు మనసును మార్చివేస్తాయా? కష్టాలు నష్టాలు, చిక్కులు చికాకులు, మరణాలు మనిషిని వెఱ్ఱివానిగ చేస్తాయా? మనిషి బ్రతుకుకు నిబ్బరమైన మనసు అవసరం. మనసు అంటూ మరొకటి యిక్కడ క్రొత్తగ వచ్చినది. ఈ మనసే అన్నిటికి కారణమైయుండవలె. మనసు అంటే యేమిటో విచారిద్దాం. ఇప్పుడు రెండు ప్రధానఅంశములు యెదురగుచున్నవి. ఒకటి మనసుఅంటే యేమిటి? రెండవది మనసుకు, పిచ్చితనానికి సంబంధ మేమిటి?

ప్రథమంలో మనసు అనేదేమిటో విచారణ చేదాం. ఈ విచారణకు కావలసిన ప్రధానపరికరం మనుజదేహశాస్త్రం. మనుష్యదేహంలో మనసు అనేది బహుప్రధానమైనది. ఇది శిరసును ఆధారపరచుకుని వుంటుంది. అనేక జీవాణువులతో కూడిన ఒక ముద్ద యిది. దీనిని తేనెపట్టువలె వుంటుందని చెబితే సరిపోతుంది. ప్రతి జీవాణువు ఒక్కొక్క నరమును ఆధారం చేసుకుని వుంటుంది. ఇంగ్లీషులో వీటిని *Association tracts* అంటారు.

మనసు అనేదానికి ఆధారం చైతన్యవంతమైన నరములు. ఈ నరములకు జన్మస్థానం మనసు. మనసు చే మెదడు అనదగును. ఈ నరములు తిరిగి క్రిందను వెన్నెముకలో కలియుచున్నవి. వెన్నెముకను తంతికి పోల్చవచ్చును. ఈ తంతి అనేకనరములతో తయారైనట్లు ఊహించవచ్చును. ఈ వెన్నెముక అనే తంతి మార్గంద్వారా వార్తలు మనసును చేరుచున్నవి. నరములు వెన్నెముక అనే తంతినుండా దేహాద్యంతము వ్యాపించి యున్నవి. ఒక్కసుంచెకాయమినహా తతిమ్మా దేహమంతా ప్రపంచంలో టెలిగ్రాం తీగెలమాదిరి నరములు దేహాద్యంతం ఆవరించి అవి సేకరించిన వార్తలను యెప్పటికప్పుడు మనసుకు అందజేస్తున్నవి.

ఈవిధముగ దేహముయొక్క అన్ని భాగములను ఆవరించియున్న కమ్యూనికేటర్సు అనబడు నరములు యెంత శక్తివంతములైనవో యింతవరకు యే శాస్త్రకారుడును నిరూపించలేదు. హిందూదేశమునుండి పదివేలమైళ్లదూరాన గల అమెరికాలో ఒక మానవునితో మాట్లడానికి టెలిఫోనులో మాటలాడగల శక్తివంతమైన పరికరములలో యిమిడియున్న శక్తికంటె యెన్నిరెట్లు అధికమో కూడ ఊహించలేము. ప్రపంచంలో అన్నిప్రాంతాలనుండి వార్తలు బహులుదేర పత్రికాకార్యాలయము చేరునట్లు నరముల కొసలు శరీరభాగములలో బహు అప్రమత్తత కలిగి మనసు అనే పత్రికాకార్యాలయానికి అతి భక్తిశ్రద్ధలతో ఊహకు అందని వేగాన వార్తలను అందించును.

ఉదాహరణకు—వ్రేలుకొస కాలితే అక్కడ వుంటేనరం వెలుసుండా వ్రేలుకొస కాలిన వర్తమానాన్ని మనసుకు అందిస్తున్నది. వ్రేలిలో చైతన్యం లేనిపక్షంలో వ్యక్తికి తెలియకుండానే ఉడికి, మాడి, మసి కాగలదు ఆ నిప్పులో. ఒక పక్షవాతరోగికి పక్షవాతం యేర్పడిన భాగంలో వేడినీటిసీసాను తాకిస్తే తెలుస్తున్నది చైతన్యమున్నదీ లేనిదీ ఆ భాగంలో.

దంతాలలో సహితం శక్తివంతములైన నరములున్నవి. దంతాలలో యేదైనా బాధ సంభవిస్తే దంతవైద్యునిదగ్గరకు పరుగెత్తేది అందుకే. ఏరోగంగాని, యే ప్రమాదంగాని యీ అతివేగప్రసారంతో కూడిన నరములమూలంగా మనసుకు ఆ బాధ వ్యక్తము చేయబడుచున్నది. ఈ కారణంచేతనే మనోవేగాన్ని మించినది మరొక వేగం లేదన్నారు.

మనసుకు మరొక గొప్ప లక్షణమున్నది. మనసుకు అమరిన జ్ఞాపకశక్తి వర్ణనాతీతము. మనసుకు నరములుండా చేరిన వర్తమానములను స్ఫుటంగా రికార్డు చేసికొనగల శక్తి కలదు. ఆ శక్తినే *Remember*, లేక జ్ఞాపకశక్తి అనదగును. అందువల్లనే చిన్నవయసునగాని, పెద్దవయస్సుగాని ఒకసారి వ్రేలు కాలితేకాని తిరిగి మంటజోలికిపోరు. నిప్పు బహుప్రమాదకరమైన వస్తువు. దానిచెంతకు పోజనదు అని మనసులోని రికార్డరు ఆయిచ్ఛ జనించినపుడంతా హెచ్చరికను యిస్తూ వుంటుంది. మనసులోని జీవాణువుల కూడిక సచలన చిత్రపుచుట్టకు పోల్చవచ్చును. వెయ్యిఅడుగుల చలనచిత్రపుచుట్టలో ప్రతి అంగుళమునకు ఒక్క చిత్రము రికార్డు అయినట్టే మనిషియొక్క ప్రతి అనుభవము కేంద్రస్థానమైన మనసులో రికార్డు అగుచున్నది. అనేక అంగుళముల చిత్రములు కలిపినవేగాని పూర్తిచిత్రం కానట్లు జీవాణువుల కూడికలో కూడ వివరించుటకు అలవికాని సమరసభావము యిముడ్చబడినది.

ఈ పొందిక, కూడిక, సమరసభావము, సహకారం వలన మానవదేహంలో యే మూల, యే ఆపద, యే కష్టం, యే అనుభవం తటస్థపడినను మనః కేంద్రమునకు చేరుతున్నది. చేరినంతమాత్రాన, రికార్డు అయినంతమాత్రాన తీరిపోలేదు. ఆ అనుభవమునుగురించి

మనసులోని జీవాణువుల సమూహమంతా కూడి సభచేసి వెనుకటి రికార్డులుగూడ పరిశీలించి తగినరుపాయాన్ని సూచిస్తున్నాయి. రాత్రి నిద్రలో మంచంపైని చీకట్లో నల్లి కుట్టినప్పటికే లేపి హెచ్చరికయిస్తూన్నది. రోడ్డు పైన నడుస్తుంటగా బొటనవ్రేలికి దెబ్బ తలిగితే వెంటనే చేతులు అక్కడకు పోయి అదిమి పట్టుకుంటున్నాయి. వ్రేలు కోసుకుపోతే నెత్తురు ప్రవహించకుండా అదిమి పట్టుకోబడుతున్నది. తలకు దెబ్బ తగిలి బొప్పికట్టినా అంతే. ఇదంతా మనసు అనే కేంద్రంనుండి వచ్చే హెచ్చరికలే. కోర్టులలో కేసులు తీర్పు చెప్పబడినట్లే యీ ఉపాయాలు కూడ. దానినే జడ్జిమెంటు అంటారు. ఆ జడ్జిమెంటు, తీర్పు, వివేచన సరిగ లేక పోయినపక్షంలో! కోసుకుపోయిన వ్రేలువెంట రక్తం కారుతూ నేవుంటుంది.

మరొక ఉదాహరణ: ఒక బిడ్డకు రబ్బరుబంతి నిద్దాం. దీని పేరు బంతి అనేది రికార్డు చేసుకుంటుంది ఆ బిడ్డమనసులోని ఒక జీవాణువు. వేరొక జీవాణువు బంతి గుండ్రముగనుండును అనుదానిని రికార్డు చేసుకుంటుంది. మరొకటి బంతి మెత్తగ నుండును అనుదానిని, వేరొకటి బంతి యెగురును అను విషయమును రికార్డుచేసుకుంటాయి. మరి కొన్నాళ్లకు అదే బిడ్డకు బంతి కనపడిన పూర్వానుభవసహాయమున గుండ్రతనం, మెత్తదనం, యెగురుడు లక్షణం, అది బంతి అనేవిషయం క్షణంలో తలపుకు వస్తూన్నది.

అప్పుడప్పుడే జనించిన బిడ్డసంగతి చూదాం. క్రిందటి క్షణం యీ ప్రపంచమును యెరుగదు. మాతృగర్భగోళంలో నున్నది. ఇప్పుడు భూపతనమైన దగుట అనుభవములు అనేవి యేమీ లేవు. బిడ్డ పెరుగుకొలది పరిసరములగల వస్తుసామగ్రిని చూచుట సంభవించును. చెట్లు, చేమలు, జనము, వెలుగు, చీకటి, పాలసీసా మొదలయిన సామగ్రిని మనసునందలి ఒక్కొక్క జీవాణువు తమతమనిర్ణయం ప్రకారం రికార్డు చేసికొనుట ప్రారంభమగుచున్నది. అంటే ఒక బిడ్డ పుట్టగానే ఆ బిడ్డపేరులో ఫైలు పుట్టింది. ఒక ఉద్యోగి యొక్క సర్వీసు రిజష్టరులో అతని మంచిచెడుగులు నమోదు కాబడినట్లే బిడ్డ చూసినదంతా జీవాణువులు రికార్డు చేసుకుంటున్నవి. ఇప్పుడు చూచుటకు మాత్రమే వీలుగల బిడ్డ పెరుగుకొలది అవస్తువులు తాకినందువలన గుణములు కూడ రికార్డు అగుచున్నవి. క్రమేపి వేడి, శీతలము, మెత్తన, గట్టి, బాధ అనునవి అనుభవించి రికార్డు కాబడుచున్నవి. ఇంక కొన్నాళ్లకు శబ్దము, రుచి, వాసన మొదలగునవి రికార్డుఅగుచున్నవి. దీనినిబట్టి మనసు కేంద్రనిలయమనీ, ఆ కేంద్రమునకు దేహాద్యంతం అమరిన ప్రసారతంత్రు లనదగు నరముల ద్వారా వార్తల సేకరించి రికార్డుచేసికొని తీర్పు చెప్పవనియు తెలియుచున్నది.

రైల్వేఉద్యోగులలో ముఖ్యంగా కంటిచూపు పరీక్ష జరుగుతుంది. సరియైన రంగును గుర్తించ లేక పోతే ఉద్యోగం లభించదు. కంటిలోపమున్న వ్యక్తిని కలర్ బ్లైండు అంటారు. ఎరుపురంగు ప్రపంచములో వున్నను అట్టివ్యక్తికి ఆ రంగు కనపడదు. ఎఱుపురంగు కల దనునది యితఃపూర్వమే రికార్డు అయివున్నది. ఎరుపురంగు యిప్పుడు కనుపడక పోవడం కూడా రికార్డు కాబడుచున్నది.

కాలమానమును యెట్లు కనుగొనుచున్నాము? గడియారము చూచుటవలన, లేదా సూర్యుని గమనమును బట్టి, ఋతువులు యెట్లు తెలియుచున్నవి? శీతోష్ణముల తాకిడి, మంచు, పచ్చని ఆకులు మొదలైన వాటివలన. ఒకానొక మనిషికి పంచేంద్రియములు పనిచెయ్యవను కొందము. అతడు చూడలేడు, వినలేడు; రుచి తెలియదు; గిల్లినను కోసినను తెలియదు. అతడు సజీవుడు గనే వున్నాడు. అతడు రాత్రి, పగలు, శీతోష్ణములు మొదలైనవి గ్రహింపలేడు. వీటిని తెలుసుకొనుటకు మనుష్యదేహంలో భిన్నభిన్న అవయవములు అమరియున్నవి. ఈ అవయవములన్నియు సర్వస్వతంత్రములు. ఇవి మనసుయొక్క స్వాధీనమున లేవు. కంటికి బాధ లటపైతే కంటిని అనుసరించిన జీవతంతువులు ఆ సమాచారమును కేంద్రమునకు అందిచ్చుచున్నవి గాని కన్ను కాదు.

ఇప్పుడు మనసు అనగా దేహసర్వస్వము అని తేలినది. దేహాద్యంతము క్రమశిక్షణ వుంటేనే మనిషికి

పవర్ ఆఫ్ జడ్జిమెంటు, అనగా యోచనా నైపుణ్యం వుంటుంది.

ఒక షేరు వ్యాపారం చేసేవాడు ఉంటాడను కొందాం. అతని పని మరొక వ్యక్తికి షేర్లు అమ్మకమే. కొనదలచినవానికి మొదటివాడు చెప్పేదంతా వెనుకటి షేర్లుకొనగోలు అనుభవముచే గుణించి లాభసాటిగ తోస్తనే కొంటున్నాడు. వేరొకడు లాభసాటి బేరం కాదని తోసివేస్తాడు. ఈ యిద్దరువ్యక్తులలో పూర్వానుభవములు ఆ సమయమున జ్ఞప్తికి వచ్చి తగు తీర్పు, తగుయోచనను ప్రసాదించుచున్నవి.

ఇచ్చట మరొక ముఖ్యవిషయము. ఏ విషయం గాని ప్రథమంలో అనుభవము తామరాకుపై నీటివలె మాత్రమే రికార్డు అగును. వయసు పైనబడుతున్న కొలది, అనుభవము హెచ్చినకొలది అది ఒక స్పష్ట రూపము చెందును. వయసైన కుక్కకు కొత్తఆటలు నేర్పుట కష్టము. చిన్నవయసుఅనుభవములే, చిన్న వయసుభావములే వయసుపోనుపోను యోచనకు తావును కల్పిస్తున్నవి. ఏ కారణంచేతగాని ఒక మనిషి వృత్తిని మార్చుకొనవలసివస్తే ఆ కొత్తవృత్తి చికాకు పెడుతుంది. పాతవలె కొత్త సులభముగ తలలో దూరదు. కారణం అనుభవములేమి. దీనిని అనుస రించి మనిషి బహు చిన్నవయసునుండి చేతికి చిక్కిన, కంటికి కనుపడిన, అనుభవించినదానినెల్ల రికార్డు చేసి కొనదగు నిబ్బరమైనమనసు కలిగియుండవలెను. నిబ్బర మైనమనసుగల మనిషికి వయసుపెరుగుకొలది పూర్వాను భవములు యెంతో సహాయకారి కాగలవు. అదే జ్ఞాపక శక్తి, అదే మనోజ్ఞానము. ప్రస్తుతమునమాత్రమే తల పెట్టు కొందరు వ్యక్తులు యేదేని నూతనవిషయం వచ్చి నప్పుడు తమకు దానితో పనియేమి అనుకొందురు. అప్పటి నిర్లక్ష్యమునకు తగిన జరిమానాను ముందెప్పు డైన చెల్లింపవలసివచ్చుచున్నది. దేనినీ వదలరాదు. అన్ని విషయములు రికార్డుచేసికొనుటకైన స్థల మున్నది మనసులో. మనిషి బ్రతుకు తెరువుకు మనోబలముయొక్క ఆవశ్యకత యెంతేని కలదు. మనోబలము, మనశ్శక్తి యెట్టిదో తెలిసినపిమ్మట ఆ బలము, ఆ శక్తిలేని వ్యక్తి యెట్లు వ్యవహరించునో విచారింతము.

వైద్యశాస్త్రరీత్యా అదొకరుగ్మత. దీనివలన యోచనాశక్తి తగ్గుతుంది. జ్ఞాపకశక్తి లోపిస్తుంది. మనోమాంద్యం యేర్పడుతుంది. మనసు కేంద్రమనీ, దేహాద్యంతం ఆవరించిన జీవాణువులు తంతులద్వారా కేంద్రమునకు వార్తలు సరఫరాచేయుననీ పైన తెలియ నైనది. విద్యుచ్ఛక్తి తయారయ్యేచోటు పాడైపోయి నపుడు విద్యుచ్ఛక్తి సహాయంవలన సరఫరాఅయ్యే దీపాలు, ఫ్యాక్టరీలు, నీరు బందుఅయినట్లు మనఃకేం ద్రమే చెడిపోతే జరిగేదేమిటి? అంతా మ[illegible]ం, అంతా అయోమయం. విద్యుచ్ఛక్తికేంద్రం దెబ్బతింటే దీపాలులేక కిరసనాయిలుకొరకు, లాంతర్లకొరకు ఏ విధంగా తంటాలుపడెదరో మనఃకేంద్రానికే రుగ్మత యేర్పడితే పూర్వానుభవములు స్మరణకు రాక అసహజ చేష్టలు చేయుదురు.

మనఃకేంద్రంలో రుగ్మత యేర్పడినది. మనసుకు సంబంధించిన ప్రదేశంలో యేకారణంచేతగాని యేవేని క్రిములు ప్రవేశించి పెరిగి స్థిరస్థావరం యేర్ప రచుకొనవచ్చు. మనోమాంద్యం యేర్పడుతున్నది. జీవాణువులుమూలలనుండి తంతులద్వారా వార్తలు పోతూనేవుంటాయి. రికార్డింగుమెషీను చెడిపోయిన సంగతి తంతులకు తెలియనే తెలియదు. అనగా కేంద్రంలో లోపం వచ్చినను తతిమ్మానిలయములు వాటివాటి ప్రసారం మానవు. మనసులో చేరిన క్రిములు క్రమేపి ఆ కేంద్రస్థానంలో అమరిన తంతిసమూహ మునకుగూడ ప్రాకకమానవు. అప్పుడే చంచలత యేర్ప డును. వ్రేలు కాలిన ఘట్టమును రికార్డుచేసుకున్న జీవాణువు చంచలతచెందినపక్షమున కంటియెదుట నిప్పు లేకున్నను, వ్రేలు కాలకపోయినను భయోత్పా తము సంభవించును. భయోత్పాతమువలన కాలినట్లే బాధపడును. ఎదుట లేని వస్తువులను చూచుచున్నట్లు ప్రసంగించును. లేని శబ్దములను వినుచున్నటుల చెప్పును. ఇది యెట్లు?

తల్లి అవసానదశయందు ప్రలాపించి చనిపోయి నది. ఈఘట్టమునంతను ఒక అణువు రికార్డుచేసికొని వుంటుంది యెన్నడో కొన్ని సంవత్సరాలక్రితం. ఆ ప్రత్యేకఅణువును క్రిములు ఆవేశించి ప్రకోపం చెందిన

రణాన అమెప్రలాపము, మరణవేదన సహాయులను
లమూలముగ స్ఫురణకువచ్చుచున్నది. ఆతడు ఆ
దర్భాన తన తల్లిని చూచుచున్నట్లు, ఆమె ప్రలా
ము వినుచున్నట్లు ప్రవర్తించును. ఇదే వెర్రి.

మనశ్చాంచల్యరోగుల ప్రసంగం, చేతలు
ప్పుడో నడచిన అనుభవములను ఆధారంచేసికొని
ంటున్నాయి. ప్రత్యక్షానుభవముతో యెంతమాత్రం
వుండుటలేదు. అప్పుడు ఆరోగికి తోచునది
యును. తలపుకువచ్చినటుల వాగును. వివేచనాశక్తి
ంతి చెందును.

మరికొంచెం లోతుకు పోదాం. ఏదోఒక జీవా
వునివుయమైనమాత్రమే పైన పరిశీలింపబడినది.
ాణువులసమూహము నే క్రిములు అనంతంగా దండాడి
 వాటివాటి కేర్పడిన సంబంధము, సహకారమే
ిపోగలదు. అప్పుడు చూపులో వెర్రితన మేర్ప
ను. భయ ముదయించును. యోచనాశక్తి యింకను
ంతి చెందును. ఒకనికి షేరువ్యాపారంలో మంచి
భవ మున్నది మనః క్షేం ద్ర మందలి జీవాణువు
ూహం క్రిమిదాడివలన చెడిపోతే బుద్ధి పారదు.
రబొట్లు ఒనర్చును. ఒకప్పుడు జీవపంతములుగ నున్న
ాణువులు రుగ్మత కారణంగా శిథిలమైనచో
ర్వానుభవములు అసలు జ్ఞాపకమునకే రావు.

సెనైల్ డిమెన్షియా అనేది మనశ్చాంచల్య
గాలలో ఒకరకం. ఇది సహజంగా వయసుముదిరిన
క యేర్పడుతుంది. మెదడుకు సంబంధించిన
్ని రక్తనాళములు మృదుత్వము తప్పి గట్టిపడును.
ం పారవలసిన ప్రమాణమున పారదు. అప్పు డవి
తన్యం తప్పి మొద్దుబారిపోగలవు. అట్టి రోగికి
వ్యవహారంలో యెంతో పూర్ణానుభవ మున్నను
్కరకు రాదు. ప్రపంచంలో సందర్భశుద్ధి వుండదు.
ంగమంతా తప్పులతడక.

ఒకవ్యక్తి వున్నాడు. బహువ్యాపకుడు. విచి
గా మాటలాడేవాడు. తనంత తెలివిగలవాడు
ంచంలో లేనట్లు అనుకునేవాడు. దేశసౌభాగ్య
తా తన భుజస్కంధములపైననే గలదని భావించు
డు. ప్రతిరోజు వార్తాపత్రికలు అతిశ్రద్ధగ పరిశీ
లిస్తాడు. అనుదినం బయలువడలే అనేక నూతనసమస్య
లను పరిష్కరించటానికి పథకాలు యోచిస్తాడు.
అవన్నీ వ్రాస్తాడు. వేలకొలది అచ్చువేయిస్తాడు.
వీటన్నిటిని రాజ్యాంగనేతలకు పోస్టుమూలంగా పంపి
తాను సూచించినప్రకారం అనుసరించమనీ, తనను
గుణంగా ఓటు నిమ్మని సలహో, హెచ్చరిక యిస్తాడు.
రాజ్యాంగంలో ఆ వ్యక్తికి ఏవిధమైనస్థానం, ఏవిధ
మైన సలుకుబడీ లేదు. ఎంతమంది స్నేహితులు, బంధు
వులు అతనిచర్యలు వెర్రిచేష్టలని చెప్పినా వాళ్లనే వెర్రి
వాళ్ల క్రింద జమచేసి వాదిస్తాడు. ఇతరులంతా హేళన
చేస్తున్నారంటే 'వేడిశారుదే' అంటాడు. తను రాజ్యాం
గానికి సలహాలను యియ్యతను ప్రతిభాశాలి నని తలు
స్తాడు. ఈ వ్యక్తికి యిదొక పిచ్చి. మెదడు, జీవాణు
వుల సమూహం క్రమరీతిని వుంటే యీ వ్యక్తి యింత
వెర్రిగా ప్రవర్తించడు. మెదడులోని అణువులలో
ఐక్యత, సహకరణస్వభావం తగ్గటే యిందుకు
కారణం.

మరికొన్ని సందర్భాలలో మెదడులో ఒకభాగం
మాత్రమే రుగ్మతకు గురి కాగలదు. అట్టి రోగులలో
యేదో లోప మున్నను మిగతకార్యకలాపములలో
యేలోటూ వుండదు. ఇట్టి బాధ్యమేగల ఒక నటుడు
ఉండేవాడు. ఈ రోగికి తన అన్న అంటే పరమ
అసహ్యం. అన్నను చంపివెయ్యవలె నని ఉద్దేశ్యం.

ఆ అన్న అప్రాంతాల యెక్కడా కనపడడు.
ఎక్కడో దూరదేశంలో వున్నాడు. అయినను తన
యెదుట నిలుచుని మాటలాడుచున్నట్లే, తనను చంప
వచ్చినట్లే, అందుకు అతడు తలుపల కిటికీక్రింద
పొంచియున్నట్లే భావిస్తాడు. ఇంతవరకే యీ వ్యక్తి
వెర్రి. మిగతవ్యాసంగమంతా సజావుగా వుంటుంది.
చక్కగా భుజిస్తాడు, తీరుగ కాపురంచేస్తాడు.
"ఎవ్వరు లేరురా, ఏమిట్రా ఆ కేకలు" అని యెవ్వ
రైనా అంటే "అవును, నాకు తెలుసు. తలుపు తెరచి
కిటికీక్రింద చూచినా లేడు అన్నయ్య. అయినా
వాడు మాటలాడుతున్నట్టూ, నన్ను చంపవచ్చినట్టూ
యేదో భావం, యేదో భయం" అంటాడు. ఈ రోగికి
మెదడులో ఒకభాగంమాత్రమే రుగ్మత.

పిచ్చి అనునది ఒకరోగం. ఇతరజాడ్యముల వంటిదే యిదిగూడ. ఇది మెదడుకు సంబంధించిన రుగ్మత. కోర్టుకచేరీలలో వాదింపబడు వెర్రివంటిది కాదు యిది. కోర్టుకచేరీలకు యెక్కినది సంపూర్ణంగా కాకున్నను కొంతవరకు నటన. కోర్టుకచేరీలలో వాదింపబడు పిచ్చికిన్నీ, వైద్యశాస్త్రరీత్యా ఉన్మాదానికీ యెంతో వ్యత్యాసము కలదు. ఒకడు తన ఆస్తిని ధారాదత్తముచేస్తున్నాడు అని యెంచుదాము. క్రమమైన వారసులు ఆ ధారాదత్తము (*will*) ను అంగీకరించక విల్లు వ్రాసిన వ్యక్తి మనశ్చాంచల్యరోగము వల్ల అట్లొనర్చెనని వాదింతురు. మరొకవ్యక్తి తానొనర్చు కార్యకలాపములలోని లోతు తెలియక దూరదృష్టి లేక ఒనర్చును. ఈ సందర్భములో తప్పు, ఒప్పులు తెలియకపోవుటే. తప్పొప్పులు తెలియక పోవుటకు, మనశ్చాంచల్యమునకు బహువ్యత్యాసము కలదు. మనశ్చాంచల్యమునకు వైకల్యము హెచ్చు. న్యాయశాస్త్రరీత్యా ఒకవ్యక్తి పిచ్చివాడు. అదే పిచ్చివాడు వైద్యశాస్త్రరీత్యా ఒకరోగి. పిచ్చి, ఉన్మాదం యెలా సంభవిస్తున్నవి అనేది ప్రధానాంశం.

భయము, చికాకు, అదుర్దా, కష్టనష్టాలు ఉన్మాదాన్ని కలిగించలేవు. మానవదేహంలో అడ్రినలిన్ అనే ఒకగ్లాండు కలదు. ఇయ్యది రుగ్మతకు గురిఅయితే యోచనాశక్తి లోపిస్తుంది. మెదడుకు పోయే తంతివార్తలకు తగు సలహో, సమాధానం రాదు. అయితే యిది తాత్కాలికంగానే. భయం, చికాకులు స్థిరమైనవి కావు. క్రమేపి తగ్గిపోవునవి. అలా తగ్గిపోవునప్పుడు వ్యక్తి తిరిగి మామూలు ఆరోగ్యవంతుడు కాగలుగుటలో సందేహం అవంతకూడ వుండదు.

స్త్రీలలో ఋతుమార్పులవల్ల సహజంగా సంభవించే వికారములు యీ జాతికి చెందినవే. వ్యక్తిలోని నరములసముదాయమంతా మోటారులోని స్ప్రింగులు వలె విచిత్రంగా మనిషిలోని గ్లాండుసిస్టం అదుపులో వుంటున్నాయి. వయసు ముదురుటచేతగాని, మరే కారణంవలనగాని యేదేని ప్రత్యేకగ్లాండు రుగ్మతకు గురి అయినచో దేహారోగ్యం కుంటువడుతుంది. అప్పుడే నరముల బలహీనత, ఉష్ణాధిక్యత, పైత్యప్రకోపం మొదలైనవి తటస్థించుచున్నవి. వీర్యపటుత్వము తప్పి దేహం నిర్వీర్యతకు చెందుచున్నప్పుడు యిది సహజం.

ఇవన్నీ స్ప్రింగులు లేని యింజనువలె తాత్కాలికములు. బహిష్టు నిలుచుసమయమున స్త్రీలకు ఉన్మాదం తటస్థించుటలేదు. మనిషిలో యేర్పడు మార్పులు త్వరలో కుదురుపాటుకు రాగానే సమస్తవిధ తాత్కాలికవికారములూ అణగిపోవుచున్నవి. వికారములు తగ్గిపోగానే మెదడు, యోచనాశక్తి సక్రమంగా వుంటున్నాయి.

పిచ్చిలో అనేకరకాలున్నాయి. కొందరకు పిచ్చి తెరలు తెరలుగా వస్తుంది. ఆ వ్యక్తులు కొంత కాలం మందమతులుగాను, చికాకుగాను, విచారగ్రస్తంగాను వుందురు.

పెరానియా అనేది మరొకరకం పిచ్చి. ఈ వ్యక్తులు భయగ్రస్తులుగ నుందురు. ఎవరో తమను చంపప్రయత్నిస్తున్నట్లు భయమును అగుపరచెదరు. ఇది బహుఅపాయకరమైనది. వ్యక్తికేగాక, తోటివారికికూడ. తమ ప్రత్యర్థిని ఊహించుకుని లేనిబాధ అనుభవిస్తారు. జనక ఉదాహరణకు తీసికొనబడిన నటుడు యీజాతిరోగమునకు చెందినవాడే.

డిమెన్షియాప్రెకాక్స్ అనేది మరొకరకం. ఇది చిన్నవయసులోనే యేర్పడుతుంది.

పారెసిస్ అనేది మరొకటి. ఇది సవాయి జాడ్యం జీర్ణించుటవలన సంభవిస్తుంది.

పై నాలుగింటిలో మొదటి మూడూ యిటీవలి వరకు బోధపరచుకొన ప్రయత్నించలేదు యెవ్వరూ. ఇటీవల జరుగుతూవచ్చిన శాస్త్రపరిశోధనల ఫలితంగా యిట్టి జాడ్యములు సహజంగా దంతములు, టాన్సిల్సులో జనించునని కనుగొనబడినది. దంతభాగములో పుట్టిన ఒకక్రిమి రక్తనాళములలోనికి చొచ్చి క్రమేపి మెదడుభాగం ప్రవేశించి అక్కడ స్థావర మేర్పరచుకొని తన పనిని అది సాగించును.

పిచ్చిని కుదర్చగల నేర్పు యిటీవల ప్రాబల్యం …దినది. వెనుకటిరోజులలోవలె అలక్ష్యభావంతో …డబడుటలేదు. ఫలాని వ్యక్తికి పిచ్చి అనగానే …మందు నిమ్మకాయలు జ్ఞాపకమునకు వచ్చేవి …లమంది వైద్యులకు. నిమ్మకాయరసంతో మెదడును …న సాగించేవారు. రోగియొక్క బంధువుల తృప్తి …కు యేవోమందులు మెక్కించేవారు. ఏ వైద్యుడు … పిచ్చికి కారణ మేమిటో విచారించిన పాపాన …యెరుగరు. మూలమెరిగి చికిత్సకు ఉపక్రమిస్తే …కూడా కుదర్చనగును. కాని మనవ్యమనోవిజ్ఞా… చాల అవసరం. సుఖజాడ్యాలవలన సంభవించే …ని మెట్టమెుదటలోనే కుదర్చవచ్చు. పెరెసిస్ …లజే పిచ్చికి ఆధునికవైద్యశాస్త్రం చాలా సహాయ…తంగా వున్నది. అనేకమందిరోగులు పూర్ణచికి…పొందినట్లు దాఖలాలున్నవి.

ఏచికిత్సఅయినా వ్యాధి ముదరకముందే ప్రారం…వసం సబబు. పూర్తిగా శిథిలమైన భవనమును … నిలబెట్టుట యెంత కష్టమో యిదికూడ అంతే. …్మాదచికిత్సకు ముఖ్యంగా కారణము నరయుట, …లక్షణమైన చికిత్స ప్రారంభించుట ఉచితం. సుఖ…్యం, ముఖ్యంగా సవాయి, వ్యక్తికి తెలియకుండానే …క్రమించు శక్తివంతమైనది. నాగరకం బలిసిన …శరీరం యిది మరీ విచ్చలవిడిచెందింది. ఒకరు ఉప…గించే తువ్వాలును మరొకరు ఉపయోగించడం, …కట్టివిడచిన ఉడుపులను మరొకరు వాడడం, కాఫీహోటళ్లలో ఒకరు త్రాగిన గ్లాసు, ఒకరు తినిన పళ్లెం, చెంచా పదిమందికి వాడబడడం, ఒకరు వాడిన సబ్బును మరొకరు వాడటం, వందలు సంచరించేజనంలో ఒకరు ముట్టిన వస్తువునే యితరులు తాకడం, నాణెముల చలామణీ మొదలైన అనేకముల ద్వారా సవాయిరోగం వస్తున్నట్లు వైద్యశాస్త్రరీత్యా ఋజువు లున్నాయి. చుంబనములవలంగాకూడా యిది సాధ్యం.

ఉన్మాదాన్ని దూరంగా వుంచవలెనంటే యివి ఉపాయాలు. తరుచు పూర్తివైద్యపరీక్ష చేయించుకొనవలె. ముఖ్యంగా దంతపరీక్ష, టాన్సిలుపరీక్ష, జననేంద్రియపరీక్షలు అత్యావశ్యకములు. రెండవది మెదడుస్వాధీనములో నుంచుకొను నేర్పు. 'అతి సర్వత్ర వర్జయేత్' అని అన్నదానిలో యెంతో అర్థం యిమిడి వున్నది. బహుమంది జనాభా యీ 'అతి సర్వత్ర వర్జయేత్'ను భోజనవిషయంలోమాత్రమే పాటిస్తున్నారు. అనుదినకార్యకలాపాలలోగూడ దీనిని అమలులో పెట్టవలె. అతివాగుడు, అతిఘర్షణ, అతి ఆప్యాయం, అతినియమం, అతిభక్తి, అతిమూర్ఖం, అతి ఆదుర్దా, అతిదుఃఖం, అతి అసహ్యం, అతిబడాయి, అతితిండి, అతిదూషణ—యివన్నీ తగ్గించి మనసును సమపాళంగా వుంచుకొనగల సాధనలు చెయ్యవలె. దానినే *mental balance*, లేక *mental equilibrium* అంటారు. అతి బహు చెరుపు. మెదడును తూకప్రాయంలో వుంచుకుంటే ఉన్మాదం దరిచేరదు.



క్రిస్మస్ లేఖ

[కథానిక]

శ్రీ కె. అన్నమరాజశర్మ

అది చలికాలము. పుష్యమాస మపుడే పొడసూపి, హేమంతప్రాభిని మూడుకాళ్ల ముదుసళ్లపై, బట్టలు లేని బీదలపై జూపుచుండెను. పెరటితోటలలో రంగురంగుల బంతిపూలు బార్లంట విరుగబడి నవ్వుచుండెను. కాయగసరులు ఫలింప పంటపొలములు సస్యశ్యామలములై కన్నుల విందు గొలుపుచుండెను. కమలాపురము మూడువేల జనాభా గల మోతుబరి గ్రామము. పట్టుజనాభాలో మూడవవంతు క్రీస్తుమత మవలంబించిన ఆదిఆంధ్రులు. ఆ మతస్థులలో రెండుశాఖలవారికి రెండు వేర్వేరు గుళ్లున్నవి. క్రిస్మస్ పండుగ యింకొ వారందినా లుండగానే చదువుకొన్న క్రైస్తవులు ప్రవాసములు వదలి క్రిస్మస్ శెలవులు గడపుటకై కమలాపురం చేరుకొనిరి. క్రైస్తవులైన పాటక జనం పండుగఖర్చులకై వేరుశెనగకాయ ఏరి, అక్క కుప్ప వేసి, యింకా యితరమైన కూలినాలిపనులు చేసి, "రేపురా, మాపురా" అనే రైతుల యిళ్లచుట్టూ డబ్బుకై ప్రదక్షిణం చేయుచుండిరి. ఏకొంతనో భూవసతి గల క్రైస్తవరైతులుమాత్రం మహానూలు(పంట)ను విక్రయించి, ద్రవ్యము చేసికొని పండుగకై యెదురుచూచుచుండిరి. ఇరుతెగలవారి ప్రార్థనా మందిరములు వాని గోపురములతో సహా చలువచేయబడెను, ఇక రెండురోజులుమాత్రమే వ్యవధి యుండెను. క్రైస్తవోపాధ్యాయులు క్రిస్మస్ వేడుకలు జరిపించుటకై గ్రామమందలి పెద్దరైతులను దర్శించి, చందాలు ప్రోగుచేయుచుండిరి. సర్వమతసమానం గల ఆగ్రామరైతులు యథోచితంగా చందాలువేసిరి.

మరునాడు క్రిస్మస్ పండుగ. అది ఆ బీదజనుల కానందముగూర్చు పుణ్యోత్తరదివసము. నాడు రోజ్ మేరీ సంజపడకమున్న, పంటపొలాలనుండి తొందరగా వచ్చి, గ్రామములో రావలసిన కూలిరూకలకై యిళ్ల వెంట తిరిగితిరిగి, యైదురూపాయలు మాత్రం సంపాదించినది. రోజ్ మేరీ ఆగ్రామమున పుట్టినదే. ఆమె పూర్వనామము నాగమ్మ. చిన్ననాడే తల్లిదండ్రులు గతించుటచే పరపోషణవల్ల విద్య సాగక ప్రాథమికవిద్యతోనే గట్టెక్కినది. ఆమె అందగత్తె కాని, అమాయికురాలు. ఈడు మాత్రం పదునాల్గేండ్లు దాటి దాటక.

ఆకాంక్షించిన క్రిస్మస్ పండుగ శుభోదయము నగుగాక యని యమరసందేశముం దెచ్చిన రాయబారివలె బాలభాను డుదయాద్రిపై పసిడివన్నె లొలికించుచుండెను. రోజ్ మేరీయిల్లు చుట్టాలతో నిండియుండెను. రోజ్ మేరీ కొక గేదెమాత్ర మున్నది. ప్రతిదినం తన కూలిపనులతోపాటు గేదెకు మేతసైతం సేకరించి, యింటికి తెచ్చుట వాడుక. క్రిస్మస్ నాడు వరువాతనే రోజ్ మేరీ లేచి, అభ్యంగనం చేసుకొని ముక్తకేశియై గ్రామాని కవతిదూరమందున్న రామానాయుడిపొలములో గడ్డికోయుటకై పోయెను. వెంకటరాముడు రామానాయుడి పొలముకాపు; యువకుడు; అతడు పొలంలో రోజ్ మేరీ ఒంటరిగా తిరుగులాడటం చూచి చేయిపట్టి లాగినాడు. ఇరువురు పరస్పరదూషణలతో రామానాయుడిదగ్గరకు వచ్చారు. రామానాయుడు యేదో మనస్వాస్థ్యము లేక మేడపై యేకాంతపుటాలోచనలో మున్గియుండెను. రామానాయుడు మంచివాడేకాని, కోపము దాపురించినపుడు దుర్వాసుడే! అపుడు మంచిచెబ్బగలు కొంచెంకూడ ఆలోచింపడు. ఒక్క రామానాయుడు మాత్రమే కాదు, కోపావేశమున మానవజాతే సామాన్యంగా వివేచనం కోలుపోతుంది.

రోజ్ మేరీ నాయుడిగారి పొలంలో దొంగతనం చేయుచుండగా పట్టుకొనివచ్చినానని పాకరు

వెంకటరాముడు ఫిర్యాదుచేసినాడు. రోజ్ మేరీ "సత్యముగా నే వట్టి పనిచేయలే" దని నొక్కినొక్కి చెప్పి యేడ్చినది. సత్యాసత్యవిమర్శనతతంగం కొంత సేపు జరిగినది. కాని, రామానాయుడు వెంకటరాముని మాటలు నమ్మి గభాలున కుర్చీపైనుండి లేచి, కోపము త్రాచుపామువోలె విజృంభింప, మూడునాల్గు దెబ్బలు రోజ్ మేరీ చెంపలు కంద వేసెను. ఇంకా కోపం పెరిగిపోతూవుండగా వెంకటరాముడే చూడలేక, యజమానుని వేడుకొన్నాడు. దెబ్బల గుర్తులు చెక్కిళ్లపడ రోజ్ మేరీముఖమున ముద్రింపబడెను. వాని నాచావ కుడుచుకోనైన లేదు. సంతతధారగా కన్నీరు మాత్రె మెలికించినది. "దెప్పి దెబ్బలు చాలునా, కేసుకూడా పెట్టమంటావా" అని రామానాయుడు గద్దించి కన్ను లెఱ్ఱచేసి అడిగినాడు. ప్రేక్షకజనం రోజ్ మేరీ తిన్న దెబ్బలు చాలక మళ్లా కేసెందులకు లెమ్మని రామానాయుడిని సమాధానపరచి, రోజ్ మేరీని యింటికి పంపివేసినారు. రోజ్ మేరీ చెక్కిళ్లు చూచి, "రామానాయుడు కఠినాత్ముడని కొందరు, యేమో క్రస్తాని పిల్ల దొంగతనం చేసియుండవచ్చు, తగిన శాస్తి సదిరిందిలే" యని కొందరు, పలువిధాల తలపోసిరి. లోకులు పలుగాకులనుట యిట్టిదేనేమో. క్రైస్తవులలో కొందరు రామానాయుడుపై కేసు పెట్టదలచిరి. కాని ఏక్సాక్ష్యం? కర్మసాక్షిమాత్రమే చెప్పదగిన సాక్షి! ఇళ్లలో రామానాయుడి పేరు చెప్పిన హడల్. ఇక విరోధించి బ్రతుకువారెవ్వరు? సాక్ష్యం నిల్పినా ద్రవ్యం సమ్మరించి, సాక్షులను అధికారులను స్వాధీనం చేసుకొంటాడు. ఇక గత్యంతరం యేముంది?

క్రైస్తవులలోని కొందరు పెద్దలు "క్రిస్మస్ పండుగరోజు యెంతమాత్రం కేసు పెట్టకూడదు. మన ప్రభువు పుట్టిన పుణ్యదినమున మనం త్యాగపూరితులమై క్షమాబలంతో ఉండాలి. కుడిచెంపదెబ్బకు యెడమచెంప కూడా అందీయవలెగాని అన్యథా వద్దు. ఎప్పటికీ వద్దు." అని సలహాలిచ్చిరి. రామానాయుడికడకు పోయి కడకీసంగతినైన విచారించుదామని తలచిరి కాని, అయిపోయిన పెళ్లికి మేళ మెందుకని తలచిరని కొందరు, 'గతజోష్టి నకర్తవ్య'మ్మని కొందరు ప్రక్కతోవలు వేసిరి. వచ్చిన చుట్ట పక్కాలు రోజ్ మేరీకి జరిగిన అవమానమునకై యెంతో చింతించిరి. కాని, వా రేమి చేయగలరు? బంధువులతో రోజ్ మేరీ "యేమోలెండి, నాయుడు గారికి దేవు డాబుద్ధి ప్రేరేచినాడు. వా రేమి చేయగలరు? అంతయు జగత్పితయగు దేవుని చిత్తము కాదా" అని తానే వారి నోదార్చెను.

రామానాయుడు రోజ్ మేరీని కొట్టిన రెండు మూడు నిమిషాలకు ఆదినం క్రిస్మస్ పండుగ అని గ్రహించెను. రామానాయుని హృదయాకాశంలో చీకటితెరలు జీల జ్ఞానసూర్య డప్పుడే పొడసూచుండెను. అతని స్మృతివీథిలో రోజ్ మేరీతక్క అన్యము గోచరింపదు. అతని చిత్త మిప్పుడు పశ్చాత్తాపముచే తప్తముకాజొచ్చినది. రామానాయుడు తనలో తాను "కొట్టినవాడను నే నేల కొట్టితిని? అందరు పండుగలో భాగస్వాములై యానంద మొందుచుండ, వెంకటరాముని మాట నమ్మి రోజ్ మేరీని కొట్టి, అవమానపరచితినే! దీని కేమి పరిహారము? నాకడుపునిండ పిల్లలున్నారే. రోజ్ మేరీపైతము నాకూతురు వికాలవంటిది కాదా! ఎంతపని చేసితి! ఎంత చెడ్డదినము! అయ్యో దైవమా! నేను నీదృష్టిలో క్షంతవ్యుణ్ణి కాను. కాను - ఎన్నటికి గాను. పాపమునకు కనుభవమే పరిహారము. కర్మదేవతకు పక్షపాతము లేదు. ఉండ కూడదు. రోజ్ మేరీ, నీవే నన్ను కరుణించి క్షమించవలెను. నీకుమాత్ర మెట్లు కరుణ కలుగును రోజ్ మేరీ! ఓ రోజ్ మేరీ" అని నిట్టూర్చుచుండెను. అతని హృదయకుహరమునుండి పాషాణముల గరగించు దివ్యకరుణాతరంగిణి సహస్రపథగామినియై ప్రవహింపజొచ్చినది. అప్పు డొంటరిగా రోజ్ మేరీయే యుండిన పాదములంటి క్షమాభిక్ష వేడియుండును. రోజ్ మేరీయింటికి పోయి క్షమింపుమని ప్రార్థించి మనుకొన్న గ్రామంలో మరీ చేలతనం. చేసిన దుష్కృత్యమా క్షంతవ్యమూ కానిది. దైవక్రోధమునకు గురికావలసినది.

పగ లెట్లో యుగముగా గడచెను. కాని యొక ఆలోచనాజ్యోతి చిత్తమును వెలిగించెను. రామానాయున కొక మిత్రోపాధ్యాయుడు ముఖ్యుడు. అతని పేరు లాజరస్. అతడు పెద్దమనిషి. అంతే కాదు: నీతిమంతుడు. రాత్రి తొమ్మిదిన్నరగంటలకు లాజరస్ను తక్షణం వచ్చిపోవలసినదిగా రామానాయుడు సేవకునిచే కబురుచేసి పంపినాడు. అపుడు లాజరస్ భోజనంచా కొల్పుటలోను, యితరములైన పేచుకలందును నిమగ్నుడైయుండెను. అందుచే రామానాయుడి పిలుపు శీఘ్రము నిర్వర్తించుటకు లాజరస్కు వీలుకాదయ్యె. "ఈ రాత్రివేళ యెందులకా" యని లాజరస్ తనలో తాను హేతువు లరయుచుండెను. అయినది కానిమ్మని లాజరస్ కొంతతడవునకు రామానాయుడి మేడపైకివచ్చెను. రామానాయుడు లాజరస్ను చూచినతోడనే వదకపోయిన తీగయే యెదురుపడిన చిత్తవృత్తిని రమ్మని యాహ్వానించెను. ఆహ్వానములందు సైతము కార్యప్రయోజనముల ననుసరించి గౌరవతారతమ్యము లుండునుగదా! రామానాయుడు "లాజరస్! చెప్పుటకే నామనస్సు ప్రక్కలగుచున్నది. సర్వక్రైస్తవప్రపంచమునకు శుభప్రదమైన నేటిదినము నా జీవితమునకే మహత్తరదుర్దిన మైనది. నీకు తెలియ లేదా లాజరస్" అని విచారభారమునం బలుక, లాజరస్ "నాయుడుగారూ, గతమును చింతించి యేమి లాభము? మీరు త్రికరణశుద్ధిగా పశ్చాత్తాపము జెందుచుంటిరేని, దేవుని ప్రియకుమారుడైన జీసస్ ప్రభు వనుగ్రహించు ననియే మా పవిత్రగ్రంథమగు బైబిలు చెప్పుచున్నది."

రామానాయుడు:- అది నేను చెప్పలేనుగాని, నా యంతరాత్మ యీదుష్కార్యాచరణమున కెంత తపించుచున్నదో చిత్తవృత్తుల గొలుచు సాధనము లున్న చూపించియుండెడివాడను లాజరస్.

లాజరస్:- నాయుడుగారూ, రోజ్ మేరీని తమ తావునకు తీసికొనివస్తాను క్షమించమని అడుగుతారా?

రామానాయుడు:- తప్పకుండా అడుగుతాను. కాని ఆపిల్లను ఒంటరిగా నీతో తీసికొనిరా. ప్రక్కన యెవ్వరైన వుంటే యేం బాగు?

లాజరస్:- అదెందులకు? తమకు నిజమైన పశ్చాత్తాపం వుంటే యెవరుంటే నేమి? క్షమాభిక్ష కోరడం అవమానమా? పాపం చేయడం అవమానం కాదా?

రామానాయుడు:- తొందరగా వెళ్లి పిల్చుకొనిరా. రాకపోతే - బతిమాలి, ఆశలు కల్పించి, తీసికొనిరా. నీకోసం ఎదురుచూస్తూవుంటాను. వెళ్లు లాజరస్, వెళ్లు.

అనగా లాజరస్ శెలవుపొంది కొంతసేపటికల్ల రోజ్ మేరీతో హాజరయ్యెను. రోజ్ మేరీముఖదర్శనమున రామానాయుడి మనఃకమలము ప్రఫుల్ల మయ్యెను. రామానాయుడు రోజ్ మేరీతో "నేను త్వరపడి, వివేచనం చేయక, అమాయికపు పిల్లవైన నిన్ను, తల్లిదండ్రులులేని బీదరాలవైన నిన్ను, నిష్కారణముగా క్రిస్మస్ అనియైన సంకోచింపక, పేదునయం దేనితోని న్నవమానపురస్సరముగా దండించితినో - అది ఇదిగో. నాపై వ్యసనీకృతముగా ప్రతీకారచర్య జరిపించు. లేదా నా యపరాధమున కేదేని ద్రవ్యరూపపరిహారము విధించి, స్వీకరించి నన్ను క్షమింపుము." అనెను.

రోజ్ మేరీ:- క్షమించుటకు నే నెంతటిదానను? తమ దిబ్బలపై జీవించు పురుగులలో నే నొకదానను. తా మంత పలుకు పలుకనేల? నే నీదినం వుదయం యెవరి మొగము చూచినానో, తమ కింతటి ప్రళయరుద్రకోపం ఆవేశించింది. అందుకు మీ రేమి చేయగలరు?

రామానాయుడు:- అయితే నన్ను క్షమింపవా? నన్ను క్షమింపవా! నా హృదయపూర్వకముగా అర్థించుచున్నాను.

రోజ్ మేరీ:- క్షమాపణ మర్థించువారు ద్రవ్యరూపమైన కానుకల నాశపెట్టుదురా? పోయిన నా యాత్మగౌరవ మిహలోకమందలి యేపదార్థము చేతను పూరింపబడదు. మీరు విచారపడకుడు.

రామానాయుడు:- అయితే రోజ్ మేరీ, నా కింతేనా? క్షమాభిక్ష లేదా?

రోజ్ మేరీ:- నే నేమియు చెప్పలేను. అంతయు ప్రభుచిత్తమే.

రామానాయుడు:- ఏ దయామయుడు లోకశ్రేయమునకై భూమిని రక్తసిక్తము గావించెనో, అట్టి యేసునాథుని కేరనైన నన్ను కనికరించి, నా తప్పు క్షమింపుము. ప్రభువు పేర నన్ను త్రికరణశుద్ధిగా క్షమించితి ననుము. నీవు నన్ను క్షమింపవేని, నన్ను మాత్రము లోకైకపితయగు పరమేశ్వరుడు క్షమించునా? బ్రతుకుదినముల నీవే తప్పుచేయ లేదని చెప్పగలవా? రోజ్ మేరీ! మానవపాపపరిహారణార్థమై నీ మతప్రవక్త యేసుక్రీస్తువే యూదులు తన్నీ కెలతో రుధిర ముడికట్ట ప్రక్కపోట్లు పొడుచుచున్నను, వారిం గరుణింపుమని- తెలియక చేయుచున్నారని యర్థనిమీలితాక్షుడై శిలువపైనుండి భగవంతుని ప్రార్థించిన కృపాప్రపూర్ణవచనాల నొక్కసారి నీహృదయఫలకాన నొత్తికొనుము. ఆ దివ్యకృపాసందేశమే నేటికి క్రిస్మస్ లేఖగా నీ ప్రేమాల చదువుచున్నా నను కొనుము.

అని పదయుళికలవాక్కులం బల్కి ప్రక్కనున్న లాజరస్ నైతము క్షమింపుమని హితవొసంగెను.

రోజ్ మేరీ ప్రవర్తన కపటమెఱుగనిది. మరునాడు ప్రార్థనాసమయమున రామానాయుని తన నిమిత్తమై క్షమింపుమని తమ చర్చిలో మనసార ప్రార్థించెను. రామానాయుని చిత్తము రొండిపోయిన కసవుపైబడు వానచినుకులవలె కందళించెను. నాటనుండియు రామానాయుడు పలుమారు 'కోపము తాపముచేటు-తాపము బ్రహ్మహత్యచేటు' అని తన్ను చూడవచ్చినవారితో పల్కుచుండువాడు. నాటనుండియు రామానాయుడు తీవ్రకోపమునకుగాని, దొరులను చేయెత్తి దండించిన పాపమునకుగాని లోనై యెరుగడు.



భక్ష్యేశ్వరీ!*

శ్రీ మాచిరాజు దేవీప్రసాద్

[హెచ్చరిక:—

నేను మహాకవిని కాకపోయినా ఇందులో మహాకవిప్రయోగాలు అనేకం ఉండటం బహు సంభవం. హే చదువరీ! అవి ఎదురైనప్పుడు భయపడుట నీకు ఏమాత్రం పాడిగాదు.]

శ్రీయంచున్ మొదటుంచకే శతకమున్ చక్కేసి చిత్రించెదన్
శ్రీయన్నన్ సిరులే, శుభప్రదమె, లక్ష్మీదేవె, కావచ్చులే
శ్రీయిచ్చే విషపర్ధముల్ విరుగుడై సిద్ధించు నంచొప్పదే
శ్రీయందున్ కమనీయచిత్తనిశితశ్రీ నాకు భక్ష్యేశ్వరీ!

ఇడ్డెన్లన్ తెగమ్రింగి కాఫిమరచెంబింపార పట్టించితిన్
అడ్డేమున్నది యింక ధోరణికి పద్యః స్ఫూర్తి యుక్తంబుగా
వడ్డింతున్ నరికొత్తకావ్యమును, అబ్బాయీలు స్తోత్రించగా
లడ్డుండల్ మరపించు భావముల పొట్లామంచు భక్ష్యేశ్వరీ!

నీ సౌందర్యవిలాసవిభ్రమము వర్ణింపంగ నూత్నోపమా
నానంపత్తికిగాని వేరువిధికిం భావింపగారాదు, నీ
నానంబౌను గులాబిజామ, కురులా నైల్యంపు వోంపోడి బల్
హాసశ్రీ వెలుగొందు నీముఖ మహో అప్డంబు భక్ష్యేశ్వరీ!

విద్యాపూర్ణమహామనీషనిభప్రావీణ్యాత్ములై, కావ్యనై
వేద్యం బిత్తురు యీకవీశ్వరులు ఏ పెద్దయ్య దద్దయ్యకో
హృద్యం బంచును మెక్కిపోరెదరు తిం డొక్కింతజూపించిరన్
పద్యం బొక్కటి నీకుజెప్ప రది యేపాపంబో భక్ష్యేశ్వరీ!

---

*లఘుటీక. భక్ష్యేశ్వరి=భక్ష్యము + ఈశ్వరి అని పదవిభాగము. Goddess of Eatables అని ఆంగ్లపరివర్త. తెక "తిండిపోతుదేవత" అని శుద్ధాంధ్రతాత్పర్యము.

పూరీకూరపయిన్ జిలేబిపయినన్ పూపంపు బాద్‌షాపయిన్
వేరే కాల్చిన దోసెకర్ కరల శబ్దించేటి అంచుల్ పయిన్
ఘూరీపార్లిన గోఘృతమ్ముపయినన్ ఘుమ్మైమ్మన బొబ్బట్లపైన్
పారున్ పారు సతంబు మద్హృదయవిశ్వాసంబు భక్ష్యేశ్వరీ!

ఎవతే యీ ఫలహారశాలలను రక్షించేటి చంచద్విలా
సవిశేషోద్ధతరూపురేఖవిలసత్సంపన్న సీమంతినా
ఎవతే చిక్క జిలేబిచుట్లభృకుటిన్ యాక్షించు కాఫీరిపున్
స్తవనీయాంచితపాలఫేణిజితనేత్రా! నీవె భక్ష్యేశ్వరీ!

నభమందున్ ప్రభవించినట్టి సురగంగన్ కాదు, ఉద్విగ్నసౌ
రభనూత్నామరపుష్పజన్యమధుపూరాల్ నరే కాదులే
విభవాస్ఫారసుగంధద్రవ్యములవేవీ కావు లేవమ్మ, నీ
కభిషేకంబును మెంతిమజ్జిగల జేయంబోతు భక్ష్యేశ్వరీ!

ఏ యంభోధితరంగసంచలితభోగీంద్రేయు తల్పంబు, కా
దే, యే పర్వతరాజశృంగ మది, కాదే! రత్నశుద్ధాంతమున్
ఏయబ్జంబును కావుగా తెలుపు దేవీ నీదు వాసంబు, ఓ
హో! యేకాదశి పిండిగిన్నె యటవే ఓయంబ! భక్ష్యేశ్వరీ!

('భక్ష్యేశ్వరీ శతకము'లోనుంచి)



ఆస్తికోసం*

(ఏకాంకిక)

శ్రీ బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు

పాత్రలు:

నరసయ్య—ఇంటి యజమాని
రంగారావు—నరసయ్య బావమరిది
డాక్టరు—సుందరం
జానకి—నరసయ్య రెండోపెళ్లి భార్య
శ్యామల—నరసయ్య తొలిభార్య కూతురు
మూర్తి—డాక్టరు సుందరందగ్గరకంపౌండరు

స్థలం: నరసయ్యయిల్లు

ఒకటవ రంగం

రంగా: చెల్లెమ్మా! పాపం బావ మూలుగుతూ ముసుగెట్టుకు పడుకున్నాడు—చూశావా!

జాన: ఆఁ! ముసలికాలం మరి! మూలగక పోతే ముద్దుపెట్టుకుంటా డేమిటి?

రంగా: ముసలితనం అయితేమాత్రం ఏం? రాయిలాంటి మనిషే!

జానకి: ఆఁ! అంతేలే మరి! అలా అనుకుంటూనే సంతృప్తిపడాలి మనం!

రంగా: (కొంచెం విచారంగా) నిజం చెల్లెమ్మా! నీవిషయంలో చాలా పొరపాటు చేశాను.

జాన: ఇంతకీ నాకర్మం ఇలా కాలింది. ఒకళ్లనని ఏం ప్రయోజనంలే! ఎత్తెత్తి కాలు ఎంగిలాకు మీద వేసినట్లైంది! కాని, కనీసం దేనికోసం ఆశపడ్డానో అదికూడా దక్కేటట్టు లేదు.

రంగా: బాగా చెప్పేవు! కాని ఇంతవరకూ, మీఆయన కడుపులోని ఉద్దేశ మేమిటో తేల్చడుగదా? ఏదో ముసలికాలం, ఎప్పు డెలాగుంటుందో చెప్పలేం! ఎందుకైనా మంచిది, విల్లు రాసిపారేయమని రెండుమూడుసార్లు మొహంమీందే అనేశాను. కాని, ఇలాంటి పెంకిఘటాన్ని ఎక్కడా చూడలేదు సుమా! దగ్గిరికెడితేచే, ఛుస్సుమని తాచుపాములా లేస్తుంటే ఎలాగు చెప్పు మరి! కాని, ఎలాగైనా నీపేర రాయించేద్దామనే తంటాలుపడుతున్నాను.

జాన: ఆయన కేం పిచ్చి లేదు నాపేర రాయడానికి. అదిగో! మొదటిపెళ్లాంముద్దులకూతు రుంది గదూ! దానికే రాస్తారు. తప్పదు.

రంగా: పోనీ, అలాగేనా రాయడుగదా.

జానకి: దానికి రాస్తే...

రంగా: అక్కడే వేశా నొక చదరంగపు ఎత్తు! చెప్తా విను. దానిపేరగాని రాస్తే వెంటనే, ఎలాగైనా దాన్ని మన గణపతి కిచ్చి పెళ్లి చేసేద్దామని. అప్పుడా ఆస్తి ఎక్కడికీ పోదు.

జాన: అబ్బో! ఇంతకీ అది నీకొడుకుని చేసుకోవద్దూ! అ దెవడిని ప్రేమిస్తోందో!

రంగా: ప్రేమించడమే అయితే భయమే లేదు. విడదీసి లాక్కురావచ్చును. పెళ్లిఅయితేనే ప్రమాదంగాని! దావాలూ, తంటాలూ పడాలి!

జానకి: పోనిస్తూ...అయినా అదెక్కడది!

రంగా: అందుచేతే, మొదటినించీ చెబుతున్నాను—ఆడదాని కింత స్వతంత్రం ఇవ్వకూడదని. ఏదో ముసలాడిని, లోకానుభవం ఉన్నవాడిని, నామాట లక్ష్యపెట్టేరా?

జాన: నీకేం పిచ్చా ఏమిటి అన్నయ్యా! చదువుకున్న జంత! దానితో మాట్లాడగలమా చెప్పు! ఒంటికి పాతికేళ్లొచ్చాయా మరి! [illegible]

---

*హైదరాబాదు రేడియోవారి సౌజన్యంతో.

గుర్రంలా ఎదిగిపోతోందామెను! ఎగ్గూ సిగ్గూ ఉండాలిగాని. పోనీ, ఏదో సంబంధం చూసి ముడి పెట్టేదామనే ఆసక్తి వాళ్ల నాన్న కసలే లేదు. ఈలోగా, మంచమెక్కేరాయన. ఇంతకీ ముసిలాడి వసాలికే!

రంగా: బాగా చెప్పేవు! అయితే! పాపం! ముసిలాడికి మందూ మాకూ ఇప్పిస్తున్నారా! లేక పోతే బలవంతాన చచ్చిపోతాడుసుమా! వెధవ బ్రహ్మ హత్య మన కెందుకు!

జాన: ఆఁ. ఇప్పించకేం? మన డాక్టరుగారే ఇస్తున్నారు.

రంగా: ఏ డాక్టరు?

జాన: ఆయనే—సుందరంగారు-ఇవాళ వస్తానన్నారు.

రంగా: (కొంచెం కోపంగా) వాడా! అయినా ఈమాత్రానికి డాక్టరెందుకు! విరితూల కషాయమిచ్చి, రెండులంఖణాలు చేస్తే పోయేదానికి!

జాన: ఈమాత్రం డాక్టరుకు తెలీదేమిటి అన్నయ్యా!

రంగా: నీమొహం! నే నిలాంటివి చాలా చూశాను. ఇంతో, అంతో లోకానుభవం ఉన్న వాడిని!

జాన: (చిరాకుగా) అన్నిటికీ లోకానుభవ మేనా! అంటే నీకు కోపంగాని, పిడుక్కీ బియ్యానికీ ఒకటేమంత్రమా! బాగా వుంది.

రంగా: (కోపంగా) అవునే! నే నేదన్నా నీకు చిరాకే! అయినా, చూస్తున్నానుకదూ! మొగుడితో కాపరం చేస్తూ పరాయివాడితో చనువుగా మాట్లాడ్డం, తిరగడం ఏమీ బాగులేదు. ఇంతో అంతో పెద్దవాడిని. నే చెప్పిన మాట విను. (గొణుక్కుంటూ) వెధవ! స్వంతఇంట్లో తిరిగినట్టు తిరిగేస్తాడు.

జాన: చాల్లే అన్నయ్యా! ఎవరేనా వింటే నవ్విపోతారు. ఆయన చాలా మంచివాడు. ఆయనమీదెందుకు అనవసరంగా విరుచుకుపడతావు? ఏదో మన మీద అభిమానంకొద్దీ వస్తూఉంటాడుగాని.

రంగా: (కోపంగా) అభిమానంట! అభిమానం! ఒలికిపోతూంది! వెధవ! రానీ చెప్తాను.

జాన: చాల్లే, ఊరుకో అన్నయ్యా!

రెండవ రంగం

జాన: దయచేయండి డాక్టరుగారూ!

డాక్ట: ఏమిటి జానకీ! దేదిమో పెట్టుకుని కూర్చున్నావు! నరసయ్యగారికి ఎలా ఉంది?

జాన: ఇవాళో రేపో అన్నట్టుంది.

డాక్ట: రామరామ!

జాన: విచార మెందుకు లెండి! ఎవరు చేసుకున్నది వాళ్లనుభవిస్తారు.

డాక్ట: జానకీ! నాకు బాగా తెలుసు. నరసయ్యగారు ఇంక ఎలాగా రెండుమూడు రోజులకంటే ఎక్కువ బతికేటట్టు లేదు. రాతకోతలు ఏవో పూర్తి చేసుకుంటే మంచిది.

జాన: నా కెలాగూ రాయరు. నాకు రాయని తరువాత ఎలా పోతే నా కేంగావాలి?

డాక్ట: జానకీ! నీమంచిగురించి ఓవిషయం చెప్పదలుచుకున్నాను. నీకు నామీద నమ్మకం ఉందా?

జాన: (కొంచెం జాలిగా) డాక్టరుగారూ! మీరు తప్ప నా కింకెవ్వరున్నారు చెప్పండి!

డాక్ట: నాకూ అంతే. నీకోసం నే నేపనైనా చెయ్యడానికి వెనక్కి తియ్యను.

జాన: (కొంచెం నవ్వి) చాల్లెండి! మాటలు మూటగట్టుకొచ్చారు.

డాక్ట: నిజం! నామీద అంత అపనమ్మకమైతే నే మరి మాటే ఆడను.

జాన: (కోపంతో) చాల్లెద్దురూ. ఎవరేనా వింటే నవ్విపోతారు. సరేగాని, ఏదోవిషయం చెప్పదలుచుకున్నానన్నారు. చెప్పండి!

డాక్ట: అవును జానకీ! నువ్వేమన్నా అనుకో గాని, మీఅన్నయ్యవ్యవహారం ఏమీ బాగులేదు. అసలు నామీదెందుకీకోపం? ఏదో మీకుటుంబంలో చాలాకాలమై చనువుగా తిరుగుతున్నానుగాబట్టి వస్తూంటానుగాని, లేకపోతే, నా కిల్లూ వాకిలీ లేదా ఏమిటి చెప్పు? నా కెందుకు ముష్టి? రేపటినుంచి రావడమే మానివేస్తాను.

జానకి : (కోంటెగా) మీరు రావడం మానేస్తే మీ రెక్కడుంటే అక్కడికి నేనే వచ్చేస్తాను.

డాక్ట : హాస్యం కాదు జానకీ! నామీద లేని పోనివన్నీ కల్పించి ఊరంతా చాటుతున్నాడు.

జాన : వాడితో ఏమిటి పోనిద్దురూ! ఇది నా ఇల్లు—మధ్య వాడికేమి టాఅధికారం!

డాక్ట : అసలు, ఈ అయిదారేళ్లయి లేని అభిమానం మీఅన్నయ్యకి ఇప్పుడొక్కసారి ఎక్కడి నుంచి ఊడిపడిందో తెలుసా?

జాన : (ఆలోచిస్తూ) ఊ...ఏమిటంటారు?

డాక్ట : నువ్వు పట్టి స్త్రీబాగులదానివిసుమా! ముసిలాడు ఎప్పుడు రాలిపోతాడో ఆస్తి ఏమయి పోతుందో అని వచ్చాడు. ఆ ఆస్తి శ్యామలకి రాస్తే తన కొడుక్కిచ్చి పెళ్లి చేసేద్దామని ప్లానుమీద ఉన్నాడు.

జాన : (నిరాశగా) ముసిలాడు ఎలాగూ కూతురికే రాస్తాడు.

డాక్ట : చెప్పలేం జానకీ!

జాన : అయితే, ఇప్పుడేం చెయ్యగలం!

డాక్ట : విల్లు ఎవరికీ రాయకుండా చనిపోతేనే మంచిది. ఆ ఆస్తి నీ కొస్తుంది. నువ్వు బతికిఉన్నంత కాలం హాయిగా అనుభవించవచ్చు—అందుచేత మంచి ట్రీటుమెంటు ఇస్తున్నాను. పోతే, ఇప్పుడప్పుడే విల్లు రాయనవసరం లేదని రోజూ ఆయనకి నచ్చచెబుతున్నాను. మీఅన్నయ్య కందుకే నామీద కోపం. నే నేదో మోసుకుపోతున్నట్టు.

జాన : చూశారా! డాక్టరుగారూ! అందరూ నా అస్తికోసం రాబందుల్లా ఎలా కాచుకుకూర్చున్నారో!

డాక్ట : కాదుమరీ, ఆడదానివికదా అని అనుకుంటారు.

జాన : బాగా చెప్పేరు! మొగుడొచ్చి పెళ్లాన్నొకటి కొడితే పక్కింటివాడొచ్చి మరో నాలుగు కొట్టేడట! (నిట్టూర్చి) ఇంక, బతికున్నంతకాలం వాడింట్లో నే చాకిరీ చేస్తూ ఇంత తిని పడుకోవాలి—అంతేనా?

డాక్ట : ఎవరో వస్తున్నట్టుంది!

జాన : ఎవరది! శ్యామలా!

శ్యామ : నాన్నకి మందు ఇప్పుడిమ్మంటారా? పడుకోబోయేముందు ఇమ్మంటారా?

డాక్ట : పడుకోబోయేముందు ఇవ్వండి!

శ్యామ : ఇవాళ మరీ ఆయాసం ఎక్కువైనట్టుంది. టెంపరేచరుకూడా ఎక్కువగా ఉంది. మందు మారిస్తే బాగుంటుందేమో!

డాక్ట : మరేం ఫరవాలేదమ్మా—ముసలితనం, అంతే!

శ్యామ : ఆయనకి హఠాత్తుగా జబ్బుచెయ్యడం నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. ఆయనది చాలా గట్టిశరీరం కూడాను.

డాక్ట : అవునమ్మా! అంచేతే ఫరవాలేదంటున్నాను. నేనున్నానుగా—మీ కేం భయం? మీ రివాళ కాలేజీకి వెళ్లలేదా?

శ్యామ : లేదండీ? నాన్న వంట్లో ఇలా ఉంటే కాలేజీకి ఎలా వెళ్లను? ఎందుకేనా మంచిది. మీ రిప్పుడొక్కసారి చూసివస్తే బాగుంటుంది.

డాక్ట : సరే! ఇప్పుడే చూసివస్తాను. మీ రిక్కడే ఉండండి!

శ్యామ : (భ్రుకుటిఆగి) పిన్నీ, అదేమిటోగాని రెండుమూడురోజులనుంచి నామనస్సేం బాగులేదే!

జాన : నీకేం మహారాజుకూతురివి.

శ్యామ : నేను మహారాజుకూతురినైతే, నువ్వు మహారాజుభార్యవి.

జాన : నీకూ నాకూ పోలేమిటే! శ్యామలా! చూడు—మీనాన్నగారు వయసుమళ్ళినవారు కావడంనుంచి లోకం నన్నెప్పుడూ అనుమానిస్తూనే ఉంటుంది. సుఖమైన బతుక్కి నేను నోచుకోలేదే! నీకేం, మహారాజులా హాయిగా చదువుకుంటున్నావు. నేడో రేపో మంచిమొగుణ్ణి ఏరి కట్టుకుని హాయిగా ఉంటావు.

శ్యామ : హాయిగా ఉండటం అంటే అంత సులువు గాదు పిన్ని - సమాజపరిస్థితులే చక్కబడితే కాని ఎవరూ జీవితమంతా హాయిగా ఉండగలరని నిశ్చయంగా చెప్పలేం.

జాన : మీనాన్నగారు అస్తుంతా నీకే రాస్తారులే. బెంగపెట్టుకోక. రేప్పొద్దున్న మొగుడొస్తే కారు మీద షికార్లుకొడుదువుగాని.

శ్యామ : నా కా బెంగ గొప్పేదీ లేదు పిన్నీ - అభయం నీక్కానీ? చదువుకున్నదాన్ని నా కెందుకూ భయం! నాన్నవంట్లో బాగులేదన్న బెంగతప్ప.

జాన : ఓస్ ! అదా? ఆ బెంగ నీ ఒక్కర్తికే నేమిటి ? అందరికీ ఉంది.

శ్యామ : ఉంటుందిలే పిన్నీ—అందరికీ తలొక రీతిగా ఉంటుంది. సరే వస్తాను. నాకు నీతో బాతాఖానీకొట్టుతూ కూర్చోడానికి తీరిక లేదు.

జాన : ఎత్తిపొడవడం నేర్చింది—చాలా తెలివిదానిలాగా. శనిలాగ నాపాలిటికి బాగా దాపురించింది.

మూ డ వ ర ం గ ం

నరసయ్య : (దగ్గుతూ, మూలుగుతూ) అమ్మ! అబ్బ! అరి భగవంతుడా! అబ్బ! ఎందు కర్రా మళ్లీ మీరంతా చేరారు!

జాన : ఉండండీ! ఒక్క నిముషం — డాక్టరుగారొచ్చారు. చెయ్యి చూడనీండి!

డాక్ట : నరసయ్యగారూ! ఏదీ ఒక్కసారి కదలకుండా నోట్లో థర్మామీట రుంచండి.

నర : (మూలుగుతూ) అబ్బ! ఊ! పోతూన్న ప్రాణాల్ని ఎందుకండీ ఇంకా కొలవడం! నాకొద్దు-వెళ్ళండి! ఊ! అబ్బ! రామ! నాకు డాక్టరూ వద్దు, మందూ వద్దు— నాకేం జబ్బు—వెళ్లండి అంతా!

జాన : అయ్యో! ఇదేం కర్మమండీ! ఇలా అయితే ఎలా కుదురుతుంది జబ్బు?

నర : ఛీ! నీమొఖం! నా కేం రోగమే! నీకే రోగం— వెళ్లండోయ్ బాబూ! ఇక్కడనుంచి.

డాక్ట : అయనమనసు బాగులేదు. మరోగంట తర్వాత చూడొచ్చు—మళ్లీ వస్తాను.

నర : (కుటి ఆగి) తల్లీ శ్యామలా!

శ్యామ : ఏం నాన్నగారూ!

నర : ఏం, తల్లీ! ఇవాళ కాలేజీకి వెళ్లలేదా?

శ్యామ : వెళుతున్నా నాన్నగారూ! కాని మీరు మందు పుచ్చుకోకపోతే, ఎలా చెప్పండి?

నర : (మూలుగుతూ) ఇంక మందేమిటి తల్లీ! మరి ఆశ లేదు—ఈ దీప మింక ఆరిపోతుంది. నీకోసమే ఇదంతా కూడబెట్టేను తల్లీ. లేకపోతే. నా కింకెవ్వరున్నారు చెప్పు.

శ్యామ : (ఏడుస్తూ) నాన్నా... నాన్నా...

నర : ఛీ! ఏడుస్తున్నావా తల్లీ! ఎందుకూ ఏడవడం! ఎలాగయేది అలా అవుతుంది—ఛీ! ఛే! అదేమిటి?

రంగా : ఛే అమ్మాయి! చదువుకున్న దానివి, నువ్వే అలా అశ్చర్యపడితే ఎలాగు చెప్పు.

నర : ఊ, పిచ్చితల్లి! చదువంటే ఎంత శ్రద్ధ— జానకీ! నా తల్లిని చదువుకోనియ్యి. దానిష్టమొచ్చినట్లు ఖర్చుపెట్టుకోనియ్యి.

జాన : నే నడ్డుపెట్టానేమిటి! సవతితల్లిని కాబట్టి, అంత తేలిగ్గా అనేశారు.

నర : ఛ్ఛ్రిదానా, అంత కోప మెందుకే! అబ్బ! ఊ! మీ ఇద్దరూ కాకపోతే నా కింకెవ్వ రున్నారే!

శ్యామ : ఆయాసపడకు నాన్నా! ఓగంట నిద్రపో!

నర : ఆ! ఇంక నిద్రే తల్లీ! ఒకటే నిద్ర.

రంగా : ఆ! ఈమాత్రానికే ఇంత నిస్పృహ ఏమిటి బావా?

నర : (మూ లు గు తూ) ముసలికాలంలో నిస్పృహ కాకపోతే ఉత్సాహ ముంటుందా చెప్పు!

రంగా : నిజమే అనుకో! అయినా, అధైర్య పడడం అనవసరం. చూడు, మన చేతిలో ఏముంది చెప్పు! ఆపరమాత్ముడు ఎప్పుడు పిలిచి తీసుకువెడితే అప్పుడు వెళ్లిపోతాంగాని—అంతవరకూ ఏం భయం లేదు.

నర : అదే నే నన్నదీని.

రంగా : నిజమే బావా! ఎలాగైనా మనబోటి వాళ్లకి కొంచెం భయంగా ఉంటుంది మరి. మన ఈడువాళ్లకి పోయే కాలం కాని, వచ్చేకాలం కాదు గదా మరి! నువ్వు బతికుండగా, ఎవరిచేతా వేలుపెట్టి ఫలానా తప్పు చేశావని చూపించుకోలేదు. నువ్వింత తిన్నావు. ఇంత పడేశావ్! ఎంత ఆస్తి గడించావ్! ఎన్నెన్ని కార్యాలు చేశావ్! ఈ కాస్తకార్యం కూడా నీచేత్తో నువ్వు చేసేశావా, శ్యవహారం మహా దివ్యంగా ఉంటుంది.

నర: ఏమి టది?

రంగా: అదే, ఇదిగో! యీ ముక్క నీకు, యీ చెక్క నీకని నాలుగక్షరాలు గీకిపారేశావా! నీ అక్షరాలు శిలాక్షరాలు—బావా! నీచేత్తో రాసిన డాక్యుమెంటుకి హైకోర్టు అపీలుకూడా లేదాయిరి!

నర: ఆహా! (మూల్గుతూ) మళ్లీ గొడవ లేవ దీశావు? రాస్తానయ్యా బాబూ! రాస్తాను. రాయక, నే పట్టుకుపోతానేమిటి ఇదంతాను. బాగా ఉంది పాడు! అందుకే రోజూ, ఎక్కడెక్కడలేని జ్ఞాతులూ దిగబడుతున్నారు, రాబందుల్లా!

శ్యామ: వెధవలు! మహా అభిమానం ఊడి పడుతున్నట్టు.

రంగా: భేష్! నిజం తల్లీ! చిన్నదానివైనా బాగా గ్రహించావు. పాముకి విషం కోరల్లో ఉంటుం దిటగాని—జ్ఞాతులకి ఒళ్లంతా ఉంటుందిట. తెలిసింది కదూ! పోనీ బావా! లేకలేక నీకడుపు కొక్క కూతు రాయె! దానికీ యుక్తవయస్సు వచ్చిందికదా మరి! పోనీ, ఏదో కలిసిన సంబంధం, వాడూ ఏదో చదువు కున్నవాడు.

నర: ఎవరయ్యా!

రంగా: మా గణపతి! బావా! నువ్వు చూశావుకదూ వాడిని! వాడూ బి. ఏ. ప్యాసయ్యాడు. చాలా బుద్ధిమంతుడు. అదీగాక నాకు కట్నాలూ—కానుకలలాంటి ఆశలు లేవు. కలిసిన సంబంధం, మాట దక్కుతుందికదా అనిగాని—ఏమంటావ్!

నర: నే నేమంటాను బావా! నాతల్లి—దాని ఇష్టమైతే చేసుకుంటుంది.

రంగా: చిన్నపిల్ల. దాని కేం తెలుస్తుంది బావా?

శ్యామ: (చిరాకుగా) నీకొంట్లో ఇలా ఉంటే పెళ్లిమాటేమిటి నాన్నా! ఎవరేనా నవ్వుతారు. ఓకంట నిద్రపోరాదూ! అనవసరంగా ఎందు కలసి పోవడం! పదండీ! ఆయనకి నిద్రవేళ.

రంగా: అవునమ్మా! దేహానికి నిద్ర చాలా అవసరం.

శ్యామ: పదండి మరైతే, తరువాత మాట్లాడ వచ్చును.

నాల్గవ రంగం

శ్యామ: నాన్న జబ్బు రోజారోజుకీ ఎక్కువవు తోంది కాని తగ్గడం లేదు. నాకేం అర్థంకాకుండా ఉంది.

రంగా: నే చెప్పలేదుటమ్మా! ఆ డాక్టరుని మాన్పించి, ఇంకో డాక్టరుని పెట్టమని! చెబితే విన్నావా?

శ్యామ: ఏమో! ఇన్నాళ్లయి, మన ఇంట్లో అందరికీ వైద్యం చేస్తున్నాడుగదా అని ఊరు కున్నాను. కాని, ఏదో అన్యాయం జరిగినట్టు అను మానంగా ఉంది.

రంగా: చూడు! అమ్మాయ్! నువ్వింకా చిన్నదానివి. నీకు లోకానుభవం లేదు. నే చెప్పిన మాట విను. నీపాటి నే చదువుకోకపోయినా, కాలం మళ్లినవాడిని—లోకానుభవం ఉన్నవాడిని—ఎన్నో ఢక్కాముక్కీలు తిన్నవాడిని—నాకీ జరుగుతున్న దంతా తెలుసు. నువ్వేమనుకుంటావో అని చెప్పలేదు గాని—

శ్యామ: (చిరాకుగా) ఏమిటి మీ రనేది?

రంగా: చూడు అమ్మాయి! నీకు తెలీదుగాని, ఆస్తులకోసం ఎంత పాపానికైనా ఒడిగట్టుకు నేవా ళ్లున్నారు. ఈ డాక్టరుగాడి కడుపులో ఉద్దేశ మేమిటో నీ కేం తెలుసు? వాడు మెల్లిగా అశ్రద్ధచేస్తే...... మీ నాన్న విల్లురాయకుండా కళ్లుమూస్తే...... హరిహరీ! అనుకోకూడదు అలాంటిమాటలు—అప్పు డా ఆస్తి జానకికి వెడుతుంది. తను హాయిగా అనుభ వించవచ్చు. అబ్బో! వాడు ఉద్దండుడు—వాడిసంగతి నీకేం తెలుసు! అసలు నీకున్న లోకానుభవ మేమిటి?

శ్యామ: అదీ కావచ్చు—ఇంతకీ వాడిని చేర దీసిన పిన్ని ననాలి.

రంగా: భేష్! బాగా చెప్పావమ్మా! చిన్న దానివయితే అయినావుగాని. దీని దురుద్దేశ మేమిటో తెలుసా! మీ నాన్న విల్లు రాయకుండా చనిపోతే, ఆ ఆస్తి పెట్టుకుని, డాక్టరుతో దర్జాగా ఉండొచ్చు నని అనుకుంటోంది! అబ్బో! దాని సంగతి నీకేం తెలుసు! నాగుబాము! ఇప్పుడు చూశావా! నేనేదో ఆస్తి మింగేదామని వచ్చానని నామీద దుఃఖపడు తూంది. ఛీ! వెధవాస్తి—నా కెందుకు? నేనేం లేని వాడినా! పోనీ, ఏదో కష్టాలలో ఉన్నారుగదా అని వచ్చానుకాని.

శ్యామ: కష్టాల్లో ఉన్నామని కదా అని ఎంత మంది వచ్చారో చూడండి! అబ్బ! ఎంత అసహ్యంగా తయారయిందీ సంసారం! వాడు ఏమైనా పాపానికి తలపడలేడుగదా! సరే లెండి! నే నిప్పుడే వెళ్ళి డాక్టరు రామారావుకి కబురు చేస్తాను.

రంగా: సరే! వెళ్ళానమ్మా! మన మనుకున్న మాటలు ఎవరితోనూ అనకేం! బాగుండదు. అయినా ఎవరితోటి చెప్పుకోగలం!—కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడ్డదట—

శ్యామ: (చిరాకుగా) సరే లెండి! మీరు వెళ్ళండి...ఛీ! ఇంట్లో ప్రతివాడూ కొంగజపమే!- వెధవలు...ఎవరది! మూర్తీ! ఇలా రావోయ్!

మూర్తి: ఏమండీ! అమ్మగారూ!

శ్యామ: నిన్నోవిషయం అడుగుతాను. నువ్వు నిజం చెప్పాలి—ఆ సంగతి, నే నెవ్వరితోటీ చెప్పను—ఇదిగో కావాలంటే ఈడబ్బు తీసుకో!

మూర్తి: చెప్పండమ్మా! యేం కావాలో. డబ్బెందుకమ్మా!

శ్యామ: నువ్వు కంపౌండరువి—నీకు తెలీకుండా ఏవిషయం ఉండదు. మీ డాక్టరుగారు నాన్నకి ఏదో పాయిజన్ (*Poison*) ఇచ్చినట్లు అనుమానంగా ఉంది. నిజమేనా? నిజం చెప్పు.

మూర్తి: (మెల్లిగా) స్లోపాయిజన్ అయానే కలిపి ఇచ్చారమ్మా!

శ్యామ: (ఆశ్చర్యంగా, ఉద్రేకంతో) ఆ! పాయిజన్ ఇచ్చాడా? దుర్మార్గుడు. ఎంత పని చేశాడు? అయ్యో! ఎంతఘోరం! ఆ రంకుది తాచుపాముని ఇంట్లో తెచ్చిపెట్టింది. ఛీ! ఎంతపని జరిగింది.

నర: (లోపలినుండి, దగ్గుతూ, మూలుగుతూ) తల్లీ! శ్యామలా!

శ్యామ: (వణికే గొంతుతో) వస్తున్నా నాన్నా.

రంగా: (లోపలినుంచి) జానకీ! అయ్యో! శ్యామలా! రండర్రా రండర్రా, అయిపోతూంది. దీప మారిపోతూంది.

ఐదవ రంగం

శ్యామ: (మెల్లిగా వెక్కివెక్కి ఏడుస్తూ) నాన్నా!......నాన్నా!

రంగా: ......లే, అమ్మా లే! నువ్వుకూడా అలా ధైర్యం పోగొట్టుకుంటే ఎలా చెప్పు! బావ కేం మహారాజు! చనిపోయేకకూడా, నలుగురూ ఏడవకుండా, నాలుగురాళ్లు ఆర్జించిపోలేకాడు. ఆయన కేం ధర్మరాజు!

జాన: (మెల్లగా వణికే గొంతుతో) ఏమయితే నేం! నే నిప్పుడీ మొహంతో వీథిలో ఎలా తిరగ్గలను?

డాక్ట: జానకమ్మగారూ! మీరు ధైర్యం పోగొట్టుకోగూడదు. మన మేం చెయ్యగలం చెప్పండి! ఏదో చేతనయినంతవరకూ వైద్యం చేస్తాం. కాని మన మేం దేవుళ్లం కాం. అయినా, చచ్చిపోయిన వాళ్ళతో మనంకూడా చచ్చిపోలేంగదా! జరిగిందేదో జరిగింది. ఏంచేస్తాం! కాని, చూడం డెక్కడయినా, విల్లుగాని రాసిపోలేకారేమో!

రంగా: అవును. ఓసారి వెదికితే సరి.

జాన: చూ డాతలకింద అక్కడాను.

రంగు: ఇదిగో !...ఇదిగో ఈ తలగడాకింద ఉంచాడు.

డాక్ట: (ఆశ్చర్యంగా) అరె! విల్లు రాసేశారా! ఏదీ! చదవండి! ఏమిటి రాశారో!

రంగా:...ఆస్తంతా శ్యామలకే రాసేశాడు.

జానకి: ఆ! అంతానా!

శ్యామ: (ఉద్రేకంగా) ఛీ! ఇంట్లో అంతా హంతకులే! అంతా కలిసి నాన్నని హత్యచేశారు. పిన్నీ! నీడబ్బుకి ఆశించి నీడాక్టరు నాన్నకి పాయిజన్ ఇచ్చి చంపేశాడు. (విచారంగా) ఈమాత్రందానికి ఇంత ఘోరం చెయ్యాలా చెప్పండి! ఎంత నీచం! పిన్నీ, నువ్వేనా నన్నడిగేవుకావు. ఎంత ద్రోహం! పాపం! నాన్న మనసు చిన్నపిల్లలమనస్సులాంటిది. ఇదిగో! ఆస్తంతా నాపేర రాసేశాడు. చదువుకున్న దాన్ని నేను లోకంలో బతగ్గలను. పిన్నీ! పాపం! నువ్వే బతకలేవు. (ఉద్రేకంగా) ఇదిగో! ఈ వెధవ విలునామా చించిపారేస్తున్నాను. తీసుకో ఆస్తంతా! స్వస్తి!......

జాన: (వెక్కివెక్కి ఏడుస్తూ) శ్యామలా! శ్యామలా!

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ కార్యక్రమము

'ఒక ఆంధ్రుడు'

ఆంధ్రరాష్ట్రం రాదా! ఆంధ్రరాష్ట్రం ఎప్పుడు వస్తుంది! అనే ప్రశ్నలు పోయి ౧౯౫౩ జనవరి ౨౬ లోపున రాష్ట్రం వస్తుందా, రాదా! అన్న ప్రశ్నే ఆంధ్రులు యావన్మందినీ కలత పెడుతున్నది.

భారతప్రభుత్వహోంశాఖకార్యదర్శి పోయిన నవంబరు ౨౫ వ తారీఖున చెన్నరాష్ట్రప్రభుత్వానికి పంపిన లేఖలోకూడా ౧౯౫౩ జనవరి ౨౬ లోపుగా ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేయడం సాధ్యమా అనే ప్రశ్నకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. ౧౯౫౩ ఏప్రెల్ ౧ ఆంధ్రరాష్ట్రావతరణతేదీ అయితే అందరికీ వీలుగా ఉంటుందని భారతప్రభుత్వం భావిస్తున్నట్లు ఆ లేఖ వెల్లడించింది. రాష్ట్రమంత్రివర్గం ఆ లేఖాంశాలను చర్చించి ౧౯౫౩ జనవరి ౨౬ లోపున విభజనకలాపాన్నంతా పూర్తిచేయడం సాధ్యంగాదని అభిప్రాయపడింది. ఏప్రెల్ ౧ వ తేదీకయితే సావధానంగా అన్నివ్యవహారాలూ పూర్తిచేయవచ్చు నని భావించింది. ఆ ప్రకారంగానే చెన్నరాష్ట్ర ప్రభుత్వం ౨౫ నవంబరులేఖకు తన సమాధానాన్ని భారతప్రభుత్వానికి అందజేసింది.

కాని భారతప్రభుత్వసూచనప్రకారం చెన్న రాష్ట్రమంత్రివర్గం ఏర్పాటుచేసిన విభజనసంఘం మాత్రం జనవరి ౨౬ లోపుగా ఆంధ్రరాష్ట్రాన్ని స్థాపించడానికి వీలుగా చెన్న రాజధానివిభజనకు సంబంధించిన యావత్తువ్యవహారాలనూ పూర్తిచేయడం సాధ్యమేననీ, అందుకుగాను విభజనసంఘంవారు డిసెంబరు ౨౧ నుండీ ఆ మాసాంతంవరకూ ప్రతి రోజూ సమావేశ మౌతారనీ డిసెంబరు ౮, ౯ తేదీలలో సమావేశమైన విభజనసంఘం తీర్మానించింది.

చెన్నరాష్ట్రప్రభుత్వం ఈ తీర్మానాంశాలను కేంద్రప్రభుత్వానికి నివేదించగా డిసెంబరు ౧౩ వ తేదీన భారతప్రభుత్వ హోంశాఖకార్యదర్శి నవంబరు ౨౫ వ తేదీ లేఖాంశాలను ఉల్లేఖిస్తూ ఏప్రెల్ ౧ నుంచే నూతనరాష్ట్రం వ్యవహారంలోకి వస్తుందనే భావంతోనే తమ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదనీ, అన్ని విషయాలమీదా, స్వల్పవివరాలతోసహా, సంపూర్ణాంగీకారం కుదరాలని స్పష్టంచేస్తూ మరొక జాబు వ్రాశారు. ఏవిషయంమీదైనా సమాధానం కుదరని పక్షంలో ఆవిషయాన్ని కేంద్రప్రభుత్వానికి నివేదించాలని ఆలేఖలోనే హోంశాఖాకార్యదర్శి సూచించారు. వీటన్నింటివల్లా ౧౯౫౩ జనవరి ౨౬ లోపున ఏకారణంవల్లనైనా సమాధానం కుదరక రాష్ట్ర నిర్మాణం వాయిదాపడేపక్షంలో ౧౯౫౩ ఏప్రెల్ ౧ కైనా రాష్ట్రం రాగలదనే నమ్మకం ఒకటి కలిగింది.

అయితే ఈలోపున కర్నాటకరాష్ట్ర సంపాదనకు కన్నడిగలు తీవ్రఆందోళన ప్రారంభించారు. శాసనసభల్లో సభ్యులుగా ఉన్న కర్నాటకులు అందరూ తమ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలనీ, ఆవిధంగా కాంగ్రెస్ అధిష్ఠానవైఖరిపట్ల అసమ్మతిని ప్రకటించాలనీ కర్నాటక రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది. ఆ తీర్మానానుసారం దాదాపు పాతికమంది సభ్యులు తమ సభ్యత్వాలకు రాజీనామాలు ఇచ్చారు. బొంబాయిమంత్రివర్గంలోని కర్నాటక మంత్రి తన మంత్రిత్వానికి రాజీనామా ఇచ్చాడు. కొంతమంది పార్లమెంటరీకార్యదర్శులు తమ పదవులకు రాజీనామా ఇచ్చారు. కర్నాటకకాంగ్రెస్‌సంఘ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పగారు కర్నాటకులలో ప్రబలిన అసంతృప్తికీ, కలిగిన ఆందోళనకూ ఆంధ్ర

రాష్ట్ర 'సత్వర' నిర్మాణానికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం, కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవడమే కారణం అన్నారు. కర్నాటకులు తమ శాసనసభలసభ్యత్వానికి రాజీనామాలు ఇచ్చినరోజునే ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ భాషారాష్ట్రనిర్మాణంవిషయంలో భారత ప్రభుత్వవైఖరిని స్పష్టంచేస్తూ ముందు ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకావా లన్నారు. అందుకు కేంద్రప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటూఉన్న దని చెప్పారు. చెన్నరాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన విభజనసంఘం వారు ఆంధ్రరాష్ట్రనిర్మాణానికి సంబంధించిన వివరాలపై ఏకాభిప్రాయానికి వచ్చి ఆప్రకారం రాష్ట్ర నిర్మాణం జరగాలని కోరితే కేంద్రప్రభుత్వం వెంటనే అందుకు సంబంధించిన ఉత్తరువులు చేయగల దన్నారు.

భారతప్రభుత్వహోంశాఖవారు నవంబరు ౨౫ వ తేదీని వ్రాసిన లేఖను అనుసరించి చెన్నరాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు ౬ వ తేదీన ఎనమండుగురుసభ్యులతో ఒక విభజనసంఘాన్ని నియమించింది. ఇందులో ఆంధ్రులతరఫున శ్రీయుతులు టంగుటూరు ప్రకాశం పంతులుగారు, .కళా వెంకట్రావుగారు, బెజవాడ గోపాలరెడ్డిగారు, నీలం సంజీవ రెడ్డిగారు; ఆంధ్రేతరుల తరఫున శ్రీయుతులు పి. యస్. కుమారస్వామిరాజా గారు, యం. భక్తవత్సలంగారు, టి. టి. కృష్ణమాచారి గారు, కె. మాధవమీనన్ గారు. ప్రధాని కుమారస్వామి రాజాగారు ఈ సంఘానికి అధ్యక్షుడు.

వీరు డిసెంబరు ౮, ౯ తేదీల్లో సమావేశమై భారత ప్రభుత్వహోంశాఖాకార్యదర్శి నవంబరు ౨౫ వ తేదీ వ్రాసిన జాబును స్థూలంగా చర్చించి, ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి అవసరమైన యావత్తుపనులనూ జనవరి ౧ వ తేదీలోపుగా పూర్తిచేయగల మని తీర్మానించారు. వివరాలను సేకరించి విభజనకు ప్రాతిపదిక తయారు చేయడానికి ఒక ఆర్థికఉపసంఘాన్నీ, ఒక సిబ్బంది ఉపసంఘాన్నీ నియమించమని మంత్రివర్గాన్ని కోరారు. ఆప్రకారం ఏర్పడిన ఉపసంఘాలు డిసెంబరు ౨౧ వ తేదీన తిరిగి విభజనసంఘం సమావేశమయ్యే నాటికి నివేదికలు తయారు చేయడంవల్ల విభజనసంఘంవారు చెన్నరాష్ట్రవిభజనకు సంబంధించిన అన్ని సమస్యలనూ పరిష్కరించేసి జనవరి ౧ వ తేదీన తమ నివేదికను చెన్నరాష్ట్రమంత్రి వర్గానికి సమర్పించడానికి వీలైంది.

విభజనసంఘనివేదిక తయారై తమకు అందిన వెంటనే రాష్ట్రమంత్రివర్గంవారు సమావేశమై నివేదికను ఆమోదించి ౧౯౫౩ం జనవరి ౨౬ లోపుగా ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందని చెన్న రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. భారతప్రభుత్వం విభజనసంఘనివేదికనూ, చెన్నరాష్ట్ర మంత్రివర్గతీర్మానాన్నీ పరిశీలించి రాష్ట్రనిర్మాణఉత్తరువును జారీచేయటమే తడవుగా ప్రత్యేకాంధ్రరాష్ట్రావతరణ జరుగుతుంది.

విభజనసంఘం పదిరోజుల్లో ఆంధ్రరాష్ట్ర నిర్మాణసందర్భంలో ఉత్పన్నమైన యావత్తుసమస్యలనూ పరిష్కరించేసినా, భారతప్రభుత్వానికి ఇంకా ఇరవైరోజులు వ్యవధి ఉన్నా ౧౯౫౩ం జనవరి ౨౬ లోపుగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడుతుందా అనే అనుమానంమాత్రం ఇంకా ఆంధ్రులు అందర్నీ వేధిస్తూనే ఉంది. ఈ అనుమానానికి కారణం విభజనసంఘంలోని ఆంధ్రసభ్యులకు కొన్ని ముఖ్యవిషయాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడమే. వీటిలో మొదటిది ఆంధ్ర రాష్ట్రతాత్కాలికరాజధాని. తమిళనాయకులు మొదట్నుంచీ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆంధ్రప్రభుత్వ కార్యస్థానం ఒక్క క్షణంకూడా చెన్నపట్నంలో ఉండేందుకు వీలుగాదని స్పష్టంగా చెప్తూవచ్చారు. ఆంధ్రనాయకులు తమ రాష్ట్రంలో ఏదోఒకచోట తమ ప్రభుత్వకార్యస్థానాన్ని ఏర్పాటుచేసుకుంటామని "తాత్కాలిక" రాజధానిపేరు చెప్పాలనీ, ఆపేరు గవర్నరుజనరల్ ఆంధ్రరాష్ట్రమును ఏర్పాటుచేస్తూ చేసే ఉత్తరువులో పేర్కొనవలసివుంటుందనీ వీరు వాదిస్తూవచ్చారు. వాస్తవానికి రాజధానిపేరును రాష్ట్రనిర్మాణఉత్తరువులో పేర్కొనవలసిన అవసరం లేదు. కాని చెన్నపట్నమే ఆంధ్రరాష్ట్రతాత్కాలిక

రాజధాని అయ్యేపక్షంలోమాత్రం, అది రాష్ట్రసరిహద్దులవెలుపల ఉన్న కారణంగా, గవర్నరు జనరల్ ఉత్తరువులో పేర్కొనవలసిఉంటుంది. ఆప్రకారంగా చెన్నపట్నం ఆంధ్రప్రభుత్వానికి తాత్కాలిక రాజధాని అయ్యేపక్షంలో, ఆంధ్రులు చెన్నపట్నాన్ని కేంద్రప్రభుత్వపరిపాలనక్రింద ఉండాలనే ఆందోళనను తీవ్రతరం చేసి ఆ లక్ష్యాన్ని సాధిస్తారనే భయం తమిళులకు ఎక్కువగా ఉంది. అందుచేత ఏపరిస్థితుల్లోనూ నామమాత్రంగానైనా చెన్నపట్నం ఆంధ్రరాష్ట్ర తాత్కాలికరాజధాని కారాదని వారు మొండిపట్టుపట్టడం జరిగింది. ఇందుకు విభజనసంఘం లోని ఆంధ్రసభ్యులు ముగ్గురు సమ్మతించారు. ప్రకాశం పంతులుగారు మాత్రం అంగీకరించలేదు. అన్నిహంగులతో ఆంధ్రరాష్ట్రానికి రాజధాని ఏర్పడేవరకూ చెన్నపట్నమే ఆంధ్రరాజధానిగా ఉండాలని ప్రకాశంపంతులుగారు వాదించారు. కాని అధిక సంఖ్యాకులు తమిళుల వాదనను అంగీకరించి తమ తాత్కాలికరాజధానిపేరును సూచిస్తామని, మద్రాసు తమకు తాత్కాలిక రాజధాని కావాలని కోరమని చెప్పారు. అందువల్ల ఆంధ్రులు తమ తాత్కాలికరాజధానిపేరు చెప్పవలసివచ్చింది. అందుకు జనవరి ౮ వ తేదీన రాష్ట్రకాంగ్రెస్‌సంఘం సమావేశమై విభజనసంఘనివేదికాంశాలను విచారించి చెన్నపట్టణమే ఆంధ్రరాష్ట్రానికి తాత్కాలికరాజధాని కావాలని తీర్మానించింది. విశాలాంధ్రకు హైదరాబాదే రాజధాని అనీ, ఆ లక్ష్యం సిద్ధించే లోపున ఆంధ్రరాష్ట్రశాశ్వతరాజధాని రాష్ట్రకాంగ్రెస్‌సంఘం రాయలసీమలో ఎన్నుకునే ప్రదేశంలో ఉండాలనీ కూడా తీర్మానించింది. తాత్కాలికరాజధానివిషయంలో విభజనసంఘసభ్యుల్లో ఏకాభిప్రాయం లేకపోయినందువల్ల అది వివాదగ్రస్తవిషయమైందనీ, కనుక ఆవిషయమై కేంద్రప్రభుత్వ మధ్యవర్తిపరిష్కారాన్ని కోరుతున్నామనీ రాష్ట్రకాంగ్రెసుసంఘం ఈతీర్మానంలో స్పష్టంచేసింది. ఏ కారణంవల్లనైనా చెన్నపట్నం ఆంధ్రరాష్ట్రతాత్కాలికరాజధాని కావడానికి వీలు గాకపోతే తాత్కాలికరాజధాని ఎక్కడ అనే విషయంలో రాష్ట్రకాంగ్రెస్‌తీర్మానం మౌనంవహించింది కాబట్టి చెన్నపట్నం తాత్కాలికరాజధాని కావడానికి వీలుగాదని కేంద్రప్రభుత్వం భావించే పక్షంలో ప్రభుత్వమే ఏదో అనుకూలమైన ఆంధ్రపట్నాన్ని రాజధానిగా గవర్నర్ జనరల్ ఉత్తరువులో పేర్కొనవలసి వుంటుంది. ఇలా చేయడానికి రాష్ట్రకాంగ్రెస్‌తీర్మానం ప్రతిబంధకం గాదు.

కనుక తాత్కాలికాంధ్రరాజధానివిషయంలో సమాధానం కుదరకపోయినా రాష్ట్రనిర్మాణం వాయిదా పడవవసరంలేదు.

విభజనసంఘంలోని ఆంధ్రసభ్యులకు ఒప్పందం కుదరని మరొకవిషయం చెన్నపట్నంలోని ప్రభుత్వ ఆస్తులకు ఖరీదుకట్టేపద్ధతి; ఖరీదుకట్టిన మొత్తాన్ని ఆంధ్రరాష్ట్రానికి పంపకంచేసే విషయం.

చెన్నపట్టణంమీద ఆంధ్రులు తమ హక్కులను వదులుకున్నంతమాత్రాన నగరభవిష్యత్తు పరిష్కారం కాలేదనీ, చెన్నపట్నంభవిష్యత్తు నిర్ధారణఅయ్యేవరకూ నగరంలోని ప్రభుత్వఆస్తుల పంపకంసమస్య పరిష్కారం కారాదనీ ప్రకాశంపంతులుగారి వాదన. తమిళులు ఏపరిస్థితుల్లోనూ ఈ వాదనను అంగీకరింపరు. విభజన సంఘంలోని మిగతాముగ్గురుసభ్యులూ ఈవాదు ఆంధ్రులు పట్నంలోని ప్రభుత్వఆస్తులలో భాగం పంచుకున్నంతమాత్రాన మున్ముందు పట్నాన్ని కేంద్ర పాలనలో ఉంచాలని ఆందోళనచేయడానికి అవకాశం లేకుండా పోదని అభిప్రాయపడ్డారు. చెన్నపట్నం భవిష్యత్తును చెన్నపట్నంప్రజలే నిర్ధారణచేయడం జరిగితే ఈఏర్పాటువల్ల వారి నిర్ణయం ఏమీ మారదని వీరి విశ్వాసం.

నగరంలోని ప్రభుత్వఆస్తులకు ఖరీదుకట్టడంలో, ఆంధ్రప్రభుత్వం వాటిని ఇప్పుడు నిర్మించుకోవాలంటే ఎంత ఖర్చుఅవుతుందో విచారించి, అంత మొత్తాన్ని చెన్నపట్నంలోని ప్రభుత్వ ఆస్తుల్లో ఆంధ్రుల భాగంగా ఇవ్వాల్సిఉంటుందని ప్రకాశం పంతులుగారి వాదన. విభజనసంఘసభ్యులైన శ్రీ శ్రీ.


టి. కృష్ణమాచారిగారు ఈ ఆస్తిపంపకం చాలా న్యాయంగా జరిగిందనీ, సూత్రప్రకారం ఆంధ్రుల వాటా ౮౦ లక్షలరూపాయలేఅయితే పైగా ౨౦ లక్షల రూపాయలు వేసి మొత్తం కోటిరూపాయలుగా ఆంధ్రరాజధానీనిర్మాణానికి కేటాయించడం జరిగిందనీ అన్నారు.

అదృష్టం కలిసివచ్చి హైదరాబాదుసంస్థానం భాషాధారముగ విభాగమై విశాలాంధ్ర ఏర్పడి హైదరాబాదుగాని, సికింద్రాబాదుగాని రాజధాని అయితే సరేగాని లేకపోతే ఆంధ్రరాష్ట్రంలోనే ఏదోఒకచోట రాజధానీనగరాన్ని నిర్మించుకోవలసివస్తే విభజన సంఘంవారు మహౌదార్యంతో మన కిచ్చిన కోటి రూపాయలు పునాదులు వేయడానికైనా చాలవు. భువనేశ్వర్‌లో ఉత్కళరాజధానీనిర్మాణానికి ౧౫ కోట్ల రూపాయలకుపైగా ఖర్చుఅవుతుందని అంచనా వేసుకొని నిర్మాణం సాగించారు. తూర్పుపంజాబు రాష్ట్రరాజధానీనిర్మాణానికి కేంద్రప్రభుత్వం పది కోట్లరూపాయలు ఉచితంగా ఇచ్చింది. హైదరాబాదు సమస్య పరిష్కారంఅయ్యేవరకూ ఆంధ్రరాజధానీ స్థల నిర్ణయంగాని, అవసరానికి ఏదోఒకచోట భవనాల నిర్మాణానికి డబ్బు ఖర్చుచేయడంగాని వివేకంతో కూడుకొనిన పని గాదు. ఆస్తి, అప్పుల పంపకం అంతా తేలినతరవాత నికరంగా ఆంధ్రరాష్ట్రానికి ౧౦ కోట్ల రూపాయల నిలవ ఉంటుందని మద్రాసుమంత్రివర్గం తెలిపిన వివరాలవల్ల స్పష్టమౌతున్నది. ఖర్చులు ఇప్పటిమాదిరిగానే ఉండి, పన్నులు ఇప్పటి స్థాయిలోనే ఉంటే ఆంధ్రరాష్ట్రానికి సాలుకు ఒక కోటి రూపాయలలోటు ఉంటుందని ఆర్థికఉపసంఘం తేల్చింది. లోటును "రిజర్వునిధి" నుండి భర్తీ చేసుకోవడం వస్తే పదిసంవత్సరా లయ్యేసరికి, రిజర్వునిధి అంతా హరించిపోతుంది. వ్యవహారాలను యథాప్రకారంగానే సాగించడానికైతే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం అనవసరం. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వీలైనంత త్వరలో పూర్తిచేయవలసివుంది. తుంగభద్రా ప్రాజెక్టునిర్వహణభారాన్ని సగం చెన్నరాష్ట్రప్రభుత్వం భరించడానికి సమ్మతించింది. మాచ్‌ఖండ్ ప్రాజెక్టును పూర్తిగా ఆంధ్రప్రభుత్వమే నిర్వహింపవలసి రావచ్చు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే తప్ప రాష్ట్రాభివృద్ధికి అత్యంతావశ్యకమైన విద్యుచ్ఛక్తి లభించదు. పరిశ్రమల స్థాపనకూ, ఇదివరలో ఏర్పడి ఉన్న పరిశ్రమల అభివృద్ధికీ విద్యుచ్ఛక్తి ధారాళంగా లభించాలి. కనుక ఆంధ్రప్రభుత్వం ఖర్చుచేసే ప్రతి ఒక్కరూపాయీ రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడాలి. రాజధానిఏర్పాటుకు, తాత్కాలికభవనాల నిర్మాణానికి డబ్బు 'దుబారా' చేయడం ప్రారంభిస్తే ప్రజల జీవనప్రమాణాన్ని హెచ్చించడానికి అవసరమైన అభివృద్ధిపథకాలను సాగించడానికి తిరిగి ధనాభావం ఏర్పడుతుంది. అధమం అయిదుసంవత్సరాల వరకైనా ఆంధ్రప్రభుత్వమూ, ఆంధ్రప్రజలూ కూడా ఎంతో పొదుపుగా డబ్బు వాడుకోవాలి. ఈ అయిదు సంవత్సరాల్లోనూ ప్రభుత్వకార్యాలయాలకు భవనాలంటూ ఏమీ తలపెట్టకపోవడం అవసరం.

ప్రకాశం పంతులు గారు విభజనసంఘానికి ఈవిషయంలో చేసిన సూచన సింధు, ఒరిస్సా రాష్ట్రాల నిర్మాణసందర్భంలో అనుసరింపబడిన సూత్రాలకు అనుగుణంగా లేకపోయినా, ఆంధ్రరాష్ట్ర ప్రత్యేకస్థితినిబట్టి ఆలోచింపవలసినదిగా ఉంది. తమిళప్రాంతంలో విద్యుచ్ఛక్తిప్రాజెక్టులు హెచ్చుగా ఉన్నవి. ఆంధ్రప్రాంతంలో చెప్పుకోదగినవి ఏమీ లేవు. కాబట్టి కేవలం విద్యుచ్ఛక్తిప్రాజెక్టుల నిర్మాణానికిగాను చెన్నరాష్ట్రం ఆంధ్రరాష్ట్రానికి ౨౦ కోట్ల రూపాయలు చెల్లించడం న్యాయమన్నారు ప్రకాశం పంతులుగారు. అలాగైతే ఆంధ్రప్రాంతంలో ఉన్నన్ని ఇరిగేషన్‌ప్రాజెక్టులు తమకు లేవనీ, కనుకనే తమ ప్రాంతం ఆహారధాన్యాల విషయంలో తరుగుప్రాంతంగా ఉన్నదనీ, కాబట్టి ఆంధ్రరాష్ట్రం నుండే తమకు ముదరా రావలసిఉంటుందనీ వాదించారు అటువైపువారు. కేరళ,కర్నాటక ప్రాంతాలు చెన్నరాష్ట్రంలో మిగిలిపోవడంవల్ల దాదాపు రెండు కోట్లరూపాయల లోటు ఏర్పడుతూఉందనీ, ఆప్రాంతాలు విడిపోయేవరకూ కూడా ఆంధ్రప్రభుత్వం ఈ లోటును కొంత భరిస్తూఉండాలనీ మాజీప్రధాని



రాష్ట్ర విభజన సంఘ ప్రథమ సమావేశం



అఖిలాంధ్రదేశము
మధ్యరాష్ట్రములు
విశాఖపట్టణము
గోదావరి
గుంటూరు
కర్ణాటాంధ్రమిశ్రమము
అనంతపురము
కడప
మద్రాసు

ఓమండూరు రామస్వామిరెడ్డియారుగారు ఒకకొత్త పేచీ వేశారు. అదృష్టవశాత్తూ వారి సూచన ఎవరి దృష్టికీ రాలేదు. ఆస్తిపంపకంవిషయంలో ఈమాదిరిగా కోర్కెలూ, ప్రతికోర్కెలు ఎప్పటికప్పుడు ఉత్పన్నమాతూనే ఉంటవి. ఏస్థితిలోనో ఒక స్థితిలో వీటిని శాశ్వతంగా, స్థిరంగా పరిష్కారం చేసివేయక తప్పదు. విభజనసంఘం అదృష్టితోనే ఈసమస్యలన్నింటినీ సాధ్యమైనంతవరకు పరిష్కరించివేసింది. విభజనసంఘంలోని ఒక ఆంధ్రసభ్యుడు అన్నట్లు ఇంతకంటే న్యాయంగా, ఉభయపక్షాలకూ సమ్మతంగా ఉండేటట్లు ఈసమస్యల పరిష్కారం సాధ్యం గాదు.

ఇంతకంటే సావధానంగా, శ్రద్ధగా వీటిని పరిష్కరించుకుంటే ఆంధ్రరాష్ట్రానికి ఇంకో రెండు కోట్లు వచ్చిఉండవచ్చు. కాని ఆంధ్రరాష్ట్రనిర్మాణం వాయిదాపడడంవల్ల అటు చెన్నరాష్ట్రానికీ, ఇటు ఆంధ్రరాష్ట్రానికీకూడా వచ్చే నష్టం ఇంతకు రెట్టింపు ఉండవచ్చు. జనవరి ౨౬ లోపుగా ఆంధ్రరాష్ట్రం రాకపోతే అనంతరం రాష్ట్రనిర్మాణం అంత సులభం గాదు. ఇతర భాషాప్రాంతాలవారు రాష్ట్రాన్ని కోరినప్పుడల్లా ముందు ఆంధ్ర ఏర్పడి, ఆ కొత్తరాష్ట్రం ఎలా పనిచేస్తుందో కన్లారా చూస్తేగాని ఇతరరాష్ట్రాల నిర్మాణంగురించి విచారించడం సాధ్యంగాదని కాంగ్రెస్ అగ్రనాయకులు చెప్తూఉన్నారు. కాబట్టి ఇతరరాష్ట్రాల నిర్మాణాన్ని వాయిదా వేయడానికి వీలుగా, ఆంధ్రరాష్ట్రనిర్మాణాన్నే కొంత కాలం వాయిదా వేయవచ్చు. అలా చేయడం కేంద్ర ప్రభుత్వానికీ, కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికీ సులభమే కావచ్చును గాని, చెన్నరాష్ట్రమంత్రివర్గం ౪ వ తేదీతీర్మానంలో స్పష్టంచేసినట్లు ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో, రాష్ట్రపరిపాలనాసౌకర్యదృష్ట్యా ఎలాంటి కాలహరణమూ జరుగరాదు. మంత్రులు, ప్రభుత్వకార్యదర్శులు, ఇతరసిబ్బందికూడా విభజన అనంతరస్థితికి సన్నద్ధమై ఉన్నారు. అందువల్ల రాష్ట్ర నిర్మాణం వాయిదాపడితే ఉద్యోగులలోనే కొంత అస్థిర, అనిర్ణయస్థితి ఏర్పడి పరిపాలన దెబ్బతింటుంది. ౧౯౫౩ జూలై ౩ అనంతరం ఆగస్టు ౧౫ వ పూర్వం దేశంలో ఏర్పడిన విషాదపరిస్థితులే రాష్ట్రమంతటా ఏర్పడును. అది చెన్నరాష్ట్రప్రభుత్వానికిగాని, కేంద్రప్రభుత్వానికిగాని క్షేమం గాదు.

ఆ విషయమును గుర్తించే కావచ్చు ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ నిన్న ౬ వ తేదీన న్యూఢిల్లీలో పత్రికా విలేఖరుల సమావేశములో ప్రసంగించుచు ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో ఒక్కరోజు ఆలస్యం కూడా జరుగదని ప్రకటించారు. కాబట్టి మద్రాసు మంత్రివర్గము, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘము కోరినట్లు జనవరి ౨౬ వ తేదీలోపుగానే ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము పూర్తికావచ్చు. రాష్ట్రకాంగ్రెస్ సంఘము ఈ ౪ వ తేదీనాడు చేసిన తీర్మానములో వివాదగ్రస్తమైన విషయాలన్నింటిపైనా కేంద్ర ప్రభుత్వం స్వయంగాగాని, పరిష్కర్తద్వారాగాని మధ్యవర్తి తీర్పును ఇప్పించాలనీ, ఆ తీర్పుకు లోబడి రాష్ట్రాన్ని ఏర్పాటుచేయవలసిందనీ కోరినందువల్ల రాష్ట్రనిర్మాణం వాయిదాపడే అవకాశం ఉన్నదా అనే సందేహాలు కలిగినవి. కాని నవంబరు ౧౧ వ తేదీ తీర్మానాన్ని అనుసరించి రాష్ట్రనిర్మాణానికి చర్యలు తీసుకొనుటకు వీలైనప్పుడు జనవరి ౪ వ తేదీ తీర్మానం ప్రకారం కాకపోయినా, తత్ఫలితంగా పూర్వనిర్ణయాలను అమలుజరుపడానికి ఏట్టి అభ్యంతరమూ ఉండదనే చెప్పవచ్చును.

భారతప్రభుత్వ హోంశాఖా కార్యదర్శి శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగారు నవంబరు ౨౫ వ తేదీ వ్రాసినలేఖలో సమాధానం కుదరని విషయాలపై మధ్యవర్తి తీర్పుకు అవకాశంఉన్నట్లు స్పష్టంగా ఉన్నందువల్లనే రాష్ట్రకాంగ్రెస్ సంఘం ఈ ౪ వ తేదీనాటి తీర్మానంలో ఈవిషయాన్ని ప్రస్తావించియుండవచ్చు. కేంద్రప్రభుత్వం స్వయంగాగాని, మరొకరిద్వారాగాని తీర్పు ఇవ్వవలసినవిషయాలు తాత్కాలికరాజధాని, చెన్ననగరంలోని ప్రభుత్వ ఆస్తిపంపకం, ఆంధ్రదేశంలో విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రత్యేకనిధి ఏర్పాటు. తాత్కాలిక రాజధానికి సంబంధించినంతవరకూ విభజన సంఘంలోని ఇరుపక్షాలకూ ఒకేవిధమైన సమాధానం కుదిరింది. ఆంధ్ర


రాజధాని, చెన్నపట్నంలోనే ఉండాలంటే అది ఆంధ్రేతరుల సమ్మతిపైననే జరుగవలసి ఉంటుందనీ, అందులో మధ్యవర్తి పరిష్కారానికి అవకాశంలేదనీ, విభజనసంఘనిర్ణయాల ప్రకారం నడుచుకోవడం తప్ప వేరు మార్గంలేదనీ భారతప్రభుత్వం అభిప్రాయపడవచ్చును. విభజనసంఘంలోని ఆంధ్రసభ్యులుగాని, రాష్ట్రకాంగ్రెస్ సంఘంగాని ఈ తాత్కాలికరాజధాని ఆంధ్రప్రాంతంలోనే ఉండవలసివస్తే ఎక్కడ అనేవిషయంలో ఏదీ సూచించనందువల్ల కేంద్రప్రభుత్వమే బాధ్యతవహించి ఏదో ఒక స్థలమును నిర్ణయించి గవర్నరుజనరల్ ఉత్తరువులో పేర్కొనవచ్చును. అదేవిధంగా హైకోర్టుస్థానం కూడా నిర్ణయింపవచ్చును.

పోతే మధ్యవర్తి పరిష్కారాన్ని కోరిన మిగతా రెండువిషయాల్లోనూ విద్యుచ్ఛక్తికి ప్రత్యేకనిధి ఏర్పాటు అంత సులభము గాకపోవచ్చును. లోగడ బొంబాయినుండి సింధును, బీహారు మద్రాసులనుండి ఒరిస్సాను వేరుచేసినప్పుడు ఏసూత్రాలను పాటించడం జరిగిందో ఇప్పుడూ అవే సూత్రాలను పాటించడం జరుగుతుంది. బొంబాయినుండి సింధును వేరుచేసే సందర్భంలో సుక్కూరుబారేజి ప్రాజెక్టు పూర్తి అయ్యేవరకూ సింధును వేరుచేయరాదని ఒక అభిప్రాయం ప్రబలింది. కాని సింధును వేరు చేయడం, సక్కూరుబారేజిని పూర్తిచేయడానికి నిధిని ఏర్పాటుచేయడం జరిగింది. అవిధంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయడానికి కొంతనిధిని ప్రత్యేకిస్తే ఉభయులకూ న్యాయంగా ఉంటుంది. కేంద్రప్రభుత్వం ఈసమస్యను ఆ దృష్టితోనే పరిశీలించి పరిష్కారంచేయవలసి ఉంటుంది. అలాగే చెన్నపట్నంవిషయంలోనూ కేంద్రప్రభుత్వం నిష్పాక్షికదృష్టితో పరిశీలించి తీర్పుఇవ్వాలి.

సింధు, ఒరిస్సా విభజన అప్పట్లాగానే ఆంధ్రరాష్ట్రం విషయంలోనూ విద్యాసంస్థల్లో పాతిక సంవత్సరాలవరకూ ఆంధ్రులకు ఇప్పటి సౌకర్యాలు అలాగే ఉంటవని ఏర్పాటైంది.

సిబ్బంది విషయంలోనే న్యాయం జరుగలేదు. ఆ విషయంలో ఉభయప్రభుత్వాలూ సంప్రతించుకొని తిరిగి ఒక ఒప్పందం చేసుకోవడం అవసరం.

ఏలాగైతేనేం, మొత్తంమీద దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఆంధ్రులు చేసిన ఆందోళన ఫలించి ప్రత్యేకాంధ్రరాష్ట్రం ఏర్పడుతున్నది. దాన్ని స్థిరపరచి, ఇతరరాష్ట్రాలతో సమానమైన గౌరవస్థానాన్ని పొందగలిగేటట్లు చేయవలసిన బాధ్యత ఆంధ్రనాయకులపై ఉన్నది.





విమర్శనము

శ్రీ దండక రామాయణము

తెనుగుభాషావాఙ్మయము కావ్య, ప్రబంధ, శతక, దండక, ద్విపద, యక్షగాన, పాట, కోదాహరణ, వచన, శాస్త్రీయగ్రంథాది వివిధశాఖలలో విస్తరిల్లినది. ఆ శాఖలలో నపరిశీలితమగు దండకవాఙ్మయశాఖకు నొక విశిష్టత చేకూర్చినది నేడు వెలువడిన ఈ దండక రామాయణము. కథావస్తువు సర్వజగద్రంజకమైన రామాయణము. రచనారీతి రసోల్లసితమగు దండకరచన. కాబట్టి, సాహిత్యదృష్టిని సమీక్షించినను, చారిత్రక దృష్టిని సమ్యక్పరిశీలన గావించినను దండకరామాయణమునకు నేటి వాఙ్మయమున నొక ప్రత్యేక స్థానము గలదు.

తెనుగుకవులను రామకథ యాకర్షించినట్లుగ వేఱొకకథ యాకర్షింపలేదు. సంఖ్యాశాస్త్రపద్ధతిని (*Statistics*) పరిశీలింపగా వివిధసారస్వతశాఖలలో, రమారమి నాలుగువందల రామకథా గ్రంథములు కలవు. మఱే యే యితరశాఖలయందు నొక్క కథావస్తువునకు సంబంధించిన విన్ని గ్రంథములు లేవు. రామకథావాఙ్మయశ్రీకంఠమున రత్నాలదండవలె మెఱయుచున్న దీ దండకరామాయణము. దండకవాఙ్మయశాఖలో నింతవఱకు వెలువడిన గ్రంథము లన్నింటిలో నింతకన్న పెద్దగ్రంథము వెలువడలేదు.

గ్రంథరచయితలు శ్రీ కరణం అశ్వత్థరావుగారీ రామాయణరచనమును నసహాయశూరులై నిర్వహించిరా యనుటకు సందియములేదు. దండకరచనమే సాహసకార్యము. అపై రామాయణమంత మహాగ్రంథరచన మంతకంటె సాహసకార్యము. ఆయన భక్తిపరత్వమున, శ్రీ మురుడి ఆంజనేయస్వామికృపాకటాక్షమున నీకార్యమున కృతకృత్యులైరి.

వివిధములైన ఛందోవృత్తములను వినియోగించి మహాకావ్యరచనమును కావించి, కావించుచున్న మహాకవుల కుద్దిగా నొకేఛందస్సులో నింతగ్రంథమును రచించుటచేత గ్రంథకర్తయగు అశ్వత్థరావుగారు సాహిత్యచరిత్రకారులకు, వాఙ్మయపరిశీలకులకు నీ దండకవాఙ్మయమును సమగ్రముగా పరిశోధించుటకు మహత్తరమైన యవకాశమును కల్పించినారు. ఈ వాఙ్మయశాఖలో వారికి విశిష్టస్థానము కలదు.

ఏకైకఛందోబద్ధమైనను, కవితారచనయందేమాత్రము నడక కుంటుపడక, ధారాళమై యొప్పుచున్నది. దండకమున నిట్టి ధారాళమైన రీతి నెలయుటకు మనకు సుపరిచితమగు రామాయణవ్యక్తుల నామములు మార్పుచెందుట వాస్తవమే. కాని యేకైకచ్ఛందస్సు ననుసరించునప్పు డిట్టి మార్పు లావశ్యకమే. మహాకవియగు పాల్కురికి సోమనాథుడు ద్విపదలలో నిట్టిపట్టుల నెట్టిమార్పులు కావింపవలసివచ్చినదో, ఆ వాఙ్మయపరిజ్ఞాతలకెల్ల తెలిసిన విషయమే. కావున నే డశ్వత్థరావుగారును నీ గ్రంథమువలన ప్రాచీనశాఖను పునరుజ్జీవింపజేయుటయే కాక ఈ ప్రాచీన భాషాసంప్రదాయమునుగూడ పునరుజ్జీవింపజేసినారని చెప్పవగును.

నన్నయనుండి నిన్నటివఱకు వెలయుచువచ్చిన యీ శాఖను పునరుద్ధరించుటయే కాక, గ్రంథకర్త రామభక్తిసంపన్నులుగ దీనిని రచించుటచే, నిది యాంధ్ర విద్యాంసులును, సాహిత్యోపాసకులునుమాత్రమే కాక సర్వజను లాదరింపదగిన మహాగ్రంథముగా వెలరారుచున్నది.

రాయలసీమకవి; రామకథ కథావస్తువు; రంజకమగు దండకరచన ఛందస్సు, కలుగోడు (బళ్లారిజిల్లా రాయదుర్గముతాలూకా) వాస్తవ్యుడు, సత్పురుషుడు కరణం అశ్వత్థరావు గ్రంథకర్త. కావలసిన దేమున్నది! గ్రంథకర్త యింకను తన 'అనర్ఘకావ్యామృతము'ను వెలువరించి, ఆంధ్రభాషాసేవ యితోధికముగ చేయుదురుగాక!

వేంకటరావు.

వీ ర వా హి ని

ప్రకాశకులు: నవభారత్ పబ్లిషర్సు లిమిటెడ్, కర్నూలు. వెల ౧ రూ.

ఇది మూడు చరిత్రాత్మకకథలు గల సంపుటి. ఇందులో వీరపూజ, జాతీయత, దేశభక్తి విద్యార్థుల హృదయములలో నాటుకొనునట్లుగా సరళముగ, స్ఫూర్తి

ష్టము వను శైలిలో మూడుకథలు వ్రాయబడినవి. (౧) షోరబు, రుస్తుము, (౨) రాణిసారంధ (౩) దుర్గావతి యను నీమూడింటిలో నొకటి పారసీక దేశమునకు సంబంధించినది; తక్కిన రెండును భారతదేశచరిత్రలో ప్రఖ్యాతి నైనవి. స్త్రీలకు, పురుషులకు సమానమగు విద్యా స్వాతంత్ర్యములు గల యిట్టి కాలములో, వీర స్త్రీల గాథ లిందు రసోచితముగ పొందుపఱచుట విశేషము. గ్రంథకర్తలు విద్వాన్ అనుముల వేంకటశేషకవి, విద్వాన్ దండిపల్లి వేంకటసుబ్బాశాస్త్రిగారు నవీనప్రణాళిక ననుసరించి యీ పుస్తకమును చక్కగా రచియించియున్నారు. విద్యాశాఖవారు, పాఠశాలాధికారులును నిట్టివి పఠనీయగ్రంథములుగ జేసి, గ్రంథకర్తలను ప్రోత్సహింతురుగాత.

'విద్యారత్న'

ఉ త్త మ స్నే హి తు లు

రచయిత : తొన్నలగడ్డ వెంకటరాధాకృష్ణయ్య గారు.

జీవితములో అనేకుల కనేకవిధములుగా ఆదర్శమూర్తులై, దేశమున కనేకవిధంబులుగా మేలుచేసిన శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు, వీరేశలింగం పంతులు, గోఖలే, తిలకు మొదలైన పదిమంది పెద్దల సంగ్రహజీవితచరిత్రల సంపుటమిది. ఇది గుణశీలములలో నొకరిని చూచి రూపురేకలు దిద్దితీర్చుకోవలసిన పనివిద్యార్థులు అవశ్యము చదివి ఆకళింతకు తెచ్చుకోదగి యున్నది. ఇందలి భాషకూడ వారికిగానే ఉద్దిష్టమై యున్నది.

క థా సు మాం జ లి

రచయితలు : అకుండి వేంకటశాస్త్రి, మాచిరాజు సీతాపతిరావు, కురుమెళ్ల వెంకటరావుగార్లు.

ఉన్నతపాఠశాలలలోని తొలి మూడుఫారముల విద్యార్థులను సర్వధా మనసులో నుంచుకొని రచితములైన ఏనిమిది నీతికథల సంపుటీకరణ మిది. ఇటువంటి కథలు బాలబాలికల చిత్తసంస్కారమునకు బాగుగా నుపకరించు ననుట కాక్షేపము లేదు.

హైస్కూలుకిని ప్రకాశకులు : టి. వి. చెల్లప్ప శాస్త్రి అండుసన్సు, ౨ ఫీలిప్సువీథి, మద్రాసు ౧. వెల చెరి ౧౦ అణాలు.

జ ప మా ల

రచయిత : సుందరాచారిగారు, ౧౫౫ బ్రాహ్మణ వీథి, చిత్తూరు.

సభలలోను, సమావేశములలోను పాడుటకు తగిన చక్కని ఫణితిలో, ఉత్తమ క్రియాశ్చర్యములతో రచితములైన అరువొక్క దేశీయగీతములు ఈ లఘు గ్రంథములో కూర్పబడియున్నవి. గ్రంథము పేరుకూడ విషయమునకు తగినట్లు భావోద్బోధకమై యున్నది. వెల తెలియదు.

స్వప్నంలో ఆంధ్రరాష్ట్రం

రచయిత : డా. యం. ఏ. ఖాన్ గారు. ప్రకాశకులు : గోపాల్ సిండికేటు, గాంధీనగరము, విజయవాడ. వెల ౬ అణాలు.

ఇదిగో అదిగో అంటే అవతరింపనున్న ఆంధ్ర రాష్ట్రమును మన ప్రజాప్రభుత్వము ఏవిధముగా, ఎటువంటి లక్ష్యములతో నడుపగలదో సూచించు ఒక ఊహాచిత్రణ యిది. గ్రంథమంతయు ఒక కథగా నడిచి మ్యాపులు చదువరులకు ఉత్సాహకరమై యున్నది.

సికందర్ : ఏక్ అధ్యయన్

లేఖకుడు : సైపాని శ్రీరాములు గుప్తగారు. ప్రకాశకులు : లోకమాన్య హిందీమందిరము, గవర్నరుపేట, విజయవాడ. వెల ౧౨ అణాలు.

'రాష్ట్రభాష' అనెడి హిందీపరీక్షకు పాఠ్య గ్రంథముగా నున్న 'సికందర్' అనెడి హిందీనాటకముపై వ్యాఖ్యారూపమైన విమర్శగ్రంథ మిది. ఇందులో ఆ నాటకపు కథసారాంశము, కఠినశబ్దార్థములు, చరిత్రచిత్రణము మొదలైన విమర్శాంశములు గలవు. ఆ పరీక్షకు వెళ్లువారికి ఇది ఉపయుక్తమై యుండగలదు.

గ్రంథ స్వీ కా ర ము

అగ్నివీణ

రచయిత : అనిసెట్టి సుబ్బారావుగారు. ప్రాప్తిస్థానము : ఆంధ్రబుక్ హౌస్, గుంటూరు. వెల ౧ రూ.

మ ధు మూ ర్తి

కవితాసంపుటి. రచయిత : శ్రీపాద. సంపాదకుడు : హరి లక్ష్మీపతిగారు, రాయప్రోలువారివీథి, భీమవరము. వెల ౮ అ.

శ్రీమత్కేశవశతకము

రచయిత : ఆసూరి మరింగంటి వేంకటరామానుజాచార్యులు, కళ్ల చెరువు, చింతలపూడిపోస్టు, పశ్చిమ గోదావరిజిల్లా.



దూరప్రయాణము

సిమెంటుతోను, కంకరరాతితోను చేసిన 14 అడుగుల రూపశిల్పము.

శిల్పి : శ్రీరామకింకర్, కళాభవనం, శాంతినికేతనము.